
చరిత్ర

# హిందుత్వం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపు మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ప్రకాశకీయం

54
4-86

"దేశాభిమానం నాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని ఏదైనాను ఒక మేల్ కూర్చి జనులకు చూపవోయ్"

అన్న గురజాడ మాటలే మా సమితికి పునాదులు. స్వాతంత్ర్య మహా వీరుడైన వినాయక్ సావర్కార్ సాహిత్యంలో అంతటా ఆయన జీవితం పొడుగునా సజీవంగా దర్శనమిచ్చిన రాష్ట్రీయ భావం రసాత్మకంగా సశాస్త్రీయంగా సాక్షాత్కరిస్తుంది. ఏక రాష్ట్ర భావననూ, జాతీయ సమైక్యతనూ సుప్రతిష్ఠితం చేసే ఈ మహా సాహిత్యమే మన దేశంలో సకల జనాలకు హితకరమైనది. అందుకనే ఆ సాహిత్యాన్ని మొత్తం తెలుగుచేసి సావర్కార్‌ని అధ్యయనం చేయడంవల్ల వచ్చే మహత్తును తెలుగులోకం సొంత సొత్తు చేద్దామని సంకల్పించాం. అవే తీరువుగా తతిమ్మా మూడు దాక్షిణాత్య భాషల్లోకి కూడా సావర్కార్ ప్రముఖ గ్రంథాల్ని అనువదింపచేద్దామని ఈ సమితి సంకల్పించింది. ఈ సంకల్పాలు బహు వ్యయ ప్రయాసలుపడితేనే రూపాన్ని దాల్చగలవు. దేశభక్తుల ఆశీర్వాదమే మా వెన్నుతట్టున ఉండి మమ్మల్ని ఈ మహత్కార్యానికి పురి గొల్పింది.

Acc. No. 27375

తెలుగుచేత "హిందుత్వం" అనే చిన్న పుస్తకంతో ప్రారంభించ డానికి కారణం లేకపోలేదు. ఈ పుస్తకంలో హిందుత్వం తాలూకు విశాల దృక్పథం సోదాహరణంగా విశదీకృతమై ఉంది.

"చెట్టపట్టాల్ పట్టుకొని దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ములవలెను జాతులు మతములన్నీ మెలగవలెనోయ్."

అనే గురజాడ మాటలే సావర్కార్ మాటలకు ప్రతిధ్వని అవుతాయి.

ఈ పుస్తకాన్ని అనతికాలంలోనే సరళమైన తెలుగులో చక్కగా అనువదించిన శ్రీ యన్. నరసింహారావు, (ఫిజిక్స్ లెక్చరర్, వివేకవర్ధని

కళాశాల) గారికి మా కృతజ్ఞతలు. మూలంలోని సావర్కార్ భావావేశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని తానే సావర్కార్‌గా తాదాత్మ్యం చెంది ఇది అనువాదంలా కాకుండా మూలమనిపించేలా తెనిగించిన శ్రీ యన్. నరసింహారావుగారికి మరొకసారి ధన్యవాదాలు! వీరి 'అధర్వణవేదంలో అక్షయ నిధులు' ఆంధ్రప్రభ వారపత్రికలో ధారావాహికంగా వెలువడ్డాయి.

భవదీయులు

భాగ్యనగర్,
30-11-'83
రుధిరోద్గారి, కార్తీక
బహుళ ఏకాదశి.

స్వాతంత్ర్యవీర సావర్కార్
సాహిత్య సమితి
5-1-234/1/A, సుందర్ భవన్, జాంబాగ్,
హైదరాబాదు - 500 001

---

(ఈ పుస్తకం శ్రీ ఎస్.ఎస్. సావర్కార్,
వీరసావర్కార్ ప్రకాశన్,
సావర్కార్ సదన్, బొంబాయి-28
సౌజన్యంతో ప్రచురితమైంది)

ప్రథమావృత్తి
ప్రతులు : 5000

మూల్యం : రూ. 5/-

పుస్తకాలు దొరుకుచోటు :
సాహిత్య నికేతన్
ఇం. నెం. 3-4-704/4, నారాయణగూడ, హైదరాబాద్-500 029

ముద్రించిన వాళ్లు :
1. శ్రీనివాస్ ప్రింటర్స్, నల్లకుంట, హైదరాబాద్.
2. పద్మా పవర్ ప్రెస్, కుత్బీగూడ, హైదరాబాద్.

# ముందు మాట

"ఆ ఋక్షిదంహసో ముచద్యో వార్యాత్సప్త సింధుషు
వధ ర్దాసస్య తువిన్నృమ్ణ నీనమః"  (ఋగ్వేదం 8-24-27)

(భగవాన్ : ఈ మా సప్తసింధురాష్ట్రాన్ని అనఘంగా చక్కదిద్ది మమ్మల్ని క్షీణింపజేసే మనుష్య, గుణాల్ని వజ్రాఘాతంతో తెగటార్చి బహువిధ బలైశ్వర్యాలతో తులతూగేలా చేసి చుక్కల్లాగ పైపైకి ఎక్కి ఉదీర్ణులమయ్యేలాగ తీర్చిదిద్దు.)

1923లో ఈ పుస్తకం ముందస్తిగా ఇంగ్లీషులో అచ్చు అయినప్పుడు రచయిత పేరు లేకుండా 'ఒక మరాఠా' అని ఉన్నప్పటికీ లాలాలజపతిరాయ్, పండిత మదనమోహన మాలవ్యా వంటి సుప్రసిద్ధ హిందూ నేతలు ఇది హిందుత్వ భావనాసిద్ధికి కావాల్సిన పుస్తకం అని వేనోళ్ల కొనియాడారు. ఈ పుస్తకం పైన ఉన్న శ్లోకం హిందుత్వానికి వీర సావర్కార్ ఇచ్చిన నిర్వచనం. అది, వేద మంత్రద్రష్టలకి మల్లేనే సావర్కార్ ఋషికి దృగ్గోచరమైన మంత్రం అని స్వామీ శ్రద్ధానందులు చేసిన కైవారం వట్టి మాటలు కావు.

స్వాతంత్ర్యం వచ్చి నిండుగా ముప్ఫైఆరేళ్లు నిండిపోయినా ఇంకా మనం జాతీయ సమైక్యత, రాష్ట్రీయ ఐక్యత లేవని వాపోతున్నామంటే ఎంత దౌర్భాగ్యస్థితిలో ఉన్నామో విప్పి చెప్పకుండానే అర్థం చేసుకోవచ్చు. దానికి "వట్టి మాటలు కట్టిపెట్టి" గట్టి పనులు తలపెట్టాలి. "చెప్పేవి శ్రీరంగనీతులు...." అన్నట్టు జాతీయ సమైక్యత కావాలని గొప్ప గొప్ప జిలుగు జిలుగు కబుర్లు చెప్పి దానికి కావాల్సిన పనులు చేయకపోడం వల్లనే, వ్యక్తిగత మహత్తుకోసం ప్రాకులాడటంవల్లనే ఈ దుఃస్థితి మనకి ఏర్పడింది. ఈ శని పూర్తిగా పోవాలంటే ఈ పుస్తకాన్ని అధ్యయనం చేయాలి. 'హిందుత్వం' అనే పేరుచూసి "ఇదీ ఒక జాతి పిచ్చి తాలూకు పుస్తకం" అని తీసి పారేసే అవకాశం లేకపోలేదు ప్రస్తుత కాలంలో. కానీ ఆ ఆవేశంతోబాటు దాని అత్యంతావశ్యకతకు కారణాన్ని మహా మనః పరిపాకంతో వివరించాడు సావర్కార్.— ప్రపంచం అంతటా మానవజాతి అంతా పరమేశ్వర సంతానమే అనే భావం రానంతదాకా మన మొక్కుళ్లమే అది వట్టుకు వేళ్లాడినంత మాత్రాన లాభం ఉండదు. ఆ ఏకత్వ సౌభ్రాతృభావం వేళ్లూనేంతదాకా మనమూ మన అస్తిత్వాన్ని విశిష్టంగా ప్రత్యేకంగా ఉంచుకోవలసినదే - అని. శ్రీరామకృష్ణ పరమహంస చెప్పిన 'పాము-బ్రహ్మచారి' కథలోలాగ కావాలని హింసించద్దు కానీ, నీ ఉనికికే ఎసరుపెట్టే పరిస్థితుల్లో బుసకొట్టో భయపెట్టో నువ్వు నిలవడం ఎంతేనా అవసరం. అదేమీ అపరాధమూ కాదు, పాతకాన్ని తెచ్చి పెట్టేదీ కాదు. పైగా అలా చేయకపోతే నీకేకాదు, నీ దేశంలో ఉన్న అందరికీ కూడా ముప్పే.

ఒక్కరు బుసకొట్టడం కన్నా పదిమంది కలిసి బుసకొడితే ఇహ ఆ ప్రాంతాలను కన్నెత్తి చూడ్డానికి భయపడతారు అందరూ. అందరూ కలిసేది జాతి పేరనే, సంస్కృతి పేరనే. ఈ భూమి నా పితృదేవతల భూమి అనీ, ఈ భూమి నా గురు మహాత్ముల నిలయ

ఘనీ తలచుకొన్నప్పుడే ఈ భూమి మీద ఎవరేనా దురాక్రమించినప్పుడు ఆ ఆక్రమణ నీ శరీరం మీదనే జరుగుతోందని భావించగలుగుతావు. ఈ దృష్టి ఈ పుస్తకాధ్యయనంతో కలిగి తీరుతుందని నా గట్టి విశ్వాసం.

ఒక్కసారిగా 'మానవజాతి' అనే విశాల దృక్పథం ఏర్పడడం కలలోని మాట. ముందు పరివారమూ, ప్రాంతీయ సమాజమూ, స్వజాతీ అనే మెట్లు వలసగా ఎక్కితేనే 'మానవజాతి'అనే మహత్తర దృక్పథం ఏర్పడి దృఢపడుతుంది.ఆమెట్ల మీద కాకుండా ఒక్కసారే ఎగిరి ఉట్టి పట్టుకుందా మనుకుంటే అది వట్టి మాటలుగానే ఉండిపోతుందని అందరూ గుర్తించాలి. కానీ అనంతత్వాన్ని అలవర్చుకోడానికి ఎప్పుడూ ప్రయత్నించాలి. దానికికూడా మెట్లు ఉన్నాయి. ముందు నీ దేశాన్ని ఒక సజీవవస్తువుగా చూడగలగాలి. మన దేశానికి ప్రకృతి సిద్ధంగానే ఉన్న కోటగోడల్నీ హిమాలయాల్ని — అగాధమైన మహా సముద్ర కందకాన్నీ మనం మనోనేత్రం ముందు ప్రత్యక్షం చేసుకోడం ప్రారంభిస్తే అప్పుడు విశాల ప్రపంచాన్ని కూడా అదే విధంగా సాకారవత్తుగా చూడగలుగుతాము. ఆ సమానూ ఇంటికీ, ఒంటికీ అంకితంకాకుండా సంఘానికీ, సంసత్తుకీ హితం చేయడం అలవాటు చేసుకున్న తరవాతనే విశ్వహితం చేయగలిగేది. సంఘహితం మనం అంతా కలిపి ఒక్కటే అన్న భావన స్థిరపడిన తరవాతనే ప్రారంభమవుతుంది. ఆ ఏకత్వాన్ని సాధించడానికి ఈ పుస్తకం తప్పకుండా సహాయపడుతుంది.

ఈ ఒక్క పుస్తకంలోనే సావర్కర్ బహుముఖప్రజ్ఞ గోచరమవుతుంది. అటు చరిత్రలో ఇటు సాహిత్యంలో అటు రాజకీయాల్లో ఇటు వేద వైజ్ఞానిక విషయాల్లో—అన్నిట్లోనూ ఆయన ప్రతిభ మనల్ని చకితుల్ని చేస్తుంది. ఆయన బతుకులో సగం పైగా కారాగారాల్లోనే గడచినా ఆయన తన జాతి ప్రజలకోసం నిరంతరం తపన పడిపోయారు. వాళ్లకు బలం చేకూరి స్థిరంగా స్వతంత్రంగా ఉండాలని ఆయన చేసిన ఆలోచనల ప్రతిరూపాల్లో ఒక ప్రతిరూపం ఈ "హిందుత్వం." ఆయన స్వార్థం మనందరి స్వార్థమూను. మనందరం బాగుపడితే ఆయన అందలం ఎక్కినంత సంబరపడిపోతారు ఎక్కడున్నా సరే. ఆయన మహాహృదయాన్ని ఈ పుస్తకం ఆమూలాగ్రం చదివితే అర్థం చేసుకోవచ్చు. ఆయన ఆదర్శవాది అయినా పగటికలలు కనేవాడు మాత్రంకాదు. ఇప్పుడు విశృంఖలంగా భేతాళ నృత్యాలు చేస్తూన్న వర్గకక్షలు సమసిపోయే రోజు వచ్చి తీరుతుంది. వర్గకక్షలు సమసిపోయి ఏకత్వం రూఢి అయినప్పుడే మానవ రాష్ట్రం ఏర్పడగలదు అని ఆయన జోస్యం చెబుతారు. ఆ రోజు త్వరగా రాడానికే మనం అంతా శ్రమించాలి, విక్రమించాలి.

వీరయశ్వంత్‌రావు జోషీ



# వినాయక్ దామోదర్ సావర్కర్

జననము : 28-5-1883 ఆత్మార్పణము : 26-2-1966

# హిందుత్వం

## 'పేరులో ఏముంది కనక ?'

"పేరన్నది చెయ్యా, కాలా, ముక్కా, ముఖమా, మరే అవయవ మేనాక ? మార్చు కోవూ ?" అని ప్రియుణ్ణి మధురంగానే నిర్బంధ పెట్టిన వెరోనాకన్య "మేము హిందువులం, మేముహిందువులుగా ఉండడమే మా కిష్టం" అన్న మా హిందూ నామ ప్రీతిని మన్నిస్తుందనే భావిస్తాం. ఆ ప్రియుడికి సలహా చెప్పిన మతాధికారి స్థానంలో మన మున్నా "అవును, పేరులో ఏ ముంది కనక ? 'గులాబి' అనిపిలవక పేయినా గులాబి పువ్వు గుబాళించకుండా ఉంటుందా ఏమన్నా ?" అని ఉచిత సలహా నివ్వడమే కాక ప్రియురాలి మధుర నిర్బంధానికి లొంగి పోడంలో తప్పేం లేదనే చెప్పేవాళ్లం. ఎందుకంటే, నిజానికి పేరుకన్నా వస్తువే ముఖ్యం కనక. అదీగాక, పేరూ వస్తువూ ఈ రెండిట్లో ఏదో ఒకటే ఎన్నుకోవాలి అన్న నిర్బంధం ఉంటే మనం తప్పకుండా వస్తువునే వరిస్తాం. వస్తువుకీ పేరుకీ ఉన్న సంబంధం సరికొత్తదైనా, తేలిక పాటిదైనా మళ్లీ వస్తువుకే ఓటు. ఒకేవస్తువుకి పది భాషల్లో పది వేరు వేరు పేర్లు ఉండడంలోనే శబ్దానికీ (ధ్వనికీ) అది తలపించే అర్థానికీ ఏదోగొప్ప విడదీయరాని సంబంధం ఉండి తీరాలన్న అనుమాన పిశాచం పటాపంచలయి పోతుంది. అయినా ఒక శబ్దానికీ అది సూచించే వస్తువుకి సంబంధం ఘనిష్ఠమూ, చిరకాల నిష్ఠమూ అయిందంటే నామోచ్చారణతోటే వస్తు నిష్ఠమైన ఆలోచన పూంపు లోటి తావిలా వస్తుంది; చివరకి

# 2

పేరునీ, వస్తువునీ అసలు విడదీయరానంత తగులు ఏర్పడుతుంది. పేరూ వస్తువూ రెండూ మనలో కలిగించే మానసిక అవస్థలు అవినా భావాలై పోతాయి. వస్తువు సాధారణంగా కలిగించే మనో భావనలతో నామోచ్చారణ కలిగించే భావనలు విచిత్రంగా పెన వేసుకోడం కూడా జరుగుతూంటే పేరు సహితం వస్తువు కున్నంత మహత్త్వాన్ని సంతరించుకుంటుంది. "పేరులో ఏముంది పెద్ద?" అని ఆవేశంగా ఉపన్యసించిన ఆ అందగత్తె తనకి ఆరాధ్యదైవమైన 'రోమియో'ని 'పాకిస్' అని పిలవడానికి ఇష్టపడుతుందా? పోనీ అని ఆ ప్రియుడు 'ఫలవృక్షాలపైన వెండి పూత పెడుతూన్న' చందమామ మీద ఒట్టేసుకొని ప్రియురాలిని 'జూలియట్'కి బదులుగా మరో పేరేదైనా– 'రోజలిండ్' అనుకొందాం–పెట్టి పిలిచినా అంత మధురంగానూ అంత శ్రవణపేయంగానూ ఉంటుందని చెప్పగలడా? కొన్ని పదాలు ఉన్నత భావాలకి ప్రతీకలు; కొన్ని అవ్యక్త భావాలకి సంజ్ఞలు. అవి జీవాల మాదిరి పుట్టి పెరుగుతూన్నట్టుంటాయి. మరో మాటలో చెప్పాలంటే అవి సజీవాలన్న మాట. అటువంటి పేర్లు 'చెయ్యీ కాలూ' కాక పోయినా వట్టి పేర్లు మాత్రమే కావు; అవి మనిషి తాలూకు ఆత్మే. అవి భావాలై ఎన్నితరాలైనా జీవించే ఉంటాయి. 'యేసు' పరమపదించాడు కాని 'క్రీస్తు' అన్నపదం రోమను చక్రవర్తులూ,మను, సామ్రాజ్యమూ గతించినా నిలిచే ఉంది. ఒక 'మాడనా' చిత్రం కింద 'ఫాతిమా' అని రాస్తే మరే ఇతర చిత్రం చూసినట్టుగానే ఉవ్విళ్లూరుతూనే చూస్తాడు స్పానిష్ వాడెవడైనా. కాని అదే 'మాడనా' నామాంకితమైతే అతనిలో వినమ్ర భావం, కళ్లల్లో ఆరాధనా, శరీరంలో దివ్యమాత వాత్సల్యాన్ని అనుభవిస్తూన్న ఆవేశమూ కలుగుతాయి. పేరులో ఏముంది! 'అయోధ్య'ని 'హానోలూలూ' అని పిలవండి చూద్దాం. లేకపోతే ఆ

అయోధ్యా రాజ కుమారుణ్ణి 'ఛీఛా' అని వ్యవహరించండి చూద్దాం. వాషింగ్టన్ ని చెంగిజ్ ఖాన్‌గా మార్చమనండి అమెరికన్లని. ఒక మహమ్మదీయుణ్ణి క్షణంపాటు తను యూదుపు నను కోమనండి. కందిరీగ పుట్ట గుంయ్ మంటూ లేస్తుంది.

## హిందుత్వం వేరు, హిందూ మతం వేరు

జీవానికీ ఆవేశానికీ పట్టు కొమ్మలైనిలిచే అటువంటి పేర్లలో ఒకటి 'హిందుత్వం' అన్నది. ఇప్పటి మీమాంస దాని ప్రాముఖ్యత గురించే ఈ పేరు చుట్టూ అల్లుకున్న భావాలూ, వ్యవస్థలూ, ఆలోచనలూ బహుతరహాలవి, సుసూక్ష్మాలూ, శక్తిమంతాలూను. ఎంత ప్రస్ఫుటమైనా 'ఇది' అని నిర్వచనానికి సీమితంకాని పేరు 'హిందుత్వం' అన్నది. అందుకే దీన్ని విశ్లేషించి చెప్పడం బహుకష్టం. దీనికి ఈ ఆకృతి కనీసం నలభై శతాబ్దాల మీదుగా సంక్రమించింది. ఎంత మందో ఋషులూ కవులూ ధర్మశాస్త్ర కారులూ వీరులూ శూరులూ చరిత్రకారులూ ఇది 'హిందుత్వం' అని వ్యవహృతంకాడానికే సంకల్పించారు, జీవించారు, యుద్ధంచేసారు, ప్రాణాల్ని సహితం అర్పించారు. మన జాతి చేసిన యుద్ధాలూ, సంధులూ, సహకారాలూ, సమ్మేళనాలూ మొదలైన సహస్ర కార్యాల ఫలితమే హిందుత్వం ఇది ఒక పదంకాదు, ఒక ఇతిహాసం. వట్టి ఆధ్యాత్మిక, మత చరిత్ర మాత్రమే కాదు. అలా సంకుచితంచేసి అప్పుడప్పుడు హిందుత్వాన్ని పొరబాటుగా హిందూమతంగా వ్యవహరిస్తుంటారు. హిందుత్వం నిజానికి ఒక సంపూర్ణ ఇతిహాసం. హిందూమతం దాంట్లోఒక భాగం; దాని నుంచి ఉత్పన్నమైనది మాత్రమే. హిందుత్వం అంటే అసలుఏమిటోస్పష్టంచేస్తేనే గాని హిందూమతం అంటే ఏమిటో లీలగా మాత్రమే అర్థమౌతుంది, ఈ రెంటి భేధం గుర్తించక

పోడం వల్లనే హిందూ సంస్కృతి అన్న పెన్నిధికి వారసులైన చాలా చుట్టపు జాతుల్లో సహితమూ ఎన్నో అపార్థాలూ అనుమానాలూ ఉద్భవించాయి. ఈ రెండు పదాల అర్థాల్లో తేడా మన యీ చర్చలో మునుముందు తేలిపోతుంది. ప్రస్తుతానికి హిందూత్వం, హిందూ మతం రెండూ ఒకటి కావని తెలుసుకోడంచాలు. 'మతం' అనగానే ఒక' ఆధ్యాత్మిక వ్యవస్థ ఆలంబనంగా ఏర్పడిన ఒక సిద్ధాంతం ఒక "స్మృతి"అని తడుతుంది. కానీ మనం 'హిందుత్వం' ముఖ్య ఆశ యాన్ని తెలుసుకొనే ఈ ప్రయత్నంలో ఏ మత విశ్వాసం గురించీ ముఖ్యంగా తడవటం జరగదు. భాషాపరమైన ఇబ్బందే కనక లేకపోతే 'హిందూమతం' అన్న పేరుకన్నా 'హిందూతనం' అన్న సంకర సమాసమే 'హిందుత్వా'నికి దగ్గర. హిందుత్వం', హిందూ జాతి సకల ఆలోచనా వ్యవహారాల సంహిత, అందుకనే'హిందుత్వం' అర్థంచేసుకోడానికి అసలు 'హిందువు' అంటె ఏమిటో తేలిసికోవాలి. ఏ తీరువుగా అది అందరి హృదయాల్లోనూ రాజ్యం చేయడం మొద లెట్టిందో, ఏ రీతిగా జాతిలోని మేటికల్లాటి వీరులూ మేధావులూ ప్రేమ పూర్వకవినమ్ర భావాన్ని దానిముందు ప్రకటించడం ప్రారం భించారో అప్పుడు అవగతమవుతుంది. ఇది చేసేముందు మళ్లీ మరో సారిమన ఉద్దేశం సీమితమైన హిందూ మత వివరణంకానీ నిర్వచ నంకానీ కాదనీ స్పష్టంచేస్తున్నాం. ఈ ప్రయత్నంలో ఎంతవఱకూ కృతకృత్యులం కాగలం అన్నది ముందుముందు ద్యోతక మవుతుంది.

**'హిందువు' అంటే ఏమిటి ?**

ధీరులైన ఆర్యులు ఎప్పుడు సింధులోయని నివాసంగా చేసు కొని ప్రథమ యజ్ఞాగ్నిని ప్రజ్జ్వరింపజేశారన్నది ఇప్పటి ప్రాక్చరి శోధనా స్థాయి దృష్ట్యా కచ్చితంగా చెప్పడం సహసమే. అయినా

ఒకటి మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు: ఈజిప్టువాళ్ళ బాబిలోని యన్లూ అపురూపమైన నాగరికతని నిర్మించుకోడానికి పూర్వమే సింధు నదీ పవిత్రజలాలు యజ్ఞాల సుగంధ ధూమమాలికలకి దినదినమూ సాక్షులుగా ఉండేవి; ఆ లోయలు వాళ్ళ ఆత్మల్ని ఉజ్జీవింపజేసిన ఆధ్యాత్మిక ఉత్సాహరూపాలైన వేదమంత్రాలతో నిరంతర ఘోషతో ప్రతిధ్వనిస్తూ ఉండేవి— అని. వీరకృత్య నిర్వహణకి ఉసిగొల్పిన వాళ్ళ ధైర్యసాహసాలూ, అత్యున్నతస్థాయి నందుకున్న వాళ్ళ మేధానుభూతులూ ఒక మహత్తరమూ చిరంతనమూ అయిన నాగరికతని స్థాపించడానికి తగిన వాళ్ళనుగా తీర్చిదిద్దాయి. స్వసంబంధీకులూ, పొరుగువాళ్లూ అయిన వాళ్ళల్లో ముఖ్యులైన పారసీకులతో పూర్తిగా తెగతెంపులు చేసుకొన్నప్పటికి ఆర్యులు సప్తసింధువుల (సప్తనదుల) దూరతీరాలదాకా వ్యాపించడమేకాక రాష్ట్రీత్వభావనాన్ని పెంపొందించుకొని 'ఒక ఉనికీ, ఒక పేరూ' కూడా సంతరించుకున్నారు. ఆ భూప్రాంతంలో నాడీ సూత్రాల్లాగ వాళ్ళనందర్నీ ఒకే బృహజ్జీవిగా మలచిన ఆ సంతత జీవవాహినుల మీద కృతజ్ఞతతో సహజంగానే వాళ్లు సప్తసింధువులన్న పేరుతోనే వ్యవహరింపజేసుకున్నారు. ప్రపంచ పురాతన గ్రంథాల్లో ఒకటైన ఋగ్వేదంలో వైదిక భారతదేశానికి ఈ విశేషణమే అగుపిస్తుంది. ఆర్యులు ప్రముఖంగా వ్యవసాయదార్లు కనకనే సింధు నదీమ తల్లి అధ్యక్షతన అక్కడ ప్రవహించే ఆ నదులమీద వాళ్ళకున్న అవ్యాజప్రేమా, అగణిత గౌరవమూ మనం సులువుగానే అర్థం చేసుచేవచ్చు. ఆ సింధునది వాళ్ళ రాష్ట్రీయత్వానికీ సభ్యతకీ ఒక దృశ్య ప్రతీక.

"ఇమా ఆపః శివతమా ఇమా రాష్ట్రస్య భేషజీః ।
ఇమా రాష్ట్రస్య వర్ధనీరిమా రాష్ట్ర భృతోఽమృతాః ॥"

ముందుకు సాగుతూన్నపుడు ఈ నదుల్లాగే శివతమాలూ ఫల వర్ధనులూ అయిన చాలా నదులనే చూసినప్పటికీ వాళ్ళు, సప్తసింధువుల పట్ల సాంగత్యాన్నిగానీ గౌరవాన్నిగానీ మరిచిపోలేక పోయారు. ఈరోజుదాకా కూడా సింధువు (హిందువు) ఎవడైనా ఎక్కడున్నప్పటికీ కృతజ్ఞతా పూర్వకంగా ప్రతీకమాత్రంగా ఈ నదుల సన్నిధిని ఆవాహనంచేసి ఆత్మప్రక్షాళనం చేసుకుంటాడు—

"ఇమంమే గంగే యమునే సరస్వతి శుతుద్రిస్తోమగ్ం
సచతా పరుష్ణియా ।
అసిక్ని యా మరుద్వృధే వితస్తయార్జీకీ శృణుహ్యా
సుషోమయా॥"

"గంగేయమునే చైవ గోదావరి సరస్వతి ।
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥"

ఈ ప్రజలు వాళ్లు సింధుఘలని వ్యవహరించుకోడమే కాదు, చుట్టుపట్ల దేశాల వాళ్ళకి—రూఢిగా కనీసం ఒకళ్ళకి-'సప్తసింధువ'న్న పేరుతోనే వీళ్ళు తెలుసునని కచ్చితమైన దాఖలాలున్నాయి. సంస్కృత భాషలో ఉన్న 'స'కారం హైందవ, అహైందవ ప్రాకృతాలన్నిట్లోనూ 'హ'కారంగా మారడం కద్దు. హైందవ ప్రాకృతంలోనేకాక యూరోపియన్ భాషల్లో కూడా 'సప్త' అన్నపదం 'హప్త' కింద మారింది. హిందూదేశంలో 'హప్త' (వారం), యూరోపులో 'హెప్తార్కీ' అయింది; సంస్కృతంలో 'కేసరి' ప్రాచీన హిందీలో 'కేహరి' అయింది; 'సరస్వతి' పెర్షియనులో 'హరహ్వతి, అయింది, 'అసుర' ఏమో 'అహుర' అయింది. పురాతన పెర్షియన్లు 'అవెస్తా'లో మన రాష్ట్రం వైదిక నామాన్ని 'హప్తహిందువు'గానే చెప్పారు. ఈ విధంగా చరిత్ర ఉదయ కాలంలోనే మనం సింధుదేశస్థులమని ఖ్యాతి

అయ్యాం. పౌరాణికయుగంలో చాలా మంది విద్వాంసుల కీ విషయం తెలుసు. అనేకమ్లేచ్ఛ భాషలు సంస్కృతభాష మొలకలే అన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ భవిష్యపురాణం ఈ విషయాన్నే ఉట్టంకించింది–

"సంస్కృతస్యైవ వాణీ తు భారతం వర్షముహ్యతామ్ ।
అన్యే ఖండే గతా సైవమ్లేచ్ఛాహ్యానందినోఽభవన్ ॥
పితృ పైతర భ్రాతా చ బాదరః పతిరేవచ ।
సేతి సాయావనీ భాషా హ్యశ్వశ్చాస్యస్తథాపునః ॥
జానుస్థానే జైనశబ్దః సప్తసింధు స్తథైవ చ ।
హ స్తహిందుర్యావనీ చ పునర్జ్ఞేయా గురుండికా॥"

(ప్రతిసర్గపర్వం అధ్యాయం 5)

పెర్షియన్లు వైదికార్యుల్ని హిందువులు అనే పిలిచేవాళ్ళన్నది కచ్చితం. మనం ఎవరి ద్వారా మునుపు ఎరగని విదేశీయుల పరిచయాన్ని పొందుతామో వాళ్లు ఆ విదేశీయుల్ని ఏ పేరుతో వ్యవహరిస్తే ఆ పేరుతోనే మనమూ వ్యవహరిస్తాం అన్న మాటని గుర్తుంచుకుంటే, ఆ కాలంలో బహుదూరంగా ఉన్న దేశాలవాళ్లు కూడా మనల్ని పెర్షియన్లు పిలిచినట్లే హిందువులు అనే వ్యవహరించి ఉండవచ్చునని నిస్సంకోచంగానే ఉపసంహరించుకోవచ్చు. ఇంతే కాదు, ఆ రోజుల్లో సప్తసింధు ప్రాంతాల్లో విరళవిరళంగా ఉన్న ఆదిమవాసులు కూడా తమతమ స్థానిక మాండలికాల్లో పైన చెప్పిన భాషా సూత్ర రీత్యా ఆర్యుల్ని హిందువులనే ఎరిగి ఉంటారు. వైదిక సంస్కృతం నుంచి ఉద్భవించిన ప్రాకృతాలు ఈ సింధువులకింది తరాలవాళ్ళకీ, వాళ్ళలో కలిసిపోయిన వాళ్ళకీ, వాళ్ళతో సాంకర్యం చెందిన వాళ్ళకీ వ్యావహారిక భాషలయిన దగ్గర్నుంచీ ఏ విదేశీయుల ప్రభావం లేకుండానే వాళ్ళను వాళ్లు హిందువులనే వ్యవహరించుకొని ఉంటారు.

దీనికి కారణం సంస్కృత 'స'కారం హైందవ, అహైందవ ప్రాకృతాల్లో 'హ'కారంగా పరిణమించడమే. ఇలాగ గ్రంథప్రామాణ్యం దృష్ట్యా మన జాతి పూర్వపితరులు మన జాతికి రాష్ట్రానికి బారసాల నాడే సప్తసింధువన్న నామకరణం చేసారన్నమాట రూఢి అవుతోంది; అప్పటి రాజ్యాల ప్రజలు చాలా మంది మనని సింధువులు (హిందువులు) గానే ఎరుగుదురు కూడ.

## ఈ పేరు ఇంతకన్నా కూడా ప్రాచీనమే

ఇంతవరకూ గ్రంథ ప్రామాణ్యాన్ని ఆధారంగా తీసుకొని చర్చిస్తూన్నా అనుమాన ప్రామాణ్యాన్ని కూడా తడవకుండా ఉండలేము ఆర్యుల ఆది నివాసం గురించి ఇందాకా ఏ సిద్ధాంతాన్నీ మనం విశ్వసనీయంగా భావించలేదు. కానీ చాలా మంది నమ్ముతూన్న ఆర్యుల హిందూదేశ ప్రవేశాన్ని గూర్చిన సిద్ధాంతాన్ని అంగీకరిస్తే ఈ వలస స్థావరంలో కొత్త సన్నివేశాలకి వాళ్ళు పెట్టిన పేర్లు ఎలా వ్యవహారంలోకి వచ్చాయి అన్న సహజమైన కుతూహలం మనకి కలిగి తీరు తుంది. ఈ పేర్లనన్నిట్నీ వాళ్ల భాషలోనే రూపొందించారా? అలాగ చేయగలిగే ఉంటారా? మనం ఏదో ఒక కొత్త సన్నివేశాన్ని చూసినప్పుడు కానీ ఒక కొత్త ప్రదేశంలో ప్రవేశించినప్పుడు కానీ స్థానీయులు వాటిని ఏ పేర్లతో పిలుస్తారో ఆ పేర్లే మనం ఉపయోగిస్తామన్న మాట వాస్తవమేగా. మన ఉచ్చారణ దక్షతా, రుచీ కొంత కొంతగా ఆ పేర్లని మార్చ వచ్చునే మోకాని పూర్తిగా అవి రూపు మార్చేసుకోవు. బహుతక్కువ జనభా ఉన్న కన్నెవలసల్లో స్థావరాలు స్థాపించుకొనీ సందర్భంలో అక్కడి సన్నివేశాల్ని స్మృతి రీత్యా మనకి సుపరిచితమైన పేర్లతో వ్యవహరించడమే జరుగుతూండటం కూడా కద్దే. కానీ ఈ పెట్టిన పేర్లు స్థానీయులు

కూడా వాడుతూంటేనే ఇది సంభవం. అలాటి సందర్భాల్లో కూడా కొత్తగా కనుక్కొన్న దృశ్యాల్ని స్థానీయమైన ప్రచలిత నామాలతోనే వ్యవహరించడం సర్వసామాన్యంగా జరుగుతూంటుంది. సప్తసింధు ప్రాంతం జన బాహుళ్యం కాకపోయినా విభిన్న జాతులకి ఆలవాలమై ఉండేది అని మనకి రూఢిగా తెలుసు వాళ్ళలో కొంతమంది, ఆగంతకులకి స్నేహితులుగా వ్యవహరించారు; చాలా మంది, మార్గదర్శకులుగా కూడా వ్యవహరించి అక్కడి సన్నివేశాల స్థితిగతుల్నీ, నామరూపాల్నీ పరిచయం చేసారన్నమాట సత్యదూరమేమీ కాదు. విద్యాధరులు, అప్సరసలు, యక్షులు, రాక్షసులు, గంధర్వులు, కిన్నరులు అందరూ పూర్తిగా బద్ధశత్రుత్వాన్ని ప్రకటించిన వాళ్ళేంకాదు. సరికదా అప్పుడప్పుడు వాళ్ళు సుహ్నత్తుల్లాగ ఉదారంగా ప్రవర్తించినట్టు కూడా ప్రమాణాలు ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో స్థానీయులు ఈ నదీమమతల్లులకి పెట్టిన చాలా పేర్లని ఆర్యులు సంస్కృతీకరించి ఉంటారని మనం అనుకోవడంలో విడ్డూరం ఏమీ ఉండదు. భాషలోనూ జాతిలోనూ సంలీనం చేసుకుంటూ వ్యాపించిన ఆర్యుల ఈ ప్రవర్తనకి చాలానే దృష్టాంతాలు ఉన్నాయి: శలకంటకట, మలయ, మిళింద, అలసద (అలెగ్జాండ్రియా), సులువ (సెల్యూకస్) మొదలైనవి. ఇదే సత్యమైతే, మూలవాసులకి ఈమహాసింధువు మొదట్నించీ 'హిందువు'గానే ఉండగా ఆర్యుల ఉచ్చారణ ప్రత్యేకత హకారాన్ని సంస్కృతీకరించి సహకారంగా మార్చి 'సింధువు'గా ఉత్తరోత్తరా అయిందేమో ననిపిస్తుంది. అలాగ ఈ దేశానికీ, ఈ దేశవాసులకీ చిరకాలంనుంచీ వస్తూన్న పేరు హిందువే కాగా వైదికమైన సింధు నామమే హిందుపదంనుంచి ఉత్పన్నమై ఉంటుంది. సింధునామ సనాతనత్వం ఇతిహాసం తాలూకు తొలి సంధ్య అయితే హిందూనామ పురాతనత్వం పురాణాలు కూడా అంచనా వేయలేనంత పూర్వీకం అన్నమాట.

## హిందువులూ-ఒక రాష్ట్రమూ

అత్యంత పరాక్రమవంతులైన సింధువుల (హిందువుల) కార్యకర్మలు పంచనద (పంజాబు) గర్భానికే సీమితం కాలేదు. దానికి అవతల ఉన్న విశాల సారవంత భూములు బలవీర్యాలున్న ఒక జాతి ప్రోద్యమాన్ని ఆహ్వానిస్తున్నట్టు నిలిచి ఉన్నాయి. హిందువుల సంఘాలు ఒకటి తర్వాత ఒకటి తమతమ ప్రథమ స్థావరాల్ని వదిలి శ్రేష్ఠకార్యాల్ని నిర్వహించాలన్న ఉత్సాహంతో ద్విగుణీకృత చైతన్యంతో యజ్ఞాగ్ని ధ్వజాన్ని ముందు పెట్టుకొని స్వల్పజన సముదాయాలున్న అవిశాల, అకృష్ట భూముల్ని శీఘ్రమే సొంతంచేసుకున్నాయి. కీకారణ్యాలు సాగుభూముల్లాగ మారాయి; పట్టణాలు ఉద్భవించాయి; రాజ్యాలు వెలసాయి. మనిషి హస్తస్పర్శతో కాసట బీసటగా దుర్గమంగా ఉన్న ప్రకృతి కళకళలాడింది. కానీ ఈ కార్యాల్ని నిర్వహించేటప్పుడు వైయక్తిక స్వభావాలకీ నూతన పరిసరాలకి ఈడైన రాజకీయ సూత్రాల్నే ఉపయోగించారు. అవి కేంద్రీకృతం కాలేదు అంతగా. కాలం గడుస్తూన్న కొద్దీ, కొత్తస్థావరాల మధ్యదూరాలు పెరుగుతున్నకొద్దీ, అభ్యుదయోన్ముఖులైన విభిన్న జాతుల్ని తమలో కలుపుకుంటూన్న కొద్దీ ఆ వలసస్థావరాలు రాజకీయంగా స్వయం పాలక సంస్థలయ్యాయి. కొత్త సంబంధాలు పాత చుట్టరికాల్ని తుడిచి పారెయ్యలేదు కానీ అవి బాగా ఘనిష్ఠంకాడంతో పురాతన నామ రూపాలు నూతన నామ రూపాలకి చోటు చేసాయి. కొంత మంది కురువులనీ, మరికొంత మంది కాశీయులనీ, వైదేహులనీ, మాగధులనీ తమను తాము వ్యవహరించు కోడం ప్రారంభించడంతో సనాతనమూ ప్రాథమికమూ అయిన సింధు నామం (హిందు) మరుగున పడటమేకాక కొంత కాలానికి మరచి పోడం కూడ జరిగింది. అలాగని రాష్ట్రీయ సాంస్కృతిక ఐక్యత తాలూకు భావన

పూర్తిగా మటుమాయం అయిందని చెప్పలేం. కాని దానికి కొత్త నామ రూపాలు మాత్రం వచ్చాయి. ఆ నామరూపాల్లో ముఖ్యమైనది చక్ర వర్తి వ్యవస్థ ఒకటి. సింధువుల ఏక సామ్రాజ్య స్థాపన చేయాలన్న తపన, పరాక్రమ వంతుడైన అయోధ్యా రాజకుమారుడు రాముడు లంకలో విజయపతాకనెగురవేయడంతో ఆసేతు హిమాలయాన్ని ఏకసార్వ భౌమత్వంలోకి తీసుకురాడంతో ఒక పరాకాష్ఠకి చేరి ఫలోన్ముఖం అయింది. ఎదురు లేని విజయాశ్వం ఏ రోజు నైతే అయోధ్యలో ప్రవేశించిందో, శ్వేతచ్ఛత్ర లాంఛనాలు రామచంద్రుడి రాజ సింహాసనం మీద ఏ రోజునైతే వెల్లివిరిసాయో, ఏ రోజున ఆర్య రాజ కుమారులే కాక దాక్షిణాత్యులైన హనుమ సుగ్రీవ విభీషణులు కూడా ప్రణయ పూర్వకంగా దాసోహం అని అన్నారో ఆ రోజే హిందూ ప్రజలకి నిజమైన పుట్టిన రోజు. అదే మనకి నిజమైన రాష్ట్రీయ పర్వదినం. ఎందు కంటే ఆర్యులూ అనార్యులూ ఒక తాటి మీద నిలిచి ఒకే సేత కింద బంటులై ఒకే రాష్ట్ర ప్రజలుగా భావించు కున్నారు కనక. పూర్వతరాల వాళ్ళ ప్రయత్నాలకి తలమానింగా నిలిచిన సంఘటన ఇది. ఈ సంఘటిత ప్రజానీకం ఒక కొత్త ఉద్దే శాన్ని, ఒకే రాష్ట్ర సంజ్ఞనీ, ఒకే ధ్యేయాన్నీ తర్వాతి తరాల వాళ్ళ ముందు ఉంచాయి. తర్వాతి తరాలు తెలిసి ఉన్నా తెలియక పోయినా దాన్ని పరి రక్షించడానికే పరాక్రమించాయి, ప్రాణాలను అర్పించాయి కూడ.

ఇతర నామాలు

సంపూర్ణంగా ఏ వెలితీ లేకుండా ఒక పదం ఒకానొక సంఘ టిత భావాన్ని ఆపాత చిత్రణం చేయగలిగిందంటే ఆ సంఘటిత భావం మరికొంత బలాన్ని పుంజు కోగలుగుతుంది కూడా. ఆసింధు సాగ రాన్ని ఒకే రాష్ట్ర ఖండంగా మూర్తీ భవింప జేసిన ఈ విస్తృత

సంఘటనానికి ఆర్యావర్తం, బ్రహ్మావర్తం అన్న పేర్లు పూర్తిగా సరి పడవు. పూర్వకవులు ఆర్యావర్తాన్ని హిమాలయ వింధ్య పర్వతాల మధ్య ప్రదేశం అనే నిర్వచించారు. ('ఆర్యావర్తః పుణ్యభూమి ర్మధ్యం వింధ్య హిమాలయోః) ఈ పేరు, దానికి కారణమైన పరి స్థితులకే మాత్రమే సరిపోయింది. అందుకనే అది ఆర్యుల్నీ అనా ర్యుల్నీ ఏకజాతిగా చేసిన రాష్ట్రానికి యుక్తమైన నామంకాలేదు. వింధ్యాద్రిశిఖరాల్ని దాటి వ్యాపించిన సభ్యతా సామ్రాజ్యానికి ఈ పేరు అసలేయుక్తంకాదు పై నిర్వచనం దృష్ట్యా. హిందూ రాష్ట్రం వ్యాపక భావాన్ని వ్యక్తీకరించడానికి యుక్తమైన పదం ఒకటి లేదన్నలోటు భరతవంశీయుల సార్వభౌమత్వంలో దరిదావుగా తీరింది: ఈ భరతుడు వేదకాల భరతుడా, జైన భరతుడా అన్న మీమాంసనీ, ఆయన పాలించిన కాల నిర్ణయం గురించిన తర్జన భర్జనల్నీ చెయ్య కుండా ప్రస్తుతానికి మనం ఆర్యావర్త ప్రజలూ దక్షిణాపథ ప్రజలూ తమ సంయుక్త మాతృదేశాన్ని, సమాన సంస్కృతిని భరతుడి పేరిట పిలవడానికి ఇష్టపడేవాళ్ళని మాత్రం తెలుసుకుంటే చాలు. ఈ విధంగా దక్షిణానికి వ్యాపించిన దేశ కేంద్రం సహజంగానే సప్త సింధువులనుంచి గంగాతీరానికి మారింది. ఆ కారణంగానే ఆ సేతు హిమాలయ ప్రాంతాన్ని పుక్కిట పెట్టగలిగిన 'భరతఖండం' అన్న పేరు రాజకీయపరంగా పైచేయి నందింది; సప్తసింధువు, ఆర్యావర్తం, దక్షిణాపథం అన్న పేర్లు అడుగంటాయి. మనదేశం గూర్చిన విశాల భావన మన విద్వాంసుల మనోవీధిలో ద్యోతకమైన సమయంలో వాళ్లు మనదేశానికి ఇచ్చిన నిర్వచనం ఈ విషయాన్ని మరింత ప్రస్ఫుటంచేస్తుంది: విష్ణుపురాణంలో ఉన్న అల్పశ్లోకంలో చెప్పిన తీరువుగా మన అనల్ప స్థానాన్ని వర్ణించిన శ్లోకం మరొకటి కన్ని

పించచు: 'సముద్రానికి ఉత్తరాన, హిమాలయాలకి దక్షిణాన ఉన్న భూమి భరతవంశీయుల స్థానమై భారతదేశం అయింది' అని—

"ఉత్తరం యత్సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణమ్ ।
వర్షం తద్భారతంనామ భారతీయత్ర సంతతిః ॥"

(విష్ణు పురాణం)

**నామకరణం ఎలా జరిగింది :**

కానీ భరతవర్షం అన్న ఈ కొత్తపేరు మన బారసాలనాటి సింధు (హిందు) నామాన్ని పూర్తిగా మాపివెయ్యలేదు. మన పూర్వ పితరులకి జీవ రసాన్ని స్తన్యంగా ఇచ్చిన సింధునదీమతల్లిని మరచి పోయేట్లా కూడా చెయ్యలేదు. సింధునదీతీరాన ఉన్న సరిహద్దు రాష్ట్రాలు ఇప్పటికీ పురాతనమైన సింధు రాష్ట్రం పేరిటనే వ్యవహృతం అవుతున్నాయి. సంస్కృత సాహిత్యం అంతటా సింధు సౌవీరులు మన రాజ్యంలో ముఖ్యులుగానే పరిగణించడం మనకు విదితమే. మహా భారతయుద్ధంలో సింధు సౌవీరరాజు పాత్ర ప్రముఖమైనది; ఆ రాజు భరతవంశజులకి చుట్టం కూడా. సింధురాష్ట్రం ఎల్లలు కాలానుగుణంకా మారుతూ వస్తూన్నప్పటికీ ఆనాడూ ఈనాడూ కూడా వాళ్ళ మాట్లాడేభాష ముల్తాన్ నుంచి సముద్రందాకా నివసించే వాళ్ళని ఒక ప్రత్యేక ప్రజగా గుర్తించేలా చేస్తుంది. ఆ భాషకున్న 'సింధీ' అనే పేరు దాన్ని మాట్లాడే ప్రజలు 'సింధువుల'ని ఢంకా మోగించినట్టు చెప్పక చెబుతోంది. అందుకనే వాళ్ళు హిందూ ప్రజల సంయుక్త సామ్రాజ్యంలో భౌగోళికంగానూ రాజకీయంగానూ కూడా భాగస్వాములే. భరతఖండమన్న విశేషనామం మన జన్మకాల నామాన్ని మనదేశంలో మరుగుపడతల్లోకి త్రోసినప్పటికీ విదేశీయులు

మాత్రం ఈ కొత్తపేరుకి ఎక్కువ విలువ ఇయ్యలేదు. మన సరిహద్దు రాష్ట్రాలకి మునుపటి పేర్లే కొనసాగుతుండడంవల్ల అవెస్తీయ పారసీకులూ, యూదులూ, యవనులూ మొదలైన వాళ్ళందరూ ఇప్పటికే మన పురాతన నామం సింధు, హిందు పదాల్నే మనపట్ల ఉపయోగిస్తారు. వట్టి సరిహద్దు సింధు తీరప్రాంతాన్నేకాదు, మొత్తం వర్ధిల్లిన రాష్ట్రాన్నే సింధునామంతో వాళ్ళు వ్యవహరిస్తున్నారు. అవెస్తీయ పారసీకులు మనల్ని హిందువులని ఎరుగుదురు; గ్రీకులు పరుషమైన ఊష్మ హకారాన్ని 'ఇ' కారంగా మార్చి 'ఇండోస్' అని వ్యవహరిస్తారు. ఈ గ్రీకుల ద్వారా మిగిలిన యూరోపు, ఆ తర్వాత అమెరికా మనల్ని హిందువులుగా, ఇండియన్లుగా ఎరుగుదురు. మనతో చాలాకాలం ఉన్న హూవాన్‌త్సాంగ్ మనల్ని షింతూలని, హిందూలని వ్యవహరించాడు. పార్థియన్లు ఆఫ్ఘనిస్తాన్‌ని శ్వేతభారతం అని పిలుస్తారన్నది ఒక్కటే అపవాదంగా తీసుకుంటే ఇక ఏ విదేశీయులూ మన పుట్టుకనాటి పేరుని కాదని భారతమని పిలిచిన పాపాన పోలేదు. ఈనాటిదాకా ప్రపంచం మొత్తం మనల్ని హిందువులుగా, మన గడ్డని హిందూస్థానంగా మాత్రమే ఎరుగును. వేదకాలంలో మన పూర్వపితరులు ఎంపికచేసిన ఈ నామాన్ని వాళ్ళమీద గౌరవం కొద్దీ అవతలి వాళ్ళందరూ ఈనాటికీ మన్నిస్తూనే ఉన్నారన్నమాట.

ఒకడు తనని ఇతరులు ఏపేరెట్టి పిలవాలని ఇష్టపడతాడో ఆ పేరుకన్నా ఇతరులు అతన్ని ఏపేరెట్టి పిలుస్తారో ఆ పేరే ప్రచలితం అవుతుంది. ఇది పేర్ల తాలూకు స్వభావం. అసలు పేరు ఇతరుల కోసమేకదా. పృథగాత్మలకి నామరూపాలు లేవు, మార్పులేదు. కాని అవి పరస్పరం సంపర్కాన్ని పొందినప్పుడు మాత్రమే పేరూ పిలవడమూ అన్న అవసరాలు పుడతాయి. ఆట ఆడటానికి ఇద్దరు కావాలి కదా. లోకం ఒక ఉపాధ్యాయుణ్ణి అష్టావక్రుడనీ, ఒక

వీదూషకుణ్ణి అంజిగాడనీ వ్యవహరించిందంటే ఆ వ్యక్తి ఇష్టానిష్టాలతో జోక్యం లేకుండా అదే పేరు అందరి నోళ్ళలోనూ ఆడుతుంది. లోకం పెట్టిన పేరు మన ఇష్టానికి వ్యతిరేకం కాకపోతే అది తప్పకుండా మన ఇతర పేర్లని మాటుకి తోసేస్తుంది. హాగే ముజుందారు, పేష్వే అనే పేర్లు దీనికి ఉదాహరణలు. లోకం మన మహత్తునీ స్నేహాశీలాన్నీ జ్ఞప్తికి తెచ్చే పేరుతో మనని వ్యవహరిస్తూంటే ఆ పేరు తతిమ్మా పేర్లని పక్కకి నెట్టటడమేకాక అదే నిలుస్తుంది కూడా. ఎప్పటికేనా మనల్ని మిగతా లోకంతో ముందస్తిగా సంపర్కం లోకి, ఆ తర్వాత భీకర సమరంలోకి ఆకర్షించిన పరిస్థితుల ప్రాబల్యంతో కలిసి పైన చెప్పిన నామ స్వభావసూత్రం ప్రీతిపాత్రం అయిన భరతఖండం అన్న పేరుని కూడా వెనకకు నెట్టేసి హిందూ దేశ మన్న పేరునే మళ్ళీ ద్విగుణీకృత బలంతో స్థిరం చేసింది.

## అంతర్దేశీయ జీవనం

బౌద్ధ మతోదయనికి పూర్వం కూడా హిందువులకి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండేవి; అప్పటికే హిందువుల లోక సంగ్రహణ కార్యాలు ఎంత ఉన్నత స్థాయిని చేరుకున్నాయో తెలిసికోడానికి దేశాభిమానులైన మన ధర్మ శాస్త్రప్రణీతల్లో ఒకళ్లు చేసిన ఈ ఉద్ఘోషణ వినండి—

> "ఏతద్దేశ ప్రసూతస్య సకాశాదగ్రజన్మనః।
> స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవాః॥"
>
> (మనువు)

(ఈ దేశంలో ఉద్భవించిన విద్వాంసుల నుంచి భూమిమీద ఉన్న సర్వమానవులూ స్వధర్మాల్ని సౌశీల్యాన్ని నేర్చుకోండి)—

ఇలాగ అంతర్దేశీయ బాంధవ్యాలు బౌద్ధమతోదయానికి ముందే ఇంత ఉచ్ఛ్రేత్తుగా ఉన్నప్పటికీ ప్రస్తుత చర్చనిమత్తం బౌద్ధమతోదయానికి తర్వాతి అంతర రాష్ట్రీయజీవనమే మనకు ఆవశ్యకం. ఎందుకంటే, అప్పటికి మనదేశంలో రాజకీయ సంరంభం విస్తరణకి వీలున్న దారులన్నీ తొక్కింది. కనక సహజంగానే ఆ రాజకీయ ఉత్సాహం ఎప్పుడూ చూడనంత ఎక్కువగా పొంగి పొరలింది. అదీగాక ఇతరులతో సంబంధాలు మునుపటికన్నా ఇప్పుడు ఎక్కువ ఆవశ్యకం, ఉద్దండమూ అయ్యాయి. ఈ రాజకీయ పరిస్థితులకితోడు, ధర్మచక్రాన్ని నడిపించాలని చేస్తూన్న మహత్తర దివ్యోద్యమం హిందూ దేశాన్ని అప్పటి జ్ఞాత ప్రపంచం తాలూకు కేంద్రంగా చేసింది. మిసర్ నుంచి మెక్సికోదాకా ఉన్న అసంఖ్యాక జనానీకానికి సింధుదేశం దేవతలకీ, దేవతాస్వరూపులైన మహాత్ములకి నిలయంగా అయింది. దూర దూర తీరాల నుంచి చాలామంది యాత్రికులు ఇక్కడకు సందర్శనార్థం తండోపతండాలుగా వచ్చారు; చాలామంది విద్వాంసులూ, ఋషులూ, మహాత్ములూ ఇక్కడ నుంచి అప్పటి జ్ఞాత ప్రపంచాన్ని చుట్టి వచ్చారు. బాహ్య ప్రపంచం మనల్ని సింధు దేశస్థులు గానీ వ్యవహరిస్తూండడం వల్ల ఈరాకపోకలు ఆ పేరునే తతిమ్మానామాల్లో కల్లా ప్రముఖంచేసాయి. వివిధ రాష్ట్రాలతో రాజకీయ, రాజనైతిక ఉత్తర ప్రత్యుత్తరాలు చేయవలసినప్పుడల్లా భరతదేశమన్న పేరుతోబాటు హిందూదేశమన్న పేరుకూడా వాడవలసిన అవసరం పడేది. ఎందుకంటే, పైదేశాల వాళ్లందరూ ఎఱిగినది మన హిందూనామాన్నే కనక. అప్పుడప్పుడు

దేశ మన్న పేరు కూడా వాడవలసిన అవసరం పడేది. ఎందుకంటే, పైదేశాల వాళ్ళందరూ ఎరిగినది మన హిందూనామాన్నే కనుక. అప్పుడప్పుడు భరత ఖండమన్న పేరు పూర్తిగా వదిలేసి కూడా హిందూదేశం అనేవాడటం జరుగుతూండేది ఆ ఉత్తర ప్రత్యుత్తరాల్లో.

బౌద్ధ మతాభ్యుదయం హిందూమతాన్ని ప్రపంచమంతటా ఇంతగాను ప్రతిష్ఠితం చేసి మనల్ని మనం హిందువులుగా వ్యవహరించు కొనేలా చేసింది. విడ్డూరం అనిపించినా, బౌద్ధమత పతనం దీన్ని మరింత ప్రముఖంచేసింది.

## బౌద్ధమత పతనం

బౌద్ధమత పతనానికి ముఖ్యమైన కారణం ఒకటి చరిత్రకారుల దృష్టిలో పడలేదని పిస్తుంది. కాని మన హిందుత్వచర్చకి దీనికి సుదూర సంబంధం మాత్రమే ఉంది కాబట్టి ఈ విషయాన్ని గురించి పరిపూర్ణంగా ఇక్కడ చెప్పడానికి వీలులేదు. ఇక్కడ మనం చేయ గలిగిన దల్లా టూకీగా చెప్పడం మాత్రమే. ఈ చరిత్ర చెప్పడానికి సమర్థులైన వాళ్ల దీన్నిగురించి విశదీకరించకపోతేమనమే ఏదో సందర్భం చూసుకొని ఆ పనిచేయాల్సి ఉంటుంది. తత్వశాస్త్రీయ విభేదాలే మనదేశాన్ని బౌద్ధమతానికి ఎదురుతిరిగేలా చేసిందని అనగలమా? పూర్తిగా ఇదే కారణం మాత్రం కాదు. ఎందుకంటే, ఈ తేడాలు ఎప్పటి నుంచో ఉంటూ వస్తూన్నప్పటికీ రెండూ సమ ఉజ్జీగానే పెంపొందాయి కూడా. పోనీ బౌద్ధ విహారాల్లో ప్రారంభమైన అనాచారాలూ వ్యభిచారాలూ, వీటితో విహారాల్లో ఏర్పడ్డ ధర్మశూన్యతా పతనానికి హేతువులయ్యాయా అంటే అదీ పూర్తి కారణంగా చెప్ప లేమనే చెప్పాలి. ఎందుకంటే, కొన్ని విహారాల్లో ఇటువంటి దౌర్భాగ్య

వ్యభిచారానికి లొంగిన స్త్రీ పురుషులు పరాన్నజీవులై అప్రతిష్ఠకరాలైన పనులు చేస్తూన్నప్పటికీ ఆధ్యాత్మికసింహసదృశులైన అర్హతలూ భిక్కువులూ వాళ్ల పరంపరా పూర్తిగా నశించి పోలేదు. అదీగాక ఈ దౌర్భాగ్యం బౌద్ధ విహారాలకే పరిమితం కాదు కదా! ఇవీ, ఇటువంటి ఇతర అవగుణాలూ బౌద్ధమత ప్రాబల్యాన్ని ధ్వంసంచేసి ఉండేవికావు. బౌద్ధ మతవ్యాప్తి తాలూకు రాజకీయ పర్యవసానాలు రాష్ట్ర పౌరుషానికీ, జాతి మనుగడకీ గొడ్డలిపెట్టు కాదమే అది విచ్ఛిన్నమైనాశనం కాడానికి ముఖ్య కారణం. శాక్యసింహుడి జీవితంలో జరిగిన ఒక సంఘటన రాబోతూన్న దుఃస్థితినీ, దుర్గతినీ నాటకీయంగా ముందే సూచించింది: బౌద్ధమత మందిరానికి పునాది వేయబోతూన్న తరుణంలో శాక్యుల తాలూకు ఒక చిన్న రాజ్యానికి పట్టిన దుర్గతి శాక్యసింహుడికి తెలియజేయడం జరిగింది. అప్పటికే జాతికుసుమాల్ని భిక్కు సంఘంలో ప్రవేశింప జేసాడాయన. అందుకనే శాక్యసింహుడు జీవించి ఉండేగానే శ్రేష్ఠ వీరులెవ్వరూ లేని ఆ చిన్న శాక్యరాజ్యం బలవంతులూ సమర వీరులూ అయిన పరాయి వాళ్ళ కైవసం అయిపోయింది. ఈ వార్తని బుద్ధుడు ఉదాసీనంగా ఉండి విన్నాడని చెప్తారు. తర్వాత శతాబ్దాలు గడిచాయి; శాక్యరాజ కుమారుడు 'లోకజిత్'గా ప్రఖ్యాతి పొందాడు. ఆయన శాక్య రాజ్యం ఎల్లలు వ్యాపించి ఇండియా అంతట్నీ ఆక్రమించాయి; కాన్యాత్మకమైన న్యాయమో అన్నట్టుగా కపిలవస్తు రాజ్యానికి ఆనాడు ఏర్పడిన దుఃస్థితే ఈనాడు భరత వర్షాన్ని కబళించింది. శాక్యులు వాళ్ళ రక్తసంబంధీకులకే లొంగిపోతే భరత వర్షం బలవద్యోధులైన లిఛ్ఛిలకీ హూణులకీ బానిస అయిపోయింది. ఈ వార్త ఏదో విధంగా బుద్ధుణ్ణి చేరి నప్పటికీ ఆయన బహుశా అప్పటిలాగే ఉదాసీనుడుగానే ఉండి ఉండేవాడు. కానీ తటిమ్మా హిందువులు అంత సమత్వంతో రాష్ట్ర హాని సత్వం

అనే ఈ విషచషకాన్ని పెదవుల దగ్గర పెట్టుకోలేరు. ఆ ఆక్రమణ కారుల క్రౌర్యాన్ని అహింసాపన్నాలు పల్లిచడంతో అధ్యాత్మిక భ్రాతృత్వంతో మాన్పించవచ్చునని కానీ, వాళ్ళ కత్తి వాదరని మృదుతాళ పత్రాలతో, ఛందో మంత్రాలతో కుంఠితం చేయవచ్చునని కానీ కూడా అనుకోలేరు. మానప సౌభ్రాతృత్వం చేసిన సేవనుకానీ, దాని దివ్యోద్దేశాన్ని కానీ తెగడుదామని కాదుకదా కించ పరుద్దామని కూడా మాకు ఏకోశానా లేదు. మేము చెప్పదలుచుకొన్న దల్లా చరిత్రను అధ్యయనం చేసి ఏ విద్యార్థీ ఉపేక్షచేయలేనంతగా కనిపించే దాని తాలూకు బలహీనతనిగురించి. దీన్ని పూర్వపక్షంచేస్తూ హిందూ దేశాన్ని ఏలేరని తెలిసిన మహారాజుల్లోనూ చక్రవర్తుల్లోనూ గొప్ప వాళ్లందరూ బౌద్ధయుగానికిచెందినవాళ్లే అని చెప్పచ్చు ఎవరేనా. కానీ 'ఈతెలిసినది ఎవరికి ? యూరోపియన్లకి, వాళ్ళ ఆలోచనాసరళినీ, చూడక పూర్వమే ఏర్పరచుకున్న వాళ్ళ భావాల వైఖరినీ తమకు తెలియకుండానే జీతించుకొన్న వాళ్ళకీను. ఒక కాలంలో దశాలల్లో చెప్పే చరిత్ర మహమ్మదీయుల ఆక్రమణ పర్వంతో ప్రారంభమయేది అదిరాసిన ఆంగ్లేయ సగటు రాతగాళ్లకి మన పూర్వ జీవనంగురించి బొత్తిగా తెలియక పోడమే దీనికి కారణం ఈమధ్యనే యూరోపియన్లలోక జ్ఞానం బౌద్ధమతోదయందాకా భూతకాలంలోకి విస్తరించింది. వాళ్ళనే అనుసరిస్తూన్న మనమూ దానినే మన చరిత్ర ప్రారంభంగా, మన చరిత్రలో గొప్ప ఘట్టంగా అనుకుంటున్నాం. నిజమేమిటంటే ఇది, మన చరిత్రకి మొదలు కాదని. బుద్ధుడన్నా ధర్మమన్నా సంఘమన్నా ప్రేమనురాగ గౌరవాలు చూపించడంలో మన మెవ్వరికీ తీసిపోము. ఆ బుద్ధుడూ, ధర్మమూ, సంఘమూ అన్నీ మనవే. వాళ్ళ ఔన్నత్యాలూ మనవే, వాళ్ళ అపజయాలూ అపరాధాలూ కూడా మనవే. దేవప్రియుడైన అశోకుడు గొప్పవాడు. అంతకన్నా గొప్పవి

బౌద్ధభిక్కువులు చేసిన పనులు. కానీ అంత కన్నా మహత్తరం కాక పోయినా అంత గొప్పపనుల్నీ అంత పవిత్రమైన పనుల్నీ పాలనా దక్షతని ప్రకటించే పనుల్నీ చేసిన వాళ్లు అంతకుముందు ఉన్నారు; ఆ అగ్రగణుల అడుగు జాడల్లో నడవబట్టే నిజానికి ఇంతటి వాళ్లు వీళ్లు అయ్యారు. అందుకనే మనం, మన జాతి పౌరుషం ఔదార్యం శౌర్యాల తోనే ప్రారంభమై అంతమై పోయిందని అనుకోము. వాళ్ళ బౌద్ధమతా వలంబనమూ దానికి కారణంకాదు. బౌద్ధమతం పొందిన జయాలు ప్రత్యక్ష భౌతికలోకానికి సంబంధినవి కావు : ఈ లోకంలో మట్టితో తయారైన కాళ్ళు ఎక్కువ సేపు నుంచోలేవు ; ఇనుముకి సులభంగానే పదును పెట్టించ వచ్చు ; ఇక్కడ దాహం ఎంత నిజమూ నిర్బంధ కరమూ అంటే అది స్వర్గంలో నిరంతరమూ ప్రవహిస్తాయని చెప్పే చిత్రలిఖితాలైన నదుల బొమ్మ నీళ్ళతో తీరేది కాదు. హూణులూ, శకులూ లావాపాతాల్లాగ, వర్ధిల్లిన అంత భాగాన్నీ దహించేస్తూన్న కాలంలో ఈ ఇహలోక సత్యాలు మన దేశ భక్తుల హృదయాల్లో ద్విగుణీకృత నిజప్రకాశంతో మెరిసాయి. తమ జాతి ఉన్నత ధ్యేయాలూ, సింహాసనాలూ, వంశాలకి వంశాలూ, తమ ఆరాధ్యదేవ తలూ – అన్నీ తమకన్నా అన్నివిధాలా – భాషలో, మతంలో, తత్త్వంలో, దయాగుణంలో, మానవదైవ గుణసంపత్తుల్లో–అతి న్యూన మైన బర్బర జాతిమూకల కాలికింద పడినలిగి పోతూంటే హిందువులు కళ్లారా చూసారు. వాళ్ళు ప్రేమించిన పవిత్ర భూమి, కండబలంలో మాత్రమే గరిష్ఠులైన ఆ క్రూర జాతి ఆక్రమణంతో పాడుపడిపోయి నశించడం చూసారు. ఆజాతి మతాన్ని రెండు ముక్కల్లో చెప్పొచ్చు : క్రోధగ్నీ, క్రూర ఖడ్గమూ అని. పర్యవసానం స్పష్టమే. బౌద్ధ తర్కంలో ఈ వికట భీకరద్వయానికి, ఈ అగ్ని ఖడ్గాల విచిత్ర మతానికి గుణపాఠం చెప్పగలిగే సూటి వాద్గం లేనేలేదక్కడీ

సృష్టమే. అందుకని జ్ఞానశక్తి మంతులూ క్రియా శక్తిమంతులూ అయిన మనజాతి నేతలు ఈ అపవిత్రాగ్నిని ఎదుర్కోడానికి పవిత్ర యజ్ఞాగ్నిని పునః ప్రజ్జ్వలింపవలసి వచ్చింది; వేద క్షేత్రాల్లో ఉన్న అస్త్ర శస్త్రఖనుల్ని తిరిగి తవ్వి కరాళకాళీ వేదిక మీద నూరి, కాలాత్మ అయిన మహాకాలుడు సంతుష్ట పడేలా చేయవలసి వచ్చింది. వాళ్ళు ఏది జరుగ వచ్చునని ఊహించారో అది జరిగి తీరింది పున రుజ్జీవితాలైన హిందువులనిశితాయుధాలు గడించిన గెలుపు తిరుగు లేచిది. హిందువుల గడ్డమీంచి విదేశీయుల్ని తరిమికొట్టిన విక్రమాది త్యుడూ, తార్తరీ నుంచి మంగోలియాదాకా ఉన్న ఆక్రమణ కారుల్ని వాళ్ళ స్థావరాలలోనే గెడ్డంపట్టుకు లాగి మరీ శిక్షించిన లలితా దిత్యుడూ ఒకేపనిని పూర్తి చేసారు. నీతి పన్నాలు చేయులేని పనిని శూరత్వం చేసి చూపించింది. ప్రజలు మళ్ళీ పూర్వపు మహత్తర ఉన్నతుల్ని చేరుకున్నారు; దాని ప్రభావం అన్ని క్షేత్రాల్లోనూ ప్రతి ఫలించింది. స్వేచ్ఛా శక్తీ బలవీరాలూ విజయోత్సాహాలూ మాత్రమే ఉజ్జీవింప చేయగలిగిన మహత్వ కవిత్వతత్త్వాలూ, కళాశిల్పాలూ కృషివాణిజ్యాలూ, పుష్ఠుగా వికసించాయి. సామాన్యంగా జరిగే అన్ని ప్రతి క్రియల్లాగే ఈ ప్రతిక్రియా తూచాలు తప్పకుండా ఏవే తప్పులు జరుగుతాయో ఆఅ తప్పులతో సహా పూర్తి అయింది. 'వైదిక ధర్మాన్ని ఉద్ధరించండి!' 'వేదాల్ని పునరాశ్రయించండి!' అన్న రాష్ట్రీయ్య నినాదాలు ఆకాశం పిక్కటిల్లేలా ప్రతిధ్వనించాయి. ఈ రాష్ట్రీయా రావం అత్యంతావశ్యకమూ అయింది, ముఖ్యంగా అది రాజకీయ అవసరం కనక.

## బౌద్ధమతం-సార్వజనీన మతం

బౌద్ధమతం మొట్టమొదటి సారిగా సార్వజనీనమైన మతాన్ని ప్రతిష్ఠించడానికి గొప్ప ప్రయత్నాన్ని చేసింది. "భిక్కువుల్లారా!

ప్రపంచం దశ దిక్కుల్లోనూ పయనించి సత్యధర్మమార్గాన్ని ఉపదేశించండి". నిజంగా, అది ధర్మనియమమే. దానికి ఏకుత్సితాభిప్రాయమూ లేదు; ఏ ధరణీకాంక్షా ధనకాంక్షా దాని జంగల్లో దాక్కొనిలేవు. కాని దాని నిర్వాహకాలు ఎంత గొప్పవైనా, పాశవిక ప్రవృత్తుల బీజాల్నికానీ, రాజ్యకాంక్షా బీజాల్నికానీ, స్వోత్కర్షా బీజాల్నికానీ మనుష్యుల మనస్సుల్లోంచి తొలగించి హిందూదేశం, కత్తిని పరిత్యజించి జపమాలని చేతబట్టే వీలుకల్పించి సురక్షితం చేయలేకపోయింది. అప్పటికీ, నలుగురికీ ఒరవడిగా ఉండేలా హిందూ దేశం "సత్యశాంతులు సంపాదించే విజయమే మిన్న-అస్త్రశస్త్రాలు గడించిపెట్టే విజయం కన్నా" అని తన శాంతి కాముకత్వాన్ని ఉద్ఘోషించింది. ఈ పథంలో పయనించాలని ఎంత ఉదాత్తంగా ప్రయత్నించిందంటే కామధనైక శీలుల కళ్ళల్లో వెటకారం దోబూచులాడింది. చిన్నచిన్న జలచరాలకి కూడా ప్రాణహాని కలగకూడదని, గుఱ్ఱాలకీ, ఏనుగులకీ పట్టే సీళ్ళను సహితమూ వదలబోయించాలని రాజశాసనాలే చెయ్యలేదా వాళ్ళు ? సముద్రాల్లో ఉన్న చేపల్ని కూడా పోషించడానికి సముద్రమధ్యంలో ధాన్యబలిని వేసే ఏర్పాటు చెయ్యలేదా వాళ్ళు ? ఇంతచేసినా చిన్నచేపని పెద్దచేప భక్షించడం మానింది కాదు ! హత్యాకాండని రూపుమాపడానికి ప్రాణత్యాగంచేసే మహోదాత్త ప్రయత్నమూ చేసి కత్తివాదర నెదుర్కోడానికి తాటి ఆకులు బాగా పెళుసని చివరికి తెలుసుకున్నారు. ఇండియా, ఆత్మతృప్తినిచ్చే ఆధ్యాత్మికమూ లేక రాజకీయపరమూ అయిన మనుగడ సాగించాలంటే తతిమ్మా ప్రపంచం తాలూకు నఖ దంతాలు రక్తసిక్తాలై ఎఱ్ఱగా ఉంటూన్నంతసేపూ, రాష్ట్రీయ జాతీయ విభేదాలు పెచ్చుపెరిగి పశుత్వాన్ని విజృంభింప జేస్తున్నంతసేపూ— రాష్ట్రీయ జాతీయ ఐక్యతాజన్యమైన పటిష్ఠతని మాత్రం పరిత్యజించకూడదు,

అందుకనే జ్ఞానపీరులూ కార్యశూరులూ అయిన నేతలు సర్వజన సౌభ్రాతృత్వం అనే క్షుద్రదేవతోపాసనం అంటే విసుగుచెంది దుఃఖ భూయిష్ఠులై వాపోయారు.

"యేత్వయా దేవ! నిహతా అసురాశ్చైవవిష్ణునా।
తే జాతా మ్లేచ్ఛరూపేణ పునరద్య మహీతలే॥ (1)
వ్యాపాదయంతి తే విప్రాన్ ఘ్నంతియజ్ఞాదికాః క్రియాః।
హరంతి మునికన్యాశ్చ పాపాః కింకిం న కుర్వతే॥ (2)
మ్లేచ్ఛాక్రాంతే చ భూలోకే నిర్వషట్కారమంగలే।
యజ్ఞయాగాది విచ్ఛేదాద్దేవలోక్రోవసీదతి॥" గుణాఢ్యుడు(3)

[(1) దైవమా! నీచేతా, విష్ణువుచేతా చనిపోయిన అసురులే ఇప్పుడు భూమిమీద మ్లేచ్ఛులుగా పుట్టేరు.

(2) వాళ్ళు జ్ఞాన శీలుల్ని వధిస్తున్నారు; యజ్ఞాదిక కర్మల్ని మట్టుబెడుతున్నారు; మునికన్యల్ని అపహరించుకు పోతున్నారు. వాళ్ళు చెయ్యని పాపం అంటూ ఒకటి మిగిలిందా ఇంకాను?

(3) ఈ లోకం మ్లేచ్ఛా క్రాంతమయిందంటే యజ్ఞయాగాది మంగళ క్రతువులు విచ్ఛిన్నమై దేవలోకం నశించి పోతుంది.]

పరిపూర్ణ విశ్వాసంతో భిక్కువేషం వేసుకొని, కత్తిని వదిలి జపమాలని ధరించి, అహింసావ్రతాన్ని అవలంభించి ఉన్న అందమైన భూమిని భ్రష్టుపట్టించిన శకహూణుల మూకని సింధుతీరం దాటేంతదాకా తరిమికొట్టి, ఘనిష్ఠమైన రాష్ట్రీయ భావాన్ని ప్రతిష్ఠాపించిన తరువాత మన జాతినేతలు గట్టి రాష్ట్రభావనిష్ఠ ఉన్న మత మందిరాన్ని నిర్మించి నూతన మహారాష్ట్రానికి తోడుగావిస్తే ఎంతేనా పటుత్వాన్ని సంపాదించవచ్చునని సహజంగానే భావించారు.

అదీగాక, మనకీ పరాయివాళ్ళకి సమానంగా ఉన్న ప్రతీ గుణం వాళ్ళ నెదుర్కోడంలో అడ్డుపడి మనల్ని బలహీనం చేస్తుంది.

మనతో ఏ పోలికాలేని శత్రువుని కఠోరంగా ఎదిరించగలుగుతాము; మనలో ఏ గుణాలు మనకిష్టమో ఆ గుణాలన్నీ ఉన్న స్నేహితుణ్ణి అపరిమితంగా ప్రేమిస్తాము. సర్వజన సమత్వమూ అహింసా అనే నల్లమందు పట్టులతో, పాపాన్నీ నేరాన్నీ ఆక్రమణాన్నీ నిరోధించ గలిగే శక్తిని కూడా కోల్పోయిన ఇండియాలో అపరాధాన్ని ద్వేషించే గుణాన్నీ, అకుంఠితమైన నిరోధకశక్తినీ కలిగించాలంటే ఉపాసనా సామ్యం అసలు నామరూపాలు లేకుండా పోవాలి. ఉపాసనా మందిరం ఒకటే అయినప్పుడు ఆమె, తోటి మతానుయాయుల చేయి పట్టుకోవాల్సిన అగత్యం ఉండేది–ఆ తోటివాళ్ళ హస్తమే ఆమెను ఒక రాష్ట్రంగా మననీకుండా పీకనొక్కేసి ఊపిరాడకుండా చేసింది. ఇతరదేశాల క్రౌర్యాన్నీ పాశవిక అహంకారాన్నీ పారదోలాల్సింది పోయి కాంక్షనీ కామాన్నీ ఎగసనదోసి ఇండియాని రక్షారహితంగా, అతి విశ్వాసంతో పాపమేనా శంకించినంతగా హీనాతిహీనం చేసిన సార్వజనీనత్వంవల్ల ఒరిగేదేమిటి ? ఏమీలేదు; భవిష్యత్తులో రాష్ట్ర చైతన్య జన్యాలైన ధీరత్వమూ బలమూ మనకు పెట్టని గోడలౌతాయి. ఇప్పటిదాకా విపరీత పరిణామాలకే దారితీసిన సత్యాభాస కోసం హిందూదేశం తన జీవరక్తాన్ని ధారపోసింది.

**అప్పుడూ ప్రతిక్రియా సన్నాహం జరుగుత :**

ఇండియాలో బౌద్ధమతశక్తిని పునఃస్థాపించడానికి జరిగే ప్రయత్నాలు భయంకరమైన వేగాన్ని పుంజాకోడం మొదలెట్టడంతో బౌద్ధమతం తాలూకు విశ్వబంధుత్వ భావనలకు వ్యతిరేకత అత్యధికం కాజొచ్చింది, సార్వజనీన భావనకోసం రాష్ట్ర స్వాతంత్ర్యాన్ని త్యాగం చెయ్యడానికి రాష్ట్రభావనకు ససేమిరా అంగీకారం కాదు; పరాయీ విజేత తమకు రారాజు కావడం కూడా అంగీకారం కాదు. కాథలిక్ వంశాన్ని ఇంగ్లండులో పునఃప్రతిష్ఠించడానికి కాథలిక్

స్వెయిన్ చేసిన ప్రయత్నాలకు ఇంగ్లండులో కొంతమంది ముఖ్యులు రహస్యంగా సానుభూతి కనబరచినట్టుగానే, బౌద్ధమతం అంటే మొగ్గు చూపించే విదేశీయ ఆక్రమణ కారుడికి కొంతమంది హిందూ దేశ బౌద్ధులు రహస్యంగా సహాయాన్నీ సానుభూతినీ చూపించేవాళ్లు. ఇంతేకాదు; కొన్ని విదేశీయ బౌద్ధ రాజ్యాలు మతప్రసరణకోసమూ, ఆక్రమణ కాంక్షతోనూ కూడా మన దేశం మీద దండెత్తాయని చెప్పడానికి మన పురాతన చరిత్రపుటల్లో పరోక్ష ప్రమాణాలు అగుపిస్తాయి. ఆ కాలం తాలూకు చరిత్రని కూలంకషంగా ఇక్కడ ఏ కరువు పెట్టలేం కానీ ఒక పురాణంలో చెప్పిన, పాక్షికంగా యథార్థమూ పాక్షికంగా ప్రతీకాత్మకమూ అయిన దాని తాలూకు వర్ణనను మాత్రం ఇవ్వగలము: అది ఆర్యదేశజుల మీద హూణరాజు న్యనపతీ, బౌద్ధమతావలంబులైన అతని సహాయకులూ చేసిన యుద్ధం. హహానదీ తీరాల్లో జరిగిన ఈ మహాయుద్ధం ఎలా జరిగినదీ, ఏ విధంగా బౌద్ధ బలాలు చైనాని స్థావరంగా చేసుకొని పోరాటం సలిపేయన్నదీ, ఏ విధంగా చాలా బౌద్ధ రాజ్యాలనుంచి సేనలు వచ్చి వాళ్ల సేనలకి ఆసరాగా నిలిచినదీ—ఇదంతా పౌరాణిక ఫక్కీలో ఆ పురాణంలో కనిపిస్తుంది.

"చీన దేశము పాగమ్యయుద్ధ భూమి రకారయన్
శ్యామదేశోద్భవా లక్షా స్తథా లక్షాశ్చజాపకాః।
దశలక్షాశ్చీన దేశ్యా యుద్ధాయ సముపస్థితాః॥

(చైనా దేశంచేరి దాన్ని యుద్ధస్థావరంగా చేసుకున్నారు. శ్యామ దేశంనుంచి ఒక లక్షా, జపదేశంనుంచి మరొకలక్షా, చైనాదేశంనుంచి పదిలక్షల మందీ ఆ యుద్ధానికి తయారుగా ఉన్నారు)

భీకర పోరాటం తరువాత బౌద్ధులు ఏ తీరుగా చిత్తుగా ఓడి పోయి విపరీతంగా కోల్పోయారో ఆ పురాణం మనకి చెబుతుంది. ఇండియాలో రాష్ట్రాన్ని స్థాపించుకుందామన్న గుప్తోద్దేశాన్ని పూర్తిగా విడనాడటమే గాక రాజకీయ పరమైన ఏ ఉద్దేశమూ పెట్టుకోకూడదని వాళ్లు ఒట్టు పెట్టుకొన్నారు. నిజానికి వ్యక్తిగతంగా బౌద్ధులు, పర సహిష్ణతకి వాసి కెక్కిన ఇండియాలో భయపడాల్సిన దేదీలేదు. కానీ వాళ్లు హిందూ రాష్ట్ర జీవనాన్ని మట్టు పెడదామనీనూ, హిందూ స్వాతంత్ర్యాన్ని అపహరించుదామనీనూ కలలు కనటం మానుకోవాల్సి వచ్చింది :

> "సర్వైశ్చ బౌద్ధవృందైశ్చ తత్రైవ శపథం కృతమ్।
> ఆర్యదేశం నయాస్యామః కదాచి ద్రాష్ట్రహేతవే॥"
> (భవిష్య పురాణం, ప్రతిసర్గపర్వం)

(రాష్ట్ర స్థాపనం చేయడంకోసం ఇక ఎప్పుడూ ఆర్యదేశానికి వెళ్లమని బౌద్ధ బృందాలన్నీ అక్కడే చెంపలేసుకొని శపథం చేసుకున్నాయి)

## రాష్ట్రీయతకి అనుకూలమైన వ్యవస్థలు

అప్పుడు మన రాష్ట్ర విశేష చిహ్నమైన వర్ణవ్యవస్థ పునరుజ్జీవితమైంది, బౌద్ధమతవ్యాప్తి సహితం ఈ వర్ణవ్యవస్థని రూపుమాపలేక పోయింది. దాని ప్రాముఖ్యత ఎంత పెరిగిందంటే అప్పటి రాజులూ చక్రవర్తులూ తాము వర్ణవ్యవస్థాపనపరులు కాడం ఒక ప్రత్యేకతగా భావించే వాళ్లు (సోనాపత తామ్రలేఖ) "వర్ణాశ్రమ వ్యవస్థాపన ప్రవృత్తచక్రః" (మధవత తామ్రపటం). ఈ వ్యవస్థ పట్ల మక్కువ రాష్ట్రానికీ దానికీ తేడాలేకుండా చేసింది మనకీ విదేశీయులకీ మధ్య ఉన్న తేడాని నిర్వచించిన ఈ శ్లోకాన్ని పరిశీలించండి :

"చాతుర్వర్ణ్య వ్యవస్థానం యస్మిన్ దేశేన విద్యతే।
తంమ్లేచ్ఛ దేశం జానీయా దార్యావర్తస్తతఃపరమ్॥"

ఇంతవరకూ వచ్చింతర్వాత అననుకూలమూ, శత్రుప్రాయమూ అయిన దేశతీరాలకు పోరాదన్న ఆంక్ష పెట్టడం సహజమే అని పిస్తుంది. ఎందుకంటే, అక్కడ ఈ వ్యవస్థకి రక్షణ లేకపోడంతో మనవాళ్లు మన ఆచార వ్యవహారాల్ని పాటించడంలో లోపం ఏర్పడే అవకాశం ఉందికనక సాధారణంగా చూస్తే ఇది అసమంజసం అని పిస్తుంది కానీ రాజకీయ దృష్టితో చూస్తే ఇది హ్రస్వ దృష్టితో విధించిన నిర్బంధం కాదని స్పష్ట మవుతుంది. అందుకనే ఇప్పటికీ కొంత మంది దేశభక్తులైన ఆలోచనాపరులు అగౌరవంగా ప్రవర్తించే దేశాలకు మనవాళ్లు పోరాదన్న నిర్బంధాన్ని సమర్థిస్తూండటం చూస్తూంటాము.

**జాతుల కలగలపు :**

ఈ విధంగా బౌద్ధమత పతనానికి కారణం రాజకీయ పరంగాను రాష్ట్రపరంగాను ఏర్పడిన ఒక గొప్ప అవశ్యకత అని చెప్పాలి. బౌద్ధమత పతనంవల్ల కలిగిన పర్యవసానమూ అదే. బౌద్ధానికి భౌగోళికంగా కేంద్రమంటూ ఒకటిలేదు. బౌద్ధంతో ఏకంకావాలన్న ప్రయత్నంలో కోల్పోయిన మన రాష్ట్ర కేంద్రాన్ని తిరిగి స్థాపించడం తప్పనిసరి అయింది. ఒక జీవంలాగే మనరాష్ట్రం స్వసంవేద్యతని పొంది పరకీయులతో ప్రత్యక్షంగా విరోధించవలసిన అవశ్యకత పట్టిన దగ్గర్నుంచీ సహజంగానే తనకూ ఇతరులకూ మధ్య ఉన్న భేదాన్ని సుస్పష్టంచేసి తానొక ప్రత్యేక ప్రజగాని రూపించి చూపించింది. ఒక్క జాతిగానూ రాష్ట్రంగానూ మాత్రమేగాక భౌగోళిక,

రాజకీయ దృక్పరిధుల్లో కూడా తానొక స్వతంత్ర రాజ్యమని నిరూపించింది. మనదేశానికి దక్షిణంవైపు స్వతహాగానే నిశ్చితమైన సరిహద్దుల్ని మనం చేరుకోడమేగాదు, అవి సర్వసమ్మతాలు కూడా అయ్యాయి. అగాధ, అనంత సముద్రాల మధ్యఉన్న మన దక్షిణ ద్వీపకల్పం కావ్యమయ సౌందర్యాన్ని సంతరించుకొని ఉంది ఈ 'సముద్రదర్శనం' (మొలనూలు) తరతరాల కవులకి దేశభక్తులకి కనువిందు చేస్తూ ఉంది. కానీ వాయవ్యసరిహద్దులు అస్తమానూ మారుతూండడంవల్లా, విభిన్న జాతుల మిశ్రణం వికృత స్థాయికి పెరిగిపోతూండడంవల్లా మన వాయువ్యదిశ సురక్షితంగానూ సుస్థిరంగానూ లేదు అందుకని, స్పష్టంగానూ నిర్దిష్టంగానూ ఆ సరిహద్దు రేఖను గీయాల్సి ఉందన్న మహావశ్యకతని ఉజ్జయినీ మహాకాల సంస్థానంలో స్వాత్మో త్తేజాన్ని ప్రగాఢంగా జీర్ణించుకొన్న మన దేశభక్తులు గమనించలేదంటేనే ఆశ్చర్యపడవలసి ఉంటుంది. ఆ సీమారేఖ నదులో మేటీ, జీవనదీ అయిన సింధూ మహానదీ జలధారకన్నా వేరొకటి ఎలాగ కాగలదు? ఏరోజునైతే సింధునదిని దాటి మనజాతి పెద్దలు తమ పూర్వసంబంధీకుల్ని వదిలి ఈ వేపుకు వచ్చారో ఆరోజే వాళ్లతో సంబంధాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేసుకున్నారు. ఆరోజునే ఇక్కడ ఒక నవరాష్ట్రానికి పునాది వేసారు. ఒక నూతన ప్రజగా పునర్జన్మించారు. ఒక నవ్యాశనీ ఒక నవ్యమైన ధ్యేయాన్నీ ముందుపెట్టుకొని' సమ్మేళనంతో వ్యాపనంతో ఒక మహాజాతిగా వర్ధిల్లి ఒక మహారాజ్యంగా ఏర్పడిన ఆ నూతన ప్రజకి 'సింధువులు' లేక 'హిందువులు, అన్న పేరు సార్థకమూ, భావనోద్దీపకమూ అయింది.

## వేదాల్ని పునరాశ్రయించారు :

మన ఇటు సరిహద్దురేఖను సింధునదిగా గుర్తించడం కొత్తగా చేసిందే దీకాదు. రాష్ట్రపునర్వ్యవస్థాపకుల 'వేదాల్ని పునరాశ్రయిం చండి' అన్నరణారావంతాలూకు సహజ పర్యవసానం ఇది. వైదిక మతం మీద ఆధారపడిన వైదికరాష్ట్రం పేరు కూడా వైదికమైనదే కావాలి; యధా సంభవంగా వైదిక పద్ధతితో సామ్యంకలిగి ఉండాలి కూడ. మనచరిత్ర సాగిన సాధారణ వైఖరిని బట్టి ఊహించగలిగిన తీరులోనే అసలు ఘట్టాలు జరిగినట్టుగా అనిపిస్తాయి. ఎందుకంటే, దేశభక్తి యుక్తపురాణాల్లో ఒక పురాణం, వీరవిక్రమాదిత్యుడి మను మడైన శాలివాహనుడు ఆక్రమణ కాంక్షతో తోసుకొచ్చిన విదేశీయుల ద్వితీయ ప్రయత్నాన్ని కూడా వమ్ముచేసి సింధునది అవతలి వేపుకు తరిమికొట్టిన తరవాత 'ఇహనుంచీ హిందూదేశానికీ తతిమ్మా అహైం దవ దేశాలకీ సింధుతీరమే సరిహద్దు రేఖ అని రాజశాసనాన్ని ఒక దాన్ని చేసాడని నొక్కిచెపుతుంది.

1. ఏతస్మిన్నంతరే తత్ర శాలివాహన భూపతి ::
విక్రమాదిత్య పౌత్రశ్చ పితృ రాజ్యం ప్రపేదిరే ::

2. జిత్వాశకాన్ దురాధర్షాన్ చీనతైత్తిరి దేశజాన్ ।
బాహ్లికాన్ కామరూపాశ్చ రోమజాన్ ఖురజాన్ శఠాన్ ::

3. తేషాంకోశాన్ గృహీత్వాచ దండయోగ్యాన కారయత్ ।
స్థాపితా తేన మర్యాదా మ్లేచ్ఛార్యాణాం పృథక్ పృథక్ ::

4. సింధుస్థానమితి జ్ఞేయం రాష్ట్రమార్యస్య చోత్తమమ్ ।
మ్లేచ్ఛ స్థానం పరం సింధోః కృతం తేన మహాత్మనా ::

1. ఆ తర్వాత, విక్రమాదిత్యుడి మనుమడు శాలివాహనుడు పితృ రాజ్య సింహాసనాన్ని అధిష్ఠించాడు.

2. దురోధర్షులైన శక, చీన, తైత్తిరి, బాహ్లిక, కామరూప, రోమను, ఖురజ, శతుల్ని జయించి

3. వాళ్ళ ధనాదుల్ని స్వాధీనం చేసుకొని దండించి మ్లేచ్ఛులకీ ఆర్యులకీ సరిహద్దుల్ని నిర్దేశించాడు.

4. ఆర్యుల ఉత్తమ రాజ్యం సింధు స్థానం; మ్లేచ్ఛుల రాజ్యం సింధునది కటువైపు అని ఆ మహాత్ముడు సీమని స్థిరం చేసాడు.

(భవిష్యపురాణం, ప్రతి సర్గపర్వం)

**సింధుస్థానము**

గ్రంథ స్థాలైన మన దేశం పేర్లలోకల్లా బహుపురాతన మైనది సప్త సింధువు లేక సింధువు అన్న పేరు. భరత వర్షమన్న పేరు కూడా దాని తర్వాత వచ్చినదే; అదీగాక దీంట్లో వైయక్తిక భావం గర్భితమై ఉంది కూడ. ఒకవ్యక్తి చేసిన కార్యాలు ఎంతలో కొత్తరాలైనా కాలంగడిచిన కొద్దీ వాటి ఆకర్షణ మందగిస్తుంది. నిరంతరమూ కృతజ్ఞతని రేకెత్తించి గర్వకారణమై ప్రభావ పూరితంగా ఉండలేదు వైయక్తికయశో విజయ నిష్ఠమైన పేరు. రాష్ట్రీ విజయాలనీ, ప్రియవ్యక్తుల అద్భుత వీర కార్యాలని గుర్తుకు తేవడమేకాక, మహోపయుక్తమూ జీవత్త్వా కృతిక పరమూ అయిన పేరు వైయక్తిక యోగానంచేసే పేరు కన్నా ఎక్కువ ప్రభావ వంతమూ శాశ్వతమూ అవుతుంది. భరత చక్రవర్తి కను మరుగయ్యాడు. అతంటి గొప్ప

చక్రవర్తులైన ఇంకెంత మందో కూడా కనుమరుగై పోయారు, కాల గర్భంలోకలిసి పోయారు. కానిసింధునది అప్పుడూఇప్పుడూ ఎప్పుడు ప్రవహిస్తూనే ఉంది; మనలో కృతజ్ఞతాభావాన్ని ఎప్పటికప్పుడు ప్రేరేపిస్తూ వికసింపజేస్తూ సారవంతం చేస్తూనే ఉంది ; మన ఆత్మాభిమానాన్ని సజీవంగా నిలుపుతూనే ఉంది; మన జాతిపూర్వస్మృతుల్ని జాగృతం చేస్తూనే ఉంది; మన ప్రజల భవితవ్యాన్ని అహరహమూ కాపాడే రక్షక భటుడి మాదిరి అతంద్రంగా ప్రవహిస్తూనే ఉంది. సుదూర భూతకాలాన్ని సుదూర భవిష్యత్కాలంతో కలిపే ముఖ్యమైన వెనుబాము అది. సింధునది లాంటి నదితో మనదేశం పేరుని తాదాత్మ్య భావరూపేణా జోడించడంవల్ల ప్రకృతే మన పక్షాన ఉండటం జరిగింది; మన రాష్ట్ర జీవనాన్ని మానుషగణనం దృష్ట్యా శాశ్వతంగా స్థాణువు లాటి పునాది మీద నిలబెట్టడం జరిగింది. ఇటువంటి దృక్పథాలే ఆనాటి మన జ్ఞాన వీరుల, కార్యశూరుల భావాన్ని ఉత్తేజితం చేసి ఆర్యుల ఉత్తమ రాష్ట్రమైన ('రాష్ట్రమార్యస్య చోత్తమమ్') మన గడ్డకు సనాతన వైదిక నామం సింధుస్థానాన్నే పునఃకల్పితంచేసింది.

సింధు స్థాన మన్న పేరు వైదికంకాడమే కాక అదృష్టమని చెప్పదగిన 'మరో విచిత్రలాభానికి కూడా వారసురాలు. ఈ అదృష్టం. ఈ విచిత్రలాభం ఉపేక్షించ వలసినంత స్వల్పమైనది కూడా కాదు. సంస్కృతంలో సింధు శబ్దం అంటే ఒక్క సింధునది అనేకాదు, సముద్రం అని కూడా అర్థమే. ఆ సముద్రం దక్షిణ ద్వీపకల్పానికి మొలనూలుగా, ఒడ్డాణంగా ఉంది. అందుకని ఒక్క 'సింధు' వన్న మాటతో నేల నలువైపుల సరిహద్దుల్ని నిర్దేశించినట్టవుతుంది. బ్రాహ్మపుత్రానది సింధునదికి ఒక శాఖ అనీన్నూ,

హిమాలయాల తూర్పు పడమటి వాలుల్లోకి చీలిన దాని ప్రవాహాలు మన ప్రాక్పశ్చిమ సీమలన్నీన్నా అనూచానంగా చెప్పుకునే మాటని మనం అంగీకరించక పోయినప్పటికీ, సింధునది మన ఉత్తర పశ్చిమాంతాల్ని చుట్టి వస్తోందన్న మాట నిస్సందిగ్ధం కాబట్టి సింధు స్థానమన్న సంజ్ఞ మన మాతృ భూమి సంపూర్ణ మూర్తిని సింధువుకీ సింధువుకి మధ్య, అంటే సింధునది నుంచి మహాసాగరందాకా విస్తరించి ఉన్న మన మాతృభూమి మాన్యతమ మూర్తిని సాక్షాత్కరింపజేస్తుంది.

ఆస్యుడంటే ఎవరు ?

భౌగోళికంగా సార్థక మని మాత్రమే మన దేశ భక్తులు సింధునా మాన్ని స్థిరం చెయ్యలేదు. ఎందుకంటే, ఈ పేరు వెనుక నున్న భావపరిధి, వట్టి భౌగోళిక మే కాక రాష్ట్రీయం కూడా నని కచ్చితంగా ప్రకటితమైంది. సింధు స్థానం ఒక నేల చెఱగు మాత్రమే కాదు, యథార్థంగా అస్తమానూ కాకపోయినా ఆదర్శంగా రాష్ట్రంగా వెలిసిన ఒక దేశం ('రాజ్ఞః రాష్ట్రం'), దానికి సరిపోయి నట్టుగానే వైదిక కాల సంస్కృతి సింధు స్థానంలో వెల్లివిరిసింది; సింధు స్థాన పౌరులు అప్పటిలాగానే సింధువులని వ్యవహారం జరిగింది. 'రాష్ట్రమార్యస్య చోత్తమం' (ఆర్యుల ఉత్తమ రాష్ట్రం') అయిన సింధు స్థానం విదేశీయ భూఖండాన్ని మ్లేచ్ఛ స్థానం నుంచి ప్రత్యేకంగా విభజితమై ఉంది. కానీ ఈ నిర్వచనంలో ఏ మత సంబంధమైన కేశశ్రుత ప్రాయ సౌక్ష్మ్యాలుగానీ, మతోన్మాద వైఖరులుగానీ దాక్కొని లేవని స్పష్టం చెయ్యడం ఆవశ్యకం, ఆర్యశబ్దం సింధు నదికి ఇటువేపున్న వైదిక, అవైదిక ప్రజలకీ, బ్రాహ్మణచండాల జాతులకీ, ఏక సంస్కృ

తినీ ఏకరక్తాన్నీ, ఏకదేశాన్ని ఏకరాజ్యాన్నీ పాలుపంచుకున్న అంద రికీ చెందినదని వైదిక శ్లోకాల్లో స్పష్టంగా ప్రకటితమై ఉంది; సింధు స్థానానికి రాష్ట్రీయంగా, జాతీయంగా విరుద్ధమైన, (మతపరంగా విరుద్ధం కాకపోయినప్పటికీ) విదేశీయులకి మ్లేచ్ఛ పదం ప్రయుక్తమైంది.

## హిందువులు-హిందూస్థానం

మ్లేచ్ఛ సింధు స్థానాల విభజన తాలూకు రాజశాసనం తతిమ్మా సింధు స్థానీయ రాజ శాసనాల్లాగే బలవత్తరమైన ప్రజోద్యమం పర్యవసానం మాత్రమే. ఎందుకంటే, రాష్ట్రీయ భావానికి ఉత్ప్రే రకమైనదే కాకపోతే అర్థస్ఫోరకంగా ఉన్న 'అటకం' మన హిందూ ఖండాంతమన్న సంప్రదాయం ఇంత సార్వజనీనంగా, సార్వకాలి కంగా ఉండేలా పుట్టి ఉండేదే కాదు. పండితుల నుంచి పామరుల దాకా, రాజుల నుంచి రైతులదాకా లక్షలాది ప్రజలు సమ్మాన పూర్వ కంగా సడలని ఉత్సాహంతో ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ వస్తున్నా రంటే, మన సరిహద్దుల్ని సనాతన సింధునదితో గుర్తిస్తూ మన దేశాన్నీ మనగడ్డనీ సింధుస్థానమని నామకరణం చేసి సింధునదితో సంబంధాన్ని రూఢిచేస్తూ ఏదో ఒక రాజశాసనం జారీ అయ్యే ఉండి ఉంటుందనడానికి అదే ఒక్క గొప్పతార్కాణం. ఈ రాజ ముద్రకీ ప్రజాభిలాషకీ మతం అందించిన ఆమోదముద్ర, వైదిక నామాన్ని నిరాటంకంగా పునఃకల్పించడంలో సహాయకం అయింది. 'సింధువు' 'సింధుస్థానము' అన్న శబ్దాలు ప్రభావ నిధానాలుగా శక్తిఖనులుగా అయి మనసర్వ రాష్ట్ర మానసిక భావాన్ని ప్రభారంజితం చేసి, మన జాతి ఎంతో ఇష్టంతో దాచుకొనే పెన్నిధిగా కాడానికి ఎన్నో శతా బ్దాలు గడవాల్సి వచ్చింది; ఎన్నో ప్రముఖ సంఘటనలు జరగవల్సి వచ్చాయి. చివరికి ఆశబ్దాలు ప్రభావగర్భితంగా తయారయ్యాయి.

ఇప్పటి పరిస్థితి ఏమిటంటే, వేలకు వేలమందికి ఆర్యావర్తమూ, భరతవర్షమూ అంటే ఏమిటో అసలు తెలియకనేపోగా, 'హిందువు' 'హిందూస్థానము' అన్న పదాల్ని ప్రతి సాధారణ మానవుడూ ప్రతి నగటుమనిషి సులువుగా అర్థంచేసుకుంటాడు. *

బుద్ధుడి మీద గౌరవం

సింధునామాభ్యుదయ చరిత్రను గురించి ఇంకా తవ్వేముందు మనకుమనమే క్షమార్పణ చెప్పుకోవలసిన అగత్యం ఉంది. ముందు

---

* భవిష్యపురాణం నుంచి ఉద్ధరించి చూపిన పైశ్లోకాలు వాటి సాధారణవస్తు నిర్దేశకత్వందృష్ట్యా పూర్తిగా విశ్వసనీయాలుగానే ఉన్నాయి: ఎందుకంటే, తేదీలనీ వైయక్తిక అధికారాలనీ కాకుండా సులభంగా గుర్తుపెట్టుకోగలిగే సామాన్య సంప్రదాయాన్ని అది ప్రకటించిందికనక. ఇది మొదటి కారణం. సంప్రదాయం మీద ఆధారపడకుండానే మన చరిత్ర తాలూకు వైఖరి ఆ పురాణం చెప్పిన పరిస్థితులనే సూచించడం రెండో కారణం. ప్రస్తుత చర్చకి ఆ రాజశాసనం తేదీకానీ, ఆ రాజుగారిపేరు గానీ స్పష్టంగా నిర్దుష్టంగా తెలియవలసిన అవసరం లేకపోడం మూడోకారణం. పురాణకర్త తాను రాస్తూన్న విషయాల్ని అడ్డాదిడ్డిగా వ్యక్తీకరించడం కానీ, తానావిషయాలకి పరోక్ష ద్రష్ట అన్న అనుమానాన్ని కలిగించడం కానీ లేకపోడం నాలుగో కారణం. విక్రమాదిత్య వంశ ప్రవర పునఃకథనంలో కూడా అలాగే ఉండటమూ, పురాణలేఖకుడు వంశాన్ని గురించి అంత ఎరిగి ఉండబట్టే ఆ వంశానికి చెందిన ప్రముఖ నరపతి తాలూకు ముఖ్య విషయాల నన్నిట్నీ ఎఱిగి ఉంటాడనుకోడమూ ఈ నాలుగో కారణానికి ప్రోద్బలకాలు. మన దేశ సంప్రదాయాలు మన పూర్వ చరిత్రకి నిధానాలుగా ఉండేవి, ఉంటాయికూడ. ఆ సంప్రదాయాలూ ఆచారవ్యవహారాలూ

నడచిన భాగాన్ని రాస్తూ మనల్ని మనం గాయపరచుకున్నాం. బౌద్ధ మతవిరోధానికి కారణమైన రాజకీయ అవసరాన్ని వివరిస్తూ వాడిన పరుషపదాలు మనకి బొత్తిగా ఆ మతమంటే గౌరవప్రపత్తులు లేవని సూచిస్తే అది శుద్ధపొరబాటు అని ఇక్కడ విశదీకరిస్తున్నాం. గౌరవ ప్రపత్తులు లేవన్నమాట ససేమిరా నిజంకాదు. బౌద్ధసంఘానుయాయు

---

సనాతన పురాణాల్లో, ఇతిహాసాల్లో, సాహిత్యంలో గ్రథితమై స్మృతిపథాన్నుంచి దాటిపోకుండా ఉన్నాయి. వివిధ ఘట్టాల వర్ణనల్లో అతిశయోక్తుల్ని కొట్టి పారెయ్యొచ్చు; ఇచ్చిన కాలగణనాన్ని కాదని మరొక తేదీని రూఢిచెయ్యొచ్చు; కాని, ఒక ప్రదేశంలో దొర్లిన భేదాలవల్లా మరొక ప్రదేశంలో అల్లిన అద్భుత వర్ణనాలజిగివల్లా మోసపోయి అవి పూర్తిగా జరగనేలేదని తీసిపారెయ్యలేము. ఇటువంటి ఆశ్చర్యజనక విషయ వర్ణనాల మేళవింపు మానవుల పురాతన గ్రంథాలన్నిటిల్లోనూ కనిపిస్తూనే ఉంటుంది. వర్ణితమైన ఘట్టాలు అసంభవంకాక పోవడమూ, అసంబద్ధంకాక పోవడమూ, మరో విధంగా నిస్సందిగ్ధంగా తెలిసిన సంఘటనల్ని ఖండించక పోవడమూ చూస్తే అవిపూర్తిగా ఊహాకల్పితం కావనీ, అర్థరహితం అని తీసి పారేయాల్సినవి కావనీ అర్థమవుతుంది. విదేశీయ దృక్పథం ఔనని ఔదల ఊపేంత వరకూ ప్రతి పురాణస్థ విషయాన్నీ శంకించడం దౌర్భాగ్యమూ, అసంభావ్యమూను. మంచి పద్ధతేమిటంటే, సామాన్య సంప్రదాయ వ్యవహారాలకూ సంఘటనలకూ సంబంధించినంత వరకూ మన ప్రాచీన గ్రంథాలమీద ఆధారపడటం; ఎవరికో, వాళ్లు చేసిన గాలిలో ఊహల కారణంగా, సంబంద్ధంగా లేవని గొడ్డుబుద్ధితో తీసిపారెయ్యకుండా బలవత్తరమైన, స్వల్పతర సందిగ్ధతతో కూడిన ఉపపత్తి చేకూరినప్పుడే ఆ గ్రంథాల్ని కాదన డానికి సాహసించాలి. ఉదాహరణకి భవిష్యపురాణాన్నే

డికిలాగే నాకూ ఆపవిత్రమమైన మహా సంఘం మీద అభిమానమూ, గౌరవమూ, ఇష్టమూ, సమ్మానమూ ఉన్నాయి మేము దీక్షితులంకాక పోడానికి కారణం సంఘం మాకుతగినది కాదనికాదు; మేమే ఆ మందిర ద్వారంలో కాలుపెట్టడానికేనా అర్హులంకాము అని. రాతి పునాదుల మీద కట్టిన ప్రాసాదాలకన్నా ఆదర్శ భావాలే ఆధారంగా నిర్మించిన ఆ సంఘమందిరమే గట్టిగా నిలిచింది. మనిషిని స్వార్థకబంధ హస్తాన్నుంచి విముక్తుణ్ణి

---

తీసుకొందాం. కొన్ని పొరబాట్లూ కొన్ని అసంబద్ధాలూ ఉన్నాయని ఈ పురాణాన్ని తోసి పారెయ్యడం భావ్యమేనా? ప్లుటార్క్ రాసిన "జీవితాలు"లో ఈ రకమైన అసంబద్ధాలులేవా? అలెగ్జాండర్ జన్మ కథలో జొప్పించిన అతిప్రాకృతిక సన్నివేశాల కారణంగా అలెగ్జాండర్ వ్యక్తిత్వాన్నే తీసిపారెయ్యగలమా? ఆ దృష్టితో చూస్తే ఈ కింద శ్లోకాన్ని శంకించడం న్యాయమేనా?

చంద్రగుప్తస్య సుతః పౌరస్యాధిపతేః సుతామ్।
సులవస్య తథోద్వాహ్య యావనీం బౌద్ధతత్పరః॥

(బౌద్ధం వేపుమొగ్గుతో చంద్రగుప్తుడి కుమారుడు పురు దేశాధిపతి అయిన యవన సులవుని కుమార్తెను వివాహమాడాడు)

నిజానికి, మన పురాతన పవిత్రగాథల్ని కాలగర్భంలో కలిసి పోకుండా కాపాడినవి ఈ పురాణాలూ, ఇతిహాసాలూను. విప్లవాలూ మానుష ప్రళయాలూ దేశాలకు దేశాన్నే, నాగరికతలకు నాగరికతలనే తుడిచిపారేసినప్పుడు కూడా ఈ పురాణాల ద్వారానే ఆ గాథలు చెక్కుచెదరకుండా మనల్ని చేరుకున్నాయి. అందుకని వాటికిమనం కృతజ్ఞతా బద్ధులమై ఉండాలి. రామాయణం విజయనగర సంస్థాపనా

చేయడానికి హిందూదేశంలో పుట్టి, పెరిగి, హిందూ భూమిని ఉపాసనా కేంద్రంగా నమ్ముకొని శతాబ్దాలనుంచీ దానికోసం పథకాలను వేసి ప్రయత్నాలను చేసి ఫలోన్ముఖం కావించిన చాలామంది మహో పాధ్యాయులైన అర్హతులనూ, భిక్కువులనూ తలచుకొంటేనే మాటల్లో ఇమడలేని ఆర్ద్ర భావాలు మనమనసుల్లో ఉత్పన్నమై ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. మనిషి లోపల తిష్ఠవేసుకు కూర్చుని ఉన్న అబుద్ధినితోలి వెయ్యడానికి వాళ్లే అందరికన్నా ముందస్తిగా ఫలవంతమైన ప్రయ త్నాలను చేసారు. ఆ సంఘ మంటేనే ఇటువంటి అభిప్రాయం మనకు ఉన్నపుడు ఆ సంఘ నిర్మాత అయిన బుద్ధభగవానుడి మీద ఎటువంటి సన్మానం ఉందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓ తథా గతుడా! హీనమానవుల్లో కల్లా హీనాతి హీనుణ్ణయిన నేను నీ దరి చేరడానికి సాహసిస్తున్నాను. నా దగ్గర హీనత్వమూ, దీనత్వమూ, ఏమీలేని తనమూ తప్పించి ఏదీలేదు నీకు అర్పించడానికి. నీ పదాల్లోని హితమైన అర్థాన్నీ పరమోద్దేశాన్నీ నేనర్థం చేసుకోలేకపోతున్నాను. ఇది ఇంతేనేమో! ఎందుకంటే, నీ నోట వెలువడే మాటలేమో దైవ ప్రేరితాలు; మాచెవులూ బుద్ధీ మాత్రం ఐహిక శబ్దగ్రహణానికే అల వాటు పడ్డవి. బహుశా నువ్వు లోకం ఇంకా బాల్యంలో ఉండగా, దినము అప్పుడప్పుడే తెల్లవారుతూండగా నీ సంఘ ప్రస్థాన భేరీని మోగించావేమో? నీ సంఘధ్వజాన్ని ఎగురవేసావేమో? నీతో సమానంగా లోకం నడవలేకపోతోంది; నీ తత్త్వధ్వజ ప్రకాశం

---

సంబంధమైనదనీ గౌతమ బుద్ధుడు మూర్తిమంతుడైన సూర్యుడు మాత్రమేలేక మూర్తీభవించిన ఉషస్సు మాత్రమే అనీన్నీ అతి విడ్డూ రంగా వక్కాణించే అధునాతన పాశ్చాత్య పురాణాల గందరగోళం కన్నా మన పురాతన రాష్ట్రనిష్ఠాయుక్త పురాణ ఇతిహాసాల్లో గ్రథిత మైన విషయాలే విశ్వసనీయాలూ, యథార్థాలూ ఆధారపడదగినవీను,

దానికళ్లను మిర్మిట్లు గొలుపుతోంది. ఆకాశంలో ఉన్న నక్షత్రాలు సుందరప్రకాశవంతాలే అయినప్పటికీ భూమి మీదున్న మనకి మినుకు మినుకుమనే చుక్కల్లాగనే ద్యోతకమవుతూన్నట్టుగా, సత్యసుందర శివప్రకాశాత్మకాలైన ధర్మసూత్రాలు పరిణామ సిద్ధాంతం తాలూకు ఉక్కుపిండంలాంటి అలిఖిత శాసనం.—— ——

"చలానామచలా భక్ష్యా దంష్ట్రిణామప్యదంష్ట్రిణః।
అహస్తానాం సహస్తాశ్చ శూరాణాంచైవ భీరవః॥

(మనువు)

(స్థావరాలు జంగమాలకూ, పళ్లులేనివి కోరలున్న జంతువులకూ, చేతులులేని జంతువులు చేతులున్న జంతువులకూ, పిఱికివాళ్లు శూరులకూ భోజ్యాలు.)— ——

ముందు మినుకుమినుకుమంటూ గుడ్డిదీపాలుగా ఉన్నంతసేపూ విశ్వబంధుత్వాన్ని స్థాపించడానికి రాష్ట్రధ్వజాలు తలలొగ్గలేవు. అలా అయినా ఆ రాష్ట్రధ్వజమే, మనజాతి పూజించిన దేవతల చల్లని చూపుతో పునీతమైన ఆ రాష్ట్రధ్వజమే శాక్యసింహుణ్ణి తన నీడలో పెంచనివక్షంలో వెలవెలపోయి ఉండేది. శ్రీరాముడూ, శ్రీకృష్ణుడూ, శ్రీమహావీరుడూ లాగే నువ్వూ మావాడివే. నీ మాటలు మా రాష్ట్రాత్మ తాలూకు ఆశల, ఆశయాల ప్రతిధ్వనులు; నీ తత్త్వదర్శనాలు మా జాతి కన్నకలల పంటలు. ఎప్పటికైనా సత్యధర్మ నియమం మానవ జాతిని పరిపూర్ణంగా శాసించగలిగే రోజే వస్తే ఆ సిద్ధికోసం, నిన్ను పెంచిన నేల — నిన్ను కని లోకానికి అప్పగించడమే ఆవని చెయ్యలేదని భావిస్తే — శాయశక్తులా కృషి చేసిందన్న విషయం నీ దృష్టి నాకర్షించి తీరుతుంది.

## హిందువులంతా ఒకటే, వాళ్లది ఒకే రాష్ట్రం

ఇంతవరకూ సింధు నామాభ్యుదయాన్ని గుర్తించడానికి సంస్కృతగ్రంథాల్ని ఆధారంగా తీసుకొన్నాం. వాడుకలోఉన్న తతిమ్మా పేర్లకన్నా సింధుస్థానమన్న పేరే హిందూదేశమనే ఒక అభ్యుదయ భావకల్పానికి సరిపోయిందని తేల్చాం. ఆర్యావర్త శబ్దానికున్న ప్రాంతీయ సంకుచితత్వం సింధుస్థాన నామానికి కూడా అంటగట్టే అవకాశాన్ని తొలగించడానికే సింధుస్థాన నిర్వచనంలో ఒక వ్యవస్థకుకానీ ఒక తెగకుకానీ సంబంధంలేదని చూపించాను. ఉదాహరణకి, ఆర్యావర్తం తాలూకు కింది నిర్వచనాన్ని చూడండి–

"చాతుర్వర్ణ్య వ్యవస్థానం యస్మిన్దేశే న విద్యతే।
తంమ్లేచ్ఛదేశం జానీయా దార్యావర్తస్తతఃపరమ్॥"

(నాలుగు తెగల వ్యవస్థ లేనిదేశం మ్లేచ్ఛదేశం; ఆర్యావర్తం దానికన్నా వేరైనది. అంటే, నాలుగువర్ణాల వ్యవస్థఉన్నది అని.)

ఇది ఎంత న్యాయసమ్మతమైనా శాశ్వతం మాత్రంకాదు. ఒక వ్యవస్థ సమాజంకోసం ఏర్పడుతుంది కానీ సమాజమూ, సమాజ ఆశయమూ ఒకవ్యవస్థకోసం మాత్రంకాదు. కులవ్యవస్థ అది చెయ్యగలిగిన పని చేయగానే మటుమాయం కావచ్చు, లేకపోతే కాలదోషం పట్టిపోవచ్చు. అలా అయినంత మాత్రాన మనదేశం మ్లేచ్ఛదేశం అయిపోతుందా? సన్యాసులూ, ఆర్యసమాజస్థులూ, సిక్కులూ కులవ్యవస్థని పాటించరు. అందుకని వాళ్లు విదేశీయులేనా? అదే నిజమైతే, భగవంతుడా! దానిని నువ్వు అలా కానీయకు. భావరీత్యా జాతిరీత్యా దేశరీత్యా, ఉపాస్యదేవరీత్యా వాళ్లందరూ మనవాళ్లు. "తం వర్షం భారతం నామ భారతీయత్ర సంతతిః" (భారతీయులు ప్రజలుగా

ఉన్నదేశం భారతదేశం) అన్న నిర్వచనం దీనికన్నా పదిరెట్లు మెరుగు, నిజానికి దగ్గర కనక. మనం హిందువులం అందరమూ ఒకటే, ఒకే రాష్ట్రం—ఎందుకంటే మనం భారతులకు పుట్టిన వాళ్లం కనక, రక్తసంబంధీకులం కనుక.

## హిందూస్థానీ భాష

మన చరిత్రకు సంబంధించిన ఈకాలంలో, బౌద్ధమత అభ్యుదయ పతనాలకు తోడుగా వ్యావహారిక భాషలు వ్యాపించి వృద్ధి చెందాయి. సాంప్రదాయిక నిబంధనలుఅనే ఎత్తైన కోటగోడల మధ్య సంస్కృతం మగ్గి మాటుపడిపోయింది. అందుకని కొత్తభావాలూ కొత్తపేర్లూ మాననీయ గ్రంథాలలోకి ఎక్కాలంటే సంస్కృతీకరింప వలసివచ్చేది. సహజంగానే దైనందిన జీవిత వ్యవహారాలూ, సతత మవుతూండే దేశీయ సామాజిక కార్యాలు క్రమక్రమంగా వ్యావహారిక ప్రాకృతంలోనే జరుగుతూండేవి. నవనవంగా జీవంతో స్పందించే భావాలను సహజస్ఫూర్తితో స్పష్టంగా తడుముకోకుండా వాటంగా చెప్పుకోడానికి వీలుగా ఉండటంతో వాడుకభాష వర్ధిల్లింది. సంస్కృత గ్రంథాల్లో సింధు, సింధుస్థానశబ్దాలు అప్పుడప్పుడు కన్పిస్తూన్నా, సంస్కృతకవులు వాటిని వాడుకపదాలుగా పరిగణించి శాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న భారతశబ్దాన్నే సాధారణంగా గ్రంథాల్లో ఉపయోగించేవాళ్లు. పాతవీ ప్రీతికరమైనవీ అయిన భారత, ఆర్యావర్త నామాలు వాడుకభాషలో వినిపించేవే కావు; సజీవమైన హిందూస్థాన నామమే వాడుక భాషలన్నిట్లోనూ ఉపయుక్త మయ్యేది. ఇండియాలో వాడుక భాషల్లోనూ, అహైందవ ప్రాకృతాల్లోనూ సంస్కృత సకారం హకారంగా మారటంకద్దు అన్న విషయాన్ని మళ్లీ చెప్పక్కర్లేదను కుంటాము. అలాగ, సజీవవ్యావహారిక

ఉన్నదేశం భారతదేశం) అన్న నిర్వచనం దీనికన్నా పదిరెట్లు మెరుగు, నిజానికి దగ్గర కనక. మనం హిందువులం అందరమూ ఒకటే, ఒకే రాష్ట్రం—ఎందుకంటే మనం భారతులకు పుట్టిన వాళ్లం కనక, రక్తసంబంధీకులం కనుక.

## హిందూస్థాపీ భాష

మన చరిత్రకు సంబంధించిన ఈకాలంలో, బౌద్ధమత అభ్యుదయ పతనాలకు తోడుగా వ్యావహారిక భాషలు వ్యాపించి వృద్ధి చెందాయి. సాంప్రదాయిక నిబంధనలుఅనే ఎత్తైన కోటగోడల మధ్య సంస్కృతం మగ్గి మాటుపడిపోయింది. అందుకని కొత్తభావాలూ కొత్తపేర్లూ మాననీయ గ్రంథాలలోకి ఎక్కాలంటే సంస్కృతీకరింప వలసివచ్చేది. సహజంగానే దైనందిన జీవిత వ్యవహారాలూ, సతత మవుతూండే దేశీయ సామాజిక కార్యాలు క్రమక్రమంగా వ్యావహారిక ప్రాకృతంలోనే జరుగుతూండేవి. నవనవంగా జీవంతో స్పందించే భావాలను సహజస్ఫూర్తితో స్పష్టంగా తడుముకోకుండా వాటంగా చెప్పుకోడానికి వీలుగా ఉండటంతో వాడుకభాష వర్ధిల్లింది. సంస్కృత గ్రంథాల్లో సింధు, సింధుస్థానశబ్దాలు అప్పుడప్పుడు కన్పిస్తూన్నా, సంస్కృతకవులు వాటిని వాడుకపదాలుగా పరిగణించి శాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న భారతశబ్దాన్నే సాధారణంగా గ్రంథాల్లో ఉపయోగించేవాళ్లు. పాతవీ ప్రీతికరమైనవీ అయిన భారత, ఆర్యావర్త నామాలు వాడుకభాషలో వినిపించేవే కావు; సజీవమైన హిందూస్థాన నామమే వాడుక భాషలన్నిట్లోనూ ఉపయుక్త మయ్యేది. ఇండియాలో వాడుక భాషల్లోనూ, అహైందవ ప్రాకృతాల్లోనూ సంస్కృత సకారం హకారంగా మారటంకద్దు అన్న విషయాన్ని మళ్లీ చెప్పక్కర్లేదనుకుంటాము. అలాగ, సజీవవ్యావహారిక

శక హూణుల్ని పారదోలిన తరవాత అస్త్రశస్త్రాల కలిమిబలిమితో సింధుస్థానం చాలా శతాబ్దాల దాకా ఏ సంక్షోభమూలేని స్వాతంత్ర్యాన్ని అనుభవించడంలో మళ్ళీ శాంతి సమృద్ధులు అక్కడ వెల్లివిరిసాయి. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల చల్లని ఆశీస్సుల్ని రాజులూ రైతులూ సమంగా పంచుకున్నారు. దాదాపు వెయ్యి సంవత్సరాల దాకా వ్యాపించిన మన ఈ సుదీర్ఘ చరిత్రాధ్యాయాన్ని గురించి చెప్పేటప్పుడు దేశభక్తులైన కవులు అప్పుడు వెల్లివిరిసిన సుఖసంతోషాల, మహత్వ పటుత్వాల స్మృతి కల్పంతో ఆనంద సమాధిమగ్నులయ్యేవాళ్లు.

గ్రామే గ్రామేస్థితో దేవః దేశేదేశేస్థితో మఖః ।
గేహేగేహే స్థితంద్రవ్యం ధర్మశ్చైవ జనేజనే ॥

(ప్రతీ గ్రామంలోనూ దేవాలయాలున్నాయి; ప్రతీ ప్రదేశంలోనూ యజ్ఞాలు చేస్తున్నారు; ప్రతీ గృహంలోనూ సంపద పుష్కలంగా ఉంది; ప్రతీ మనిషిలోనూ ధర్మం రాజ్యం చేస్తోంది).

ఒకే వంశీయులైన రాజ పుత్రులు లంకనుంచి కాశ్మీరందాకా రాజ్యంచేసారు. వీళ్లమధ్య పెళ్ళిళ్ళతోనూ, అంతకన్నా ఎక్కువగా ధైర్యసాహస గుణాల చుట్టరికంతోనూ, ఒకే ధర్మం అందించిన సంస్కృతి తాలూకు బాంధవ్యంతోనూ సంబంధాలు ఉండేవి. మొత్తం రాష్ట్రజీవనం దివ్య స్వరసమ్మేళనంగా ఏకమైంది; రాష్ట్ర భాషాభ్యుదయం, రాష్ట్ర జీవనం తాలూకు ఈ ఆంతరైక్యతకు బాహ్య వ్యక్తీకరణం మాత్రమే.

### విదేశీయ ఆక్రమణ కారులు

చరిత్రలో తరుచుగా సంభవించే తీరువులోనే ఈ సంక్షోభ రహితమైన శాంతి సమృద్ధుల మగతనిద్రలో సింధుస్థానం, ఎవ్వరూ

తనని సంతులిత పర్చలేరన్న ధీమాతో పగటికలలు కంటూ ఉంది. గజ్నీమహమ్మదు సింధుస్థాన సరిహద్దు అయిన సింధునదిని దాటి దాడి చెయ్యడంతో బలవంతంగా ఆ నిద్రనుంచి మెలకువ తెచ్చుకుంది. ఆ రోజునుంచే జీవన్మృత్యువుల సమరం ప్రారంభమైంది. తనవాడు కాని వాడితో యుద్ధం సంభవిస్తే తనవాళ్ళలో అపూర్వమైన చైతన్యం పుట్టి తీరుతుంది. ఒక సమాన శత్రువు చేసే దాడి ప్రజల నందర్నీ ఒక రాష్ట్రంగానూ, రాష్ట్రాలను ఒక దేశంగానూ ఒకే తాటిమీదనిలిచే లాగ చేయగలదు. ద్వేషం కలపనూగలదు, విడదీయనూ గలదు. ఆ విగ్రహ విచ్ఛేదకుడు సింధునదిని దాటిన గడ్డు రోజున సింధుస్థాన మంతా ఒక సంఘటిత బలంగా ఉవ్వెత్తుగా లేవడానికి ప్రేరకం దొరికినట్టు మరెప్పుడూ అవకాశం వచ్చి ఉండదు. కాసిం పర్యవేక్ష ణలో మహమ్మదీయులు సింధునదిని దాటారు. కాని ఆదెబ్బ తీవ్ర మైనది కాదు; వాళ్ళింకా గుండెను గురిచూసి వేటువేయలేదు. ఈ పోరు మహమ్మదుతో మొదలై అబ్దల్లీతో అంతమైందని అనవచ్చునా? ఏళ్లూపూళ్లూ దశాబ్దాలూ శతాబ్దాలూ ఈ పోరు సాగుతూనే ఉంది. ఆరేబియా, ఇరాను, ఈజిప్టు, బెలూచిస్థాన్, తార్తరీ—గ్రెనడానుంచి గజ్నీదాకా—అన్ని రాష్ట్రాలూ నాగరికతలూ ఇస్లాం 'శాంతి' ఖడ్గం ముందు కుప్పకూలి పోయాయి. అయినా ఇక్కడ మొదటిసారిగా కత్తి కూల్చగలిగింది కాని చంపలేకపోయింది. వేటువేటుకీ ఆ కత్తి వాడి తప్పింది; రెండో వేటువేసేలోపులోనే మొదటి వేటు చేసిన గాయం నిమ్మళించేది. అందుకనే విజేత తేజస్సు కన్నా తాడితుడి తేజస్సే బలవత్తరమైంది. ఈ విరోధం భయంకరమూ బీభత్సమూ మాత్రమేకాదు; రాక్షసవత్తుగా సమాన ఉజ్జీకూడా ఉన్నదికాదు, ఇండియా పోరాడవలసి వచ్చినది ఒక్క జాతికాదు, ఒక్క దేశంకాదు ఒక్క ప్రజకాదు. మొత్తం ఆసియాతో, వెనువెంటనే దాదాపు

మొత్తం యూరోపుతో పోరాడవలసి వచ్చింది. అరబ్బులు సింధువుని ప్రవేశించారు కాని వాళ్లు ఒక్కళ్లూ మరేం చెయ్యలేక పోయారు. ఆ తరవాత తమ స్వదేశంలోనే స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోలేక పోయారు. ఆపై ఒక రాష్ట్ర ప్రజగా వాళ్ళ ఊసేవినలేదు మనం. కానీ ఇక్కడ—అరబ్బుల్నీ, పారసీకుల్నీ, పఠాన్లనీ, బెలూచీలనీ, టార్టార్లనీ, తురుష్కుల్నీ, మొగలుల్నీ—ఇసుక తుఫాను లేచిన ఒక సహారా ఎడారి లాగ ఆర్భాటంగా వచ్చి విఱుచుకు పడ్డప్పుడు — ఇండియా ఒక్కర్తె ఎదుర్కోవలసి వచ్చింది. మతావేశామే ఒక గొప్ప ప్రేరకం. అటువంటిదే దోపిడీతనం కూడా. కానీ మతావేశానికి దోపిడీతనమూ దోపిడీతనానికి మతావేశమూతోడైతే అది కల్లు తాగిన కోతిలాగ, పిచ్చి పట్టిన ఏనుగులాగ నానా బీభత్సమూ చేస్తుంది. ఆ పిచ్చిబలానికి సాటి, అది కలిగించే దుఃఖదశా, విధ్వంసకాండా మాత్రమే. మహమ్మదు సింధునదిని దాటి దాడిచేసిన రోజు ఇండియా మీద అకస్మాత్తుగా స్వర్గనరకాలు రెండూ కూడబలుక్కొని భీకర భయానక బలాలవెల్లువతో దండెత్తినట్టయింది. రోజులు, దశాబ్దాలు, శతాబ్దాలు—ఈ భీకర పోరాటం సాగుతూనే ఉంది: దీంట్లో ఇండియా అసహాయంగా శౌరత్వాన్నీ నైతిక బలాన్నీ ప్రకటిస్తూనే ఉంది. అక్బరు రాజ్యాధికారానికి వచ్చినప్పుడు, దారాసుకోహ్ పుట్టినప్పుడు మనకు నైతిక విజయం సంప్రాప్తించింది. నైతిక క్షేత్రంలో పోగొట్టుకున్న సంపదని తిరిగి కైవసంచేసుకోడానికి ఔరంగజేబు చేసిన పిచ్చి ప్రయత్నాలు యుద్ధక్షేత్రంలో వాళ్ళ శౌర్యసంపదను కూడా పోగొట్టుకొనేలా చేసాయి. చివరకి ఛాఊ మొగలు సామ్రాజ్యచ్ఛత్రాన్ని ముక్కముక్కలు చేసాడు. పానిపట్టుయుద్ధంలో హిందువులు ఓడిపోయారు కానీ సుదీర్ఘకాలంనుంచీ నడుస్తూన్న తాత్త్వికయుద్ధంలో గెలుపొందారు. ఆ తరవాత మరెప్పుడూ ఢిల్లీనిదాటి రాడానికి ఏ ఆఫ్ఘనీయుడూ సాహ

సించలేదు. మన మరాఠీలు అటకందాకా తీసుకెళ్లిన హిందూధ్వజాన్ని మన సిక్కులు సింధునది దాటించి కాబూల్ తీరాలదాకా చేర్చారు.

## కార్యక్షేత్రంలో హిందుత్వం

తరతరాలుగా జరిగిన ఈ భీషణ పోరాటం కారణంగా అంతకు ముందెప్పుడూ అనుకోనంతగా హిందువులంతా, తామంతా హిందువుల మని వెన్నుతట్టుకొని మరీ అనుకొన్నారు; ఒకే దేశంగా ఏకమయ్యారు. హిందూమతం, లేకపోతే మరోమత విభాగం గురించి గాక హిందుత్వం గురించి, హిందూ ఉద్యమం అభ్యుదయాన్ని గురించి మాత్రమే ఇక్కడ చెప్పుకుంటున్నాం అన్న సంగతి మరిచి పోకూడదు. సనాతన ధర్మానుయాయులూ, సత్-నాములూ, సిక్కులూ, ఆర్యులూ, అనార్యులూ, మరాఠీలూ, మద్రాసీయులూ, బ్రాహ్మణులూ, పంచములూ అందరూ తమని హిందువుల్లాగే భావించు కొని హింసల్ని అనుభవించారు, విజయాన్ని గైకొన్నారు. మనదేశానికీ, మన ప్రజలకీ ఉన్న తతిమ్మా అన్ని పేర్లూ అజ్ఞాత దశకి పోయి హిందూస్థానం, హిందువులు అన్నమాటలే నిలిచిపోడానికి మన శత్రువులూ మిత్రులూ సరిసమానంగా ! దోహదంచేసారు. ప్రధానమైన రాజకీయ సాంస్కృతిక సమన్వాని హిందూస్థాన శబ్దం నిర్వచించి నట్టుగా ఆర్యావర్త దక్షిణాపథ జంబూద్వీప భరతవర్ష శబ్దాలో ఏదీ నిశ్శేషంగా నిర్వచించలేదు. సింధు నుంచి సింధు పర్యంతం (సింధు నది నుంచి సముద్రందాకా) ఉన్న భూమిని జన్మభూమిగా చెప్పుకునే ప్రజలు,ఒక్క హిందూస్థాన శబ్దంతోనే తమని నిర్దేశిస్తూన్నట్టుగా భావించారు. ఎప్పుడైతే మనల్ని హిందువులుగా శత్రువులు ద్వేషించడం మొదలెట్టారో అప్పుడు అటకం నుంచి కటకందాకా ఉన్న విభిన్న

వంశాలూ, జాతులూ, కులాలూ, మతాలూ అన్నీ ఐక్యమై ఒకే వ్యక్తిగా మూర్తీభవించాయి. కాశ్మీరం నుంచి లంకదాకా, సింధువు నుంచి బెంగాల్ దాకా జరిగిన సాటి ఉద్యమాల్నీ, పరస్పర సంబద్ధ ఉద్యమాల్నీ వింగడించి క్రీ.శ. 1300 నుంచి 1800 దాకా మొత్తం హిందువుల కార్యక్షేత్రాన్ని ఒకే ఉద్యమంతాలూకు ఘన మైన దృశ్యంగా దర్శించి దర్శింప జేసిన వాళ్లు ఇంతవరకూ లేరని చెప్పడానికి చింతిస్తున్నాము. హిందూస్థాన స్వేచ్ఛా సమ్మానాల్ని పరిరక్షించడానికే, హిందూమతం ఒక్కదానిదే కాదు హిందుత్వం—అంటే హిందూధర్మం—తాలూకు సాంస్కృతిక ఐక్యతనీ, పౌరజీవితాన్నీ పరిరక్షించడానికి ఇన్నిన్ని పోరాటాలూ, ఇన్నిన్ని రాజకీయ చర్చలూ జరిగాయి. మన జాతి రాజకీయ దేహంలో వెనుబాము లాంటిది ఈ హిందుత్వ మన్న శబ్దం. కాశ్మీర బ్రాహ్మణులదుఃస్థితిని గురించి మలబారు నాయర్లని దుఃఖింప జేసింది ఆహిందుత్వ బాంధవ్యమే. మనకవులు హిందూపతనానికి కన్నీరు పెట్టుకున్నారు; ఋషులు హిందువుల జాతి భావావేశాన్ని సంధుక్షితం చేసారు; మన వీరులు హిందువుల కోసం యుద్ధాలు చేసారు; మన మహాత్ములు హిందువుల ప్రయత్నాల్ని శత విధాల దీవించారు; మన రాజకీయ పండితులు హిందువుల భవితవ్యాన్ని తీర్చిదిద్దారు; మన తల్లులు హిందువులకు తగిలిన గాయాలకు అశ్రుతర్పణం చేసారు, హిందువులకు కలిగిన విజయాలకు ఆనందాశ్రువుల్ని రాల్చారు.

పైన చెప్పిన వాక్యాలకి బలంగా మన పూర్వీకులు రాసిన గ్రంథాల్లోంచి ఉద్ధరించి చూపించాలంటే అదో ఉద్గ్రంథం అవుతుంది. అవని ఎంత ఉవ్విళ్లూరిస్తూన్నా ప్రస్తుత చర్చనుంచి పక్కకి తప్పుకోడం భావ్యంకాదు. అందుకని వాటిల్లో అత్యంతస్ఫూర్తి

దాయకమైన ఏవో కొన్నిటిని మాత్రమే ఇక్కడ ఉట్టంకించి సంతృప్తిపడాలి.

ఇప్పటి పరిశోధనల దృష్ట్యా హిందీ భాషలో ఈనాటిదాకా ఉన్న పురాతన అధునాతన గ్రంథాల్లో కల్లా చంద్ బరదాయీ రాసిన 'పృథ్వీరాజ్ రాసో' అత్యంత పురాతనమూ, సాధికారమూ అయిన గొప్ప ఇతిహాసం. ఒకే ఒక్క పద్యం దీనికన్నా కూడా ముందరిది అని చెపుతారు. కానీ ఈ మొట్టమొదటి ఔత్తరాహిక వ్యావహారిక సాహిత్య కుసుమం—అదృష్టమనండి, విచిత్రమనండి—గర్వంగా, భక్త్యావేశంతో హిందూస్థాన శబ్ద సుగంధాన్ని గుబాళింపజేసింది. చంద్ బరదాయీ తండ్రి వేన మహాకవి అజ్మీరురాజు అయిన పృథ్వీరాజు తండ్రిని ఇలా సంబోధించాడు :—

అటల్ ఠాట్ మహిపాట్, అటల్ తారాగఢథానం
అటల్ నగ్ర అజమేర్, అటల్ హిందవ అస్థానం
అటల్ తేజ్ పరతాప్, అటల్ లంకాగఢ డండియ
అటల్ ఆప్ చహువాన్, అటల్ భూమిజసమండియ
సంభరీ భూప్ సోమేసన్నృప, అటల్ ఛత్ర ఓపైసుసర్
కవిరావ్ వేన ఆసీస్ దే, అటల్ జాగాం రజేస్కర్.

హిందీ సాహిత్యంలో మొట్టమొదటి కవిగా రూఢిఅయిన చంద్‌బరదాయీ 'హిందీ', 'హిందవన్', 'హింద్' శబ్దాల్ని ఎంత తరచుగా, ఎంత సహజంగా వాడుతూంటాడంటే—పంజాబులో కూడా మహమ్మదీయులు కాలూనని కాలంలో, అందుకనే అభిమానధనులైన రాజపుత్రులు, అవహేళనగా వెక్కిరింపుగా శత్రువులు పెట్టిన నీచనామాన్ని తమరాష్ట్ర నామంగా వ్యవహరించుకోడానికి పరిపూర్ణంగా అసంభవమైన కాలంలో—అంటే పదకొండో శతా

బ్దంలోనే ఆశబ్దాలు సామాన్యంగానూ సర్వసమ్మతంగానూ వాడు తూండే వారని నిస్సంశయంగా అనిపిస్తుంది. బంధితుడైన షాహబుద్దీన్ని 'మళ్ళీ ఎప్పుడూ హిందువుల నెదిరించను' అన్నమాటమీద ఏవిధంగా ఉదారుడైన పృథ్వీరాజు వదిలిపెట్టాడన్నదాన్ని వర్ణిస్తూ చంద్ ఇలారాసాడు ;—

'రాఖి పంచదిన్ సాహి అదబ్ ఆదర్ బహుకిన్నౌ
సూజ్ హుసేన్‌గాజీ సుపూత్ హథ్యే గ్రహిదిన్నౌ
కియ సలామ్ తిన్‌బార్ జాహు అపన్నే సుథానహ్
మతి హిందుపర్ సాహిసజ్జి ఆవౌ స్వస్థానహ్'

(పృథ్వీరాజ్ రాసో-స. 6)

కాని షాహబుద్దీన్ హిందువుల ఉదారవీర్యానికి తగిన వాడుకాదు. అన్నమాటని కాదని మళ్లీ మళ్లీ ఎదిరించాడు. కలహభోజనుడు నారదుడికి అపరిమిత సంతోషంకలిగించిన భీషణ పోరాటం జరిగింది —

'జబ్ హిందుదల్ జోర్‌హుఅ ఛుట్టిమీరథుర్ భ్రమ్
అసమయ్ అరబస్తాన్ చలాకరన్ ఉద్వసాక్రమ్'

మళ్ళీ—

'జరే హిందు మోరం బహే ఖగ్గతారం
ముఖే మారమారం బహే సూరసారం'

చివరకి—

'హిందు మ్లేచ్ఛ అఘూఇ ఘాఈన్
నంచి నారద యుద్ధచాయన్'

అయినా, హిందువుల్ని నాశనం చేద్దామని షాహబుద్దీన్ ప్రయత్నా లన్నీ వమ్ము అయ్యాయి; పజ్జున్రాయ్ మళ్ళీ షాహబుద్దీన్‌ని బందీగా పట్టుకొన్నాడన్న విజయవార్త ఢిల్లీని ఉత్తూతలూగించింది. ప్రజలు పృథ్వీరాజుని అభినందించారు—

'ఆజ్ భాగ్ చహుఆన్ ఘర్ ।
ఆజ్ భాగ్ హిందవాన్ ॥
ఇన్ జీవిత్ దిల్లీశ్వర్ ।
గంజ్ నసక్కై ఆన్ ॥'

మళ్ళీ మళ్ళీ ఒట్టు పెట్టుకొని షా విడుదల అయి మళ్ళీ మళ్ళీ మాటను తప్పి చివరికి ఒకసారి నక్కని తొక్కివచ్చి ఢిల్లీ కోటని ముట్టడించాడు. హిందూపతి పృథ్వీరాజు యుద్ధసభ నేర్పాటు చేసాడు. షాహబుద్దీన్ నమ్మకద్రోహం, సిగ్గులేని ఎదిరింపునీ చూసి రావల్ సామంతులు నుండిపడ్డారు. మహమ్మదీయ దూతని ఆనాడు గడ్డికరిచిన విషయం షాకి జ్ఞాపకంతెమ్మని చెప్పి చాముండరాయ్ ఇలా అంటాడు—

'నిర్లజ్ మ్లేచ్ఛ లజైనహీం ।
హమ్ హిందు లజవాన్' ॥

యుద్ధ దుర్దినం దగ్గరపడుతోంది. ఇరుపక్షాలూ ఇది ప్రాణాంతకమైన దేనని కంగారుపడుతున్నాయి. హమ్మీరు పరపక్షానికి అమ్ముడు పోయిననాడు చంద్ బరదాయీ దుర్గాదేవి సమ్ముఖానికి పోయి విల పిస్తూ దేశభక్తి భావావేశంతో ఇలా ప్రార్థిస్తాడు—

'దుర్గే హిందురాజాన్ బందీన్ ఆయం
జపై జాప్ జాలధర్ తూ సహాయం

నమస్తే నమస్తే ఇ జాలంధరానీ
సురం అసురం నాగపూజా ప్రమానీ'

ఈ మహాసమరం తాలూకు భయంకర, దౌర్భాగ్య పరిణామాల్నీ, షాహబుద్దీన్ కుతంత్రంవల్ల పృథ్వీరాజు హత్యకావడాన్నీ చెప్పి, పతనంచెందిన హిందూ చక్రవర్తికి ఆ చంద్రతారార్కమూ నిలిచే జోహార్లు అర్పిస్తూ ఆ ఇతిహాసం అంత మవుతుంది—

'ధని హిందు ప్రథిరాజ్, జిన్ రజవట్ట ఉజారియ్
ధని హిందు ప్రథిరాజ్, బోల్ కలిమఝ్ఝు ఉగారియ్
ధని హిందు ప్రథిరాజ్, జేన్ సువిహాసహ సంధ్యో
బారబారహ గ్రహిముక్కి, అంత కాలసర బంధ్యో'

'రాసో' కావ్యంలో భారతశబ్దం మహాభారత మన్న అర్థంలో వాడి నప్పటికీ ఎప్పుడూ భరత వర్షమన్న అర్థంలో వాడకపోవటం పరిగణ నీయమైన విషయం. ఈ పురాతన ఔత్తరాహిక వ్యావహారిక కావ్యంలో కనిపించిందే హిందువుల మహోత్తరమైన పునరుత్థాన కాలం దాకా, హిందూ విముక్తి సంగ్రామందాకా వ్యావహారిక సాహిత్యంలో కూడా కనిపిస్తుంది. హిందువుల పునరుత్థాన ఉద్యమానికి ముఖ్య పురోహితుడూ, ప్రవక్త అయిన రామదాసు ఒక గూఢ భవిష్యవచనంలో అధిచైతన్యా వస్థలో తాను చూసిన దృశ్యాన్ని వర్ణిస్తూ కృతజ్ఞతాబుద్ధితోనూ విజయ సూచకంగానూ అందులో చాలా భాగం నిజమైందని ఉట్టంకించాడు.

స్వప్నీజేఁ దేఖిలేఁ రాత్రీ, తేఁతేఁత్రైసేఁచి హోతసే
హిండతాం ఫిరతాంగేలోఁ, ఆనందవన భూవనీఁ ॥ 1
బుడాలే సర్వహీ పాపీ, హిందుస్థాన్, బళావలేఁ
అభక్తాంచాక్షయో ఝూలా, ఆనందవన భూవనీఁ ॥ 2

కల్పాంత మాండిలా మోఠా, మ్లేచ్ఛదైత్యబుడావయా
కైపక్షఘేత్‌లా దేవీం, ఆనందవన భూవనీ॥ 3
యేథూన్ వాఢలా ధర్మం, రాజధర్మా సమాగమే
సంతోష మాండిలా మోఠా, ఆనందవన భూవనీ॥ 4
బుడాలా ఔరంగ్యా పాపీ, మ్లేచ్ఛసంహార్ జాహలా
మోడిలీ మాండిలీ ఛత్రే, ఆనందవన భూవనీ॥ 5
బోలణీ వాఉగే హోతే, చాలణీ పాహిజే బరే
పుఢే ఘడేల్ తే ఖరే ఆనందవన భూవనీ॥ 6
ఉదండ్ జాహలే పాణీ, స్నానసంధ్యా కరావయా
జపతప్ అనుష్ఠానే ఆనందవన భూవనీ॥ 7
స్మరలే లిహిలే ఆహే, బోల్‌తా చాల్‌తాహరీ
రామ్‌కర్తా, రామ్‌భోక్తా, ఆనందవన భూవనీ॥ 8♦

---

♦రాత్రి నేకన్నకల అంతా ఆలాగే జరుగుతోంది. హిందూస్థానం తనకుతానే పైకిలేచింది. ఆ దేశాన్ని ద్వేషించిన సర్వపాపులూ, దైవానికి ఎదురు తిరిగిన అభక్తులందరూ నాశనం అయ్యారు. నిజంగా ఇది సంతుష్ట పవిత్ర భూమి, ఎందుకంటే దైవం ఈ దేశం పక్షం వహించింది. ఔరంగజేబు ఓడిపోయాడు. మ్లేచ్ఛ దైత్యులు అణిగిపోయారు. సింహాసనం నుంచి బలవంతంగా పైదొలగించ బడ్డ వాళ్ళు మళ్లీ సింహాసనాన్ని అధిష్ఠించారు; బలవంతంగా సింహాసనాన్ని ఎక్కిన వాళ్ళు పైదొలగిపోయారు. మాటలకన్నా చేతలే ఎక్కువగా మాటలు చెపుతాయి! నిజంగా హిందూస్థానం సంతుష్ట పవిత్రభూమి: ఇప్పుడు మళ్ళీ ధర్మాన్ని రాజధర్మం నిలబెడుతోంది కనక, ధర్మానికి బలం చేదోడు వాదోడు అయింది కనక హిందు జలాలు ఇహ కలుషితం కావు; అపవిత్ర జలాలలో స్నాన సంధ్యలూ

దేశం ఆ చివరనుంచి ఈ చివరిదాకా సంచారం చేసి హిందూ విముక్తీకరణ ఉద్యమ దినాల్లో 'హిందువాన్'లను కార్యోన్ముఖులు కావడానికి ఆవేశాన్ని ఉద్భవింపజేసిన దేశకవుల్లో హిందీకవి భూషణుడు అగ్రగణ్యుడు. దమ్ముంటే హిందు పతిని ఎదిరించమని ఔరంగజేబుని ఆహ్వానిస్తూ ఆయన రాసిన పద్యాలు చూడండి—

* లాజ్ ధరౌ శివజీ సే లరౌనబ్ సైయద్ సేఖ్ పఠాన్
పఠాయకే ।
భూషణ్ హ్యోం గఢ్ కోటన్ హారే ఉహ్ఁతుగ్ క్యూం మఠ్
తోరే రిసాయకే ॥

---

జపతపాలూ నిరాటంకంగా చేసుకోవచ్చును. ఏమి రానీ, రాముడు ఈ గడ్డని పునీతం చేసాడు, ఆనందవనంగా తీర్చిదిద్దాడు. రాముడే కర్త, రాముడే భోక్త. కలలోచూసినది జ్ఞాపకమున్నంతా రాసాను.

* హిందూ మఠాల్లోని సాధువుల్నీ బిచ్చగాళ్ళనీ ఎదిరించి సులభంగా విజయాల్ని పొందడంలో పని తీరికలేనట్టుగా ఉందినీకు. హిందుపతిని ఎదిరించడానికి ఎందుకు వెనుదీస్తున్నావు? అవును, ఆ ధర్మయుద్ధక్షేత్రాల్లో కోట తరవాత కోట నీచేతినుంచి జారిపోయింది కనకనే కామోసు నీకుపఎగ్గూ తలపెట్టని మఠాల్ని, మందిరాల్ని నేల మట్టం చెయ్యడంలో కృత కృత్యతను చూపిస్తున్నావు! విశ్వవిజేతని—ఆలంగీర్ నని చెప్పుకోడానికి నీకు సిగ్గేనాలేదు శివాజీ చేతిలో చిత్తుగా ఓడిపోయీ కూడ, ఈ కళంకాన్ని తొలగించుకో!

హిందున్‌కే పతి సోంన విసాత్ సతావత్ హిందు గరీబన్ పాయకే,

లీజై కలంక్ నదిల్లీకే బాలమ్ అలం అలంగీర్ కహాయకే॥

మరోచోట భూషణ్ ఇలా అంటాడు—

'జగత్ మేఁ జీతే మహావీర్ మహారాజన్‌తే
మహారాజ్ బావన్‌హూఁ పాత్‌సాహ్‌లేవానేఁ
పాత్‌సాహ్ బావనౌదిల్లీకే పాత్‌సాహ్ దిల్లీపతి
పాత్‌సాహ్ జీసో హిందుపతి సేవానే।
దాఢీకే రఖైయన్‌కీ దాడీసీ రహతి ఛాతి (1జలీసీ)
వాఢీజస్, మర్యాద్ హద్ద్ హిందు వానేకీ
కఢిగయి రయతికే మన్‌కీ కసక్ మిట్ గయీ
ఠసక్ తమాం తురకానేకీ
భూషణ్ భనత్ దిల్లీపతి దిల్ ధక్‌ధకా సునిసుని
ధాకే సివరాజ్ షుర్‌దానేకీ
మోఠీభయి నంపతి చకతాకే ఘురానేకీ॥ (1 బాబర్‌కే)

శివాజీ కావించిన మహాకృత్యాన్ని ఉట్టంకిస్తూ భూషణ్ అన్నమాటఁ వినండి—

రాఖీ హిందువానీ, హిందువాన్ కేతిలక్ రాఖ్యో,
స్మృతి ఔర్ పురాణ్ రాఖ్యోవేదవిధి సునిమేఁ
రాఖీ రజపుతీ రాజధానీ రాఖీ రాజన్‌కీ,
ధరామేఁ ధరమ్ రాఖ్యో రాఖ్యోగుణ్ గుణీమేఁ
భూషణ్ సుకవిజీతి హద్ద్ మర్‌హట్టన్‌కి, దేస్‌దేస్
కీరతి బఖానీ తబ్ సునిమైఁ

సాహికే సుపూత్ సివరాజ్ సమ్‌సేర్ తేరీ, దిల్లీదల్
దాబికే దివాల్* రాఖిదునిమై" (2 దేవాలయ్)

ఈ దృష్టిలో శివాజీ, అతని సాటి దేశభక్తులూ చేసిన ధర్మవీర కృత్యాల్ని హిందూస్థానంలోని మన జాతివారంతా కీర్తించే వాళ్ళు. మరాఠీ కాకపోయినా మరాఠీవాళ్ళకు మల్లే భూషణుడు శివాజీనుంచి బాజీరావు దాకా విజయఢంకా మోగించిన మరాఠావీరులంటే గర్విం చాడు (భూషణ్ గ్రంథావళి చూడండి). అతను హిందువులకు హిందువు. ప్రాణప్రయాణ సమయందాకా హిందూ ఏకత్వగురుత్వాన్నీ రాష్ట్రీయత్వ పటుత్వాన్నీ వక్కాణిస్తూ దేశనేతల మనస్సుల్లో హత్తుకునేలా ముద్రవేస్తూ ఉద్బోధకగేయాల్ని పాడుతూనే ఉన్నాడు. బుందేల్ ఖండ్ వీరనరపతి ఛత్రసాల్ భూషణ్ స్తుతినందిన వాళ్ళలో రెండోవాడు—

"హవర్* హరట్ట్• సాజి, గైవర్ + గరట్ట్X సమపైదర్
థట్ట్ ఫౌజ్ తురకాన్‌కే
భూషణ్ భనత్ రాయ్ చంపతికో ఛత్రసాల్ రోప్యోరన ఖ్యాల్
హైకే ఢాల్ హిందవానే కే ॥

ఛత్రసాలు నుద్దేశించి చేసిన ఈ స్తుతి మెరమెచ్చులకేంకాదు. శివాజీ, రాజసింహుడు, గురుగోవింద సింహుడు మాదిరిగానే ఛత్రసాలుడు 'ఢాల్ హింద వానేకీ' -హిందువులకిడాలు లాంటివాడు. తాను హిందుత్వ సంరక్షకుడనని గర్వంగా

---

*గుఱ్ఱం •హృష్ట పుష్టత +గజవర్ (మేటి ఏనుగు) Xసంఘం

చెప్పుకునేవాడు ఛత్రసాలుడు. అతనన్న మాటలు వినండి-

"హిందూతురక్ దీన ద్వైగాయే। తిన సోవైర్ సదాచలి
ఆయే ॥
లేఖ్యోసుర అసురన్ కో జైసో। కేహరి కరిన్ బఖానో తైసో॥
జబతే శహాతఖ్తపర్ బైఠే। తబ్తై హిందున్ సౌ ఉర్ డారే॥
సహగైకర్ తీర్థని లగాయే। వేద్ దేవాలే నిదర్ దహాయే॥
సబ్ రజపూత్ సీర్నిత్ నావై। ఐడ్కరేనిత్ పైదల్ ధావే॥
ఐడ్ ఏక్ శివరాజ్ నిబాహీ। కరై ఆప్కే చిత్తకి చాహీ॥
అఠ్ పాత్సాహీ ఝుక్ ఝోరై। సూబని బాంధి డాండ్లై
ఛోరై॥

ఛత్రసాలుడు శివాజీని కలుసు కొన్న తరవాత, శివాజీ చేసిన ప్రోత్సాహంతో

"తుమ్ ఛత్రీ సిర్తాజ్। జీత్ ఆపనీభూమికా కరాదేశ్కో రాజ్॥" అతను బుందేల్ఖండంలో శక్తి శాలుడైన రాజ పుత్ర ముఖ్యుడు సుజన సింహుణ్ణి కలుసుకున్నాడు. వాళ్లిద్దరి సంభాషణలో సుజన సింహుడు ఆనాటి దేశ రాజకీయ పరిస్థితుల్ని గుండె కలుక్కుమనేలా వర్ణించాడు ——

"పాత్ సాహ్ లాగేకరన్, హిందు ధర్మ్ కౌనాసు
సుధి కరి చంపత్ రాయ్కీ, లయి బుందేలా సాసు
జబ్తై చంపతి కరయౌ పయానౌ, తవతై పరయౌహీన్
హిందవానౌ
లగ్యోహోగ్ తురకజకో జోరా, కోరాఖే హిందున్ కోతోరా
అబ్జోతుమ్ కటికసౌకృపానీ, తౌఫిర్ చఢేహిందుముఖ్ పానీ"

ఇలా అంటూ వృద్ధనరపతి సుజన సింహుడు తన కత్తిని స్నేహ

పూర్వకంగా ఛత్రసాలుడికి అర్పించి అతను చేయబోతున్న మహ త్కార్యాన్ని శ్లాఘా పూర్వకంగా ఆశీర్వదించాడు——

"యహ్ కహీ ప్రితిహియే ఉమగాయీ। దియేపాన్ కిరపాన్ బధాయీ
దోఊ హాథ్ మాథ్ పర్ రాఖే పూరన్ కరౌకాజ్ అభిలాఖే
హిందుధరమ్ జగ్ జాయి చలావౌ। దౌరి దిలాదిల్ హలని హలావో"

(ఛత్రప్రకాశ్)[1]

పంజాబులో హిందూ విమోచన కోసం జరిగిన సమరాన్ని బల పరచడమేకాక తన ప్రాణాల్ని కూడా సమర్పించిన మహాగురువు తేగ్ బహాదుర్ "ఇస్లాంమతాన్ని స్వీకరించండి, లేకపోతే చావుని కౌగిలించు కోండి" అన్న భయానకనినాదంతో భీతిచెంది కాశ్మీర బ్రాహ్మణులు తనను శరణుజొచ్చినప్పుడు ఆయన వాళ్ళకే తీరువుగా అభయాన్ని ఇచ్చాడో చూడండి——

"తుమ్ సునో దిజేసు ఢిగ్ తుకేసు అవైసు ఇమగావో
ఇక్ పీర్ హమారా హిందు భారా భాయీ చారాలఖ్ పావో
హైఁతేగ్ బహాదుర్ జగత్ ఉజాగర్ తా అగర్ తుర్క్ కరో
తిస్ పాఛేతబ్ హీఫిర్ సబ్ హీ బన్ హై తురక్ భరో"[2]

(పంథ్ ప్రకాశ్)

---

1. ఛత్రసాలుడి రాజరికంలో జరిగిన సంఘటనల్ని పొందు పరుస్తూ ఛత్రసాల మహారాజు ఆజ్ఞను శిరసావహించి లాల్ కవి రాసిన చరిత్రాత్మక గ్రంథం 'ఛత్రప్రకాశం'.

2. ఓ బ్రాహ్మణులారా! వినండి. మీరు తురకల దగ్గరికివెళ్లి ఏ బెతుకూ భయమూ లేకుండా ఇలా చెప్పండి: "లక్షలాది శిష్యులున్న ఒక హిందూనేత ఉన్నాడు. మానవ హితైషికుడూ, ఉద్ధారకుడూ

మన జాతినీ మతాన్నీ ద్వేషించే శత్రుమూక ఆయనను బెదిరించి అడిగినప్పుడు ధైర్యంగా ఆయనిచ్చిన సమాధానాన్ని అవధరించండి—

"తిన్ తేసున్ శ్రీతేగ్ బహాదుర్ । ధర్మ్ నివాహన్ విషే
బహాదుర్

ఉత్తర్ భనయోధర్మ్ హమ్ హిందు । అతి ప్రియ్‌కో
కిమకరే నికందు"[1] (సూర్యప్రకాశ్)

ఆయన విఖ్యాత పుత్రుడు గురు గోవింద సింహుడు. కవి, తత్త్వవేత్త, హిందూజాతి సంస్కృతిని నిలబెట్టడానికి జన్మించిన యోధుడూ అయన "విచిత్ర నాటకం"లో అంతఃస్ఫూర్తి జనితమైన ఆవేశంతో ఆయన. ఇలా ఆశీర్వదించాడు—

'సకల జగత్ మేఁ ఖాల్సా పంథ్ గాజే
జగే ధర్మ్ హింపు సకలభండ్ భాజే'[2]

---

అయిన ఆయన పేరు తేగ్ బహాదుర్. ముందస్తిగా ఆయనను ఇస్లాము మతాన్ని స్వీకరించమనండి. ఆపైమేమందరం కూడా అలాగే చేస్తాం" అని.

1. వాళ్ళ మాటల్నివిని ధర్మ నిర్వాహకుడైన తేగ్ బహాదుర్ 'అతి ప్రియమైన హిందూధర్మాన్ని నేనేవిధంగా అగౌరవపరచ గలను ?' అని ఉత్తరమిచ్చాడు.

2. ఈ ఖాల్సాపంథా సకల జగత్తులోనూ ప్రఖ్యాతంకావాలి ! (ఆవిధంగా) చిర స్థాయిగా హిందూ ధర్మం నిలిచి మిథ్యా తత్త్వం అస్తమించాలి !

శివాజీ చరిత్రను గ్రంథస్థం చేసిన చరిత్రకారుడు 'శివఛ్ఛత్రపతీచేఁ చరిత్ర్' అన్న గ్రంథంలో అన్నమాటలు వినండి—

"శివాజీచే మనాత్ ఆలేఁ, జే ఆపణ్ హిందు, సర్వ దక్షిణ్ దేశ్ యవనానీఁ పాదాక్రాంత్ కేలా క్షేత్రాస్ పీడాకేలీ. హిందుధర్మ్ బుడవిలా. ప్రాణ్‌హీ దేఊన్ ధర్మ రక్షూఁ. ఆప్‌లే పరాక్రమేఁ నవీన్ దౌలత్ సంపాదూ తేఁ అన్న్ భక్షూఁ॥[1]

కానీ విశ్వాస హృతుడైన తెలివైన దాదాజీ దానిలోతు పాతులు తెలుసుకోమని సలహా ఇచ్చాడు—.

"ఆపణ్ జేఁ మ్హణతాంతేఁ కార్యేచాంగలేఁ ఖరేఁ, పణ్ యాచా శేవట్ లాగణేఁ పరమ్‌దుష్కర్. యాస్ మాతబర్ స్థలేఁ అసావీఁ. హిందు రాజే వ హిందు ఫౌజా జాగ్ జాగేఁ సాహ్య కర్త్యా అసావ్యా. ఈశ్వరాచేఁ అనుకూల్య వ సిద్ధ్ పురుషాంచా ఆశీర్వాద్ అసతా అశా గోష్టీఘడతీల్[2]

(చిట్ణీస్ బఖర్)

---

1. శివాజీ ఇలా ఆలోచించాడు —మనంహిందువులం. సర్వ దక్షిణ దేశాన్ని మహమ్మదీయులు ఆక్రమించారు. పుణ్యక్షేత్రాల్ని పాడు చేసారు. హిందూ ధర్మానే అపవిత్రం చేసారు. ప్రాణాల్ని అర్పించి అయినా మన ధర్మాన్ని రక్షించాలి. మన శక్తితో కొత్త రాజ్యాల్నీ సంపదనీ సంపాదించి దానితో లభ్యమైన-వీర్యలభ్యమైన-అన్నాన్నే తినాలి మనం.

2. మీరు ఉద్దేశించిన కార్యాలు మంచివే కానీ వాటిని కడ కంటా చేయడం పరమదుష్కరం. ముందస్తిగా మీరు గట్టి కోటల్ని నిర్మించుకోవాలి. ఆయాస్థానాల్లో ఉన్న హిందూ రాజులూ హిందూ

ఇలా జాగ్రత్త చెప్పినా దాదాజీయే మొత్తం ఉద్యమానికి చేదోడు ఇచ్చేడు. యువకుడైన శివాజీ క్రీ. శ. 1646 లో తన తోటి వాళ్లలో ఒకరికి ఇలారాసాడు-'శహాస్ తుమ్హీ ఆప్లీ బేమాన్గిరీ కరీత్ నాహీం. ఆదికులదేవ్ స్వయంభూ. త్యానీం అమ్హాస్ యశ్ దిలేం వ పుఢేంతో మనోరథ్ హిందవీస్వరాజ్య కరూన్ పురవిణార్ ఆహే. హేంరాజ్యవ్హావేంహేం శ్రీచేమనాత్ ఫార్ ఆహే,[1]

ఈ ఉత్తరం మూలప్రతి రాజ్‌వాడే దగ్గర ఉంది: అది పదిహేడూ పద్దెనిమిదీ శతాబ్దాల్లో జరిగిన హిందూ ఉద్యమం తాలూకు ఆత్మని వ్యక్తీకరిస్తుంది. ఆ ఉద్యమం సంకుచిత ప్రాంతీయ ఉద్యమం ఏమీకాదు. 'హిందవీ స్వరాజ్యం' -హిందూ సామ్రాజ్యం అన్న మహా దర్శం ఇరవైయేళ్లేనా నిండని శివాజీని నడుము కట్టుకొని కార్యోన్ముఖుణ్ణిగా చేసింది. దీనికి ఆయన మాటే సాక్షి.

కానీ రాజపుత్ర రాకుమారుడైన జయ్‌సింగ్ శివాజీనీ శివాజీ నడిపే ఉద్యమాన్నీ అణగ దొక్కడామని వచ్చినప్పుడు సహజంగానే శివాజీ తాలూకు ఎదుర్కొనే శక్తి వాడితప్పింది. హిందు

---

సేనలూ సహాయంచేయాలి. అంతేకాదు. ఈశ్వరుడి అనుకూల్యమూ, సిద్ధ పురుషుల ఆశీర్వాదమూ కూడా ఉండాలి. అప్పుడే ఈ కార్యాలు సంభవాలౌతాయి.

2. నువ్వు చక్రవర్తికి నమ్మక ద్రోహం చేయవు. మన ఆదికుల దేవుడు స్వయంభువు. ఇంతవఱకూ మన ప్రయత్నాల్ని సఫలం చేసాడు ఆయన; 'హిందవీస్వరాజ్యం' స్థాపిద్దామన్న నామనోరథాన్ని తీర్చి తీరుతాడు. అటువంటి స్వరాజ్యం స్థాపనం కావాలనే శ్రీమద్భగవంతుడి దివ్యేచ్ఛ కూడాను

త్వానికి పురాతన రక్షకులైన రాజపుత్రులే మహమ్మదీయుల గెలుపు కోసం తమరక్తాన్నీ తమ సహమతస్థుల రక్తాన్నీ తమ అన్నదమ్ముల రక్తాన్నీ చిందించడానికి ముందడుగువేసేరంటే అంతకన్నా నిరుత్సాహ కరమైంది ఇంకేముంటుంది? శివాజీ జయసింగుతో అన్న మాటలు వినండి-"తుమ్హాస్ జే కిల్లే షాహిజేత్ తే మీదేతో. నిశాణ్ చఢవితో<. పణ్ ముసల్మానాస్ యశ్న దేణే<. మీహిందు, ఆవణ్ రజపూత్ తేవ్హా హిందూచ్. రాజ్య మూళచే హిందూచే<. హిందు ధర్మ రక్ష కాపుఢే< మీ డోకే శతధానమవీన్. పణ్ హిందు ధర్మాచీ మానహాని హోయీల్ అసే< కధీ<హీఘడణార్ నాహీ<!!"[1]

జయసింగు నిస్సంశయంగా దీనితో ప్రభావితుడయ్యాడు. అతనిచ్చిన జవాబు ఇది :- "ఔరంగ జేబ్ బాదశాహ్ పృథ్వీపతి. త్యాచ్యాశీ తుమ్హీ సఖ్య కరావే<. శత్రుత్వానే రాహూన్ యాకాలీ< పరిణామ్ లాగణార్ నాహీ<. ఆమ్హీ హిందు జయపూర్ చే రాజే. తుమ్హీ హిందూచ్. తుమ్హీ హిందు ధర్మ్ స్థాపన్ కరతా యాస్తవ తుమ్హాస్ ఆమ్హీ అనుకూల్ ఆహో<"[2]

---

1. నీకు కావాల్సిన కోటల్ని నీకు ఇవ్వడానికి నేను సిద్ధమే. ఆ కోటల మీద నేనే నీధ్వజాన్ని ఎగరేస్తాను. కానీ దీనితో ముసల్మానులు విజయవంతులు కాకూడదు. నేను హిందువుని, నువ్వు రాజపుత్రుడివి-అందుకని హిందువుడివే. ఈ రాజ్యం మౌలికంగా హిందువులది. హిందూధర్మరక్షకుడెవడైనా సరే అతనికి శతధా నమస్కరిస్తాను. కానీ హిందూ ధర్మానికి తల వంపులైన ఏ పనికైనా, అప్రతిష్ఠ కరమైన ఏపనికైనా నేను ససేమిరా అంగీకరించను.

2. ఔరంగజేబు చక్రవర్తి శక్తిశాలి అయిన మహారాజు. అతనితో నువ్వు సఖ్యం చేసుకోవాలి; శత్రుత్వం పెట్టుకొని శాంతిగా

శివాజీ ఆధర్యంలో ఉవ్వెత్తుగా లేచిన హిందూ శక్తి ఇండియా అంతటా హిందూ హృదయాన్ని ఆవేశ పూరితంగా చేసింది. శత సహస్ర అత్యాచారాలకు గురి అయిన వాళ్లందరూ శివాజీని ఒక అవతార పురుషుడుగా ఒక సంరక్షక దేవతగా భావించారు. సావనూర్ జిల్లా ప్రజలు మహమ్మదీయులు పెడుతూన్న కష్టాలకు ఆక్రోశిస్తూ శివాజీకి ఎలాగ నివేదించుకున్నారో చూడండి—

"హా యూసుఫ్ ఫార్ ఖస్త్ ఆహే, బాయకాపోరాస్ ఉపద్రవ్ దేణే౯, జులూమ్, గోవధాది నింద్యకర్మే; ఆమ్హిత్యాచే హాతాఖాలీ వాగణ్యాస్ కంటాళలో౯. తుమ్హి హిందుధర్మాచే సంస్థాపక్. మ్లేచ్ఛాంచే నాశక్. మ్హణూన్ తుమ్హాంకడే ఆలో౯. తుమ్హాంకడే ఆమ్హి ఆలో౯ మ్హణూన్ ఆమచే ద్వారా చౌకీ బసలీ ఆహే, అన్నపాణ్యావాచూన్ జీవ్ ఘేణ్యాస్ ఉద్యుక్త ఝూలే ఆహేత. తరీ రాత్రీచాదివస్ కరూన్ యేణే౯"[1]

---

మనలేవు. జయపూర్ రాజులమైన మేము హిందువులం; నువ్వూ హిందువువే. నువ్వుహిందూ ధర్మ సంస్థాపనకోసం నడుం కట్టుకున్నావు కనక మేమూ దానికి అనుకూలురమే.

1. ఈ యూసఫ్ మహాక్రూరుడు. స్త్రీలనీ పిల్లల్నీ ఉపద్రవాలకిగురిచేస్తున్నాడు. అత్యాచారాలకి కొదువలేదు. గోవధాది నింద్యకర్మల్ని చేయడానికి కూడా వెనుదీయట్లేదు. మాకు అతని పాలనలో ఉండటానికి శక్యం కావట్లేదు. నువ్వు హిందూ ధర్మ సంస్థాపకుడవు; మ్లేచ్ఛుల పాలిటి ధూమకేతువువు. అందుకనే నీ శరణు జొచ్చుతున్నాం. ఇలాగనిన్ను శరణంటున్నామని మాగుమ్మాల దగ్గర సైనికులు కాపలాకాస్తున్నారు. మాకు అన్నపానాలు లేకుండా చేద్దామని చూస్తున్నారు. నువ్వువచ్చి మా కటిక చీకటి బతుకుల్లో వగలు వెలిగేలాగ చెయ్యి.

మహమ్మదీయ స్వామిత్వానికి దాసోహంఇక అసను అన్న మాటమీద ! శివాజీ తన అన్నదమ్ముడైన వ్యంకోజీకి తంజావూరు దగ్గర జాగీరుని తిరిగి ఇచ్చి అతనికి ఇలా రాసాడు :—

"దుష్ట హిందూ విద్వేషీ యాన్ ఆప్లే రాజ్యాంత్
తేవూఁనయే[1]

స్వాతంత్ర్య సమర సమయంలో సంతాజీ, ఆయన అన్న దమ్ములూ చేసిన రాష్ట్ర సేవకు లాంఛనంగా రాజారాముడు బహిరోజీకి "హిందూరావు" అన్న గొప్ప, గర్వించదగ్గ బిరుదును ప్రదానం చేసాడు. జింజీదుర్గాన్ని మొగలులు ముట్టడించారు. మరాఠీసైనికులు దానిని ఎదుర్కోడానికి శాయశక్తులా ప్రయత్నిస్తూన్న సందర్భంలో మొగలుసేనాపతి వైపునున్న మరాఠీసైనికుల్ని తిప్పుకోడానికి తం త్రం జరిగింది —

"నాగోజీ రాజేయాఁజకడే సంధాన్ కేలేఁ .తుమ్హీ ఆమ్హీఏక్
ఝూల్యాస్ హీ ఫౌజ్ మోడూన్ హిందుధర్మ జతన్ కరూఁ.
త్యాపక్షీఁ
తుమ్హీ పుటూన్ అమ్హాఁక దేయావేఁ, తేవ్హా నాగోజీరాజే
ముసల్మానీ నోకరీ సోడూన్, మోర్చేఉఠవూన్ శహరాత్
5000 ఫౌజేనిశీఁగేలే శిర్కే హే మోగలాఁచే తాబేదార్
బన్లే (కారణ్ త్యాఁచేఁ సంభాజీనేఁ శిర్కాణ్ కేలేఁ).
తేవ్హా ఖండో బల్లాళ్ మ్హణాలే, తుమ్చేఁ శిర్కాణ్ కేలే తసేఁచ
ఆమ్చేహి తీన్ పురుష్ హత్తీపాయీఁ మారవిలేఁ పరంతు
హిందూఁచ్యా

1. నీ రాజ్యంలో దుష్టులైన హిందూ విద్వేషులకు స్థానం ఈయద్దు

దౌలతీకరితాం ఆమ్హీ ఝుటత్ ఆహోంత్ తుమ్హీతో భాగీఆహాం'
తేవ్హా శిర్కేపణ్ కారస్థానాంత్ ఆలే వ మరాఠ్యాంస్
మిళూన్ జింజీ
హూన్ రాజారాం శత్రూచ్యా వేఢ్యాస్ తోడూన్ సుటూన్
గేలే[1]

శాహూమహరాజా సవాయీ జయసింహుడూ ఒకసారి హిందూ ధర్మ సంరక్షణకి నువ్వేంచేసావంటే నువ్వేం చేసావన్న దానిమీద వివదించుకొన్నారు. (సర్దేసాయీ–మధ్యవిభాగం) శాజీరావు, నానా

---

1. నాగోజీరాజేతో 'నువ్వు మరాఠీలతో చేరితే శత్రువుల ముట్టడిని ధ్వంసంచేసి హిందూధర్మాన్ని నిలబెట్టగలుగుతాము' అని రహస్యంగా మంతనాలు సాగాయి. 'నువ్వుత్వరగా మాతో చేరు' అన్నమాటని మన్నించి నాగోజీరాజే ముసల్మానుల దగ్గర నౌకరీని వదిలి ముట్టడింపు చేయక 5000 మంది సైనికులతో సహానగరంలో ప్రవేశించాడు ..ఆసమయంలోనే (శిర్కేవంశాన్ని సంభాజీతుద ముట్టించాడని) శిర్కే మొగలులతాబేదారు అయ్యాడు. అప్పుడు ఖండోజీ బల్లాళ్ "శిర్కేల తలలు ఉత్తరించబడ్డాయి. వాస్తవమే. మా పూర్వీకుల్ని ముగ్గుర్ని ఏనుగుచేత మట్టించి చంపేరు. అయినా మేము మాత్రం హిందూ సామ్రాజ్య స్థాపనానికి నడుంకట్టుకొన్నాం. నువ్వుకూడా మాతో చేరాలి" అన్నాడు. ఆ మాటతో శిర్కే కూడా తంత్రంలో పాలుగొన్నాడు. మరాఠీలకి సహాయం చేసాడు. దానితో రాజారాం ముట్టడిని చీల్చుకొని పారిపోగలిగాడు.

సాహెబుల తరాలవాళ్లు కూడా అదే ఆవేశాన్ని పుణికి పుచ్చుకున్నారు. ఈ సందర్భంలో చరిత్ర కారుడి మాటలు ఆవధరించండి—

"పుష్కళాంనీ బాజీరావాచ్యాచ్ ఉద్యోగాచేం అనుకరణ్ వ పరిపోష్ కేలేలా దిసతో, బ్రహ్మేంద్ర స్వామీ, గోవింద్ దీక్షిత్ వగైరే దేశ్‌భర్ యాత్రాకరూన్ అనుభవ్ ఘేత్‌లేల్యా సాధుపురుషాంచ్యా ఠికాణీం వరీల్ 'హిందు పదపాదశాహీంచీ' భావనా స్ఫురణ్ పావత్ హోతీ వతే ఆపల్యా సర్వ్ శిష్యవర్గాస్ యాచ భావనేనేం ఉపదేశీత హోతే1 (సర్దేసాయీ) బాజీరావ్ స్వతః మ్హణతాత్—'అరే ంఘుతాంకాయ్? చలా జోరానేం చాల్‌కరూన్ హిందుపద పాదశాహిస ఆతాం ఉశీర్ కాయ్?' (బాజీరావ్)[1]

బ్రహ్మేంద్ర స్వామి ఆనాటి మేధావుల్లో మేటి 'పరంతు హిందూ ధర్మాచా ఉచ్ఛేద్ జ్యారాజ్యాంత్ హోతోత్యాస భేటణేం స్వామీస్ యోగ్యవాట్‌లేం నాహీం ..హిందూచ్యా సామ్రాజ్యాం

---

1. 'బాజీరావు ప్రారంభించిన గొప్పకార్యాన్ని అనుకరించిన వాళ్లూ, పరిపోషించిన వాళ్లూ పుష్కలంగా ఉన్నారు .. దేశమంతా సంచారం చేసి అనుభవాన్ని పొందిన బ్రహ్మేంద్ర స్వామి, గోవింద దీక్షితులు వంటి సాధుపురుషులలో కూడా 'హిందూ మహాసామ్రాజ్యము' అన్న భావన ప్రస్ఫురితమైంది. వాళ్ళు ఆభావనని తమశిష్యవర్గాలకి ఉపదేశించారు, (సర్దేసాయీ). స్వతః బాజీరావే అన్నాడు :, సంశయిస్తా రెందుకు? వేగంగా ముందుకు ఉరకండి! మనం అడు గెయ్యడమే ఆలస్యం, హిందూ సామ్రాజ్యం మనహస్తగతం అవుతుంది, (బాజీరావు)

త్ దేవ బ్రాహ్మణాంచా ఛళ్ హోణేంహీ గోష్టకిటీ లజ్జాస్పద్ ఆహే హీ గోష్ట్యానే శాహూచ్యా మనాంత్ భరవూన్ దిలీ[1] (సర్దేసాయీ)

ఈ స్వామికి మథురాబాయి రాసిన వాక్యం—

'శంకరాజీ మోహితే, గణోజీశిందే, ఖండోజీ నాల్కర్, రామాజీఖరాడే, కృష్ణాజీమోడ్ ఇత్యాది మాతబర్ సర్దారాం నీ రాజ్య రక్షణ్ కరూన్ శామలాంచా మోడ్ కేలా వ కోకణాంత్ హిందూధర్మ్ రాఖ్ లా।'[2]

హిందువుల మహత్తరమైన పునరుత్థానం తాలూకు యథార్థ తత్త్వాన్ని ఆకళించుకోడానికి మథురాబాయి అంగ్రే అనే యీ వీర వనిత రాసిన దేశభక్త్యావేశపూరితమైన ఉత్తరాలు చదివితీరాలి.

గోవాలో పోర్చుగీసుల మతోన్మాద ప్రవర్తనలు, యూరోపులో మతవాదస్తుల పంచాయితీలకి ఇండియాలో వేసిన ప్రతుల్లాంటివి. వాళ్లు ఒకసారి హిందువుల నిత్య నైమిత్తికాచారాల్ని బహిరంగంగా ఆచరించరాదని నిషేధాజ్ఞని జారీ చేసారు. అప్పుడు లోకోపకార కుడైన అంతాజీ రఘునాథుడు ఆ ఆజ్ఞని ఉల్లంఘించడమేకాక

1. కాని స్వామి, హిందూ ధర్మోచ్ఛేదం జరిగే చోటునుంచి వచ్చే వాళ్ళ నెవ్వర్నీ కలుసుకోడానికి ఇష్టపడలేదు...హిందూ భూమి లోనే దేవతలూ బ్రాహ్మణులూ హింసకుగురి కావడం ఎంత లజ్జాస్పదం అని శాహూమహరాజు ముందు స్పష్టం చేసారు కూడ.

2. శంకరాజీ మోహితే, గణోజీశిందే, ఖండోజీనాల్కర్, రామాజీఖరాడే, కృష్ణాజీమోడ్ మొదలైన శక్తిశాలులైన సర్దారులు రాజ్యాన్ని రక్షించారు; మహమ్మదీయుల్ని బహిష్క రించారు; కొంకణంలో హిందూ ధర్మాన్ని నిలబెట్టారు.

తతిమ్మా హిందువుల్నికూడా ఉల్లంఘించమని ప్రోత్సాహించాడు. కాని అతను ఎరుగును పౌరుషహీనంగా శాంతంగా వ్యతిరేకించడం పౌరుషాన్ని చూపించలేని దద్దమ్మల్లాగ దుఃఖాన్ని దిగమింగడం మాత్రమేనని. అప్పటి పరిస్థితుల్లో నెగ్గుకురావాలంటే ఆ వ్యతిరేక ఉద్యమం వెనక ఒక బాజీరావు ఖడ్గమో, ఒక చిమణాజీకత్తో ఉండాల్సిందే. పోర్చుగీసు పరగణాల్లో విప్లవాన్ని తెచ్చింది అంతాజీ రఘునాథుడే. బాజీరావు వైపుకే హిందూనేతలు అందరూ మొగ్గు చూపేలా చేసినవాడూ అతనే. చిమణాజీ అప్పా చేసిన యుద్ధాల విజయ సన్నాహం అడుగుజాడల్లోనే, దాదాపు భూభాగాలన్నీ స్వతంత్రం కావడానికి కారణమైన మరాతా సైనికోద్యమానికి దారి చూపించిన వాడూ అతనే.

ఈ లోపులో వసయీ పతనం కాకపూర్వం నాదిర్‌శాహ్ ఇండియామీద దండెత్తి ఢిల్లీని వశపరచుకున్నాడు. మరాఠీవేగులు బాజీరావుకి అప్పుడిలా రాసారు.—

"తహమాస్పకులీఖాన్ కాఁహీఁదేవ్ నాహీఁ జో పృథ్వీకాపూన్ కాఢీల్. జబర్‌దస్తాశీఁ సులుఖ్ కరీల్. ఘ్యాణూన్ మాతబర్ ఫౌజేని శీఁయావెఁ ఆథీఁ జబర్‌దస్తీ వ మగ్ సులుఖ్, ఆతా సారే రజపూత్ వ స్వామి (బాజీరావ్) ఏక్ జాగా ఝాలియా నికాల్ పడేల్. సమస్తాన్ (హిందూఁస్) బుందేలే వగైరే ఏక్ జాగా కరూన్ మోఠా భావ్ దాఖవిలా పాహిజే. నాదిర్‌శాహ్ మాఘూరా జాత్ నాహీఁ. హిందు రాజ్యావరీ నిఘేల్......రాయాంచే (సవాయీజయసింగ్) మనీఁ రాణాజీస్ తఖ్తావర్ బసవావేఁ అసేఁ ఆహే-హిందురాజేసవాయీ ఆదికరూన్ స్వామీంచే స్వారీచీ మార్గప్రతీక్షా కరతాత్. స్వామీంచేఁ పుష్టిబల్ హోతాఁచ్ జాట్ వగైరే ఫౌజ్ దిల్లీవరీ పాఠవూన్ సవా

యాజీ ఆపణ్ దిల్లీస్ జాణార్[1] (ధోండో గోవిందుడు బాజీరావుకి రాసిన ఉత్తరాలు)

కానీ వసయీని పట్టుకోడం పూర్తికాకపోడం వల్ల బాజీరావు సమయానికి వెళ్ళలేకపోయాడు. తన అశక్తతని చూసి తనకే కోపం వచ్చింది. ఆయన బ్రహ్మేంద్రస్వామికి ఇలా రాసాడు—

'హిందులోకాస్ సంకట్ థోర్ ప్రాప్త ఝూలేఁఆహే. అద్యా వసయీ ఆలీ నాహీఁ. ఐశాస్. తమాం మరాఠీ ఫౌజా ఏక్ హోఊన్ చమేలీపార్ వ్హావేఁ త్యాస్ (నాదిరాస్) అలీకడే యేఊఁ దేఊఁనయే అసా విచార్ ఆహే'[2] (బాజీరావాంచే బ్రహ్మేంద్ర స్వామీస్ పత్ర్)

---

1. తహమాస్పకులీఖాన్ (నాదిర్ శాహ్) భూమి మొత్తాన్ని నాశనం చెయ్యడానికి దేవుడేమీ కాదు. బలవంతుడిముందు కచ్చితంగా దిగివస్తాడు. అందుకని మీరు పెద్ద సేనతో ఇక్కడకు రావాలి. పోరాటం తరవాతనే శాంతి వెలిసేది. తమరూ రాజపుత్రరాజులూ అందరూ కలిస్తేనే తాడో పేడో తేల్చివేయవచ్చు. మనం హిందువులం అంతా బుందేల్ ఖండ్ మొదలైన వాటితోసహా ఏకమైతే గట్టిగా పోరాడవచ్చు. నాదిర్ శాహ్‌కు తిరిగివెళ్ళే ఉద్దేశం ఉన్నట్టుగా లేదు. నూటికి అన్ని హిందూరాజ్యాలమీద దండెత్తుతాడు ..... సవాయీ జయసింగు ఉదయపూరు రాణాజీని చక్రవర్తి సింహాసనం ఎక్కిద్దామని అనుకుంటున్నాడు. సవాయీతోసహా హిందూరాజులందరూ మీ రాకకోసం ప్రతీక్షిస్తున్నారు. తమరు వెనకనున్నారు అని తెలియగానే సవాయీజీ ఢిల్లీకి సేనని పంపడమేకాదు ఆయన కూడా ఎదుర్కోడానికి పయనిస్తాడు.

2. హిందువులు పెద్ద సంకటావస్థలో ఉన్నారు. మేమింకా వసయీని స్వాధీనంచేసుకోలేదు ...ఈపరిస్థితుల్లో మరాఠీ సేనలన్నీ

కానీ అతని అకుంఠిత మనోబలం అన్నివిఘ్నాల్నీ అధిగమించి నిలిచేలా చేసింది. మళ్ళీ అతను రాసాడు :—

'ఆప్లీ ఘరగుతీ భాండణే (రఘూజీచే పారిపత్యవగైరే) బాజూలా ఠేవలీఁ పాహిజేత్. ఆతాసర్వ హిందుస్థానాస్ ఏక్ శత్రు ఉత్పన్న జాలా ఆహే. మీతర్ నర్మదా ఉతరూన్ సర్వ మరాఠీ సైన్య చంబళేపర్యంత్ పసరూన్ దేణార్. మగ్ పాహూఁద్యా నాదిర్ శహాకసాఖాలీఁయేతో తో!'[1] (బాజీరావు ఉత్తరం)

హిందుత్వమంటే అత్యధిక అభిమానమున్న హిందూ ఉద్యమ మహానేతల్లో ఎవ్వరికీ తీసిపోడు సవాయీ జయసింహుడు. బాజీరావుని హిందూ ఉద్యమసమరాన్ని మాల్వావైపుకు కూడా మళ్లించమని ప్రార్థించమని పీడిత మాల్వా హిందూ ప్రజకి సూచించినవాడూ ఇతనే. హిందూ మహాసామ్రాజ్య స్థాపనా కాంక్ష అనే శివాజీమతానికి అనుయాయులు అధికం కావాలి అన్న ఆకాంక్షతీరడానికి ఇదొక ప్రముఖ కార్యం. దేశభక్తుడూ బుద్ధిశాలీ అయిన ఈ రాజపుత్ర రాజకుమారుడు రాసిన ఉత్తరాల్లో ఒక దాంట్లో ఇలా రాసాడు :—

'సిద్ధశ్రీ...నందలాల్ జీ ప్రధాన్ వ భాయిజీ ఠాకుర్, సంస్థాన్ ఇందోర్, అమర గఢను మహారాజాధిరాజ శ్రీసవాయీ జయసింహజీ

---

కలిసి చంబల్ నదిని దాటాలి. నాదిర్‌శాహ్ ఇహపైకి రాకుండా అడ్డగించాలి. (బ్రహ్మేంద్రస్వామికి బాజీరావురాసిన ఉత్తరం)

2. మన గృహచ్ఛిద్రాల్ని పక్కకితోసెయ్యాలి (రఘూజీని శిక్షించడం మొదలైనవి). ప్రస్తుతం హిందూస్థానం మొత్తానికి ఒకే శత్రువు ఉన్నాడు. నామటుక్కినేను నర్మదని దాటడానికి నిశ్చయించుకున్నాను. చంబల్‌దాకా మరాఠీ సేనల్ని నడిపిస్తున్నాను. ఇహ నాదిర్ శాహ్ దక్షిణంవేపుకి ఎలాదిగగలడో చూస్తాను.

కృత్ ప్రణామ్ బంచ్‌జో....సో ఆప్‌కో లిఖ్‌తేహైకి బాద్‌శహానే చఢాయీకీహై, తోకుఛ్ చింతా నహీఁ. శ్రీపరమాత్మా పార్ లగా వేగా. బాజీరావ్ పేశ్వే సే హమ్‌నే ఆప్‌కే నిసబత్ కోల్‌వచన్ కర్ లియాహైఁ[1]

మళ్లీ ఇలారాసాడు:- 'హజార్ శాబాస్ హై ఆప్‌సబ్ మాలవే సరదార్ ఏక్ రహ్‌కే హిందు ధర్మ్‌కాకల్యాణ్ హోనా. ఔర్ మాల వేమేఁ హిందు ధర్మ్‌కీ వృద్ధి హోనా ఇస్‌బాత్ విచార్ కర్ మాల వేమేఁ సే ముసల్మానోంకో నౌమేద్ కియే, ఔర్ హిందు ధర్మ్ కాయం రఖా'

(జయసింగు ఉత్తరాలు, 26-10-1721)

హిందూ విమోచనోద్యమంలో, హిందూ మహా సామ్రాజ్య సంస్థాపనోద్యమంలో పరాక్రమించిన మహానేత బాజీరావు పుత్రుడు, నానాసాహెబ్. అతను ఇతరులకు రాసిన ఉత్తరాలు అధ్యయనం చేయదగినంత మహత్తరంగా ఉంటాయి. నానాసాహెబ్ కనిపించి

---

1. మీకు విజయమగుగాక! .... ఇందోర్ సంస్థానాధీశ్వరులైన నందలాల్‌జీ ప్రధాన్‌కూ భాయీజీ ఠాకుర్‌కూ అమర్‌గఢ్‌లో మజిలీ చేస్తూన్న మహారాజాధిరాజు సవాయీ జయసింగు ప్రణామ పూర్వ కంగా వ్రాయునది. బాద్‌శాహ్ దురాక్రమణ ప్రారంభించాడని మీరు బాధ పడనక్కర్లేదు. పరమాత్ముడు మనని గట్టెక్కిస్తాడు. మీత రఫున నిలబడడానికి బాజీరావు పేశ్వేమాట ఇచ్చాడు. సెహబాస్, సెహబాస్. మాల్వా సర్దారు లందరూ ఏకమై హిందూ ధర్మ వృద్ధికి పాటుపడటంముదావహంగా ఉంది. మాల్వాలో హిందూ ధర్మాభి వృద్ధి జరగాలనే ఉద్దేశంతోటే ముసల్మానుల్ని హతాశులుగా చేసి పంపిస్తే, హిందూ ధర్మం అవిధంగా ఏ విచ్ఛిత్తీ లేకుండా నిలిచింది.

నపుడల్లా హిందుత్వయోధుడిగానే దర్శనమిస్తాడు. తారాబాయికి అతను రాసిన ఈ వాక్యాలు చూడండి—'మోగల్ కేవల్ హిందు రాజ్యాచే శత్రు. త్యాస్ దేఖీల్ అనుసంధానేఁ హోత్ అసతా సేవక చ్ వాకడే వర్తతాత్ హాదోష్ !'[2] (నానాసాహెబు ఉత్తరాలు)

పానిపట్టు యుద్ధంలో చాలా కోల్పోయినా సర్వనాశనం మాత్రం కాలేదు. ఎందుకంటే, దాంట్లో ఇద్దరు బతికి ఉద్యమాన్ని కాపాడేరు : నానాఫడ్నవిస్, మహాద్‌జీశిందే. హిందూ సేనల పాలిటి మేధస్సూ, కత్తీ, డాలూ అన్నీ వాళ్లిద్దరే. నలభైఏళ్లపై చిలుకుగా యోచించి పనిచేస్తూ, పానిపట్టులో వెన్ను విరిగేలా ఓడిపోయినా యుద్ధాలు చేసారు. పానిపట్టులో సంభవించిన పరాజయం ఘోరాతిఘోరం కావడం ఒక గుణపాఠం అయింది. అదే హిందువుల్ని హిందుస్థాన ప్రకృత పాలకులుగా చేయడంలో సహాయపడింది. సంఘటనల సుముఖత్వాన్ని రాష్ట్రమనోభావం ఎంత చురుకుగా ఆకళించుకుందో, హిందుత్వం అంటే ప్రజలు ఎంత ప్రగాఢ అభిమానాన్ని చూపించడం మొదలు పెట్టారో, స్థాపన మినహా హిందూ సామ్రాజ్యం ఎలాగ ఏర్పడిందో ఆనాటి రాజనైతిక విద్వాంసుల వ్రాతల్లో సుష్ఠుగా ద్యోతకమవుతుంది. నానాకూ మహాద్‌జీకూ మధ్య ఏర్పడ్డ పొరపొచ్చాలు మాసిపోయాయన్న సువార్త మహారాష్ట్రంలో ఆ చివర నుంచి ఈచివర దాకా ఉన్న మరాఠీలకు సంతోషదాయకం అయింది; ఆవార్తను విన్న గోవిందరావ్ కాశే నానా ఫడ్నవీస్‌కు ఇలారాసాడు:—

---

2. (నిజాం) మొగలులు హిందూ రాజ్యానికి బద్ధ శత్రువులు. నువ్వు వాళ్లతో మంతనాలు సాగిస్తూనే సేవకుడనైన నన్ను కుటిలంగా వర్తిసున్నావని నిందిస్తున్నావు !

'పత్ర్ పాహతాచ్ రోమాంచ్ ఉభేరాహిలే. అతి సంతోష్ ఝాలా. విస్తార్ పత్రీఁ కితీలిహూఁ? గ్రంథ్ చే గ్రంథ్ మనాత్ ఆలే. అటక్ నదీచే అలీకడే దక్షిణ్ సముద్రా పావేతోఁ హిందూచేఁ స్థాన్-తురక స్థాన్ నవ్హే. హే ఆప్లీసీమా పాండవాఁ పాసూన్ విక్రమాజిత పావేతోఁ త్యాఁనీఁ రాఖూన్ ఉపభోగ్ ఘేత్ లా. త్యామాగేఁ రాజ్య కర్తే నాదాన్ నిఘాలే. యవనాఁచేఁ ప్రాబల్య ఝాలే. చకత్యానీ, (బాబర్ చ్యా వంశజానీఁ) హస్తినా పూర్చేఁ రాజ్య ఘేత్ లేఁ. శేవ్ టీఁ ఆలంగిరాచే కార్ కిర్దీత్ యజ్ఞోపవీతాస్ సాడేతీన్ రుపయే జేజయా బసూన్ ఓలేఁ అన్న వికత్ ఘ్యావేఁ అశీ నౌబత్ గుజర్ లీ

త్యాదివసాంత్ కైలాస్ వాసీ శివాజీ మహారాజ్ శకకర్తే వ ధర్మరాఖ్ తే నిఘాలే. త్యాఁనీఁ కించిత్ కోన్యాఁత్ ధర్మరక్షణ్ కేలేఁ. పుఢేఁ కైలాస్ వాసీ నానా సాహెబ్ వ భాఊ సాహెబ్ ప్రచండ ప్రతాప సూర్య అసేఝాలేకీఁ, అసేఁ కధీఁ ఝాలేఁ నాహీఁ. హల్లీ శ్రీమంతాఁచే పుణ్య ప్రతాపేఁకరూన్ వ రాజేశ్రీ పాటీల్ బువాంచ్యా బుద్ధివ తర్ వారీచ్యా పరాక్రమేఁ కరూన్ సర్వ ఘరాస్ ఆలే. పరంతు ఝాలేఁ కసేఁ ప్రాఁప్తఝాలేతేణేఁ కరూన్ సులభతా వాట్ లీ. అగర్ ముస ల్మాన్ కోణీ అసతేతర్ మోఠేమోఠే తవారిఖ్ నామే ఝాలే అసతే. యవనాంచ్యా జాతీత్ ఇత్ కీ గోష్ట చాంగ్ లీ ఝాల్యాస్ గగనాబరో బర్ కరూన్ శోభవాలీ. ఆమ్ చే హిందూత్ గగనా ఇతకీ ఝాలీ అసతాం ఉచ్చార్ న కరావా హేచాల్ ఆహే. అలభ్య గోష్టి ఘడల్యా· యవనాంచ్యా మనాత్ కీఁ కాఫర్ శాహీ ఝాలీ అసేఁ బోల్ తాత్.

లేకిన్ జ్యాఁనీ జ్యాఁనీ హిందు స్థానాత్ శిరేఁ ఉచలలీఁ త్యాంచీఁ పాటిల్ బాబాఁనీ ఫోడ్ లీఁ. న లాభ్ ల్యా త్యా గోష్టి. లాభ్ ల్యా త్యాంచా బందోబస్త్ శకకర్త్యా ప్రమాణేఁ హోఁఊన్ ఉపభోగ్

ఘ్యావేఁపుఢేచ ఆహే. కోఠే పుణ్యాయీత్ ఁఉణేఁపడేల్ ఆణికాయ్ దృష్ట్ లాగేల్ నకళే, ఝూల్యా గోష్టి యాంత కేవళ్ ములుఖ్, రాజ్య ప్రాప్త్ ఇతకేంచ నాహీఁ తరీ వేదశాస్త్రరక్షణ్, గోబ్రాహ్మణ ప్రతిపాలన్, సార్వభౌమత్వహాతీఁ లాగణేఁ కీర్తియశ్ యాంచేనగారే వాజణే, ఇత్క్యా గోష్టి ఆహేత్. హేకిమయా సంభాళణే. హక్క ఆప్పా వ పాటీల్ బాబాంచా త్యాంత్ వేత్యాస్ పడలాకీఁ దోస్త్ దుష్మన్ మజ్ బూత్. సంశయ్ దూర్ ఝూలా. అతిచాంగ్ లేఁ. అతి చాంగ్ లేఁ దుష్మన్ ఉశాపాయథ్యాశీఁ లాగూన్ ఆహేత. చైన్ నష్ట తే. ఆపణ్ లిహిల్యావరూన్ మన్ స్వస్థ ఝాలేఁ.[1] (క్రీ.శ. 1793)

---

1. నీ ఉత్తరం చదవగానే ఒళ్లంతా పులకరించింది. మహా సంతోషంగా ఉంది. అదంతా పూర్తిగా రాయలేను. నా మనస్సంతా ఆలోచనలతో నిండి ఉంది. అటకనదీ తీరంనుంచి హిందూ మహాసముద్రం దాకా ఉన్న భూఖండం హిందువులది, తురకలది కాదు. పాండవుల కాలం నుంచి విక్రమాదిత్యుడి కాలందాకా ఇవే మన సరిహద్దులు. వాళ్లు వాటిని సంరక్షించి అనుభవించారు. వాళ్ళ తరవాత పాలకులు బలహీనులూ అశక్తులూ కాదంతో యవనుల (మహమ్మదీయుల) ప్రాబల్యం పెరిగింది. హస్తినాపుర రాజ్యాన్ని మొగలులు కైవసం చేసుకున్నారు. దాంతో ఆలంగీర్ పాలనా కాలంలో జందెంవేసుకున్న ప్రతివాడూ మూడున్నర రూపాయిల జిజియా పన్ను కట్టడం, వండిన అన్నం కొనుక్కోడం లాటి దౌర్భాగ్యాలు దాపురించాయి.

ఆ సమయంలో కైలాసవాసి శివాజీ మహారాజు శకకర్తగా అవతరించి ధర్మ రక్షకుడుగా నిలిచాడు. కానీ ఆయన కార్యక్షేత్రం సీమితమే. తర్వాత అత్యంత శక్తిశాలులైన నానాసాహెబు, భాఊ సాహెబు వచ్చారు. ఇప్పుడు ఇదంతా పాటిల్ బువా (మహాద్‌జీ)

ఘ్యావే(పుఢేచ ఆహే. కోఠే పుణ్యాయీత్(ఉణే(పడేల్ ఆణికాయ్ దృష్టి లాగేల్నకళే, ఝూల్యా గోష్టి యాంత కేవళ్ ములుఖ్, రాజ్య ప్రాప్తి ఇతకేంచ నాహీం తరీ వేదశాస్త్రరక్షణ్, గోబ్రాహ్మణ ప్రతిపాలన్, సార్వభౌమత్వహాతీం లాగణేం కీర్తియశ్ యాంచేనగారే వాజణే, ఇత్క్యా గోష్టి ఆహేత్. హేకిమయా సంభాళణే. హక్క అప్పా వ పాటీల్ బాబాంచా త్యాంత్ వేత్యాస్ పడలాకీం దోస్త్ దుష్మన్ మజ్ బూత్. సంశయ్ దూర్ఝూలా. అతిచాంగ్లేం. అతి చాంగ్లేం దుష్మన్ ఉశాపాయథ్యాశీం లాగూన్ ఆహేత. చైన్ నవ్హతే. ఆపణ్ లిహిల్యావరూన్ మన్స్వస్థ ఝూలేం.[1] (క్రీ.శ. 1793)

---

1. నీ ఉత్తరం చదవగానే ఒళ్లంతా పులకరించింది. మహా సంతోషంగా ఉంది. అదంతా పూర్తిగా రాయలేను. నా మనస్సంతా ఆలోచనలతో నిండి ఉంది. అటకనదీ తీరంనుంచి హిందూ మహాసముద్రం దాకా ఉన్న భూఖండం హిందువులది, తురకలది కాదు. పాండవుల కాలం నుంచి విక్రమాదిత్యుడి కాలందాకా ఇవే మన సరిహద్దులు. వాళ్లు వాటిని సంరక్షించి అనుభవించారు. వాళ్ళ తరవాత పాలకులు బలహీనులూ అశక్తులూ కాడంతో యవనుల (మహమ్మదీయుల) ప్రాబల్యం పెరిగింది. హస్తినాపుర రాజ్యాన్ని మొగలులు కైవసం చేసుకున్నారు. దాంతో ఆలంగీర్ పాలనా కాలంలో జందెంవేసుకున్న ప్రతీవాడూ మూడున్నర రూపాయిల జిజియా పన్ను కట్టడం, వండిన అన్నం కొనుక్కోడం లాటి దౌర్భాగ్యాలు దాపురించాయి.

ఆ సమయంలో కైలాసవాసి శివాజీ మహారాజు శకకర్తగా అవతరించి ధర్మ రక్షకుడుగా నిలిచాడు. కానీ ఆయన కార్యక్షేత్రం సీమితమే. తర్వాత అత్యంత శక్తిశాలులైన నానాసాహెబు, భాఊ సాహెబు వచ్చారు. ఇప్పుడు ఇదంతా పాటీల్ బువా (మహాద్జీ)

వ్యక్తీకరించలేదు. 'హిందువు', 'హిందూస్థానం' అన్న శబ్దాల పుట్టు కని ఎంత సహజంగానో ఇది విశదీకరించింది. క్రితం తరందాకా మనపూర్వీకులు ఈ శబ్దాల్ని ఎంత గాఢంగా ప్రేమించారో, గౌరవించారో, ఈ శబ్దాలతో ఎంతటి తాదాత్మ్య భావాన్ని అనుభవించారో ఈ ఉత్తరం విపులంగా విడమర్చి చెప్పింది. దీని ముందు ఇంకా మరో ఉదాహరణని ఇవ్వడం పునరుక్తి మాత్రమే అవుతుంది.

## వెఱ్ఱి మొఱ్ఱి నమ్మకాలు పోవాలి !

వైదికయుగం నుంచి మొదలెట్టి క్రీ.శ. 1818లో మన హిందూ రాజ్యంచివరి పతనందాకా 'హిందువు', 'హిందూస్థానం' అనేపదాల పుట్టు పూర్వోత్తరాల్ని పరామర్శించడం అయింది కనక ఇప్పుడు మనం హిందుత్వం గుణధర్మాల్ని విశ్లేషించే ప్రధాన కార్యానికి ఉపక్రమించవచ్చు. 'హిందువు' 'హిందుస్థానం' అన్నపదాలు మౌలికంగా మహమ్మదీయుల మాత్సర్య జన్యాలు అనే మన సదుద్దేశ సంపన్నులైన తొందర పాటు దేశప్రజల మనస్సుల్లో చొరబడిన అనమాన పెనుభూతాన్ని పారిపోయేలా చేయటం మన ప్రప్రథమ ఉద్దేశం, కర్తవ్యమూను. ఈ శబ్దాలి పుట్టుక గురించి ఇంతదాకా మనం చెప్పుకున్న మాటలు తరవాత ఈ అనుమానం వెలిబుచ్చడం శుద్ధ మూర్ఖత్వం అనే చెప్పాలి. అంతే కాదు ఆ అనుమానం ఉందని అనడమే దాన్ని కాదనడం అవుతుంది. మహమ్మదు ప్రవక్త పుట్టుకకు చాలాకాలం క్రితంనుంచీ, అంతేకాదు అరేబియన్లు ఒక ప్రజగా నిలదొక్కుకోక ముందు నుంచీ ఈ సనాతనదేశం మనకి పరాయివాళ్ళకి కూడా 'సింధు' లేక 'హిందు' అన్న సాభిమాన నామంతోనే సువిదితమై ఉంది. 'ఇండస్' పదాన్నిగానీ 'హిందూ' పదాన్నిగాని అరేబియన్లు కల్పించి ఉండలేరు. పురాతన ఇరానియన్లనుంచీ, యూదుల

నుంచీ తదితరజనుల నుంచీ ఈ శబ్దాన్ని వాళ్ళు ఎఱిగి ఉంటారు. ఈ చారిత్రక వాదాన్ని పక్కకి నెట్టినా, ఒక్కసారి ఆలోచించండి ఈ పేరు మన శత్రువులు జుగుప్సతో మనకు పెట్టిన పేరే అందరూ అనుకుంటూన్నట్టే అయితే వీర్యవంతమూ ప్రఖ్యాత వంతమూ అయిన మనజాతికి అది ఎలా నచ్చిఉండగలదు? అరబ్బీ పారసీక భాషలు మనవాళ్ళకేం కొత్తకావు. మహమ్మదీయులు మనల్ని కాఫిర్లని కూడా పిలుస్తారు. అలా అని మనమాపేరుని పెట్టుకున్నామా? మనల్ని గుర్తించే ప్రత్యేక సంజ్ఞగా దాన్ని పట్టుకొని వేళ్లాడుతున్నామా? ఒక్క 'హిందూ' 'హిందూస్థాన' శబ్దాల విషయంలోనే రాష్ట్రావమానానికి ఐచ్ఛికంగానే ఎందుకు తలవంచారుట? ఎందుకంటే, మనలో కొంతమందిలాగ కాక, వాళ్ళకి మన రాష్ట్రజీవనంతో గట్టి సంబంధం ఉంది కనక, వాళ్ళు మనదేశ సంప్రదాయాల గురించి ఎక్కువ ఎరుగుదురు కనక. అందుకనే కొంతమంది ఈ 'హిందూ' శబ్దం సంస్కృతంలో లేదని రెట్టిస్తూంటారు. ఇదొక్కటేనా? సంస్కృత సాహిత్యంలో కిషన్—బనారస్—మరాఠా—సిక్కు—గుజరాత్—పాట్నా—సియా—జమున—ఇంకా వేలకొలది మనం రోజూ వాడుతూండే ఇతర పదాలు కూడా లేవు. అలా అని వీటన్నిటికి అన్య దేశీయమూలాలున్నాయంటారా? బనారస్ అన్నపదం సంస్కృతంలో కనిపించక పోయినా అదిదేశీయమే. ఎందుకంటే సంస్కృత 'వారాణసి' శబ్దానికి ఇది ప్రాకృత రూపంకనక. అసలు గ్రాంథిక సంస్కృతంలో ప్రాకృత రూపం కోసంవెతకడం హాస్యాస్పదం. అంతేకాదు. 'హిందూ' పదం ప్రాకృతంకాబట్టి సంస్కృతంలో కనిపించాల్సిన అవసరంలేదు. కాని అది ప్రాకృతరూపమయ్యీ కూడా సంస్కృత వాఙ్మయంలో అక్కడక్కడ ప్రయుక్తమయిందంటే అదే ఆ ప్రాకృత రూపానికి ఉన్న అత్యంత ప్రాముఖ్యాన్ని

చాటి చెపుతుంది. ఉదాహరణకి, భేరుతంత్రం 'హిందు' శబ్దాన్ని ఉపయోగించింది. మహా రాష్ట్రలో ఆప్టే, బెంగాల్‌లో తారానాథ్ తర్కవాచస్పతి అనే సంస్కృత శబ్దకోశకర్తలు కూడా ఈ శబ్దాన్ని ఉల్లేఖించారు. "శివశివ నహిందుర్న్యయవనః" అన్న శ్లోకపాదం జగమెరిగినదేకనక దానిగురించి ఎక్కువగా ఏం చెప్పక్కర్లేదు.

ఆధునిక తురకీకృత పారసీకంలో హిందూపదానికి జుగుప్సాకరమైన అర్థాన్ని ఆపాదించినప్పటికీ ఆ పశ్చాత్కరణం మూల హిందూ శబ్దభావాన్ని తోసిరాజని, కిట్టనితనంతో అంటగట్టిన 'నల్లని' 'నలుపు' అనే అర్థాలే సరిఅయినవీని ఎలా నప్పించుకోగలదు? పార సీకంలో హిందు, హింద్ శబ్దాలు వాడతారు. కాని వాటి అర్థం నలుపు అని మాత్రం కాదు. ఆ శబ్దం మన హిందు శబ్దంతోపాటు ఒకే సంస్కృతపదం 'సింధు' లేక 'సింధ్' నుంచి ఉద్భవించిందని మనకు తెలుసు. 'నలుపు' అని అర్థంకాబట్టే హిందూ శబ్దం మనకోసం వాడేరనుకుంటే మరి 'హింద్' (హిందీ' శబ్దాలు 'నల్లటి మనిషి' అన్న అర్థాన్ని ఇయ్యక పోయినా మనకోసం ఎందుకు వాడతారు? అసలు నిజమేవిటంటే హిందూ శబ్దం పుట్టిన కాలం తురకీకృతపారసీకం పుట్టినప్పటిది కాక పురాతన ఇరాన్ భాష ఝెండ్ పుట్టినప్పటికాలం, ఆకాలంలో సప్తసింధువంటే సప్తసింధువు అనే అర్థం. మనకి పేరుని నల్లని వాళ్ళముకనక వాడేరనడానికి ఆస్కారంలేదు ఎందుకంటే సనాతన సప్తసింధువులు, అంటే హిందువులు అవెస్తీయకాలంలో ఇరానీయన్ల మాదిరి చక్కగా ఉండేవాళ్లు. వాళ్లు వీళ్లూ ఒకరి పొరుగున మరొకరు ఉండేవాళ్లు. ఒక్కోసారి పొత్తుగా కలిసి కూడా ఉండేవాళ్ళు. మొన్నమొన్నటి క్రైస్తవ శకోదయ కాలంలో పార్థియన్లు మన సరిహద్దు ప్రాంతీయ రాజ్యాన్ని

శ్వేతభారతం, అంటే తెల్ల హిందూదేశం అని వ్యవహరించేవాళ్ళు. ఆవిధంగా 'హిందువు' అంటే మౌలికంగా భాషాపరంగా నల్లమనిషి అని అర్థంఅయి ఉండకూడదని తేలుతోంది.

ఇంతవరకూ నిరూపించి చూపిన దాంతో మహమ్మదీయులుగానీ తురకీకృత పారసీకులు గానీ అంటే ఎవరో తెలియక పూర్వం నుంచీ కూడా మన గడ్డనీ మనదేశాన్నీ గుర్తించే స్వాభిమాన దేశ భక్త్యాత్మక సంజ్ఞలుగా 'హిందూ' 'హిందూ' స్థానం శబ్దాలు ప్రచలితమని పరిపూర్ణంగా స్పష్టమయిం తరవాత, హిందూ శబ్ద మహత్త్వం దృష్ట్యా, దాని మీద మన కున్న ప్రీతి దృష్ట్యా, ఎవరో ఇక్కడ కొంత మంది అక్కడ కొంత మంది తలలువాచిన చాదస్తులూ పిచ్చి వాళ్లూ దీనికి ప్రశంసా పూర్వక అర్థం చెప్పినా జుగుప్సాన్వితమైన అర్థం అంట గట్టినా పట్టించుకోవాల్సిన అవసరం ఏముంటుంది? ఒకకాలంలో 'ఇంగ్లండు' అనే పేరు దానిని జయించిన నార్మన్ల దృష్టిలో నీచంగా పరిగణింప బడేది. ఆ పదాన్ని ఒక తిట్టుగా ఉపయోగించే వాళ్లు: 'నే నొక ఇంగ్లీషు వాడినయి పోయినంత ఒట్టు!' అని ఒట్టు పెట్టుకోడం ఆత్మగర్హణానికి పరాకాష్ఠగా అనుకొనే వాళ్లు. ఒక నార్మన్ దేశస్థుణ్ణి 'ఇంగ్లీషువాడు' అనిపిలవడమే ఒక క్షమించరాని అపరాధంగా పరిగణించేవాళ్లు. అలా అని ఇంగ్లీషువాళ్ల తమ దేశం పేరుని 'ఇంగ్లండు' కిమారుగా 'నార్మండీ'గా మార్చుకొందామని అనుకున్నారా ఎప్పుడేనా? లేకపోతే 'ఇంగ్లీషు' నామాన్ని పరిత్యజించటం చేత వాళ్ల గొప్పవాళ్లై పోయే వాళ్లా? కాదు, ససేమిరాకాదు అసలు వాళ్ల తమరక్త సంబంధాన్నీ, పేరునీ వదలలేదు కాబట్టే ఈ రోజున నార్మన్ అనేపదమే చారిత్రాత్మక శిలాచిత్రావశేషమే అయినా, నార్మండీ అనే దేశనామమే ప్రపంచ పటంలో అయిప

మచ్చా లేకుండా పోయినా, అవమానాన్ని అనుభవించిన ఇంగ్లీషు వాడూ, ఇంగ్లీషు భాషా, జగత్తు ఇందాకా కాంచనటువంటి విస్తృత సామ్రాజ్యాన్ని సొంతం చేసుకోగలిగాయి అని చెప్పడం విడ్డూరమేమీ కాదు. అయినా ఇంగ్లీషువాళ్ల యశోవైభవాలు ఎంత గొప్పవైనా అందులో హిందూ సామ్రాజ్య యశశ్చంద్రికలతో సాటి అయినవి ఏమున్నాయి ?

సంఘర్షణ కాలంలో దేశప్రజల మనస్సు సమస్తాన్ని కోల్పోయి విషపూరితమైపోతుంది. పారశీకులుకానీ మరొకళ్ళుకానీ ఎప్పుడైనా 'హిందువు' అంటే 'దొంగ' అని 'నల్లవాడూ' అని మాత్రమే అర్థం చేసుకుంటే చేసుకొని ఉండవచ్చు. కాని వాళ్లూ ఇది గుర్తించుకోవాలి: హిందువులకు కూడా మహమ్మదీయుడు అంటే అస్తమానూ మంచివ్యక్తి అని మాత్రమే అర్థంకాదు-అని. ఒక మనిషిని ముసల్మాను, లేకపోతే 'ముసండా' అని పిలవడం అతనిని పశు తుల్యుడు అని అనడం కన్నా నికృష్టంగా భావించిన సమయాలు ఉన్నాయి. కోపం, కడుపుమంటా, గుండెమంటా ఉన్నంత సేపూ చావు బతుకులమధ్య నలిగిపోతూన్న ప్రజలు ఇటువంటి తిట్లూ, బూతులూ వాడడం అనివార్యమే అయినా, ఆ కక్షలూ కావేషాలూ తీరగానే తిరిగి పెద్దమనుష్యులు కాడానికి అవన్నీ మరచిపోవాలి. పురాతన కాలంలో యూదులు హిందూశబ్దాన్ని బలాన్నీ శక్తినీ సూచించడానికి ఉపయోగించేవాళ్ళు అన్న మాట మరచిపోకూడదు. 'సో హాబ్ మో అలక్క్' అనే అరబ్బీ కావ్యంలో 'చుట్టపక్కాల మీద జరిగే అత్యాచారం హిందూ ఖడ్గపాతంకన్నా వాడిగా ఉంది' అన్న ప్రయోగం ఉంది. పారశీకుల్లో 'హిందూ ప్రత్యుత్తరాన్ని ఇచ్చాను' అని చెప్పడం ఒక నానుడిగా 'హిందూఖడ్గంతో ధైర్యంగా ప్రాణాంతకంగా కోటువెయ్యడం' అనే అర్థంలో రూఢి అయ్యింది. పురాతన భాబిల్లో

నీయన్లు సామాన్యమైన వస్త్రాన్ని 'సింధు' అని పిలిచేవాళ్ళు. ఎందుకంటే సాధారణంగా అటువంటి వస్త్రాలు సప్తసింధువులనుంచి వచ్చేవికనక. వాళ్ళ ఈ అలవాటునుబట్టి వాళ్ళకి మనదేశం సింధువుగానే తెలుసునని వ్యక్తమవుతుంది. అదీగాక పురాతన బాబిలోనియన్ భాషలో ఆ మాటకు మరో ఇతర అర్థం ఉందన్న సంగతి ఇంతవరకు బయటపడలేదు.

విశిష్టనాగరికత కలిగిన మన పొరుగు చైనా దేశానికి చెందినయు ఆన్ చ్వాంగ్ అనే మహత్తర యాత్రికుడు 'హిందు' అన్న పదానికి చెప్పిన విచిత్ర భాష్యంవిన్న ఏ హిందువూ గర్వించ కుండా ఉంచలేదు. అతను హిందూ పదాన్ని సంస్కృత 'ఇందు' పదంతో సమానంగా భావించి మనదేశం 'ఇందుస్' అనడంలో మహా ఔచిత్యం ఉందన్నాడు: ఎందుకంటే ఈదేశ ప్రజలూ, వాళ్ళ నాగరికతా చంద్రుడిలాగే దుఃఖ సంతప్తమై అలసి సొలసిన మానవాత్మకు సతతమూ ఆహ్లాద జన్యంగా ఆనందామృత కందంగా ప్రసిద్ధం కనక— అని వివరించాడు. ఇంత హృదయ పూర్వక మాన్యతను మనదేశ నామానికి ఇతరులు ఇచ్చారంటే అది మన బాహుశౌర్యానికీ, పుణ్యోద్దేశాలకీ, ఆత్మోన్నత్యానికీ వాళ్ళు అర్పించిన జోహార్లు అనుకోక మనకి ఆశౌర్యాదులు లేవనిగానీ, వాటిని వాళ్లు గుర్తించ లేదని కానీ ఎలా అనుకోగలము ? పిల్లలు కఱ్ఱకి గుఱ్ఱంతలని కట్టి తాము పరిగెడుతూ గుఱ్ఱాన్ని స్వారీ చేస్తున్నామని సంతోషించినట్టే కొంతమంది మన అన్నదమ్ములు తమని జనాభాలెక్కల్లో హిందువులకు మారుగా 'ఆర్యులు' అనినమోదు చేసుకొని సంతోషిస్తే దానివల్ల ఒరిగేదేమిటీ అంటే ఆర్య శబ్దాన్ని కూడా వాళ్ళనీచస్థాయికి దించెయ్యడమూ, 'బానిస' 'కూలీ' అనేమాటలకి 'పర్యాయపదంగా దీన్ని కూడా చేర్చ

దమూ మాత్రమే అవుతుంది. మనరాష్ట్రం పూర్వవైభవాన్నీ ఔన్నత్యాన్నీ మళ్లీపొందేంతదాకా ఎన్ని పేరులు పెట్టుకున్నా వాటి గతి అంతే అవుతుంది.

హిందూ హిందుత్వ శబ్దాల్ని నిరాకరించే అసంభవవాదాన్నీ, ఆ శబ్దాలు విదేశీయుల ద్వేషబుద్ధి జన్యాలు అన్న మూర్ఖ వాదాన్నీ కొంతసేపటికి అంగీకరించామే అనుకొందాం. అప్పుడు కూడ మా ప్రశ్న సూటిదే: అసలు మనం ఆ పేర్లను కాదని మరో పేరును తయారుచేసి పెట్టగలగడం సంభవమేనా? —అని. ప్రస్తుత స్థితి దృష్ట్యా హిందూశబ్దం మనజాతి ధ్వజంగా పరిగణింపబడుతోంది. అన్ని అంశాలనీ మించి, కన్యాకుమారినుంచి కాశ్మీరందాకా, అటకం నుంచి కటకందాకా మన జాతి ఐక్యతని బలీయంగాచేసి కలకాలం నిలబెట్టడానికి ఈ హిందూనామమే మహాకారణం అయింది. అటు వంటప్పుడు మనం దీన్ని టోపీని మార్చుకున్నట్టుగా మార్చగలమా? ఒకసారి దేశ సద్భక్తుడొకడు 'దొంగ' 'నల్లమనిషి' అని అర్థం ఉన్న హిందువన్న పేరు పారసీక మహమ్మదీయులు వెగటుతో మనకు పెట్టిన పేరేనన్న ప్రచలిత మిథ్యావాదాన్ని నమ్మి తనని జనాభా లెక్కల్లో హిందువుకి మారుగా ఆర్యుడిగా నమోదుచేసుకుందామను కున్నాడు. వ్యవధిలేక నేను అతనితో హిందూశబ్దం పుట్టుపూర్వోత్తరాల్ని గురించి ఆమూలాగ్రం చర్చించకుండానే 'నీ పేరేమిటి?' అన్న చిన్నప్రశ్న వేశాను. 'తక్త్‌సింగ్' అన్నాడు అతను. "హిందువన్న పేరు ఎక్కడినుంచి పుట్టిందో వివాదగ్రస్తమే అయినా, నీ పేరు ఒక సంకరనామమన్నది నిర్వివాదాంశం. అందుకని దాన్ని ముందుగా ముద్గలాయనుడనో సింహాసనసింహుడనో ఒక కల్తీలేని ఆర్యనామంగా మార్చుకొని మరీ నమోదుచేసుకో" అని సలహా

ఇచ్చాను అతనికి. కొంతసేపు ఈ మాటని తప్పించే మాట్లాడాడు అతను. ఆ తరవాత నా పోరుపడలేక పేరు మార్చుకోడానికి ఎన్నెన్ని కష్టాలు పడాలో, అలా మార్చుకుంటే తన ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బ తింటుందో, 'ఏమిటీపేరు?' అని అందరూ చోద్య పడిపోయేంత విడ్డూరమైన పేరుతో అందరూపిలిచేలా చేయడం ఎంత ఇబ్బంది కరమో, అందరూ తనని 'తక్తసింహుడూ' అనిపిలవడం మానకుండా ఉన్నప్పుడు తననితను సింహాసనసింహుడని పిలుచుకొనే పిచ్చి ప్రయోగం చేయడం ఎంత ఉపయోగహీనమో గుక్కతిప్పుకోకుండా ఏకరవు పెట్టాడు. తక్షణంనేను వాత పెట్టేను 'నిర్వివాదంగా విదేశీయమైన నీ ఒక్కడిపేరునే మార్చడం ఇంత కష్టంగా కనిపిస్తే, ఇంత అపాయకరంగా తోస్తే, ఇతరులు పెట్టిన పేరుకాదు సరికదా వేదాలు ఎంత మన సొంతమో అంతగానూ మన సొంతమైన మొత్తం జాతిపేరుని మార్చడం ఇంకా ఎంత కష్టమో, ఎంత శుష్కదండగో ఆలోచించవేం? అని. బాగా నాటుకుపోయిన పేరుని మార్చడానికి చేసే ప్రయత్నాల వైఫల్యానికి వ్యక్తిగతమైన ఈ ఉదాహరణకన్నా ఇంకా సూటి దృష్టాంతం పంజాబులో మన సిక్కుసోదరుల మధ్య దొరుకుతుంది. మన మహాగురువు హిందూజాతిలో మెటికల్లాంటి ధైర్య సాహసోపేతుల్ని ఏరికోరి తీసుకొని విజయాన్ని సాధించాడు. కనకనే

"నీల్ వస్త్రకే కపడే ఫాడే తురక్ పఠాణీ అమల్ గయా"
(నీలి వస్త్రం ముక్కముక్కలైంది; తురకల, పఠానుల ఆధిక్యం అంతమైంది)

11)

అనీ ఆనందోత్సాహంతో విజయోత్సాహంతో ఉరకలేశాడు. తాను పుట్టింది ధర్మాన్ని నిలబెట్టడానికి, సద్రక్షణానికీ, దుష్కృత నాశనానికి అని ఘోషించాడు—

"ధర్మ చరావన్ సంత్ ఉచారణ్
దుష్ట దైత్యేకే మూల్ ఉపాటణ్
యహికాజ్ ధరామైఁ జనమ్
సమఝ్ లేహు సాధుసమ్ మననమ్"

(పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే)

వీరజాతి ధర్మాన్ని పరిత్యజించినప్పుడు, అందరూ మ్లేచ్ఛ భాషనే వాడుతూ బానిసబ్రతుకులు బతుకుతూ పూర్తిగా విశ్వానర హితులై పోయినప్పుడు [1] ధర్మ సంస్థాపన కోసం, పాపం పలాయనం చెందేలా చేయడం కోసం ఆయన సిక్కు పంథాని 'ఖాల్సా' అనే పేరుతో స్థాపించాడు. ఆ మహా గురువుని అందుకనే రోజూ శిష్యులు "వాహ్ గురూజీ ఫతే ! వాహ్ గురూజీకా ఖాల్సా!" అని అభినందిస్తూ ఉండేవాళ్ళు. మ్లేచ్ఛ భాషా శబ్దాలైన 'దర్బారు' 'దివాను', 'బహాదుర్' హరి మందిరాల దాక చొచ్చుకుపోయాయి. మన పురాతనవ్రణాల తాలూకు మచ్చలవి. గాయాలైతే మానేయి కానీ, మచ్చలు మాత్రం మన ఒంటి మీద స్థిరంగా ఉండిపోయాయి. ఆ మచ్చల్ని గోకేద్దామన్న ప్రయత్నాలు మనకి అపాయకరంగా ఉన్నంతదాకా, ఏ లాభమూ ఇయ్యనంతవరకూ వాటిని భరించడమే మనం చెయ్యగలిగినది. ఒకలాగ

[1] క్షత్రియాంహి ధర్మ ఛోడియా మ్లేచ్ఛ భాషాగహి! సృష్టి సబ్ ఇక్‌వర్ణ్‌హుయియా ధర్మకీ గతిరహి!

అవి దేహఖచితాలైన మన విజయచిహ్నాలే. రక్తసిక్తమైన యుద్ధక్షేత్రంలో మనల్ని విజేతలుగా చేసిన గాయల తాలూకు మచ్చలవి.

పవిత్ర వస్తువులతో సంబంధమున్నప్పటికీ ఏ పదాలనైనా పరిత్యజించడం తప్పదన్నా, మార్చడంతప్పదన్నా అవి నిస్సంశయంగా విదేశీయులూ పరాయివాళ్ళ ఆధిక్యాన్ని గుర్తుకుతెచ్చేవీ అయినటువంటి ఈ పదాలే. ఈ పదాల్ని భరించడమేకాక ప్రేమించే మనం మన జాతీ, మనగడ్డా తాలూకు బారసాల నాటినామాన్ని—హిందూస్థానాన్ని— మన పూర్వీకులు పెట్టిన పేరును,పురాతన తమమైన ప్రపంచమాన్యగ్రంథాలు వేదాల్లో పొందుపరిచిన మన హిందూ నామాన్ని మనది కాదని గగ్గోలు పెట్టడం దంబాచారం కాక మరేమనచ్చు? గతనలభై శతాబ్దాల పైచిలుకు నుంచీ సింధువుకి అటూ ఇటూ ఉన్న లక్షలాది ప్రజలు గర్వంగా ధరించిన పేరు ఈ హిందూనామం. కాశ్మీరునుంచీ కన్యాకుమారిదాకా, అటకం నుంచి కటకందాకా మనదేశం అంతా వ్యాపించిన పేరు ఈ నామం. ఒక్క ముక్కలో మన జాతి తాలూకు, మనగడ్డ తాలూకు భౌగోళిక స్థానాన్ని, నిర్దేశిస్తుంది ఈ నామం. మనదేశాన్ని 'ఆర్యుల ఉత్తమ రాష్ట్రంగా, నలుగురి దృష్టికి తెచ్చినదీ ఈ నామమే. మన శత్రువులు మనని ఎదిరించిందీ ఈ నామగౌరవాన్ని బట్టే. దీనికోసమే శాలివాహనుడి నుంచీ శివాజీదాకా మనయోధులు వేలకువేలమంది శతాబ్దాల మీదుగా పోరాడుతూ వచ్చారు. పద్మినీ, చిత్తోడ్‌ల చితాభస్మం మీదముద్రితమై కనిపించేదీ ఈ పవిత్రనామమే. తులసీదాసు, తుకారామ్, రామకృష్ణ, రామదాసు తమదిగా భావించినదీ ఈ నామమే. హిందూ మహాసామ్రాజ్య స్థాపనం రామదాసు కన్న కల; శివాజీ చేసిన ఉద్యమం; భాజీరావూ, బందా బహాదుర్లూ ఛత్రసాలూ, నానాసాహెబూ,

ప్రతాపూ, ప్రతాపాదిత్యుల ఆకాంక్షల తాలూకు ధ్రువతార. అదేమన ధ్వజంమీదిగుర్తు. దాన్ని కాపాడుతూనే ఖడ్గధారియై భాఊ నడిపించగా ఒక్కరోజులోనే లక్షలాది హిందూవీరులు పానిపట్టు యుద్ధక్షేత్రంలో శత్రువుల మీద ప్రాణాంతక ప్రహరణాలను కావిస్తూ అసువుల్ని బాసారు. ఎన్ని ప్రాణాలు బలి అయినా లెక్కచేయకుండా ఈ హిందూ మహా సామ్రాజ్యస్థాపనం కోసమే నానా, మహాద్ జీలు రాష్ట్రనౌకని బహుజాగురూకతతో నడిపించి, రాళ్ళగుట్టల్ని కళ్ళకు ఆనని ఆటంకాల్ని తప్పించి చిరపేక్షితమైన ఒడ్డు 'అల్లదే' అన్నంత దగ్గరికి తీసుకొచ్చారు. ఈ రోజుకు కూడా నేపాలు సింహాసనం దగ్గర్నించి వీధిలో బిచ్చమెత్తుకునే మట్టిమూకుడుదాకా లక్షలాది ప్రజలు ఈ హిందూ లేక హిందూస్థాన అభిధానానికే ప్రణయ పూర్వకంగా దాసోహమంటున్నారు. ఈ పేర్లు మనవికావు అని నిరాకరించడం మన ప్రజల గుండెకాయను కోసి పారవేయడమే. అది చెయ్యక పూర్వమే నీ ప్రాణాలు పోతాయి. అది మారక హేతువేకాదు, వ్యర్థ ప్రయత్నమూను. హిందూ, హిందూస్థాన శబ్దాల్ని వాటి నిర్దిష్టస్థానాల నుంచి భ్రష్టం చేద్దామనుకోడం హిమాలయాల్ని వాటి స్థానంనుంచి భ్రష్టంచేద్దామనుకోవడమంత వెఱ్ఱితనం. బీభత్సాన్ని కలిగించే వికృతమైన పగుళ్ళతో అతలాకుతలంచేసే భూకంప మొక్కటే ఈ పనిని చేయగలదు.

'హిందూ' 'హిందూస్థానమూ' అనే పేర్లు పరాయివాడు పెట్టిన పేర్లు అన్న తప్పుడు అభిప్రాయాన్ని, ఇంకేమి చిలవలూ పలవలూ లేకపోతే, నిర్వివాద చారిత్రక సత్యాల ఆధారంతో సులభంగానే కొట్టిపారెయ్యొచ్చు. కాని ఈ అభ్యంతరం వెనకాతల ఒక భయం నక్కి ఉంది: హిందువుఅనే పేరుకు మనది అన్న మాన్యతనిస్తే

అందరూ తనని హిందూ ఇజం అనేపేరుతో చలామణీ అయ్యే మతాచారాలు మూఢ విశ్వాసాలూ నమ్మేసే వాడని హీనంగా చూస్తారని లోలోపల ఒక బెరుకు. ఈ భయం ఉందని ఎవ్వరూ బహిరంగంగా ఒప్పుకోరు. తను హిందువు కావడంవల్లనే, హిందువంటే హిందూ ఇజాన్ని నమ్మేవాడు అనే అర్థమే అన్న బెరుకు కారణంగానే ఈ పేర్లు పరాయిచేతి వంటకాదు అన్నది నమ్మడానికి వ్యతిరేకంగా ఉంటాడు. ఈ భయం కూడా పూర్తిగా నిరాధారమేమీ కాదు. కానీ ఈ బెరుకు ఉన్నవాళ్లు దానిని మసిబూసి మారేడుకాయ చేయకుండా "ఇదీ మా అభ్యంతరం" అని స్పష్టంగా చెబితే బాగుండును. 'హిందుత్వం' 'హిందూ ఇజం' అనే ఈ రెండు పదాల మధ్యఉన్న పైపై సామ్యం కారణంగానే సదుద్దేశ సంపన్నులైన హిందూ సోదరులు కూడా కొంత మంది దూరం అయిపోతున్నారు. ఈ రెండు పదాల్లోని తేడా ఈ పైన మేమువిశదీకరిస్తాం. ప్రస్తుతానికి, పరాయిముద్ర ఉన్న పదమేదన్నా ఒకటి ఉందంటే అది ఈ 'హిందూ ఇజం' అన్నమాటే అని తెలుసుకుంటే చాలు. అందుకోసమనే ఈ కొత్తగా ఉత్పన్నమైన 'హిందూ ఇజం' అనే మాట తాలూకు ఉచ్చుల్లో మన ఆలోచనల్ని చిక్కుకోనీయకూడదు. ఒక స్వతంత్ర అధికారికమైన మత గ్రంథంగా వేదాన్ని కూడా నమ్మకపోయినా ఒకడు ఇంకా పదహారణాల హిందువు అయిఉండవచ్చు అన్న విషయం వేలకొలది మనజైన సోదరులు తరతరాల నుంచీ తమనితాము హిందువులనే పిలుచుకుంటున్నారనేకాక మరోపేరుపెట్టిపిలిస్తే నొచ్చుకుంటారు అనే సత్యంవల్ల సుస్పష్టం అవుతోంది. దీన్నిమేము ఒక యాథార్థ్యం కింద ప్రదర్శించాం. వివేచనా పూర్వకంగా దీన్ని ఈ పై స్థిరపరుస్తాం. అప్పటి దాకా పాఠకులు మా వాదంలో ఉన్న పసగురించి ఏ అనుమానమూ,

ఏభయమూపెట్టు కోరనే భావిస్తాం. ఎందుకంటే, ఇందాకా మనం చెప్పుకున్నదంతా ఏ మత పక్షంగురించీ కాదుకనక; అది పూర్తిగా రాష్ట్రీయపరంగా, సాంస్కృతిక పరంగా హిందుత్వం గురించి మాత్రమే కనక.

ఇప్పుడు మనం భాషాసంబంధమైన ఒక అద్భుత భావ వ్యూహాన్ని విశ్లేషించగలిగే స్థితిలో ఉన్నాం. హిందుత్వం అనేమాట హిందు శబ్దోద్భవం. మనజాతి పురాతన పవిత్ర గ్రంథాలు వైదిక రాష్ట్రం విరాజిల్లిన భూభాగాన్ని 'సప్తసింధు' లేక 'హప్తహిందు' అని వ్యవహరించాయి అన్న సంగతి మనం గమనించాం. ప్రాధానికమైన భౌగోళికస్థితి ఒక్కోసారి విస్తరిస్తూ, ఒక్కోసారి సీమితమవుతూఉన్నా ఎప్పుడూ 'హిందు' 'హిందూస్థాన' శబ్దాలతోనే సూచితమవుతూ వచ్చింది. అంతకన్నా ఎక్కువ కాకపోయినా కనీసం 5000 ఏళ్ల గడిచిన తర్వాతకూడా హిందూస్థానం అంటే సింధువు నుంచి సింధువు దాకా అంటే సిందునది నుంచి సముద్రం దాకా ఉన్న ఉపఖండ భూ ఖండమనే ప్రథ సుస్థిరంగానే ఉంది. ఒక జాతి ఐక్యతకూ బలానికీ సంఘటితస్థితికీ ప్రధానంగా ఆవశ్యకమైనది ఒక స్థానికమైన నెలవు: అది ఖండితం కాకూడదు, దాని సరిహద్దులు కచ్చితంగా ఉండాలి. ఆ నెలవుకి ఒక పేరు కూడా అవసరం. ఆ పేరు చెప్పగానే వాళ్ల మాతృ భూమి రూపుగట్టి కనిపించాలి. దానితోపాటు ప్రీతికరమైన పాత స్మృతులు కూడా ముసురుకు కావాలి. స్థానికమైన అఖండితమైన నెలవూ, వింటూనే కళ్ల ఎదురుకుండా రూపుగట్టేలా చేసే పేరు ఒక దేశాన్ని బలిష్ఠమైన, ఐక్యమైన రాష్ట్రంగా చేయడానికి కావల్సిన ఈ రెండూ మనదేశం విషయంలో సౌభాగ్యవశాన చేకూరాయి. పడుగూ పేకగా, విశాలంగా, కచ్చితమైన సరిహద్దులతో, చుట్టూ

సురక్షితమై మనదేశం ఉన్నంతగా ప్రపంచంలో ఏదేశమూ లేదు; ఏదేశమూ ప్రకృతిసిద్ధంగానే మనదేశంలాగ ఏ ఆక్షేపణాలేని ఒక భౌగోళిక వ్యవస్థగా లేదు. అటువంటిదే దానిపేరు (హిందూస్థానం) కూడా. ఈపేరు ఉచ్చరితంకాగానే మనస్సుల్లో నిస్సంశయంగా మన మాతృభూమి ప్రతిబింబం ముంద స్తిగా గోచరమవుతుంది. దానిని అనుసరిస్తూ భౌతిక, భౌగోళిక చిహ్నాలు ఉద్భూతమై ఆ బింబాన్ని సజీవంగా చేస్తాయి. హిందుత్వానికి మొదటి ముఖ్యావయవం హిందూ భూఖండం తాలూకు భౌగోళిక స్వరూపమే. హిందువన్నవాడు తనకుగా తాను హిందూస్థాన పౌరుడు అయిఉంటాడు; లేకపోతే తన పూర్వీకుల ద్వారా పౌరుడవుతాడు; ఈభూమిని తన మాతృభూమిగా అంగీకరిస్తాడు.ధార్మికసాంస్కృతిక అనుబంధాలతో ఏ సంబంధమూ లేకుండానే అమెరికాలోనూ ఫ్రాన్సులోనూ "హిందువు" అంటే సాధారణంగా ఇండియననే అర్థం చేసుకుంటారు. సింధు శబ్దభవాలైన ఇతరశబ్దాల్లాగే హిందూశబ్దం ఈ ప్రాధానిక ప్రాథమికమైన అర్థాన్నే సూచించేలా ఉపయోగిస్తూన్నట్టయితే అది హిందూస్థాన పౌరుణ్ణి సూచిస్తూ ఉండేది హిందీశబ్దం మాదిరిగా.

## హిందుత్వంలో ఇమిడిఉన్న ముఖ్యలక్షణాలు

ఇంతవరకూ మన ఆలోచనని 'ఏం జరిగి ఉండేది?' 'ఏం జరిగి ఉండాల్సింది?' అనే విషయాలకే సీమితం చేసాం. 'ఎలాఉండాల్సింది' అని ఆలోచించడం పొరబాటనికాదు. నిజానికి ఆ ఆలోచన ఆవశ్యకమే; అప్పుడప్పుడు ప్రోత్సాహకరంగా కూడా ఉంటుంది. కాని ఆ ఆలోచనని సక్రమంగా చేయడానికి ముందు అసలు యథార్థంగా ఏముంది అన్నది క్షుణ్ణంగా ఆకళించుకోవాలి. హిందుత్వంలో

ఇమిడిఉన్న లక్షణాల్ని నిర్ధారణ చేసే ఈ మన ప్రయత్నంలో ప్రస్తు
తం ఈ శబ్దంతో అర్థమయ్యే అంశాల్ని మాత్రమే మన ఆలోచనా
పరిధిలోకి ఆకర్షించుకునే జాగ్రత్తపడాలి. 'హిందీ' అన్నమాటకు
మల్లేనే 'హిందూ' శబ్ద ఉత్పత్తి మూలాన్నిబట్టి 'ఇండియన్' అనే
అర్థం అయినప్పటికీ, దీంతో ఇండియాలో నివసిస్తున్నాడు కదా అని
ఒక మహమ్మదీయుణ్ణి కూడా హిందువనే చెప్పాల్సివస్తే ఆ శబ్దాల
వాడుక అర్థాన్ని మరీ సాగదీసినట్టే అవుతుంది. రాబోయే కాలంలో
ఎప్పుడో ఒకప్పుడు 'హిందువ'ంటే హిందూస్థాన పౌరుడని మాత్రమే
అర్థం రూఢికావచ్చు. ఆ రోజు రావాలంటే సాంస్కృతిక, మత
సంబంధ కుత్సితాలూ మత దురభిమాన పంథాలు పూర్తిగా వీగి
పోవాలి; మతాలు వట్టి రాద్ధాంతాలు (ఇజమ్‌లు) కాకుండా శాశ్వత
తత్త్వాలకు పెన్నిధులై మానవజాతి హుందాగా స్థిరంగా కలకాలం
నిలవడానికి గట్టిపునాదులై ఉండాలి. ఎంతగానో కోరుకోదగిన
మానవజాతి ఏకీకరణం తాలూకు ఒక్కకిరణమేనా ఆకాశం లోకను
చూపు మేరలో కనిపించనంత దాకా జరుగుతూన్న కఠోర నగ్న
సత్యాల్ని ఉపేక్షించడం మూర్ఖత్వమే అవుతుంది. ప్రతి ఇతర
మత సిద్ధాంతం తన దురభిమానాత్మక అభిప్రాయాల్ని, అపాయకర
మైన యుద్ధభేరీ ధ్వానాలదాకా తీసుకుపోయే కుత్సిత, సంకుచిత అభి
ప్రాయాల్ని పరిత్యజించనంతదాకా ఏ సాంస్కృతిక, రాష్ట్రీయ
సంఘటితమూర్తి విస్తృతమైన మానవ సౌభ్రాతృత్వ ఐక్యతకోసం
తన అనుబంధాల్ని — ముఖ్యంగా సమాన సంజ్ఞా సమాన చిహ్నమూ
పాదుగొల్పిన బాంధవ్యమూ బలమూ అనే అపురూప అనుబంధాల్ని
శిథిలం కానీయకూడదు. ఒక అమెరికా దేశస్థుడు ఇండియా పౌరుడు
కావచ్చును. శ్రద్ధాళువే అయితే అతను మనతోటి పౌరుడై భారతీయు
డుగా హిందువుగా చలామణీ కావచ్చును. కానీ దేశంతోపాటు మన

సభ్యతనీ చరిత్రనీ తనదిగా చేసుకొని, మనతో రక్తబాంధవ్యాన్ని కలుపుకొని, ఈ గడ్డని ప్రణయక్షేత్రంగానే కాక పూజాక్షేత్రంగా కూడా పరిగణించే స్థాయికి వచ్చినప్పుడే అతను హిందూసంఘంలో ఒకడు కాగలడు. హిందుత్వానికి తనకుగా కానీ, పూర్వీకుల ద్వారా కానీ హిందూస్థాన పౌరుడు కావడం ప్రాథమి కావశ్యకతే అయినా, అదొక్కటే మాత్రంకాదు. ఎందుకంటే, హిందువు అన్నమాట భౌగోళిక పరిధికి మాత్రమే సీమితంకాక ఇంకా ఎక్కువ అర్థాన్ని సంతరించుకొంది కనక.

## రక్త బాంధవ్యం

'హిందువు' అనే శబ్దం 'భారతీయుడు' 'హిందీ' ('సింధీ' లాగే 'హిందీ') అనే మాటలకి పర్యాయపదం కాదనీను 'ఇండియన్' అని మాత్రమే అర్థం కాదనీను పైన చేసిన వివరణ సహజంగానే మనకు దాని రెండో ముఖ్యలక్షణాన్ని సూచిస్తోంది. ఒకే మాతృభూమికి పుట్టిన బిడ్డలమనే భావం కొద్దీ పుట్టిన ప్రణయ బాంధవ్యమేకాక 'ఒకే రక్తం పంచుకు పుట్టాము' అన్న రక్తబాంధవ్యమూ ఉంది కాబట్టే హిందువుల ఏకత ఘనిష్ఠమైనది. అది కారణంగానే హిందువులంటే ఈపైె చెప్పిన అర్థంలోనే హిందూ రాష్ట్ర పౌరులని అర్థం చేసుకోవాలి. వాళ్లొక రాష్ట్రమే కాదు ఒకజాతి కూడ. 'జాతి' అనే శబ్దానికి మూల ధాతువు 'జన-జననే'—అంటే ఒక సోదరత్వం, ఒకే రక్తాన్ని పంచుకొని ఒకే మూలంనుంచి పుట్టడం 'జాతి' శబ్దంలో ఇమిడి ఉందన్న మాట. వైదిక పితృపాదులైన సింధువుల వారసులుగా మా నరనరాల్లో ఆ గొప్పజాతి తాలూకు రక్తం ప్రవహిస్తోంది అని హిందువులందరూ చెప్పుకుంటారు. లోపల అక్కసు పెట్టుకొని నొసలుతో

వెక్కిరిస్తూ 'మీరు నిజంగా ఒక జాతేనా? మీ అందరిలో నిజంగానే ఒకే రక్తం ప్రవహిస్తోందా?' అని ప్రశ్నించే వాళ్లున్నారని తెలుసు. దానికి బదులుగా ఎదురుప్రశ్నే మన రామబాణం: 'ఇంగ్లీషు వాళ్ళందరూ ఒక జాతేనా? అసలు ప్రపంచంలో ఎక్కడేనా ఇది ఇంగ్లీషు రక్తమనీ ఇది ఫ్రెంచి రక్తమనీ ఇది జర్మను రక్తమనీ, ఇది చైనీయుల రక్తమనీ వేరువేరుగా ఉన్నాయా? ఇతర జాతులతోటీ ప్రజలతోటీ వివాహ బాంధవ్యాలని కలుపుకుంటూ తమ జాతిలోకి పరాయి రక్తాన్ని స్వేచ్ఛానుసారంగా సంగమింప జేసుకునే వాళ్ళకి ఒకే రక్తమంటూ ఉంటుందా? వాళ్ళది ఒకేజాతి అవుతుందా?' అని. పై ప్రశ్నలకి ఔనని తల ఊపితే, హిందువులు కూడా కచ్చితంగా ఒక జాతి, ఒకేరక్తం ఉన్నవాళ్లని నిస్సంకోచంగా రూఢిగా చెప్పవచ్చు. మన అర్థం చేసుకోలేని దౌర్భాగ్యం కారణంగా సరిఅయిన దృక్పథంలోచూడలేని సంకుచిత దృష్టికారణంగా నిష్కారణ నిరాదరణకు పాలవుతూన్న వర్ణాలే వర్ణాంతర రక్త సాంకర్యం జరగనీయకుండా చూడడంకన్నాకూడా ఎక్కువగా మనజాతిలోకి విదేశీయ, విజాతీయ రక్తాన్ని ప్రవహించకుండా గట్టి కట్టుదిట్టం చేసాయి. బ్రాహ్మణున్నుంచి చండాలుడిదాకా ఒకే రక్తప్రవాహాన్ని, నిస్సంకరరక్త ప్రవాహాన్ని నిర్వాక్కుగానే నిరూపించేది ఈ వర్ణాల వింగడింపే కాదా? మన స్మృతుల్లో దేనినేనా ఒక్కదాన్ని పైపైన పరామర్శించినా ఆనాటి ఆచారంలో ప్రచలితమైన అనులోమ, ప్రతిలోమ వివాహ సంస్కారాలవల్లనే ఈనాడు మనకు తారసిల్లే ఈ వర్ణాలూ, ఉపవర్ణాలూ పుట్టుకొచ్చాయని తేలిపోతుంది. శూద్రస్త్రీకి ఒక క్షత్రియుడివల్ల కలిగే సంతానం ఉగ్రవర్ణమయింది; ఆ ఉగ్రవర్ణంలో ఒక క్షత్రియుడు సంతానాన్ని ఉత్పాదిస్తే అది శ్వపచకులం అయింది. ఒక

శూద్ర పురుషుడికి ఒక బ్రాహ్మణస్త్రీకి పుట్టిన సంతానం చండాలకులం అయింది. సత్యకామ జాబాలి తాలూకు వైదిక కథనుంచీ మహాద్‌జీ శిందేదాకా మన జాతి రక్తమనే సనాతనగంగ వైదికోన్నత శృంగ చ్ఛాయలనుంచి ఆధునికసమతలమైదానాల్లోకి ప్రవహిస్తూ చాలాభాగాల్ని సారవంతం చేసిందనీ, చాలా మహాస్రోతస్సుల్ని కలుపుకుంటూ దౌర్భాగ్యుల్ని ఎంతమందినో పునీతం చేసిందనీ, నాణ్యతలోనూ పరిమాణంలో కూడా పరివృద్ధమవుతూ ఊబిగుంటల్లోనూ ఇసుకపర్రల్లోనూ ఇంకి అదృశ్యమైపోయే అపాయానికి గురికాకుండా ఈనాడు కూడా ఎప్పటికన్నా ఎక్కువగా స్వచ్ఛంగా ఉజ్జీవితం చేసే శక్త్యుత్సాహాలతో ఉరకలేస్తూ ముందుకు సాగుతోందనీ చెప్పటానికి మన చరిత్రలో ప్రతిపుటా సాక్షిగా నిలుస్తుంది. నిస్సారమూ నీరసమూ అయిన ప్రతిదాన్నీ సారవంతమూ రసవంతమూ చేయడానికి ఏవేవి మన ఋషితుల్యులు, దేశభక్తిపరులు అయిన ధర్మశాస్త్ర ప్రణేతలూ, శాసకకర్తలైన రాజులూ ప్రధానంగా ఆవశ్యకమని నమ్మేరో వాటి నన్నిటినీ నియమపూర్వకంగా నడిచేలా చేసి వచ్చరనాన్ని ఎప్పుడూ వసివాడకుండా చేసినది ఈ వర్ణ వ్యవస్థే.

ఇది ముఖ్యమైన చతుర్వర్ణాల మధ్యజరిగిన వివాహాలకి, ఆ నాలుగు వర్ణాలకి సంకరవర్ణాలకి మధ్య జరిగిన వివాహాలకి మాత్రమే సీమితంకాదు ; పురాతన కాలంలో ప్రత్యేకంగా బ్రతికిన ఆదిమజాతుల విషయంలోకూడా పైన చెప్పినది చెల్లుతుంది. మలబారులోనూ నేపాలులోనూ ఉచ్చతమవర్ణానికి చెందిన హిందువు మౌలికంగా పరాయి జాతులకి చెందిన స్త్రీని పెళ్ళాడవచ్చునన్న ఆచారం ప్రచలితంగా ఉంది ; ఆ జాతులవాళ్లు హిందూ సంస్కృతిని ప్రేమతో ధైర్యంగా కాపాడి ఒకే రక్తము అన్న అనుబంధంతో

మనకి సన్నిహితులైన వాళ్లు. నాగవంశం ఒక ద్రావిడవంశమా? అలా అయితే, నాగకన్యలకు అగ్నివంశ యువకులతోనూ, ఈ రెండు వంశాల యువకులకూ చంద్రవంశ సూర్యవంశ కన్యలతోనూ వివాహాలు జరగడం వల్ల పుట్టిన వాళ్ళు ఎవరవుతారు? బౌద్ధప్రాబల్యం ప్రబలిన శతాబ్దాల్లో వాటిల్లిన పాక్షిక వర్ణవ్యవస్థావిచ్ఛిత్తిని పరిగణించకపోయి నప్పటికీ, హర్షుడు రాజ్యమేలే నాటిదాకా కూడా వర్ణాంతర వివాహాలు ఆచార సమ్మతాలే. ఉదాహరణకు, పాండవుల తాలూకు ఒక్కవంశాన్ని పరామర్శిద్దాం. పరాశర మహర్షి ఒక బ్రాహ్మణుడు. ఆయన ఒక బెస్తకన్నెని వలచి విశ్వఖ్యాతి చెందిన వ్యాసుణ్ణి కన్నాడు. ఆవ్యాసుడు అంబ, అంబాలిక అనే క్షత్రియ రాజకుమార్తెలకు ఇద్దరు కొడుకుల్ని ప్రసాదించాడు. ఆ ఇద్దర్లో ఒకడైన పాండురాజు నియోగపద్ధతి ననుసరించి సంతానాన్ని కనమని భార్యల్ని ఆదేశించాడు. తత్కారణంగా వాళ్ళు ఏవర్ణంవారో తెలియని మహానుభావుల ద్వారా మన ఇతిహాసవీరుల్ని కన్నారు. అప్పటి కాలంలో అంతటి ఘనులూ అయిన కర్ణుడూ, బభ్రువాహనుడూ, ఘటోత్కచుడూ, విదురుడూ, తదితరులను గురించి ఉట్టంకించక పోయినా అధునాతన కాలంనాటి చంద్రగుప్తుడి విషయం చెప్పుకుందాం. ఆయన ఒక బ్రాహ్మణ కన్యను పెళ్లాడి అశోకుడితండ్రినికన్నాడు; అశోకుడు రాజకుమార దశలోనే ఒక వైశ్యకన్యను పెండ్లాడాడు. హర్షుడు వైశ్యుడు. ఆయన తనకూతుర్ని ఒక క్షత్రియ కుమారుడికిచ్చి పెళ్ళిచేసాడు. ఒక వేటగాణ్ణి ఒక బ్రాహ్మణ కన్యవలచి వ్యాధకర్ముణ్ణి కన్నది. ఆవ్యాధకర్ముడే విక్రమాదిత్యుడి యజ్ఞాచార్యుడయ్యాడు. సూరదాసు కృష్ణభట్టుడు బ్రాహ్మణుడు. అతను ఒక చండాల కన్యను తలమునకలయ్యేలావలచి ఉండబట్టలేక బాహాటంగానే భార్యగా స్వీకరించి మాతంగకులానికి మూలకర్త అయ్యాడు,

వీళ్ళందరూ వాళ్ళని వాళ్ళు హిందువు లనే చెప్పుకుంటారు; వాళ్ళు 'హిందువు' అన్న శబ్దానికి నిరాపేక్షణీయంగా వారసులే. ఇంతేకాదు. ఒకవ్యక్తి తను చేసిన పనులబలంవల్ల తన వర్ణాన్ని వదిలి మరో వర్ణానికి ఆరోహించవచ్చు లేకపోతే అవరోహించ వచ్చు. ఒక శూద్రుడు బ్రాహ్మణుడు కావచ్చు; ఒక బ్రాహ్మణుడు శూద్రుడై పోవచ్చు ("శూద్రో బ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్")

"న కులం కులమిత్యాహు రాచారః కులముచ్యతే।
ఆచారకుశలో రాజన్ ఇహచాముత్రనందతే॥

ఉపాసతే యే న పూర్వాం ద్విజా సంధ్యాం న పశ్చిమామ్।
సర్వాంస్తాన్ ధార్మికో రాజా శూద్రకర్మాణి యోజయేత్॥

(కులం అంటే ఆచారమే; వంశం అని కాదు. ఓ రాజా! ఆచార సంపన్నుడైన వాడే ఈ లోకంలోనూ పరలోకంలోనూ కూడా సంతోషంగా ఉంటాడు. ఏ ద్విజులు ప్రాత స్సంధ్యని కానీ సాయంకాల సంధ్యనికానీ వార్చకుండా ఉంటారో వాళ్ళ నందర్నీ ధర్మ పరుడైన రాజు శూద్రకర్మల్ని చేయడానికి నియోగించాలి.)

ఈ శ్లోకంలో చివరన చెప్పినది ఉత్తిత్తి భయపెట్టడమేమీ కాదు. చాలామంది క్షత్రియులు వ్యవసాయమూ మొదలైన వృత్తులు చేపట్టడం చేత క్షత్రియ కులగౌరవాన్ని కోల్పోయి మరోకులాల వాళ్ళుగా రూఢి అయ్యారు. అదేవిధంగా చాలామంది శూరవీరులు, ఒక్కోసారి తండాలకి తండాలు, క్షత్రియస్థాయికి ఎదిగి క్షత్రియ లాంఛనాల్ని ధరించి క్షత్రియులుగానే పరిగణింపబడ్డారు. ఒక కులం నుంచి వెలికావడం రోజూ జరుగుతూండేదే —వెలి అయినవాడు అప్పుడు ఆకులాన్ని వదిలి మరో కులాన్ని చేరుతూండటం పరిపాటే,

ఈ విషయం వైదిక వర్ణవ్యవస్థని విశ్వసించే హిందువుల్లోనే కాదు, అవైదిక హిందూ వర్గాల్లోకూడా నిజమే. బౌద్ధకాలీనమైన ఒకే ఉమ్మడి వంశంలో బౌద్ధమతావలంబియైన తండ్రీ, వైదికురాలైన తల్లీ, జైనమతస్థుడైన కొడుకూ ఉండడం అబ్బురం కానట్టే ఈ రోజుల్లో కూడా గుజరాతులో జైన వైష్ణవ అంతర్వివాహాలూ, పంజాబూ సింధుల్లో సిక్కు-సనాతనీల అంతర్వివాహాలూ సామాన్య మైన సంఘటనలే. అంతేకాదు, ఈ రోజు 'మానభావుడు' కానీ, లింగాయతుకానీ, సిక్కు-కానీ, సత్‌నామీ కానీ నిన్న మొన్నటి హిందువే. అలాగే ఈ రోజు హిందువుగా ఉన్నవాడు రేపు లింగా యతుగానో బ్రహ్మ సమాజస్థుడుగానో, సిక్కు-గానో అవవచ్చు.

మన జాతి ఐక్యతను సంపూర్ణంగా వ్యక్తీకరించేది హిందూ శబ్దంకన్నా మరొకటిలేదు. మనలో కొందరు ఆర్యులు; మరికొందరు అనార్యులు; కానీ మనం అయ్యర్లమైన నాయర్లమైనా మనం అందరం ఒకే రక్తాన్ని పంచుకుని పుట్టిన హిందువులం. మనలో కొంతమంది బ్రాహ్మలు, మరికొందరు నామ శూద్రులులేక పంచములు; కానీ మనం బ్రాహ్మలం అయినా చండాలులం అయినా మనం అంతా ఒకే రక్తాన్ని పంచుకుని పుట్టిన హిందువులం మనలో కొందరు దాక్షిణా త్యులు, మరికొందరు గౌడులు; కానీ మనం గౌడులమైనా సారస్వతు లమైనా మనం అంతా ఒకేరక్తాన్ని పంచుకొని పుట్టిన హిందువులం మనలో కొంత మంది రాక్షసులు, మరికొంతమంది యక్షులు, కానీ మనం రాక్షసులమైనా యక్షులమైనా మనం అంతా ఒకే రక్తమాం సాల్ని పంచుకు పుట్టిన హిందువులం. మనలో కొందరు వానరులు మరికొందరు కిన్నరులు; కానీ మనం వానరులమైనా నరులమైనా అంతా ఒకే రక్తానికి వారసులమైన హిందువులం. మనలో కొందరు జైనులు, మరికొందరు జంగములు; కానీ జైనులమైనా జంగముల

మైనా మనం అందరం రక్తసంబంధీకులమైన హిందువులం. మనలో కొందరు అద్వైతులు, మరికొందరు బహుదేవతోపాసకులు, ఇంకా కొంత మంది ఆస్తికులు, మరికొంతమంది నాస్తికులు; కానీ ఆస్తికుల మైనా నాస్తికులమైనా మనం అంతా ఒకే పేగులోంచి పుట్టిన హిందువులం. మనం వట్టి రాష్ట్రమేకాదు, ఒకజాతి. ఒక సహజ సౌభ్రాతృత్వం. ఇది హార్ధిక సంబంధం కనక ఇతరాలతో పట్టింపు లేదు. రాముడిలోనూ కృష్ణుడిలోనూ, బుద్ధుడిలోనూ మహావీరుడి లోనూ, నానకులోనూ చైతన్యు డిలోనూ బసవడిలోనూ మాధవుడి లోనూ, రోహిదాసులోనూ తిరువెల్లువారులోనూ ప్రవహించిన ఆ ఐతిహాసక రక్తమే హిందూ రాజ్యప్రజల నరనరాల్లో ప్రవహిస్తోంద నీను, గుండె గుండెల్లో స్పందిస్తోందనీను ప్రత్యక్షంగా అనుభూతిని పొందుతాం. రక్త రక్తిమబంధాలతో పెనవేసుకొన్న ఒక జాతి అని సాక్షాత్తూ మనం భావిస్తాం. అందుకని ఆ భావాను గుణంగానే అంతేఅయి ఉండి తీరాలి.

మనిషికి సంబంధించినంత దాకా ప్రపంచంలో ఒకే జాతిఉంది: మానుష రక్తంతో మనుగడ సాగిస్తూన్న మనుష్యజాతి. తతిమ్మా భేదాలన్నీ గౌణాలే, సాపేక్షకాలే. ప్రకృతి నిరంతరం మనం కృత్రి మంగా జాతికీజాతికీ మధ్య లేవదీసే అడ్డుగోడల్ని పడగొట్టేద్దామనే చూస్తూంటుంది. రక్త సమ్మేళనాన్ని ఆపు చేద్దామనుకోవడం ఇసుక ఇల్లు కట్టడం లాటిదే. ప్రవక్తలందరి ప్రశాసనాలకన్నా కామాకర్షణ శక్తే ప్రబలమని తేలింది. అండమాను దీవుల్లో ఉన్న ఆదిమజాతుల నరాల్లోకూడా ఇంతగా చెప్పుకునే ఆర్య రక్తబిందువులు కొన్ని ప్రవ హిస్తున్నాయి. అలాగే ఆర్యుల నరాల్లోకూడా ఆదిమ అనాగరిక జాతుల రక్తబిందువులు కొన్నిచోటు చేసుకున్నాయి. నిజం చెప్పుకో

వాలంటే, ప్రతి ఒక్కడి నరనరాల్లోనూ మానవ జాతిరక్తమే ప్రవహిస్తోంది. అదే మనకు చరిత్ర ఇచ్చే హక్కు. ఆ ధ్రువం నుంచి ఈ ధ్రువందాకా మానవుల ఈ ప్రాథమిక ప్రాధాన్య ఐక్యత ఒక్కటే సత్యం; తతిమ్మా వన్నీ సాపేక్షికాలే.

అలా సాపేక్షికంగా మాట్లాడుకుంటూన్న సందర్భంలో, ఒక జాతి వ్యవస్థగా గుర్తించడానికి హక్కు హిందువులకే ఉంది. బహుశా యూదులకు కూడా ఈ హక్కు ఉందని చెప్పాలి. ఒక హిందువు మరో హిందువును పెళ్లి చేసుకోడంవల్ల తన కులాన్ని వదులుకోవలసి రావచ్చుకానీ హిందుత్వాన్ని మాత్రంకాదు. ఒక హిందువు ఈ గడ్డమీదే పుట్టి హిందూస్థాపితమైన సాంప్రదాయికంకానీ అధునాతనంకానీ అయిన సైద్ధాంతిక తాత్త్విక సాంఘిక వ్యవస్థల్ని దేన్ని నమ్ముకున్నా తనవర్గనామాన్ని కోల్పోవచ్చునేమోకాని హిందుత్వాన్ని మాత్రం కాదు. ఎందుకంటే హిందూరక్తానికి వారసులు కావడమొక్కటే హిందుత్వానికి ముఖ్యం కనక. అందుకని ఆసింధు సింధు వ్యాప్త భూభాగాన్ని పితృభూమిగా ప్రేమించే వాళ్లు అందరూ సమ్మేళనంవల్లా సొంతంచేసుకోడంవల్లా పురాణ సప్తసింధువుల నుంచి పుట్టి పెరిగిన జాతిరక్తాన్ని పంచుకున్నవాళ్లే. అటువంటి వాళ్ళకి హిందుత్వానికి ఆవశ్యకమైన రెండులక్షణాలూ ఉన్నట్టే.

ఒకే సభ్యత; ఒకే సంస్కృతి

కానీ ఇవి రెండు మాత్రమే. ఒకే పితృభూమి, ఒకే రక్తం—అనే రెండు లక్షణాలూ హిందుత్వాన్ని పూర్తిగా నిర్వచించలేవని సులభంగానే గ్రహించవచ్చు. అజ్ఞానం కొద్దీ పెంచుకున్న సంకుచిత భావాల్ని పక్కకి నెట్టగలిగితే ఇండియన్ మహమ్మదీయుల్లో చాలామంది మన గడ్డని తమ పితృభూమిగా ప్రేమించవచ్చు—నిజానికి వాళ్లలో దేశభక్తి కలవాళ్లూ, ఉదాత్త స్వభావులూ ఎప్పుడూ అటువంటి దృష్టితో ఉన్నవాళ్లే. లక్షలాది ప్రజల విషయాల్లో బలాత్కారంగా జరిగిన మత మార్పిళ్లు నిన్న మొన్నటివే కనక వాళ్లు తమ నరనరాల్లో హిందూ వారసత్వ రక్తం ప్రవహిస్తోందని మర్చిపోదామన్నా మర్చిపోలేరు. ఉండవలసిన స్థితిగతుల్ని కాక ఉన్న స్థితిగతుల్ని పరిశీలించే మనం అటువంటి మహమ్మదీయుల్ని హిందువులుగా అంగీకరించగలమా? కాశ్మీరంలోనూ తతిమ్మాచోట్లలోనూ ఉన్న మహమ్మదీయవర్గం, దక్షిణ హిందూ దేశంలో ఉన్న క్రైస్తవులూ మన వర్ణ వ్యవస్థ తాలూకు నియమాలు పాటిస్తూంటారు: ఉదాహరణకి వాళ్లు తమ కులవర్గాన్ని దాటి పెళ్లిళ్లు చెయ్యరు. అలా అయినా వాళ్లని పదహారణాల హిందువులు అని అనలేం. ఎందుకంటే, హిందూ సంఘ బాంధవ్యం ఒక పితృభూమి మీద ఉన్న ప్రేమకీ, మన నరనరాల్లో ప్రవహిస్తూ మన గుండెల్లో స్పందిస్తూ, మన ప్రేమని ఉజ్జీవింపజేస్తూ ఉన్న ఒకే రక్తానికీ మాత్రమే సీమితం కాదు కనక. మనం, హిందువులనే మనం ఒక మహా సభ్యతను వినయవిధేయలతో పాటిస్తాం. ఆ మహా సభ్యతకు సంస్కృత భాషని జ్ఞప్తికి తెచ్చే 'సంస్కృతి' శబ్దమే సరి అయినపేరు. మన జాతి చరిత్రలో తేజోవంతమైనదీ ఊర్జస్వంతమైనదీ పదిలపరచవలసినదీ

అంతా హిందూ సంస్కృతి అన్న పేరుతో వ్యక్తీకృతమవుతుంది. మనం ఒక రాష్ట్రమూ, ఒక జాతీ, ఆపై ఒకే సంస్కృతిని కల వాళ్లమూ కనకనే ఏకత్వానికి అర్హులమై ఉన్నాం.

## సంస్కృతీ, సభ్యతా, నాగరికతా అంటే ఏమిటి ?

అసలు సంస్కృతీ, సభ్యతా, నాగరికతా అంటే ఏమిటి? అది మనిషి మనసుకి పట్టిన అద్దంలాటిది. అది మనిషి భౌతిక పదార్థాన్ని ఏ విధంగా పరిణమింపజేసాడో వ్యక్తీకరిస్తుంది. భౌతిక పదార్థాన్ని భగవంతుడు సృష్టిస్తే సంస్కృతిని మానవుడు సృష్టించాడు. ఉత్తమమైన సంస్కృతి, పదార్థంపైనా మనిషిపైనా మానవాత్మ సంపాదించిన విజయానికి ప్రతీక. ఆత్మ సంతృప్తికి అనువుగా ఎప్పుడెప్పుడు, ఎంతెంతవరకూ మానవుడు భౌతిక సృష్టిని మలచుకున్నాడో అప్పుడు, అంతమేరకు సంస్కృతి ప్రాదుర్భవించి వృద్ధి చెందుతుంది. జీవితాన్ని సంపూర్ణంగా ఆకళించుకోడానికీ, ప్రాణశక్తినీ విశ్వసౌందర్యాన్నీ విశ్వ ప్రేమనీ తన సొమ్ముగా చేసుకోడానికీ, పరమానందాన్ని అందుకోడానికీ అన్ని విధాలా ప్రయత్నిస్తున్నప్పుడు ఈ సంస్కృతి జాజ్వల్యమానంగా ప్రకాశిస్తుంది.

ఒక రాష్ట్ర సంస్కృతి తాలూకు కథనం ఆ రాష్ట్రం ఆలోచనల కథా, నిర్వహించిన కార్యాల కథా అవుతుంది. సాహిత్యమూ కళా రాష్ట్ర ఆలోచనాధారని వ్యక్తీకరిస్తాయి. చరిత్రా, సాంఘిక వ్యవస్థా దాని కార్యనిర్వాహకత్వాన్ని వ్యక్తీకరిస్తాయి. వీటన్నిటినుంచీ మనిషిని ఏకోశానా వేరు చేయలేం. అండమానువాళ్ల దేశవాళీ పడవ (డుంగీ) ఆధునాతన అమెరికన్ యుద్ధ నౌకల తయారీకి ఒరవడి అని చెప్పొచ్చు. పారిస్ యువతుల

ఇప్పటి సరికొత్త ఫేషన్ కట్టుపాతువాజాతి ఆకులఒడ్డాణానికి పెట్టిన మెరుగు మాత్రమే.

కానీ డుంగీ డుంగీయే, యుద్ధ ఓడ యుద్ధ ఓడే. అవి పరస్పరం ఎంత తేడాగా ఉంటాయంటే వాటి మధ్య పోలికలే కనిపించవు. అలా అయినప్పటికీ, హిందువులు తతిమ్మాజాతుల్లాగే ఇతరులతో ఇచ్చి పుచ్చుకోడాలు కలిగి ఉన్నప్పటికీ, హిందూ సంస్కృతి అని ఒక అచ్చమైన కల్తీలేని సంస్కృతి ఒకటి ఉంది. పైకి భేదాలు కనిపించినప్పటికీ, భిన్న హిందువుల సంస్కృతుల్లో పోలికలే ఎక్కువ. ఒకే చరిత్రా, ఒకే సాహిత్యమూ, ఒకే సభ్యతా కలిగిన ఇతర సంస్కృతుల మాదిరిగానే హిందూ సంస్కృతికి కూడా అందుకనే ఒక ప్రత్యేకత ఉంది.

హిందువులకు ఒక చరిత్రంటూ లేదని వాపోయే ఈ గుడ్డి లోకానికి విడ్డూరమనిపించవచ్చునేమో కాని నిజానికి, భూ కంపాల్నీ, ప్రళయాట్టహాసాల్నీ ధిక్కరించి నిలిచినది దాదాపుగా ఒక్క హిందూ చరిత్ర మాత్రమే అని చెప్పి తీరాలి. ఆ చరిత్ర, మన జాతి మొదటి విపులాధ్యాయం అయిన వేదాలతో ప్రారంభ మయింది. ప్రతి హిందూ కన్య వినే మొట్టమొదటి లాలి పాటలు సీతామ్మవారి గురించిన పాటలే. మనలో కొంతమంది రాముణ్ణి అవతార పురుషుడిగా పూజిస్తారు; కొంతమంది గొప్ప నాయకుడిగా గొప్ప వీరుడిగా ప్రశంసిస్తారు. కానీ అందరూ ఆయన్ని మన జాతి తాలూకు మహా చక్రవర్తిగా ఆరాధిస్తారు. హిందూ యువ కుడికి ఆంజనేయుడూ భీముడూ బలాన్నీ కాయసౌష్ఠవాన్నీ ప్రసా దించే మహాఘనులు; హిందూ యువతికి సావిత్రీదమయంతీ పాతి వ్రత్యంలో మేలుబంతులు. ఒక హిందూ ప్రేమికుడు తన

ప్రియురాలికిచ్చే చుంబనంలో రాధాకృష్ణుల ప్రేమని తొణికిసలాడ జేస్తాడు. కురుజాతి మధ్య వాటిల్లిన మహాయుద్ధం, కర్ణార్జునుల ద్వంద్వయుద్ధం, భీమదుశ్శాసనుల భీకర సమరం — వేలకొలదీ సంవత్సరాల వెనక జరిగిన ఈ కురుక్షేత్ర సన్నివేశాలు ఈనాటికీ అప్పటి ఆ యుద్ధంనాటి ఉత్సాహ ఆవేశాలతోటి పల్లె గుడెసెల్లోనూ పట్నవాస రాజప్రాసాదాల్లోనూ నాటకాలు ఆడుతూనే ఉంటారు. అభిమన్యుడంటే అర్జునుడికన్నా మనకే ఎక్కువ మక్కువ. లంకనుంచి కాశ్మీరం దాకా ఉన్న హిందూస్థానీయు లందరూ ఆ బాలవీరుడు మృతి చెందాడన్న కథనం విన్నారంటే కనుల నీరునించి తీరుతారు. ఇంతకన్నా ఇంకా ఏం చెప్పాలి? ఇసు కవి గాలులు వెదజల్లిన మాదిరిగా హిందువుల్ని నలుమూలలకి వెద జల్లినట్టు చేసినా ఒక్క రామాయణ భారత గాథలే చాలు వాళ్లని మళ్లీ ఒకే జాతిగా నిలబెట్టడానికి. మజ్జిని జీవితకథ చదివి "ఆహా! వాళ్లు ఎంతటి దేశభక్తులు!" అని విస్తుపోతాను. మధ్వా చార్యుడి జీవితాన్ని చదివి అదే భావంతో "ఆహా! మనవాళ్లు ఎంతటి దేశభక్తులు!" అని ఉబ్బితబ్బిబ్బవుతాను. బెంగాలీలు పృథ్వీరాజు పతనాన్ని విని దుఃఖిస్తారు; మహారాష్ట్రీయులు గోవిందసింగు వీరపుత్రుల మరణంపట్ల సంతాపం వ్యక్తపరుస్తారు. ఉత్తరాదిని కడకంట ఉన్న ఆర్య సమాజీయ చరిత్రకారుడు దక్షిణాది చివర నివసించిన హరిహర బుక్కరాయలు తనకోసమే యుద్ధం చేసారని భావిస్తాడు. అదేవిధంగా దక్షిణాది నున్న సనాతనీమార్గీయుడు తేగ్‌బహాదారు తనకోసమే అసువుల్ని అర్పించాడని భావిస్తాడు. మనకి రాజులు ఒకళ్లే ఉండేవాళ్లు; రాజ్యాలు ఒకటే ఉండేవి. అలాగే స్థిరత్వం విజయం సంకటం— అన్నిట్లోను ఏకత్వం ఉంది మనకి. మోకావసయ్యా, పిసాఖదూ,

జయచంద్రుడూ, కాలాపహాడ్ — ఈ పేర్లు వినగానే మనమే ఆ పాపుల మన్నట్టుగా తలలు సిగ్గుతో వంగిపోతాయి. అదే అశోకుడూ, భాస్కరాచార్యుడూ, పాణినీ, కపిలుడూ అన్న పేర్లు వినగానే మనమే వాళ్లు చేసిన మహాత్కార్యాలు చేసిన వాళ్లముగా ఉబ్బి తబ్బిబ్బవుతాము.

మరి, హిందువులకీ హిందువులకీ మధ్య వాటిల్లిన యుద్ధాలకేమని జవాబు చెబుతావు అని అడగవచ్చు. దానికి ప్రతిగా మేము మరో ప్రశ్న వేస్తాం: అంగ్లేయులకీ అంగ్లేయులకీ మధ్య జరిగిన "వార్ ఆఫ్ రోజెస్" సంగతి ఏమిటీ? అని. ఇటలీలో, జర్మనీలో, ఫ్రాన్సులో, అమెరికాలో ప్రదేశానికీ ప్రదేశానికీ మధ్య, వర్గానికీ వర్గానికీ మధ్య, సమూహానికీ సమూహానికీ మధ్య జరిగిన ఘోర యుద్ధాల మాట ఏమిటీ? అని. ఇంకా చోద్యమేమిటంటే ఆ యుద్ధాలకోసం, తమ దేశీయులమీదనే దండెత్తడం కోసం పరాయి దేశాల్ని ఆహ్వానించడమనేది. ఇంత జరిగినా వాళ్లు ఇంకా ఒక ప్రజగా, ఒక రాష్ట్రంగా చెలామణీ అవుతూ ఒక చరిత్రను కలిగే ఉంటే హిందువులకు కూడా అది వర్తించి తీరుతుంది. హిందువులకే ఒక చరిత్రలేదంటే మరి ప్రపంచంలో ఎవరికీ చరిత్రలేదనే చెప్పాల్సి వస్తుంది!

మన చరిత్ర మన కార్యనిర్వాహకత్వం గురించి చెబితే మన వాఙ్మయం - దానినివిపులార్థంలో-మన జాతి ఆలోచనా విధానాన్ని వ్యక్తీకరిస్తుంది. మన అందరి మాతృ భాషా అయిన సంస్కృతం నుంచి మన ఆలోచనాధారని విడదీయలేమని చెబుతారు. వాస్తవానికి సంస్కృతం మన మాతృభాష - మనజాతి తల్లులు మాట్లాడిన భాష అది. ఇప్పటి భాషలన్నీ దాని సంతాన

ప్రసంతానాలే. మన దేవతలు సంస్కృతంలో మాట్లాడారు; మన ఋషులు సంస్కృతంలో ఆలోచించారు; మన కవులు సంస్కృతంలో రచించారు. మన ఉత్కృష్ట ఆలోచనలూ, ప్రకృష్ట భావాలూ, రసాత్మక వాక్యాలూ అన్నీ ఆ సంస్కృత వస్త్రాల్ని కట్టుకొని మురిసి పోదామనే చూస్తాయి. లక్షలాది మందికి అది ఇంకా దేవతాభాషే; కొంతమందికి అది పూర్వీకుల భాష. అందరికీ అది ఒక ఉత్కృష్టమైన భాష; మన భాషల కన్నిటికీ అది పెన్నిధి లాంటిది, వారసత్వంగా సంక్రమించిన పూర్వపితృ సంపాదితం లాంటిది. గుజరాతీ, గురుముఖీ, సింధీ, హిందీ, తమిళం, తెలుగూ, మహారాష్ట్రం, మళయాళం, బెంగాలీ, సింహళీ—ఇవన్నీ మన ప్రధాన నాడీ సూత్రం లా మన భావాల్నీ ఆశయాల్నీ ఉజ్జీవింపజేస్తూ మనలనందర్నీ ఒకటిగా చేస్తున్నాయి. సంస్కృతం ఒక్క భాష మాత్రమే కాదు; చాలా హిందువులకు అది ఒక మంత్రం. అందరికీ అది సంగీతం. జైనులకు వేదాలు ప్రమాణం కావు. అయినా పురాతనతమ గ్రంథంగా మన జాతి ఇతిహాసకల్పంగా వేదాలు మన కెలాగో జైనులకూ అంతే. ఆది పురాణం ఒక సనాతనీమార్గీయుడు వ్రాసినది కాక పోయినప్పటికీ అది సనాతనీయులకూ జైనులకూ పిత్రార్జితమే. బసవ పురాణం లింగాయత్తుల వేదం; అయినా పురాతన ఐతిహాసిక కన్నడ గ్రంథంగా అది లింగాయతులకీ, లింగాయతులు కాని హిందువులకీ పిత్రార్జితమే. గురుగోవిందుడు రాసిన విచిత్ర నాటకం బెంగాలీ హిందువుకు కూడా సొంత సొత్తే; అలాగే చైతన్యచరితామృతం కూడా సిక్కుల సొంత సొత్తే అవుతుంది. కాళిదాసూ, భవభూతీ, చరకుడూ, శుశ్రుతుడూ, ఆర్యభట్టూ, వరాహమిహిరుడూ, భాసుడూ, అశ్వఘోషుడూ, జయదేవుడూ, జగన్నాథుడూ మనం

రికోసమూ వ్రాసారు; మనందరికీ వాళ్లు ఒకేలాగ నచ్చుతారు. వాళ్లు రాసినవి మనం హృదయాల్లో దాచుకోదగిన సొత్తు. ఒక బెంగాలీ హిందువుముందు తమిళకవి కంబన్ రాసిన గ్రంథాన్నీ హాఫిజ్ కవిత్వాన్నీ ఉంచి 'వీటిల్లో ఏది నీకు సంబంధించినది?' అని అడిగితే అతను సహజంగా కంబన్ మావాడు అంటాడు. మహారాష్ట్రి హిందువు ముందు రవీంద్రనాథుడి గ్రంథాన్ని ఒక దాన్నీ షేక్స్పియరు రాసిన పుస్తకాన్ని ఒకదాన్నీ ఉంచి 'నీకు చెందిన దేది?' అని అడిగితే 'రవీంద్రుడు. రవీంద్రుడు మా వాడు!' అని ఉత్సాహంతో చెబుతాడు.

వైదికం కానీ అవైదికం కానీ, శిల్పకళా ఖండాలూ చిత్రాలూ అన్నిటికీ మనం వారసులమే. ఎందుకంటే వాటిని చెక్కినవాళ్లూ, రాళ్లు మోసిన కూలీలూ, స్థపతులూ, పన్నులు చెల్లించడం ద్వారా ధనాన్ని అర్పించినవాళ్లూ, ఆ పనులు చేయించిన రాజులూ—వైదికులైనా అవైదికులైనా సరే — అందరూ సింధునదినుంచి సింధువు దాకా వ్యాపించిన ఈ భూఖండంలో వసించి తమ సొంతగడ్డ అనుకునే హిందూ జాతి సంతానమే. ఆ కాలంలో బౌద్ధ స్థూపాల్నీ, చైత్యాల్నీ మలచడానికి ఈ కాలంలో సనాతనీలుగామారిన వాళ్ల పూర్వీకులు పనిచేసి ఉంటారు; ఆ కాలంలో బౌద్ధులుగా ఉన్నవాళ్ల అనుయాయులు ఇప్పుడు సనాతనీ కళాపోషణానికి నడుము కట్టుకొని ఉంటారు.

## ఒకే ధర్మ నియమాలూ, ఒకే కర్మకాండా

ఒకే రకమైన సంఘ సంస్థలూ, వాటికి మాన్యతనూ పరిపూర్ణతనూ ఇచ్చే ఒకే ధర్మ నియమమూ — వ్యవహారంలో చిల్లరమల్లర భేదాలున్నప్పటికీ, ఇవే మన జాతి మూలభూతమైన

ఐక్యతకు కార్యకారణాలు అయ్యాయి. అక్కడక్కడ విరుద్ధమని పించినా, ఒక్కొక్క కారికలోనో, అధికరణంలోనూ ఇసుమంత భేదాలు కనిపించినా, హిందూ ధర్మశాస్త్రం ఒక సజీవ వ్యక్తిలాగే పెరిగింది. దేశకాల పరిస్థితుల దృష్ట్యా ఎన్నెన్ని మార్పులు సంభ వించినా అది తన ప్రత్యేకతనీ, 'వ్యక్తిత్వాన్నీ' కోల్పోలేదు. అమెరికా రాష్ట్రాల్లోనూ బ్రిటిష్ ఉమ్మడి సంపద రాష్ట్రాల్లోనూ ధర్మశాస్త్ర యంత్రాలు ఇది కాదని అది, అది కాదని ఇది పిచ్చి తొందరపాటుతో పిచ్చివేగంతో ఎన్నెన్నిసార్లు మార్చి మార్చి తయారుచేస్తూన్నా ఆ ధర్మశాస్త్రాల ఏకత్వాన్ని అంగీకరిస్తూనే ఉన్నాం. ధర్మశాస్త్రం అనేది ఎప్పుడూ ఒకలాగే ఏ మార్పూ లేకుండా ఉండాలని పట్టుబడితే ఈ రోజున చెప్పుతునే ఇంగ్లీషు ధర్మచట్టం, రోమను ధర్మశాస్త్రం, అమెరికన్ ధర్మశాస్త్రం అనేవి ఆయా పేర్లకు అసలు తగనే తగవు అని చెప్పాల్సి వస్తుంది. కొన్నికొన్ని వ్యవహారాల్లో - ముఖ్యంగా వారసత్వ హక్కు వ్యవహారాల్లో హిందూ ధర్మశాస్త్రాన్ని పాటించే కొన్ని మహమ్మ దీయ వర్గాల మాదిరిగానే పాటించే ఖోజాలూ బోహ్రాలూ విపరీత తరహాలో అపవాదాలైనప్పటికీ మహమ్మదీయ ధర్మశాస్త్రం దాని ప్రత్యేకతని నిలబెట్టుకొనే ఉంది. మహారాష్ట్రలోగానీ పంజాబులో గానీ ప్రచలితమైన కొన్ని ఆచార సంప్రదాయాలూ బంగాళ సింధు రాష్ట్రాల్లో పాటించే కొన్ని ఆచారాలూ ఒకటిగా ఉండకపోవచ్చు. కానీ తతిమ్మా విషయాల్లో అంతా సమానమే. అందుకనే మహా రాష్ట్ర ధర్మశాస్త్రం బంగాళ సింధు రాష్ట్ర ప్రజలకు శిరోధార్యమైన ధర్మశాస్త్రానికి ప్రతిబింబంగానే కనపడుతుంది. అలాగే బంగాళ లేక సింధు రాష్ట్ర ధర్మశాస్త్రం మహారాష్ట్ర ధర్మశాస్త్రానికి ప్రతి ధ్వనిగానే వినిపిస్తుంది. ఏదేనా ఒక వర్గం తాలూకు సాంఘిక

నియమాల్నీ, కట్టుబాట్లనీ, చట్టాల్నీ, ధర్మాల్నీ ఒకచోటకు చేర్చి చూస్తే ఆ ధర్మ సమూహం హిందూ ధర్మశాస్త్రంలో ఒక అధ్యాయంగా చక్కగా అతుకుతుంది. కానీ ఎన్ని ఇంద్రజాలాలు పన్నినా ఎన్ని పిల్లిమొగ్గలేసినా ఇంగ్లీషు ధర్మశాస్త్రంలో కానీ, మహమ్మదీయ ధర్మశాస్త్రంలో కానీ, జపానీయుల ధర్మశాస్త్రంలో కానీ కలవనే కలవదు.

మన పండగలూ పర్వాలూ ఒకటే. మన కర్మకాండలూ సంస్కారాలూ కూడా ఒకటే. హిందువు ఉన్నచోటల్లా దసరా, దీపావళీ, రాఖీ పౌర్ణమి, హోలీ — అన్నీ ఉత్సాహభరితంగా జరుగుతాయి. సిక్కులుగానీ, జైనులుగానీ, బ్రాహ్మలుగానీ, పంచములుగానీ ఎవరైనాగానీ అందరూ ఒక్క హిందూస్థానంలోనే కాదు, ఖండఖండాంతరాల్లో శీఘ్రగతిని ఉద్భూతమవుతున్న మహా హిందూస్థానంలో కూడా అందరూ దీపావళి దినాన ఉత్సవ మగ్నులై ఉండటం మనం చూడచ్చు. చివరకి తరాయీ అడవుల్లో ఉన్న గుడిసెల్లో ఏ ఒక్క గుడిసె ముంగిలీ ఒక చిన్న దీపమేనా లేకుండా కనిపించదు ఆ రాత్రిపూట. రాఖీపున్నమినాడు పంజాబు ముద్దబంతి పూవుల్లాటి కన్నెపడుచుల్నించీ మద్రాసు నైష్ఠిక బ్రాహ్మలదాకా అందరూ ఒకరిచేతికి మరొకళ్లు పట్టుతాళ్లు కట్టుకుంటూ "మనం అంతా సోదరులం. మన మధ్య తేడాలు లేవు. మన హృదయాలూ, మన మనస్సులూ, మన ఆత్మలూ ఒక్కటే, వేరుకావు." అని మనసారా మనం అంతా ఒకే భగవంతుని సంతానం అన్న మాటని స్మరించుకుంటూ ఇంకా ఘనిష్ఠ సంబంధంతో దగ్గరవుతారు. ఇన్ని సమానత్వాల్ని ఏకరవు పెడుతూన్నా మత విశ్వాసాల మాట కావాలనే మేము ఎత్తటంలేదు. మత విశ్వాస చ్ఛాయలున్న ఏ ఒక్క సంస్థ పేరుగానీ, సంఘటనగానీ, ఆచారం

గాసి మేము సూచించవలసినా సూచించ ప్లేదు. ఎందుకంటే, మా ఉద్దేశం హిందుత్వాన్ని ఒక జాతి దృష్ట్యా ప్రతిష్ఠించాలని తప్పించి ఒక 'ఇజం'గా-ఒక రాద్ధాంతంగా స్థాపిద్దామని కాదు కనక. అలా అయినప్పటికీ, జాతీయ రాష్ట్రీయ దృక్పథాల్లో సహితమూ వివిధ పుణ్యక్షేత్రాలు హిందూ జాతి మొత్తానికి సంక్రమించే పూర్వ పిత్రార్జితాలే అని గమనించాలి. పూరీ జగన్నాథంలో జరిగే రథయాత్ర జాతరా, అమృతసరంలో జరిగే వైశాఖి పూర్ణిమ జాతరా, ప్రయాగలో జరిగే కుంభమేళ, అర్ధ కుంభమేళ—ఈ మహా సమ్మేళనాలన్నీ హిందూ సమైక్యతకి ఎత్తిపట్టిన అద్దాలు. మన రాష్ట్ర శరీరంలో అవిచ్ఛిన్నంగా ప్రవహించే జీవధారా, ఆలోచనా స్రోతస్సూ ఈ మహా సజీవ సమ్మేళనాల్లో ప్రస్ఫుటంగా గోచరమవుతాయి. మత ధర్మాలుగా కొంతమందీ, సాంఘిక ధర్మాలుగా కొంతమందీ పాటించే చిత్ర విచిత్ర ఆచారాలూ సంప్రదాయాలూ, వ్రతాలూ, కల్పాలూ చూస్తూంటే మనం అంతా చక్కగా కలిసి సుఖంగా బతకాలంటే ఒకే జాతి జీవనం శ్రేయస్కరమని తోచక మానదు.

ఇంతకన్నా ఇంకా ఎక్కువగా విశదీకరించడానికి మనం తీసుకున్న విషయ వైపుల్యం అనుమతించదు కనక టూకీగా మన సంస్కృతి లక్షణాల్ని పొడిపొడిగానే ఉట్టంకించాం. మనం ఒక రాష్ట్రం మాత్రమే కాదు, ఒక జాతి మాత్రమే కాదు. ఈ రాష్ట్రీయ జాతీయ భావాలవల్ల ఉత్పన్నమైన ఒకానొక సంస్కృతికి కూడా వారసులు హిందువులు. ఈ సంస్కృతి మన జాతి నిజ మాతృ భాష అయిన సంస్కృతంవల్లనే ముఖ్యంగా మౌలికంగా సురక్షితంగా నిలిచింది. ప్రతి హిందువు స్థూల శరీరమూ ఈ గడ్డకూ,

పూర్వ పితృపాదుల రక్తానికి వారసురాలైనట్టుగానే ప్రతి హిందువు ఆధ్యాత్మిక శరీరమూ ఈ సంస్కృతికీ సభ్యతకూ వారసురాలే.

ఆసింధునదీసాగరవ్యాప్త భూఖండాన్ని తన పూర్వ పితృపాదులు మెట్టిన గడ్డగా భక్తి ప్రపత్తులతో సమ్మానిస్తూ తన పితృభూమిగా భావించేవాడూ, హిమాలయ శృంగాంతరాల్లో పుట్టిన వైదిక సప్త సింధువుల తీరాలనుంచి వ్యాపిస్తూ తేజస్స్రాంతాలూ, ఊర్జస్వంతాలూ అయిన ప్రతిదాన్నీ తమలో కలుపుకుంటూ వర్ధిల్లిన హిందూ ప్రజ అనే మహాజాతి రక్తానికి వారసుడైనవాడూ, ఈ పితృభావనా ఈ రక్త బాంధవ్యమూ కారణంగా—ఒకే చరిత్రనీ, ఒకే వీర నాయకుల్నీ, ఒకే వాఙ్మయాన్నీ, ఒకే కళనీ, ఒకే చట్టాన్నీ, ఒకే ధర్మ శాస్త్రాన్నీ, ఒకే పండగల్నీ పబ్బాల్నీ, ఒకే కర్మకాండనీ, ఒకే సంస్కారాల్నీ, ఒకే వ్రత కల్పాల్నీ ప్రసాదించిన హిందూ సంస్కృతికి హిందూ సభ్యతకి కూడా వారసుడైనవాడూ హిందువనడానికి తగినవాడని ఇప్పటికి తేలింది. అలా అని ప్రతి హిందువూ ప్రతీ ఇతర హిందువుతోనూ అన్ని విషయాల్లోనూ కొలిచినట్టు సరిసమానంగా ఉండే సంస్కృతిని పంచుకుంటున్నాడని అర్థంకాదు; కాని అతను తతిమ్మా హిందూ సోదరులతో ఎక్కువ సాపత్న్యం ఉన్న సంస్కృతిని పంచుకుంటున్నాడని అర్థం. అతని సంస్కృతిలో చాలాభాగం ఏ అరబ్బుతోనూ లేకపోతే ఏ ఇంగ్లీషు వాడితోనూ పంచుకునేది కాదని కూడా అర్థమే. అహైందవ సంస్కృతిలో కూడా కొద్దో గొప్పో హైందవ సంస్కృతిచ్ఛాయలు ఉండవని కాదు కాని సామ్యాలు కన్నా భేదాలే ఎక్కువ అని చెప్పాలి. అందుకోసమనే, నిన్న మొన్నటిదాకా హిందువులుగా ఉండి

ఇప్పుడు క్రైస్తవులుగా మహమ్మదీయులుగా మారినవాళ్లు, వాళ్లలో చాలామంది మార్పిడి చెందిన మొదటి తరంలో అయిష్టంగానే చీకాకుతోనే ఆ వర్గాల ఇరుకు దుర్గాల్లో నివసిస్తూ తరవాత పైపై తరాల్లో అలవాటు పడ్డవాళ్లు ఈ భూమిని పితృభూమిగా మన్నించినప్పటికీ, ఆ పితృభావంతో రక్త బాంధవ్యాన్ని కూడా కలిగి ఉన్నప్పటికీ ఏ క్షణంలో వాళ్లు కొత్త పంథాని తొక్కేరో ఆ క్షణం నుంచీ హిందూ సంస్కృతికి తిలోదకాలు వదిలారు కనక వాళ్లు హిందువులనే పేరుకు అర్హతని కోల్పోయారు. వాళ్లు హిందూ సంస్కృతికన్నా భిన్నమైన సంస్కృతికి చెందిన వాళ్లమని భావిస్తారు. వాళ్ల నాయకులూ, నాయకోపాసనలూ, పండగలూ పబ్బాలూ, ఆశయాలూ దృక్పథాలూ - అన్నీ మనవాటికన్నా భిన్నాలై పోయాయి. ఆ విధంగా హిందుత్వానికి చెప్పిన ఈ మూడో లక్షణం-జాతీయ సంస్కృతితో ప్రత్యేకమూ ప్రణయ పూర్వకమూ అయిన సాంగత్యం కలిగి ఉండటం-ఏ పూర్వ పక్షానికీ తావులేనట్టుగా హిందుత్వాన్ని నిర్దుష్టంగా నిర్ధారిస్తుంది.

కానీ మన దేశస్థుడైన ఒక ఖోజాజాతి దేశభక్తున్నో, బోహ్రాజాతి దేశభక్తున్నో తీసుకుంటే అతను హిందుత్వానికి అర్హుడా కాడా అన్న ప్రశ్నను పరిశీలించాల్సి ఉంది. అతను మన హిందూ స్థాన భూఖండాన్ని తన పితృదేవతా భూమిగా మన్నిస్తాడు. అతనిలో (ఇది కొందరి విషయంలో కచ్చితమైన నిజం) స్వచ్ఛమైన హిందూ రక్తమే ప్రవహిస్తోంది: అందులో అతను కొత్త కొత్తగా మతం మార్చుకొని ఉంటే ఈ రక్త బాంధవ్యం అక్షరాలా నిజమే. అతను బుద్ధిమంతుడు, హేతుబద్ధంగా ప్రవర్తించే వాడు. మన చరిత్రనీ, మన నాయకుల్నీ మన్నిస్తాడు. బోహ్రాలూ ఖోజాలూ మన దశావతారాల్నీ వీర నాయకులుగా మన్నిస్తూ

ఏకాదశ వీరుడిగా మహమ్మదుని చేరుస్తారు. తన వర్గంతో సహా అతను పితృపైతామహంగా వస్తున్న హిందూధర్మానికే కట్టుబడి ఉంటాడు. ఇలాగ అతను రాష్ట్రీదృష్ట్యా, జాతిదృష్ట్యా, సంస్కృతిదృష్ట్యా కూడా హిందువు అని అనదగినవాడే. అతను కొన్ని పండగల్లోనూ, నాయకోపాసనల్లో కొంతా తతిమ్మా హిందువులతో భేదాన్ని కలిగి ఉండచ్చు. కానీ మనం ఇటువంటి చిల్లరమల్లర భేదాలు ఒకణ్ణి హిందూ సంస్కృతి నుంచి బయటకి నెట్టెయ్యవు అని పదేపదే చెబుతూ వచ్చాం. మన ఉపవర్గాల్లో చాలామంది ఇతర హిందూవర్గాల ఆచారాలకి పూర్తిగా విరుద్ధమే కాదు తత్త్వపరంగా కూడా పూర్తిగా విభిన్నమైన ఆచారాల్ని పాటిస్తూ ఉంటారు. అయినా ఆ ఉపవర్గాలతో సహా అందరూ హిందువులే. మరి అలాంటి పరిస్థితుల్లోనే ఉన్న బోహ్రా దేశ భక్తుడుకానీ, క్రైస్తవ దేశభక్తుడు కానీ, ఖోజా దేశభక్తుడు కానీ హిందుత్వ లక్షణాల్ని మూడిట్నీ కలిగి ఉన్నప్పటికీ హిందుత్వానికి ఎందుకు అర్హుడు కాకూడదు?

అతన్ని కచ్చితంగా హిందువు అని అనచ్చు కానీ ఒక ఇబ్బంది కారణంగా కూడదు. అది సంస్కృతీ సభ్యతా అనే పేర్లలో నిహితమైనప్పటికీ ఇతర లక్షణాల బాహుళ్యంలో మరిచి పోదగినట్టిది మాత్రం కాదు. దానిని ప్రత్యేకంగా పరీక్షించ వలసినదే. ఆ ఉపలక్షణం హిందుత్వం తాలూకు మతస్థితి. మనం దాన్ని ఇందాకా బెతుకుతో భీతితో వదిలిపెట్టలేదు. ఆ విషయాన్ని లోతుగా తరచి తరచి చూడడానికే వదిలిపెట్టాము. ఇప్పుడు హిందూఇజం, హిందుత్వం అనే రెండు పదాల్ని విశ్లేషించగలిగే స్థితికి వచ్చాం కనక ఈపైె అపవికి ఉపక్రమిద్దాం—

హిందువంటే ఎవరు ?

'హిందుత్వం' 'హిందూఇజం' అనే రెండు మాటలూ హిందు శబ్దంనుంచే ఉత్పన్నమయ్యాయి కనక అవి రెండూ మొత్తం హిందూ ప్రజని నిర్దేశిస్తాయని మనం తప్పకుండా ఒప్పుకోవాలి. ఒక ప్రధాన వర్గాన్ని వదిలేసినా, లేకపోతే ఒక వర్గాన్ని తమ ఆశయాలకు దూరీకృతుల్ని చేసినా, లేకపోతే హిందుత్వ పరిధిలో ఇమడ్చకపోయినా 'హిందూఇజం'కు మనమిచ్చే నిర్వచనంస్వయం ధ్వంసక రూపం దాలుస్తుంది. 'హిందూఇజం'అంటే హిందూ ప్రజల్లో సర్వసామాన్యంగా ప్రచలితమైన మత సంబంధ విశ్వాసాలు అని. హిందూ సిద్ధాంతాన్ని విశదీకరించడానికి, అంటే ఆ మత విశ్వాస పరంపరని గోచరింపజేయడానికి ముందు హిందువంటే ఎవరో నిర్వచించడం అవసరం. హిందూ సిద్ధాంతం అనే పదంలోనే 'హిందువు' అంటే ఎవరో తెలుసునన్న జ్ఞానం పొడగడుతోంది అన్న విషయాన్ని మాటుకునెట్టి హిందూ సిద్ధాంతాన్ని విశ్లేషించడానికి ఉపక్రమించినందువల్లనే కొందరు స్వావిరుద్ధంగా ముందుకు పయనించడం కష్టమై అర్హులైన అన్ని వర్గ ప్రజల్ని హిందువులుగా అంగీకరించలేని అధోగతికి తమ సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. వాళ్ల ఇచ్చిన నిర్వచనం దృష్ట్యా ఆయా వర్గ ప్రజలు హిందువులు కాకుండాపోడం కాదు జరుగుత; వాళ్ల పెట్టుకున్న ఆవశ్యక లక్షణాలు, 'హిందూఇజం' అనడానికి వాళ్ల స్వకపోల కల్పితంగా పెట్టుకున్న ఆవశ్యక లక్షణాలు ఆయా వర్గ ప్రజల్లో కనిపించకపోడంవల్ల పాపంవాళ్లు హిందువులు కాకుండా పోయారు. ఈ తీరువుగా 'హిందువంటే ఎవరు?' అనే ప్రశ్నకి సమాధానం చెప్పబోవటం మూలానే మన అవైదిక మార్గీయ సోదరులైన సిక్కు, జైన, దేవ సమాజీయుల్లోనూ, దేశభక్తులూ

అభ్యుదయ పంథా తొక్కినవాళ్లూ అయిన ఆర్యసమాజీయుల్లోనూ క్రోధాన్నీ, ద్వేషాన్నీ రగుల్కొల్పడం జరిగింది.

'హిందువు అంటే ఎవరు?' — హిందూ సిద్ధాంతానికి వినయ విధేయతలు చూపించేవాడు. సరే బాగానే ఉంది, మరి 'హిందూఇజం' అంటే ఏమిటి? — హిందువులు విధేయతను చూపించే సూత్ర క్రమణిక. ఈ రీతిగా చెప్పడం చక్రవర్తర్కమే అవుతుంది — ఏ సంతృప్తికరమైన పరిష్కారమూ ఎన్నటికీ ఇయ్యలేని తర్కం ఇది. ఈ గుడుగుడుగుంచం వితండతర్కంలో పడి కొట్టుకున్న మన సోదరులు చాలామంది చివరకి 'నిజానికి హిందువులనేవాళ్లు ఎవరూ లేరు' అని తేల్చారు! 'హిందూఇజం' అనే మాటను సృష్టించిన ఆంగ్లేయ బుద్ధిమంతుడిలాగే చురుకు వాడైన ఇండియన్ బుద్ధిమంతు డొకడు దానితో తులతూగే 'ఇంగ్లీషిజం' అనే మాటను సృష్టించి ఇంగ్లీషు ప్రజల విభిన్న వర్గాల్లో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న విశ్వాసైకత్వాన్ని పరీక్షించడానికి ఉపక్రమిస్తే యూదులనుంచి జాకోబిన్లదాకా ఉన్న వేలకొలది వర్గాలతోనూ తండాలతోనూ, 'ట్రినిటీ' నుంచి 'యుటిలిటీ' దాకా ఉన్న వైవిధ్యశతాలతోనూ మతి చెడి హతాశుడై చిట్టచివరకు వాయంగల విన్నపాలన్నట్టు 'నిజానికి ఇంగ్లీషు వాళ్లనే వాళ్లు ఎవరూ లేరు' అని చప్పరిస్తాడు! 'హిందువులనే వాళ్లు ఎవరూ లేరు' అని పెదవి విఱిచి మీమాంసించినవాడికన్నా ఘోరంగా 'ఇంగ్లీషు వాళ్లనేవాళ్లు ఎవరూ లేరు' అన్న సిద్ధాంత పక్షి హాస్యాస్పదుడేమీ కాడు. ఈ విషయంమీద ఎంత తబ్బిబ్బూ ఎంత వక్రాలోచనా ఉందో తెలుసుకోడానికీ, హిందుత్వ హిందూయిజాలనే ద్వంద్వాన్ని వివేచించని దోషం కారణంగా ఈ తబ్బిబ్బు మరింత ఉబ్బి, తేలుకుట్టిన కల్లు తాగిన కోఁతిలాగ ఎలాగ

పరిణమించిందో కళ్లారా చూడడానికి "నటేశన్ అండ్ కో" అనే పుస్తక ప్రకాశనాధురంధరులు అచ్చొత్తించిన 'ఇసెన్షియల్స్ ఆఫ్ హిందూయిజమ్' అనే చిన్న పుస్తకం చూసి తీరాలి.

హిందూఇజమ్ అంటే హిందువు తాలూకు ప్రత్యేక సిద్ధాంతం. 'హిందువు' సింధు శబ్దోద్భవం కాబట్టి, దానికి సింధునది నుంచి సముద్రందాకా ఉన్న నేలచెరగుమీద నివసించే ప్రజలు అని అర్థం కాబట్టి, హిందూఇజమ్ అంటే తప్పకుండా ఈ గడ్డలో పుట్టి, ఈ గడ్డకూ ఈ ప్రజలకూ ప్రత్యేకమైన ఒక మతము లేక మతాలు అని అర్థం కావాలి. ప్రచలితంగా ఉన్న నమ్మకాలూ, నియమాలూ అన్నీ ఒకే మతం మూసలో కుదరకపోతే 'హిందూఇజం' అంటే ఒక మతం అనడం మానేసి ఒక వ్యవస్థాసమూహం అనడం సబబు. ఆ సమూహంలో వ్యవస్థలు పరస్పరం సామ్యోపేతాలు కావచ్చు, విరుద్ధం కావచ్చు, సంపూర్ణంగా తత్త్వభేదం ఉన్నవి కావచ్చు. 'హిందూఇజం' అర్థాన్ని ఇదీ అని నిర్ధారించలేని మన దౌర్బల్యాన్ని ఆసరా చేసుకొని అసలు హిందూరాష్ట్రమే లేదని కానీ, అంతకన్నా దౌర్భాగ్యంగా మన అవైదిక, వైదిక సోదరుల్లో ఏదో ఒక వర్గాన్ని అహైందవవర్గంలో చేర్చే మహా పాతకాన్ని ఆచరించడం కానీ, చేయడం ఘోరమైన అపరాధమే అవుతుంది.

హిందూఇజం లక్షణాల్నిగానీ నిజస్థితినిగానీ నిర్ధారించడం ఈ వ్యాస లక్ష్యంకాదు కనుక దాని గురించి ఎక్కువగా వ్రాయలేము ఇక్కడ. హిందూ సిద్ధాంత మంటే ఏమిటి అన్న మీమాంస 'హిందువు అంటే ఎవరు?' అనే ప్రశ్నకు సరి అయిన సమాధానం చెప్పి తద్వారా హిందుత్వ లక్షణాల్ని నిర్ధారించడం

తోచే ప్రారంభమవుతుంది. హిందువు అంటే ఎవరో నిర్వచించే హిందుత్వ లక్షణాల్ని పరిశీలించడమే మన ధ్యేయం కనక హిందూ సిద్ధాంతం గురించిన చర్చ మన వ్యాస వస్తువును మించినదే అవుతుంది. మన వస్తు పరిధిలోకి హిందూ సిద్ధాంతం తాలూకు ప్రభావం ఎంతగా చొచ్చుకు వస్తుందో అంత వరకూ దాన్ని పరిశీలించవలసిన అగత్యం ఉంది. సరిగ్గా మాట్లాడితే, హిందూ సిద్ధాంతంలో హిందువుల్లో ఉన్న వివిధవర్గాలవాళ్ల మత విశ్వాసాలన్నీ ఇమిడి ఉండాలి. కానీ సాధారణంగా ఆ మాటని హిందువుల్లో ఎక్కువ మంది అనుసరించే మతవ్యవస్థకే సీమితం చేస్తూంటారు. ఒక దేశంలో ఉన్న ఎక్కువమంది తాలూకు సామాన్య ముఖ్య లక్షణం నుంచే ఆదేశం కానీ. ఆ ప్రజలు గానీ వాళ్ల మతం గానీ నామాన్ని గడించటం సహజమే. సాధారణ వ్యవహారానికీ గుర్తింపుకీ ఆ పేరే వీలుగా వాటంగా ఉంటుంది. కాని వాటంగా ఊతంగా ఉన్న ఆ పదం ఆభాస మాత్రమే కాక అపాయకరమూ, తప్పుడు దోవని పట్టించేదీ అయితే మటుకు దానికి మన విచక్షణని అంధీభూతం చేసే అవకాశాన్ని సవేమిరా ఇవ్వకూడదు. శ్రుతి స్మృతి పురాణాల్లో లేక సనాతన ధర్మంలో ప్రోక్తమైన లక్షణాలతో సలక్షణంగా నిర్వచించదగిన మతానికే హిందువుల్లో అధిక సంఖ్యాకులు విధేయంగా ఉంటారు. ఆ సనాతన ధర్మాన్ని వైదిక ధర్మ మన్నప్పటికీ వాళ్లకి అభ్యంతరమేమీ ఉండదు. అయితే, పురాణాలనో, స్మృతులనో, చివరికి శ్రుతులను సయితమూనో అధికారకాలు కావని-పాక్షికంగా కానీ, పరిపూర్ణంగాకానీ-చెప్పే హిందువులుకూడా ఉన్నారు. కానీ హిందువుల్లో అధిక సంఖ్యాకులు మాత్రమే అనుసరించే మతాన్నే గుర్తించి దాన్ని సనాతన హిందూ సిద్ధాంతమని వ్యవహరిస్తే, శ్రుతి స్మృతి పురాణాల్లో ఏ ఒక్క-

దాన్నైనా ఆధికారికంగా అంగీకరించని విభిన్న హిందూ వర్గాలు హిందుత్వ పట్టాన్ని అధిక సంఖ్యాకులకు మాత్రమే కట్టిపెట్టడాన్ని గర్హించి తీరుతారు. వాళ్లను హిందుత్వ పరిధి నుంచి వెలి చేయడం అసలు భావ్యమేకాదు. అల్పసంఖ్యాకుల మతానికి కూడా ఒక పేరుండాలి. ఒక్క సనాతన ధర్మానుయాయుల్నే హిందూ సిద్ధాంత వాదులుగా అంగీకరిస్తే తదితర హిందూవర్గ మతం హిందూ సిద్ధాంతం కాకుండా పోతుంది. ఆ తరవాత వాళ్లు హిందువులు కూడా కారని చెప్పడానికి ఇంకెంత సేపో పట్టదు! అధిక సంఖ్యాకపరమైన ఈ వాదాన్ని మనసారా సమర్థించిన వాళ్లకి కూడా ఈ అర్థరహితమైన ఫలితంతో తల తిరిగిపోయింది. ఆ వాదంలో నిహితమైన దత్తాంశాలు తార్కికంగా అటువంటి తప్పుడు పర్యవసానానికే నడిపిస్తూండడంవల్ల ఆ ఉపసంహారాన్ని వాళ్లు గర్హిస్తూన్నప్పటికీ ఈ పొరబాటుని తప్పించడం ఎలాగో తెలియని అయోమయస్థితిలో పడ్డారు. ఇలాగ లక్షలాది సిక్కులూ, జైనులూ లింగాయతులూ, వివిధ సమాజీయులూ, ఇంకా ఇతరులూ - వాళ్ల తండ్రుల తండ్రుల నరనరాల్లో పదోతరం దాకా హిందూ రక్తం ప్రవహిస్తూనే ఉంది — అకస్మాత్తుగా ఒకరోజున 'మీరు హిందువులు కారు' అని చెబితే చిన్నబుచ్చుకోడమే కాదు కోపగించుకోకుండా ఉంటారా? ఏవో కొన్ని ఆచారాల్నీ విశ్వాసాల్నీ సొంతం చేసుకున్నవాళ్లే హిందుత్వానికి తగినవాళ్లనీ, అభ్యుదయ దృక్పథంతో అంధ విశ్వాసాలని పోగొట్టాలనే ఉత్సాహంతో ఆ ఆచార వ్యవహారాల్ని కాదన్నవాళ్లని — వాళ్ల తలిదండ్రులు తాత ముత్తాతలు హిందువులే అయినప్పటికీ — హిందువులు కాకుండా పోతారని చెప్పడం విచిత్రమే. దీనివల్ల వాళ్లకు కోపం రావడంలో ఆశ్చర్య మేమీ కనిపించదు.

ఈ గందరగోళమూ ఈ కోపతాపాలూ 'హిందూఇజం' అనే మాటని అధిక సంఖ్యాకపరంగా పొరబాటుగా వాడటంవల్ల వచ్చిన జాడ్యం. ఆ మాటకి దాని మౌలికమైన సరిఅయిన అర్థ గౌరవం చేకూర్చి, అది హిందువు లందరి మతాల్నీ సూచించేట్లా చేయాలి, లేకపోతే అలా చెయ్యలేకపోతే ఆ మాటనే పూర్తిగా వదిలేయాలి. అధిక సంఖ్యాకపరమైన మతాన్ని పూర్వంనుంచీ ప్రచలితమైన సనాతన ధర్మమనే పేరుతోనో శ్రుతి స్మృతి పురాణోక్త ధర్మమనే పేరుతోనో వైదిక ధర్మమనే పేరుతోనో చక్కగా వ్యవహరించవచ్చు. తతిమ్మా హిందువుల మతాలు వాటి వాటి రూఢినామాలైన సిక్కు ధర్మం, ఆర్య ధర్మం, జైన ధర్మం ధర్మం, బుద్ధ ధర్మం అనే పేర్లతోనే కొనసాగుతూ ఉండవచ్చు. ఈ అన్నిధర్మాల్నీ కూడగలిపి ఒక పితృభూతమైన శబ్దంతో చెప్పవలసివచ్చినప్పుడు మాత్రమే హిందూధర్మం లేకపోతే హిందూ సిద్ధాంతం (హిందూఇజం) అని ఉపయోగించవచ్చు. ఇలాగ చేయడంవల్ల స్పష్టత్వానికీ నష్టంరాదు, సంక్షేపత్వానికీ ఆక్షేపణ ఉండదు సరికదా కచ్చితత్వమూ సందిగ్ధత లేకపోడమూ అనే లాభాలతో మన అల్పసంఖ్యాకవర్గాల్లో ఏర్పడ్డ అనుమాన చ్ఛాయలూ కోపతాపాలూ తొలగిపోయి హిందువులందరూ మళ్లీ ఒకటై ఒకేజాతీ, ఒకే సంస్కృతీ అనే సనాతన ధ్వజాన్ని ఎగురవేయగలుగుతారు.

ఏ హిందూ వర్గానికి సంబంధించిన మత విశ్వాసాలకైనా- మొత్తం మనుష్యజాతి గురించి అటుంచినప్పటికీ — వేదాలే మూలగ్రంథాలు. సప్తసింధువుల వైదిక రాష్ట్రం ఎన్నో జాతుల కిందా ఎన్నో వర్గాలకిందా విభజితమయింది. ఆ కాలంలో అధిక సంఖ్యాకులు విశ్వసించిన ధర్మాన్ని సౌకర్యంకోసం వైదిక మతం

అని పిలుస్తారు; అప్పటి అల్ప సంఖ్యాకుల్లో ముఖ్యులైన సింధు వులే ఈ వైదిక మతాన్ని పాటించేవాళ్లు కారు. పణులూ, దాసులూ, వ్రాత్యులూ తదితరులూ అప్పుడప్పుడు సనాతన ధర్మా నికి దూరం కాడమో లేకపోతే పూర్తిగా దానికి వ్యతిరేకులై ఉండ డమో జరిగినప్పటికీ వాళ్లు అందరూ జాతిపరంగా రాష్ట్రపరంగా తాము ఒక ప్రజ అని ఇంగితజ్ఞాన మున్నవాళ్లే. వైదిక మతం అని ఒకటి ఉండేది. కాని అదీ సింధుధర్మమూ ఒకటేనని మాత్రము చెప్పలేము. ఈ సింధుధర్మం అనే పేరును ఎవరో తయారుచేసా రనుకున్నా, అది అప్పటి సప్త సింధుప్రాంతంలో ప్రచలితమైన సనాతన నవీన మతాల నన్నిటినీ సహజంగానే ఉద్దేశిస్తుంది. వియోగ సంయోగ పద్ధతులతో ఈ సింధు జాతే చివరకు హిందూజాతిగా పెరిగింది; సింధుభూమి—సింధుస్థానం—హిందుభూమి (హిందూ స్థానం)గా వర్ధిల్లింది. వాళ్ళ సనాతన నూతన మత దర్శనాలు, ధైర్యంగా పరీక్షిస్తూ జీర్ణించుకున్న ఆ మత దర్శనాలు, సంభావ్య మైన ప్రతి పరీక్షకు అగపడి నెగ్గుకొచ్చిన ఆ మత దర్శనాలు, పరమాణువునుంచి పరబ్రహ్మ దాకా అణీయమూ మహత్తమమూ అయిన రెండు చివర్ల మధ్యా నిహితమైన నిగూఢ తత్త్వాల్ని తరచి చూచి ఆనందపరమావధుల దాకా సుపర్ణాల్లా ఎగిరిన ఆ మత దర్శనాలు అద్వైతినుంచి నాస్తికుడి దాకా అందరూ సానుభూతి పొందే ఒక విలక్షణ సంయోగానికి దారితీసాయి. ఆ యోగానికి ధ్యేయము సత్యం; దాని పద్ధతి స్వానుభవం, అది వైదికమూ కాదు, అవైదికమూకాదు. అది రెండూను. అది పరిష్కృతమైన, సంస్కృతమైన మతం తాలూకు విజ్ఞానం: అది విజ్ఞాన పరిశోధిత మైన మతం. అదే హిందూధర్మం. వైదిక, సనాతనీ, జైన, బౌద్ధ సిక్కు, దేవ సమాజీ—అన్ని మతాల అనుభవాల లన్నిటినీ రంగ

రించి తీసిన వెన్న ఈ హిందూధర్మం. వివిధ మతాల ఉపసంహారాలను తరచి తరచి చేసిన ఉత్కృష్ట ఉపసంహారం ఈ హిందూ ధర్మం. సప్తసింధువుల గడ్డలో కానీ వైదిక కాలంలో తదితర ప్రాంతాల్లో ఉన్న అవిదిత వర్గాల్లో కానీ ప్రచలితమైన వైదిక, అవైదిక మత విశ్వాసాల్ని తమ సొంతం చేసుకొని, పుట్టి పెరిగిన ప్రతి వ్యవస్థా, ప్రతి వర్గమూ హిందూ ధర్మంలో ఒక సలక్షణ భాగము, హిందూ ధర్మానికి సాక్షాత్తూ సంబంధించినదీను.

అందుకని, ఎంతటి అత్యధిక సంఖ్యాకుల మతమైనా వైదిక లేక సనాతన ధర్మం హిందూఇజం లేక హిందూ ధర్మంలో ఒకానొక వర్గం మాత్రమే. స్వర్గీయులైన లోకమాన్య తిలక్ మహాశయులు ఒక గొప్ప శ్లోకంలో ఈ సనాతన ధర్మాన్ని నిర్వచించారు—

ప్రామాణ్యబుద్ధి ర్వేదేషు సాధనానా మనేకతా ।
ఉపాస్యానామనియమ ఏతద్ధర్మస్య లక్షణమ్ ॥

(వేదాలను ప్రమాణంగా భావించడం, సాధనాలు అనేకంగా ఉండడం, ఉపాసింపవలసిన వస్తువులలో ఏ నిర్బంధ నియమమూ లేకపోవడం — ఇవీ ధర్మ లక్షణాలు)

'చిత్రమయజగత్తు' కోసం పాండిత్య గాంభీర్యాన్నీ సూక్ష్మ సునిశిత దృష్టినీ కనబరుస్తూ రాసిన ఒక వ్యాసంలో లోకమాన్యులు ఈ అసంపూర్ణ నిర్వచనాన్ని పరిపూర్ణ నిర్వచనంగా మలచడానికి ప్రయత్నిస్తూ పై నిర్వచనంలో ఆయన దృష్టి సామాన్య వ్యవహారంలో ఉన్న హిందూధర్మం మీదనే ఉందనీ విపుల విస్తార హిందుత్వం మీదకి ప్రసరించలేదనీను, ఆ నిర్వ

చనం జాతీయపరంగానూ రాష్ట్రపరంగానూ హిందువులే అయిన ఆర్య సమాజీయుల్నీ తదితరుల్నీ కలుపుకోలేదనీను సుస్పష్టంగా ఒప్పుకున్నారు. మహత్తరమైన ఆయన నిర్వచనం నిజమైన హిందూ ధర్మ నిర్వచనం కాదు; ముమ్మాటికీ హిందుత్వ నిర్వచనం కానేకాదు. అది సనాతనధర్మం లేక శ్రుతి స్మృతి పురాణోక్త ధర్మం తాలూకు నిర్వచనం. అన్నిటికన్నా సనాతన ధర్మమే నలుగురిలోను చెలామణీ అవుతూంది కాబట్టి సహజంగానే అదే హిందూ ధర్మమని స్థూలంగా వ్యవహరించడం జరిగేది.

ఈ విధంగా వాస్తవంగానూ శబ్దోత్పత్తి దృష్ట్యా, మత సంబంధ లక్షణాలకు పరిమితంగానూ (ఎందుకంటే ధర్మమంటే మత మొక్కటే కాదు కనక) హిందూధర్మం హిందువుల మతం కాబట్టి ఆ ధర్మంలో హిందువుని నిర్దేశించే లక్షణాలన్నీ అవశ్యమూ ఉండి తీరుతాయని తేలింది. మన పరిశీలనలో ఆ సింధునదీ సాగర వ్యాప్త భూఖండాన్ని తన పితృభూమిగా, మాతృభూమిగా, తన తాత ముత్తాతల భూమిగా భావించడమే హిందువు తాలూకు ప్రధాన లక్షణమని ఇంతకుముందు తెలుసుకున్నాం. వివిధ మతద్రష్టల్లాగే సకల వైదికావైదికమత సంయోగాత్మకమైన హిందూధర్మం కూడా ఈ గడ్డకు పుట్టిన బిడ్డే. హిందూ ధర్మాన్ని మనుష్యపరంగా సాక్షాత్కరించుకొన్న భూమి ఈ సింధుస్థానం. హిందూధర్మం అవతరించిన నేల ఈ సింధుస్థానం. సనాతన ధర్మానుయాయికి కూడా విష్ణుపద సంభూతమైన గంగానది భూమిమీద మహిమాలయమైన హిమాలయ పుత్రికగానే వ్యవహారంలో ఉన్నట్టుగా మత రీత్యా హిందూధర్మం అని వ్యవహృతమయ్యే తత్త్వజ్ఞానానికి మాతృభూమీ, పితృభూమీ ఈ సింధుస్థానమే. హిందూ మాతా పితరులకు పుట్టి నరనరాల్లో సనాతన సింధు జాతి రక్తాన్ని కలిగి

ఉండడాన్ని హిందుత్వ ద్వితీయ ముఖ్య లక్షణంగా చెప్పాము. హిందువుల వివిధ మతదర్శనాల విషయంలో కూడా ఇది సత్యమే. ఎందుకంటే ఆ మతాలు హిందూఋషులూ ప్రవక్తలూ స్థాపించినవే కనక. మనం సప్తసింధు సంతానమైనట్టే ఆ మత వ్యవస్థలు కూడా సప్త సింధువుల మనఃపరిపక్వ స్థితి తాలూకు నైతిక సాంస్కృతిక ఆధ్యాత్మిక సంతానాలు. ఇవన్నీ మంచిని జీతించుకుంటూ చెడును మాటిమాటికీ పరిహారం చేసుకుంటూ మంచిని గాఢతమం చేయడం వల్లనే ఎన్నెన్నో మనస్సుల తపఃఫలితంగా దర్శితమైనవి. హిందూధర్మం పుట్టినది సింధువుల ఉత్తమ ఆలోచనలనుంచీ సింధుదేశ ప్రాకృతిక పరిసరాలనుంచీ మాత్రమేకాదు; హిందువుల సంస్కృతినుంచి కూడా ఉద్గమించింది. వైదిక బౌద్ధ జైన కాలాల సన్నివేశాలు కానీ, ఆధునికులైన చైతన్య చక్రధర బసవ నానక దయానంద రాజారామమోహనుల కాలాల సన్నివేశాలు కానీ ఏర్పరచిన పరిసరాలూ, హిందూధర్మానుష్ఠాన జనిత ఆనంద మాధుర్యానికి పనికి వచ్చిన పారిభాషిక పదాలూ భాషా, పౌరాణిక కథలూ తత్త్వజ్ఞానమూ, హిందూధర్మం పరిహరించిన భావాలూ, జీతించుకొన్న భావాలూ—ఇవన్నీ హిందూ సంస్కృతి తాలూకు చెరగని ముద్రని ధరించాయి. హిందూధర్మంలో ఇమిడి ఉన్న విభిన్న దర్శనాలు పుట్టి పెరిగి ఊపిరి తీసుకున్నది ఈ హిందూ సంస్కృతి వాతావరణంలోనే. హిందూ ధర్మానికీ హిందూభూమికీ ఎంత అవినాభావ సంబంధమంటే ఆ ధర్మాన్ని పాటించే ప్రతీ హిందువూ ఈ గడ్డని పితృభూమిగానే కాక పుణ్యభూమిగా కూడా భావిస్తాడు.

అవును, ఈ భరతభూమి, ఈ సింధుస్థానం, సింధువునుంచి సింధువుదాకా విస్తరించి ఉన్న ఈ మన భూమి మనకు సాక్షాత్తూ

పుణ్యభూమే; ఎందుకంటే, ఈ గడ్డమీదే మన ధర్మసంస్థాపకు
లకూ ఋషులకూ వేదవిజ్ఞానం సాక్షాత్కరించింది. వైదికద్రష్టల
నుంచి దయానందుడిదాకా, జినుడినుంచి మహావీరుడుదాకా, బుద్ధుడి
నుంచి నాగసేనుడిదాకా, నానకు నుంచి గోవిందుడిదాకా, ఐందుడి
నుంచి బసవడిదాకా, చక్రధరుణ్ణించి చైతన్యుడిదాకా, రామదాసు
నుంచి రామమోహనుడిదాకా మన గురువులూ దైవసదృశులూ ఈ
గడ్డమీదే పుట్టిపెరిగి నడయాడారు కనకనే ఇది మనకు పుణ్య
భూమి. ఈ గడ్డమీది దారుల్లోని ధూళి సయితమూ మన గురు
వుల అడుగుల ధ్వనులనూ మన ప్రవక్తల పాదచిహ్నాలనూ గుర్తుకు
తెస్తుంది. ఇక్కడి నదులు పావనమైనవి: ఇక్కడి చెట్లుతోపులు
పవిత్రమైనవి. ఎందుకంటే, ఈ నదుల జ్యోత్స్నాంకిత ఘట్టా
ల్లోనో ఈ వృక్షాల సాయంసమయ దీర్ఘచ్ఛాయల్లోనో ఒక శంక
రుడో ఒక బుద్ధుడో దైవం, ఆత్మ, మనిషి, జీవితం తాలూకు
చిక్కు సమస్యల్నీ, మాయాబ్రహ్మముల గురించీ చర్చించి వాదించి
సిద్ధాంతీకరించారు. ఇక్కడి ప్రతి కొండా, ప్రతి లోయా ఒక కపి
లుడి, ఒక వ్యాసుడి, ఒక శంకరుడి, ఒక రామదాసు తాలూకు
మధుర స్మృతులతో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. ఇది భగీరథుడు
పరిపాలించిన చోటు. అది కురుక్షేత్రం. వనవాసానికి బయలుదేరి
శ్రీరామచంద్రుడు మొట్టమొదటిసారిగా ఇక్కడ మజిలీ చేసాడు;
అదుగో అక్కడ జానకీమాత బంగారు లేడిని చూసి దాన్ని పట్టి
తెమ్మనమని భర్తని కోరింది. దివ్యగోపాల చక్రవర్తి మధుర
వేణునాదంతో గోకులంలో ప్రతి హృదయాన్నీ పరవశంచేసి
ఆనందడోలలు ఊగేలా చేసింది ఇదిగో ఇక్కడే. ఇదే బోధి
వృక్షం. ఇదిగో ఇది మృగోద్యానం. మహావీరుడు నిర్వాణాన్ని
పొందిన చోటు ఇదిగో ఇక్కడ. ఇక్కడ అసంఖ్యాకమైన భక్తుల

మధ్యలో కూచొని నానక్ "ఆకాశం అనే ఆరతి పళ్లెంలో సూర్య చంద్రులే ఆరతి దీపాలు" (గగన్‌థాల్ రవిచంద్ దీపక్ బనే) అని గానం చేసాడు. ఇక్కడ గోపీచంద్ మహారాజు సన్యసించి గోపీచంద్ యోగిగా మారి మట్టిమూకుడు చేతపట్టుకొని "భిక్షాం దేహి" అంటూ తన సోదరి ఇంటి తలుపు తట్టాడు. హిందువుగానే చస్తానన్న తప్పుకు శిక్షగా బందాబహాదుర్ కొడుకుని తండ్రి కళ్లెదురుగానే ముక్కలు ముక్కలుగా కోసి అతని కవోష్ణసిక్త హృదయాన్ని తండ్రి నోట్లో కుక్కేరు ఇక్కడ. ఇక్కడ ప్రతి రాయీ ప్రతి రప్పా ఒక్కొక ఆత్మాహుతి తాలూకు కథను చెపుతుంది. అమ్మా. ఈ నేలమీద ప్రతి అంగుళమూ మాకు యజ్ఞభూమి. కృష్ణసార మృగం కనిపించిన ఒక్కచోటే కాదు. కాశ్మీరంనుంచి సింహళం దాకా ఈ భూమి అంతా జ్ఞానయజ్ఞంతోనో ఆత్మయజ్ఞంతోనో పవిత్రీకృతమైన యజ్ఞభూమి. అందుకనే సంతాలుడి దగ్గర్నుంచి సాధువుదాకా అందరికీ ఈ భరతభూమి, ఈ సింధుస్థానం పితృభూమీ, పుణ్యభూమీను.

అది కారణంగానే బలాత్కారంగా ఒక అహైందవ మతానికి మారిన మన మహమ్మదీయ, క్రైస్తవ రాష్ట్రీయులకు హిందువులతోపాటు ఈ భూమి పితృభూమిగా సంక్రమించినప్పటికీ, అంతేకాదు, భాషా, ధర్మం, ఆచారాలూ, జానపద గాథలూ, చరిత్రా మొదలైన సంస్కృతి సంపద కూడా సంక్రమించినప్పటికీ వాళ్లు హిందువులు కారు; వాళ్లని హిందువులుగా గుర్తించలేము కూడ. ఎందుకంటే, ప్రతి హిందువుకుమల్లేనే హిందూస్థానం వాళ్ల పితృభూమే అయినప్పటికీ పుణ్యభూమి మాత్రం కాదు కనక. వాళ్ల పుణ్యభూమి ఎక్కడో సుదూరంగా అరేబియాలోనో పాలస్తీనాలోనో ఉంది. వాళ్ల పురాణగాథలూ మహాత్ములూ

భావాలూ నాయకులూ వీరులూ ఈ గడ్డమీద పుట్టలేదు. అందు కనే వాళ్ల పేర్లూ, వాళ్ల దృక్పథమూ విదేశీయ కవళికల్ని కన బరుస్తాయి. వాళ్ల ప్రేమ ఇక్కడ కొంతా, అక్కడ కొంతాగా విభజితం. వాళ్లు చెప్పుకునేది వాళ్లు ముమ్మాటికీ విశ్వసిస్తూంటే, ప్రేమించడంలోనూ విధేయత చూపించడంలోనూ పితృభూమి కంటే పుణ్యభూమినే పై స్థానంలో ఉంచడం కన్నా మరో గత్యంతరం లేదు. అదే నిజానికి సహజం. ఆ పద్ధతిని మేము తెగడటమూ లేదు; దానికై మేము సంతాపించడమూ లేదు. మేము వాస్తవాన్ని మాత్రం చెబుతున్నాం. మనం హిందుత్వ లక్షణాల్ని నిర్ధారించే ప్రయత్నంలో బోహ్రాలూ, ఆటువంటి ఇతర మహమ్మదీయవర్గాలూ, క్రైస్తవులూ ఈ భూమిని తమ పుణ్య భూమిగా దర్శించరు అనే ఒక లక్షణం వినా అన్ని లక్షణాలు ఉన్నవాళ్లేనని తెలుసుకున్నాం.

హిందూ ధర్మాన్ని అంగీకరించడమంటే దేవుడూ, ఆత్మా, మానవుడూ అనే విషయాల గురించి ఏదో నూతన సిద్ధాంతాన్ని స్వీకరించడమేమీ కాదు. ఎందుకంటే, హిందూ మానస వ్యాపారం అవ్యక్తాన్ని ఆకళించుకోడానికి చేయవలసిన, చేయగలిగిన అన్ని విధాల ప్రయత్నాలూ చేసింది కనక; 'తత్' 'త్వం'ల మధ్య సంబం ధాన్ని కూలంకషంగా పరిశీలించింది కనక. అందుకనే అది ఒక మత విశ్వాసమేమీ కాదు. నువ్వు ఒక అద్వైతివా? ఏకేశ్వర వాదివా? బహు దేవతోపాసకుడివా? నాస్తికుడివా? అజ్ఞేయ వాదివా? నువ్వు ఎవడివైనా సరే ఇక్కడ, సర్వ దేవాలయాలకు దేవాలయమైన ఈ ధర్మంలో ఆత్మ స్వరూపంగా నీకు కావలసినంత చోటు ఉంది; ప్రేమ సోపానాలను ఎక్కి ఆనంద పరాకాష్ఠను చేరు కోడానికి కావలసినంత అవకాశం ఉంది. కారణమేమంటే, ఇది ఏ

వ్యక్తిగత వాదాలమీదా ఆధారపడింది కాదు; ఇది విపులమూ గాఢమూ అయిన సత్యం మీద మాత్రమే ప్రతిష్ఠితమై ఉంది. మరి, అటువంటప్పుడు, నువ్వు స్వచ్ఛస్ఫటిక జలనిధి అయిన గంగానది ఒడ్డునే నిలుచుని ఉండీ కూడా నీ చిన్న కడవను పుచ్చుకొని ఎందుకని దూరంగా అక్కడెక్కడో ఉన్న నూతుల దగ్గరికి ప్రయాసపడి పోతున్నావు? సోదరుడా! కత్తి జళిపించి క్రూరాతి క్రూరంగా సనాతన ప్రియ సంబంధాల తాలూకు జ్ఞాపకాలనుంచి బలాత్కారంగా దూరం అయిపోయేలా చేయబడిన మన అందరి తాత ముత్తాతల తాలూకు రక్తం నీ నరనరాల్లో ప్రవహిస్తూ ఆ జ్ఞాపకాల ఆవేశంతో బిగ్గరగా ఆక్రోశించట్లేదా? అలా అయితే ఇన్నాళ్ళుగా దూరమైపోయిన నీకు స్వాగతం పలుకుతూ తలుపులు తెరిచి చేతులు చాచి ఎదురు చూస్తూన్న నీ అన్నదమ్ముల, నీ అప్పచెల్లెళ్ళ మధ్యకు తిరిగి రా! మహాకాలుడి ఆలయ సోపానాల మీద నుంచొనే ఒక చార్వాకుడు నాస్తికత్వాన్ని గురించి ఉపన్యసించ గలిగిన ఈ భూమికన్నా ఇంకే భూమి నీకు ఉపాసనా స్వాతంత్ర్యాన్ని ప్రసాదించగలదు? ఒరిస్సా పట్నాలనుంచి కాశీ పండితుల దాకా, సంతాలుల్నించి సాధువుల దాకా ప్రతి ఒక్కళ్లూ ఒక్కొక్క ప్రత్యేక సమాజ వ్యవస్థని పెంపొందించుకోనిచ్చే, కొత్త దాన్ని రూపొందించుకోనిచ్చే హిందూసంఘం కన్నా నీకు ఇంకెక్కడ సామాజిక స్వాతంత్ర్యం లభిస్తుంది? ప్రపంచంలో ఉన్నదంతా ఇక్కడుంది; ఇక్కడ లేనిది ప్రపంచంలో మరెక్కడా ఉండదు, "య దిహాస్తి న సర్వత్ర యన్నేహాస్తి న కుత్రచిత్" ఇక్కడున్నదంతా అన్నిచోట్లా ఉండదు కూడ. జాతిరీత్యా, రక్తబాంధవ్యరీత్యా, సంస్కృతిరీత్యా, రాష్ట్రీయ భావరీత్యా హిందుత్వ లక్షణాలన్నీ ఉన్న మీరు, బలాత్కారంగా క్రూరత్వ కారణంగా

మన పురాతన గృహానికి దూరమైన మీరు మన మాతృభూమికి మనసారా కైవారం చేసూ పితృభూమిగానే కాక పుణ్యభూమిగా కూడా భావించడమే తరవాయి హిందూ సంఘంలోకి మిమ్మల్ని సాదరంగా స్వీకరిస్తారు.

మన దేశస్థులూ పాత బంధువులూ అయిన బోహ్రాలకీ, ఖోజాలకీ, మేమాన్లకీ, తదితర మహమ్మదీయ క్రైస్తవ వర్గాలకి మన హిందూ సంఘంలోకి స్వేచ్ఛా పూర్వకంగా తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఆ అవకాశాన్ని వాళ్లు ప్రేమ పూర్వకంగా వినియోగించుకుంటేనే అందం. కానీ ఎంతకాలం ఆ దృష్టి వాళ్లకు రాదో అంతకాలమూ వాళ్లని హిందువులుగా గుర్తించలేం. మనం హిందుత్వ లక్షణాల్ని నిర్ధారించడానికి ఆ పదం (హిందుత్వం) మౌలికంగా ఏ విధంగా ప్రయుక్తమయ్యేదో తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నామన్న సంగతి జ్ఞాపకం ఉంచుకోవాలి. అటువంటప్పుడు పురాప్రకల్పిత భావాలకుగానీ ఒకానొక పక్షానికి సరిపడే లాగగానీ ఆ మాటకు అర్థం చెప్పే ప్రయత్నం భావ్యంకాదు.

మన చర్చలో తేలిన విషయాలనుబట్టి హిందువు అంటే: సింధునది నుంచి సాగరందాకా ఉన్న భూమిని తన తాత ముత్తాతల భూమిగా, పితృభూమిగా మనసారా భావించేవాడూ: పైపైకి పయనిస్తూ తమలో కలుపుకున్న దాన్నంతా ఉత్కృష్టమయ్యేలా తీర్చి దిద్దుతూ హిందూ ప్రజలు అని వ్యవహారంలోకి వచ్చిన వైదిక సప్తసింధు జాతి రక్తానికి తనను వారసుడిగా భావించేవాడూ; ఒకే మూల భాష (సంస్కృతం), ఒకే ఇతిహాసం, ఒకే వాఙ్మయం, ఒకే కళాశిల్పాలూ, ఒకే ధర్మశాస్త్రాలూ, ఒకే న్యాయశాస్త్రాలూ, ఒకే కర్మకాండా, ఒకే పుణ్యకార్యాలూ, ఒకే సంస్కారాలూ ఒకే

పండగలూ, ఒకే పబ్బాలూ ద్వారా వ్యక్తమయ్యే ఆ సింధుజాతి సంస్కృతిని తనదిగా భావించేవాడూ; వీటన్నిటికీ మించి ఈ సింధుస్థానాన్ని తన ఆచార్యుల పుట్టినిల్లుగా, గురుమహాత్ముల జన్మక్షేత్రంగా, పావిత్ర్యానికీ పావనత్వానికీ కాణాచిగా తలచి తన పుణ్యభూమిగా భావించేవాడూను. ఒకే రాష్ట్రమూ, ఒకే జాతీ, ఒకే సంస్కృతీ - ఇవీ హిందుత్వ లక్షణాలు. వీటినే సంక్షిప్తంగా 'సింధుస్థానాన్ని పితృభూమిగానేగాక పుణ్యభూమగా కూడా భావించేవాడే హిందువు' అని చెప్పచ్చు. ఎందుకంటే, ఒకే రాష్ట్రమూ, జాతీ అనే రెండు లక్షణాలూ 'పితృభూమి' సూచిస్తుంది: సంస్కారాలూ, పుణ్యకార్యాలూ, కర్మకాండా గురించి చెప్పే సంస్కృతే ఒక గడ్డని పవిత్రభూమిగా చేస్తుంది కనక 'ఒకే సంస్కృతి' తాలూకు లక్షణం 'పుణ్యభూమి' అనే పదంలో ఇమిడి ఉంది. ఈ నిర్వచనాన్ని గుర్తుంచుకోడానికి వీలుగా శ్లోకరూపంలో ఇలా చెప్పుకోవచ్చు:

"ఆసింధు సింధు పర్యంతా యస్య భారతభూమికా
పితృభూః పుణ్యభూశ్చైవ స వై హిందురితి స్మృతః"

## సింధులో హిందువులు

ఇప్పటిదాకా చేసిన విశ్లేషణవల్ల హిందుత్వానికి తల్లక్షణ ద్యోతకమైన నిర్వచన మొకటి ఏర్పరిచాము. ఇప్పుడీ నిర్వచనాన్ని కొన్ని విలక్షణమూ అత్యంత విభిన్నమూ అయిన సన్నివేశాలకి అగపడేలా చేసి అది ఎందాకా నిలదొక్కుకోగలదో చూడాలి. అసలీ నిర్వచనం అటువంటి పరీక్షకోసమవే వెలయింపజేసాము. విస్తృతమూ అంతుపట్టనిదీ అయిన ఈ పదం తాలూకు నిర్వచనాన్ని రాబట్టడంలో అది అతివ్యాప్తి అనే దోషానికి అతీతంగా

ఉండే జాగ్రత్తపడ్డాము. ఇప్పుడు అది కొన్ని విలక్షణ సంగతుల్ని సరిగా వివరించ గలిగితే అవ్యాప్తి అనే దోషానికి కూడా అది అతీతం అవుతుంది. ఈ రెండో దోషానికి అతీతమా కాదా అన్నది పరిశీలిద్దాం.

హిందువుల్లో కనిపించే భౌగోళిక విభజనలు మన నిర్వచనంతో సరిపోతాయి. 'హిందువులు' అని అనడానికి ప్రధానమైన ఆధారం సింధునది నుంచి సాగరం దాకా ఉన్న భూమి. ఐదువేల ఏళ్ళ క్రితంనాటి పురాతనమైన పేరు 'సింధీ'తోనే ఇప్పటికీ వ్యవహృతమౌతూన్న సింధుదేశ సంతానం, మన అన్నదమ్ములు, పురాతన సింధుతరాల వాళ్ళు సింధునది అవతలి ఒడ్డున ఉన్నప్పటికీ, నది అనగానే ఆ ఒడ్డూ ఈ ఒడ్డూ రెండూ కలిసొస్తాయి కనక సింధునది పశ్చిమ కూలం కూడా సింధుస్థానం నైసర్గిక భాగమే అవుతుంది. ఇలా అనుకోడానికి మరో కారణం ప్రధాన భూమికి దగ్గర్లో చుట్టుపట్ల ఉన్న ప్రాంతాలు కూడా ప్రధాన భూనామంతోనే చెలామణీ అవుతూ ఉండడం: సింధునదికి అటు తట్టున ఉన్న మన హిందువులు చరిత్ర కాలమంతట్లోనూ భరత వర్షాన్నే తమ పితృభూమిగా, పుణ్యభూమిగా భావించడం దీనికి మూడో కారణంగా చెప్పవచ్చు. వాళ్ళు నివసిస్తూన్న ఆ ముక్కనే తమ పితృభూమిగానూ పుణ్యభూమిగానూ అనుకునే మాతృ హత్యాపాతకానికి ఒడిగట్టలేదు. మన కాశీ, కైలాసమూ, గంగోత్రీలే వాళ్ళకీ అంత పవిత్ర ప్రదాలూ అయిన కాశీ, కైలాసమూ, గంగోత్రీలు వైదిక కాలం నుంచీ వాళ్ల భరతవర్షంలో ఒక భాగమే. సింధు సౌవీరులు మహాహిందు సంసంపత్తులో, సంసదంలో భాగస్థులుగానే రామాయణ మహాభారతాలు రూఢిగా వర్ణించాయి. వాళ్ళు మన రాష్ట్రీయులు, మన జాతీయులు, మన సంస్కృతికి వారసులు. అందు

కని వాళ్లు హిందువులే. అలా అని మన నిర్వచనం కూడా విస్పం దిగ్ధంగా చెబుతోంది.

"విడిగా చెప్పండే, ఒక నదిమీద స్వామిత్వానికి ఆ నది రెండు ఒడ్డులమీద స్వామిత్వం అని అర్థంకాదు కదా" అన్న పక్షంలో కూడా మన నిర్వచనానికి ఏ బాధాలేదు. అది ఇతర కార ణాల బలంతో మన సింధీ సోదరుల్ని కలుపుకోగలదు. నదికి అవతలి వేపునున్న మన సింధీ సోదరుల ప్రత్యేక విషయం అలా ఉంచినా, ప్రపంచ నలుమూలలా స్థిరపడిన లక్షలాది హిందువు లున్నారనే సంగతిని విస్మరించకూడదు. వాణిజ్యంలోనూ, సంఖ్యా పరంగానూ, శక్తిసామర్థ్యాల్లోనూ, బుద్ధిబలంలోనూ స్థానీయుల కన్నా ఈనాటికీ మిన్నగా ఉన్న వలసపోయిన మన హిందువులు మొత్తం ఒక దేశాన్నే సొంతం చేసుకుని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచుకొనే రోజు రావచ్చు. అలా అని హిందూస్థానంలోకాక మరోచోట నివసిస్తున్నారని వాళ్లని హిందువులు కారని అన గలమా? ససేమిరా అనలేము. ఎందుకంటే, హిందుత్వ ప్రథమ ప్రధాన లక్షణంగా చెప్పినది ఒకడు ఇండియా బయట ఉండకూడ దని కాదు, అతనూ, అతని సంబంధీకులూ ఎక్కడున్నా సరే సింధు స్థానాన్ని తన తాతముత్తాతల నేలగా గుర్తించి గౌరవించడం-అని. పట్టి గుర్తించడం మాత్రమే కాదు. అతని పూర్వీకులు హిందు వులుగా ఇండియానుంచి వచ్చి ఉంటే అతను ఇండియాని పితృ భూమిగా అనుకోకతప్పదు. అలాగ మనం ఇచ్చిన హిందుత్వ నిర్వచనం హిందూ ప్రజలు దిగంతాలదాకా వ్యాపించినా సుసంగతం గానే నిలుస్తుంది. వలసపోయిన మన హిందువులు శాయశక్తులా శక్తివంచనలేకుండా ప్రయత్నించి ఒక మహాభారతదేశాన్ని సంస్థా పించి మన సంస్కృతిలోని మహత్త్వాన్ని మానవజాతి అభ్యుద

యానికి పంచిపెట్టనీ. ఆ ధ్రువంనుండి ఈ ధ్రువందాకా ఉన్న ప్రజల్లో తమ సాత్త్వికభావాల్ని నాటి, వాళ్లని పెద్దవాళ్లుగా తీర్చిదిద్దనీ; అదే సమయంలో ఆ జనాల ఉత్కృష్ట సంస్కృతి తాలూకు సత్య ప్రతిష్ఠిత గుణాలను జితించుకొని తమ మాతృదేశాన్ని మరింత గౌరవనీయంగా చేసుకోనీ. హిందుత్వం హిమాలయ సువర్ణ పక్షుల గురుపక్షాల్ని తెగకోయదు; పైపైకి ఎగురుదామన్న ఆ పక్షుల ఆతృతనీ, ఉత్సాహాన్నీ మరింత చేస్తుంది. హిందువుల్లారా! మీరు హిందూస్థానాన్ని మీ పూర్వీకుల, మీ తాతముత్తాతల, మీ గురు మహాత్ముల నేలగా గుర్తించినంతదాకా, వాళ్ల అమూల్య రక్తానికీ, సంస్కృతికీ వారసులుగా భావించినంతదాకా మీ వ్యాపనేచ్ఛామార్గానికి ఏదీ అడ్డు తగలదు. హిందుత్వానికి భౌగోళిక సీమలు సాక్షాత్తూ భూమి చివరలే!

మన నిర్వచనంలో నిహితమైన జాతిపరమైన విషయాన్ని పూర్వపక్షం చేయగలిగే వాదమేమీ కనిపించదు. ఇంగ్లండులో ఐబేరియన్లు, కెల్టులు, ఆంగ్లేయులు, సాక్సన్లు, డేనులు, నార్మన్లు అనే వివిధ జాతులు, జాతి నిర్బంధాలతో అంతర్వివాహ నిషేధాలున్నప్పటికీ ఒకే రాష్ట్రంగా కలిసిపోయినట్టే, ఆర్యులనీ, కోలారులనీ, ద్రావిడులనీ, మరొకళ్ళనీ ఎంతెంత పట్టింపులతో జాతి విభేదాలు కనబరచినా అవి చివరికి గుర్తింపుకు రానేరావు. ముందు రాసిన పుటల్లో ఈ విషయమై అవసరమైనంత విపులంగానే చర్చించాం: మన ధర్మశాస్త్రాల్లో అంగీకృతమైన అనులోమ, ప్రతి ప్రతిలోమ వివాహాల నిర్వివాద సాక్ష్యం దృష్ట్యా ఆ కాలాల్లోనే ఆ జాతుల రక్తాలు ఏకమై ఒకే రక్తం ప్రవహించే ఒకే జాతిగా సుష్ఠుగానే రూఢి అయింది. సంప్రదాయం మొరాయిస్తే ప్రకృతి చేయి చేసుకొని అడ్డుగోడల్ని పడగొట్టేసింది. ఒక హిడింబిని

ప్రేమించిన ఆర్యుల్లో భీమసేనుడు మొట్టమొదటివాడూ కాడు, చిట్ట చివరివాడూ కాడు; అలాగే ఒక ఎఱుకల వాడంటే మనసుపడ్డ ఆర్య కన్య మనం ఇంతకుముందు ఉదహరించిన వ్యాధకర్మ తల్లి ఒక్కతే కారు. ఓ పదిమంది భిల్లుల్లోంచో కోలీల్లోంచో సంతాలుల్లోంచో ఒక కుఱ్ఱాణిగానీ ఒక అమ్మాయిని గానీ పట్నవాసం బడిలోవేస్తే భౌతిక నైతిక పరీక్షలేవీ వాళ్ళని భిల్లులనీ, కోలీలనీ, సంతాలులనీ విడదీయలేవు. ఆర్యులూ కోలార్లూ, ద్రావిళ్లూ, ఇతర జాతులూ క్రమంగా కలిసిపోయిన కారణంగా ఏర్పడ్డ స్వాస్థ్యవంతమైన మన జాతిని అటు ఆర్యజాతి అనో, కోలారు జాతి అనో, ద్రావిడజాతి అనో, మరోజాతి అనో పిలవక హిందూజాతి అని పిలవడం భావ్యమే: ఆ జాతివాళ్లు సింధువుల మధ్య స్థానాన్ని తమ మాతృ భూమిగానూ పుణ్యభూమిగానూ భావిస్తారు. అందుకని సంతాలులూ కోలీలూ, భిల్లులూ, పంచములూ, నామశూద్రులూ, అటువంటి ఇతర ఉపజాతులూ వర్గాలూ అందరూ హిందువులే. ఈ సింధు స్థానం ఆర్యుల పూర్వీకుల భూమి అయినంత కచ్చితంగానూ వాళ్ళ పూర్వీకుల భూమే. వాళ్లు హిందూజాతి రక్తాన్నీ హిందూ సంస్కృతినీ పుణికి పుచ్చుకున్నవాళ్ళే. వాళ్ళల్లో ఏ వర్గం వాళ్లైనా ఏదో ఒక సనాతన హిందూమత విభాగం తాలూకు ప్రభావానికి ఇంకా పూర్తిగా గురి కాకపోయినప్పటికీ, ఏదో నాటుమతాన్ని అనుసరిస్తూ నాంచారమ్మల్లాటి దేవతలనూ, వీరబ్రహ్మల్లాటి మహా త్ములనూ ఆరాధిస్తూ ఈ గడ్డ మీదే అభిమానం కలిగి ఉండటం వల్ల వాళ్ళకు ఈ భూమి పితృభూమేకాక పుణ్యభూమి కూడాను.

'హిందుత్వ' 'హిందు ఇజా'ల మధ్య ఉన్న భ్రాంతి పూర్వక సామ్యం కారణంగా పుట్టిన దురదృష్ట అనర్థంవల్ల, హిందుత్వం తాలూకు సంస్కృతీపరమైన లక్షణానికి పూర్వపక్షం

ఏర్పడే అవకాశం ఏర్పడింది. మనం ఈ రెండు పదాల భావాల మధ్య ఉన్న భేదాన్ని స్పష్టంచేసే ప్రయత్నం చేస్తూ ఇంతకు ముందు సనాతన ధర్మాన్ని మాత్రమే సూచించే 'హిందూఇజం'ను ఏ విధంగా తప్పుగా ఉపయోగిస్తున్నారో చెప్పాం. హిందుత్వం హిందూధర్మం రెండూ ఒకదాని కొకటి సరి సమానమేమీ కావు. హిందుత్వమే హిందూధర్మ మనుకోడం ఒక తప్పు; ఈ రెండూ సనాతన వర్గమే అనుకోడం మరో తప్పు. ఈ రెండు తప్పుల్నీ అసనాతన మత వర్గాలు గర్హిస్తాయి. వీళ్ళల్లో కొంతమంది ఈ తప్పుడు అభిప్రాయాన్ని ఖండించక రోషంతో ఆత్మహత్యా సదృశమైన మరో కొండంత తప్పును చేసేలా చేస్తున్నాయి. ఈ రెండు తప్పులూ : ఆ దురదృష్టకరమైన తప్పు హిందుత్వాన్నే కాదనడ మనే విపరీతం. మేము హిందుత్వానికి చెప్పిన నిర్వచనం ఇటువంటి దోషాలనీ కావేషాలనీ ఏ వర్గంలోనూ కలగ నిచ్చే అవకాశం లేనిదే అని విశ్వసిస్తున్నాం; అది సత్య ప్రతిష్ఠితయని హిందూ సమాజంలో ఉన్న శిష్టులందరూ ఒప్పుకుంటారని కూడా తలుస్తున్నాం. కానీ దీని గురించిన మన సాధారణ చర్చలో ప్రత్యేక దృష్టాంతాలను తీసుకోలేదు కనక ఇప్పుడు ఆలోటు పూర్తి చేద్దాం. ముమ్ముందుగా మన సిక్కు సోదర వర్గాన్ని తీసుకుందాం. 'ఆసింధు సింధు పర్యంతా యస్య భారత భూమికా' అనే సింధుస్థానపరమైన సూత్ర వాక్యం సూచించే భూమి వాళ్ళ పితృభూమి కాదనగలిగే వెఱ్ఱి వాళ్ళెవరూ ఉండరు: వైదిక కాల గ్రంథాలనుంచీ కూడా ఈ భూమినే వాళ్ళ తాతముత్తాతలు ప్రేమించి ఉపాసించి ప్రార్థించారు. మద్రాసులోనూ బెంగాలులోనూ ఉన్నవాడికి మల్లేనే వాళ్ళ నరనరాల్లో కూడా హిందూరక్తం నిస్సంశయంగా ప్రసరిస్తోంది. ఇంతేకాదు, మహారాష్ట్రిలోగానీ బెంగాలులోగానీ ఉన్న హిందు

వులు ఆర్యుల, ఇతర పురాతన ప్రజల రక్తాన్ని పంచుకుపుట్టేరు కానీ సిక్కులు మాత్రం దాదాపుగా సనాతన సింధువుల ప్రత్యక్ష, విస్సంకర ప్రసంతానం. మైదానాల మీదకు అవతరించక ముందే, హిందూజీవనమనే గంగానదీ జలాల్ని జన్మస్థలంలోనే పానం చేసారు వాళ్లు. రాష్ట్రీయ వాఙ్మయానికి చేసిన సేవ దృష్ట్యా వాళ్లే మన హిందూ సంస్కృతికి న్యాయ పూర్వకమైన భాగస్వాములు. కారణమేమంటే, విద్యకూ కళకూ దేవత కాడానికి ముందుగా 'సరస్వతి' పంజాబులో ఒక నది. మునుపటి సింధువులూ, నీ తాతముత్తాతలూ, సిక్కులూ, కృతజ్ఞతతో గానం చేసిన మంత్రగ్రామాన్ని ఈ రోజువరకూ హిందూస్థానంలో ఉన్న కోట్లాది హిందువులు జపిస్తూ మన సభ్యతా, సంస్కృతీ నాగరికతా తాలూకు ప్రథమ బీజాలకు పాదుగా నిలిచిన ఈ నదీమతల్లి కూల ప్రదేశాల్ని కైవారం చేస్తూ పూర్వీకుల ఋగ్వేదీయ మంత్రాల నందుకుంటూ "అంచితమే, నదీతమే, దేవీతమే, సరస్వతి" అని పాడుతూంటారు. వేదాలు మన వెలాగో అలాగే వాళ్ళవీను. వాళ్ళకు అవి ఋషి దర్శితాలు కాకపోవచ్చును. కాని ప్రకృతి మూల స్రోతస్సునుంచి జీవపానం చేయడానికి మనిషి చేసిన దొడ్డ ప్రయత్నాల్ని గానంచేసిన మాననీయ గ్రంథాలుగా అవి వాళ్ళవి; మనిషి ఆత్మను స్వస్వరూపావస్థకు ఆరోహింపజేసే జ్ఞాన సుఖమయ కిరణాల స్పర్శకు దూరంచేస్తూ చైతన్యమయ ఆపస్సులను ప్రవహించనీయకుండా గుహల్లో బంధించిన అజ్ఞాన తిమిర బలాల నెదిరించడానికి జ్ఞాన ప్రకాశం చేసిన ప్రథమ ఘన ప్రయత్నంగా అవి వాళ్ళవి. మన గాథకుమల్లేనే సిక్కులగాథ కూడా వేదాలతో మొదలై, అయోధ్యా ప్రాసాదాల గుండా జరిగి, లంకా యుద్ధ క్షేత్రాన్ని దర్శించి, లాహోరు నిర్మాణానికై లహూకి సహాయం

చేసి, కపిలవస్తు దుర్గకుడ్యాల మధ్యనుంచి వెలికివచ్చి మానవ దుఃఖభారాన్ని తగ్గించడానికిగాను గుహా ప్రవేశం చేసిన సిద్ధార్థ రాకుమారున్ని వీక్షిస్తూనే సాగుతుంది. పృథ్వీరాజు పతనానికి మనతోబాటు సిక్కులూ దుఃఖిస్తారు; నిర్జిత ప్రజల దౌర్భాగ్యాన్ని హిందువుల్లాగే పంచుకొని హిందువుల్లాగే సహిస్తారు. లక్షలాది సిక్కు ఉదాసీలు, నిర్మలులూ, గహనగంభీరులూ, సింధీసిక్కులూ సంస్కృత భాషని తమ పూర్వీకుల భాషగానే కాక తమ భూమి తాలూకు పవిత్ర భాషగా కూడా ఆరాధిస్తారు. తదితరులు ఆ భాషని వాళ్ల తాత ముత్తాతల భాషగానూ, గురుముఖీ, పంజాబీ భాషలకు తల్లిగానూ ఒప్పుకుంటారు; ఆ కుమార భాషలు ఇప్పటికీ మాతృ భాష జీవన స్తన్యాన్ని గ్రోలుతూనే ఉన్నాయి. 'ఆసింధు సింధు పర్యంత'మైన భూమి వాళ్లకు పితృభూమే కాదు, పుణ్య భూమి కూడ. గురునానక్, గురు గోవిందుడూ, శ్రీబందుడు, రామసింగు హిందూస్థానంలోనే పుట్టి పెరిగారు. హిందూస్థాన సరస్సులు "అమృత సరస్సులూ" "ముక్త సరస్సు"లూను. హిందూస్థాన భూమి వాళ్ల గురు మహాత్ముల ఉపాసనా స్థానం— 'గురుద్వారం', 'గురుఘర్'. ఇండియాలో ఏ వర్గమేనా నిస్సంశయంగా నిర్ద్వంద్వంగా హిందువులని చెప్పవచ్చునూ అంటే అది పంజాబులో మన సిక్కు సోదర వర్గమే: సప్త సింధు తీరాల్లో ప్రథమంగా నివసించిన కారణంగా, సింధువుల ప్రత్యక్ష వంశజులైన కారణంగా ఇది కచ్చితం. ఈ రోజున సిక్కుగా ఉన్నవాడు మునుపటి హిందువే; ఈ రోజున హిందువుగా ఉన్నవాడు రేపు సిక్కు కావచ్చును. దుస్తులూ, ఆచారం, దైనందిన జీవన స్థితీ మారినంత మాత్రాన రక్తమూ, బీజమూ మారిపోవు; అవి మన చరిత్రనే తుడిచి పారెయ్యలేవు.

లక్షలాది మన సిక్కు సోదరులకు వాళ్ళ హిందుత్వం స్వయంవిదితమే. సహజధారులూ, ఉదాసీలూ, నిర్మలులూ, గహన గంభీరులూ, సింధీ సిక్కులూ జాతిపరంగానూ రాష్ట్రపరంగానూ హిందువులమని గర్విస్తారు. వాళ్ళ గురువులు హిందూ సంతానం కావడంవల్ల, వాళ్ళను అహైందవులుగా వర్గీకరిస్తే కోపం మాట అటుంచి 'అదెలాగ?' అని ప్రశ్నార్థకంగా గర్హిస్తారు. గురుగ్రంథాన్ని సనాతనీలు, సిక్కులూ పవిత్ర గ్రంథంగా పఠిస్తారు. వాళ్ళిద్దరికీ పండగలూ పబ్బాలూ సమానమే. తత్త్వాల్సా వర్గీయ సిక్కులు కూడా హిందు నామప్రీతి కలవాళ్ళే; హిందువుల్లో హిందువుల్లాగే మెలగుతారు. వాళ్ళకి తటాలున మీరు హిందువులు కారని చెబితే గాభరా పడతారు. మన జాతీయ ఐక్యత ఎంత అసందిగ్ధమూ, పరిపూర్ణమూ అంటే సిక్కులకీ సనాతనులకీ మధ్య అంతర్వివాహాలు సామాన్యంగా జరుగుతూనే ఉంటాయి.

'హిందూఇజం' అనేమాట సనాతన సిద్ధాంతంతో సమానము అన్న భ్రమే కనక లేకపోతే, హిందువులుగా వర్గీకరిస్తే అప్పుడప్పుడు సిక్కు సోదర వర్గనేతలు కొంతమంది తప్పుగా భావించడమనే అపప్రథ పుట్టి ఉండేదేకాదు. భావ భ్రాంతీ, తత్సృష్టమైన అస్పష్టతా సోదర హిందూవర్గాల మధ్య చిచ్చుపెడుతున్నాయి. హిందుత్వం మత పరీక్షలకు అతీతం అని నిరూపించి చూపించాం. అయినా మన సిక్కు సోదరులకి మరోసారి చెపుతున్నాం: సనాతన ధర్మంలో వాళ్ళకు నచ్చని మూఢనమ్మకాల్ని, వేదాలు అపౌరుషేయాలన్న నమ్మకంతోసహా అన్నిటినీ వదిలిపెట్టడానికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంది- అని. దానితో వాళ్లు సనాతనులు కాకపోవచ్చుకాని హిందువులు కాకపోవడం మాత్రం జరగదు. మన హిందుత్వ నిర్వచనం దృష్ట్యా సిక్కులు హిందువులు, మతార్థ దృష్ట్యా

మాత్రంకాదు. జైనులు జైనులైనట్టూ, లింగాయత్తులు లింగాయత్తులైనట్టూ, వైష్ణవులు వైష్ణవులైనట్టూ మతదృష్ట్యా వాళ్ల సిక్కులు. కాని జాతిపరంగా, రాష్ట్రపరంగా, సంస్కృతిపరంగా మనం అంతా ఒక అఖండ ప్రజ. ఎంతకాలంగానో ఎంతో ఔచిత్యంతో హిందువులంగా వ్యవహృతమౌతూన్న ఒక అవిభజనీయ జనసంఘాతం. మన జాత్యైక్యతను ఇంతకుముందు చెప్పిన కారణాల కారణంగా 'భారతీయ' శబ్దం కూడా వ్యక్తం చేయలేదు. భారతీయ శబ్దం ఇక ఇండియన్‌ను సూచిస్తుంది; ఒక విస్తృత సాధారణీకరణంగా పనికి వస్తుంది, కాని హిందువులుగా మన జాతీయ ఐక్యతను మాత్రం నిర్దేశించలేదు. మనమూ సిక్కులమూ, హిందువులమూ, భారతీయులమూను. మనం ఈ మూడూను, వేరువేరుగా మాత్రం ఏ ఒక్కటీ కాము.

సనాతన పంథీయులతో కలిపేస్తారేమోనన్న భయంకన్నా మన సిక్కు సోదరులు వాళ్లని అహైందవులు అని వ్యవహరించమనడానికి వేరే ఒక రాజకీయ కారణముంది. ప్రత్యేక వర్గంగా ఉండటంలో ఉండే గుణాల్నీ అవగుణాల్నీ చర్చించడానికి ఇది స్థానంకాదు. సహజంగానే సిక్కులు తమ వర్గీయుల మంచిచెడ్డల గురించి ఆతృత పడతారు. ఒక ప్రత్యేక జాతిగా మహమ్మదీయులు కొన్ని హక్కుల్ని కలిగి ఉండటం న్యాయమే అయితే ఇండియాలో ఉన్న ఏ ఇతర అల్పసంఖ్యాక వర్గమేనా అటువంటి ప్రత్యేక హక్కుల్నీ రాయితీలనీ ఎందుకు పొందకూడదో మనకు బోధపడదు. కానీ ఈ హక్కుల కోసమని మన సిక్కు సోదరులు తాము అహైందవులమనే అసంబద్ధమూ ఆత్మహత్యా సదృశమూ అయిన వాదాన్ని ఒక ప్రోద్బలకంగా వాడుకోడం మాత్రం సరి అయినది కాదు. జన్మసిద్ధమైన హిందుత్వాన్ని పరిత్యజించకుం

డానే మన బ్రాహ్మణేతరులూ, ఇతర వర్గాలూ అల్పసంఖ్యాక వర్గాలుగా ఏ విధంగా ప్రత్యేకతని కలిగి ఉన్నారో ఆ విధంగానే మన సిక్కులు కూడా తమజాతి పరిరక్షణ కోసం ఒక అల్పసంఖ్యాకమైన ప్రత్యేక జాతిగా గుర్తింపు నందడానికి ప్రయత్నించవచ్చును. నిజానికి మహమ్మదీయులకన్నా సిక్కు సోదరవర్గం ఏమంత అల్ప సంఖ్యాకం కాదు; హిందువులైన మనకు ఇండియాలో మరే ఇతర అహైందవ వర్గంకన్నా వాళ్లే ఎక్కువ ముఖ్యం. ఒక ప్రత్యేక వర్గపరమైన ప్రాతినిధ్యం తెచ్చే ముప్పుకన్నా జాతివిషయక దూరత్వం తెచ్చే అపాయం అపరిమితం. తమ వర్గవృద్ధికి విశిష్ట ప్రాతినిధ్యం ఏకైక మార్గం అని అనుకుంటే సిక్కులూ, జైనులూ, లింగాయతులూ, బ్రాహ్మణేతరులూ, ఆ మాటకొస్తే బ్రాహ్మణులూ కూడా ప్రత్యేక వర్గంగా ప్రతినిధిత్వం కోసం పోరాడవచ్చు. ఎందుకంటే, వాళ్ల వృద్ధే హిందూ సమాజవృద్ధి కాబట్టి. పురాతన కాలంలో కూడా ముఖ్యమైన మన నాలుగు వర్ణాలవాళ్లకీ రాజ్య సదస్సుల్లో, స్థానిక పాలనా సంస్థల్లో ప్రత్యేక ప్రతినిధిత్వం ఉండేది. దీనికోసం హిందుత్వాన్ని కాదనాల్సిన పనిలేదు. మత పరంగా సిక్కులు సిక్కులుగా వర్గీకృతం కావచ్చు కానీ జాతి పరంగా, సంస్కృతిపరంగా వాళ్లు హిందువులుగానే వర్గీకృతం కావాలి.

ఆ సాహసవంతులు తమ గురువునూ ధర్మాన్నీ కాదనడం కన్నా తమ తలల్ని వందలకొద్దీ వధ్యశిలమీద బలిగా అర్పించారు. ('ధర్మహేత్ శాకా జిన్‌కియా, శిర్‌దియా శిరహ్ న దియా') కించిత్తు భౌతిక సుఖంకోసం తమ వారసత్వాన్నీ, తమ తల్లిదండ్రుల్నీ, తమ జన్మహక్కునీ కాదనే వాళ్లేనా వాళ్లు? పరమేశ్వరుడు అటువంటి దుఃస్థితి మనకు పట్టనీయకూడదు. కలిసి ఉండ

తంలో బలం ఉండడం నిజమే అయితే హిందుత్వంలో అటువంటి బలిష్ఠమూ, ప్రియతమమూ అయిన బంధం ఉందనీను, అదే మన ప్రజలకు శాశ్వతమూ, వాస్తవమూ, శక్తిమంతమూ అయిన ఐక్యతను ప్రసాదించగలదనీను మన అల్పసంఖ్యాక వర్గాలు గుర్తుంచుకోవాలి. వేరుగా ఉంటే ప్రస్తుతం పబ్బం గడుపుకోవచ్చునని నువ్వు అనుకోవచ్చుగానీ అది మన సనాతన జాతికి, మన సనాతన సంస్కృతికి తీరని ముప్పు తెస్తుంది- ఆ జాతిలో నువ్వూ ఒక భాగమే కనక నీకూ ఆ ముప్పు వచ్చి తీరుతుంది. నీ హితం మంది హితంతో అవినాభావంగా ముడిపడి ఉంది. గడచిన కాలంలో లాగానే ఈపైన ఏ విదేశీయుడైనా హిందూ సంస్కృతిని నాశనం చేద్దామని కత్తిదూస్తే, మరే ఇతర హిందూవర్గాన్ని తెగటార్చినట్టే అది నిన్నూ నాశనం చేస్తుంది. గడచిన కాలంలో లాగానే ఈపైన హిందువులు స్వాభిమాన ధనులైన హిందువులుగా నిలదొక్కుకొని ఒక శివాజీ అధ్వర్యంలోనో, ఒక రంజిత్ నేతృత్వంలోనో, ఒక రామచంద్రుడి చక్రవర్తిత్వంలోనో, ఒక ధర్మరాజు రాజరికంలోనో, ఒక అశోకుడి పరిపాలనలోనో, ఒక అమోఘవర్షుడి ఆధిపత్యంలోనో నూతన జీవం తెచ్చుకొని యశోధ్వజాన్ని లేవనెత్తడం జరిగితే ఆ ధ్వజప్రకాశం మన హిందూ సంపత్తులో ఉన్న అందరి మాదిరిగానే నిన్నూ ఆనందంలో ముంచెత్తుతుంది. సోదరులారా! అందుకని పాక్షికంగానీ పరిపూర్ణంగానీ అయిన క్షణిక లాభాల మోజులో పడకండి; చరిత్ర చెప్పే పాఠాల్ని తప్పుగానూ అసంబద్ధంగానూ అర్థం చేసుకోవడం వల్ల మోసపోకండి. ఒకసారి తానొక 'గ్రంథి'నని చెప్పుకుంటూ తనకు అప్పు ఇచ్చిన ఒక బ్రాహ్మణుడి ఇంట్లోపడి దోపిడీ చేయడమేకాక అతన్ని హత్యచేసి పైగా "సిక్కులు హిందువులు కారు. 'గోవిందసింగు కొడుకుల్ని

ఒక వంట బ్రాహ్మడు మోసగించాడు కనక ఒక బ్రాహ్మణ్ణి చంపితే మనకేం పాపం అంటదు" అని ఉద్ఘోషించాట్ట! ఆలా అని న్యాయాధికారులు అనుకోరు కాబట్టి ఆ గ్రంథికి శిక్షవేయడం వాళ్ల మాన లేదు. అదృష్టవశాత్తూ వాస్తవంగా ఒక గ్రంథి' అని అందరూ గుర్తించే శిష్ట సిక్కు ఒకడు ఆ దుండగీడు చెప్పిన తర్కాన్ని ఖండించి, తన మాటకు దృష్టాంతాలుగా మతిదాసు మొదలైన బ్రాహ్మలు గురుగోవిందసింగుకి ఏ విధంగా నీడ నిచ్చి సంరక్షించారో, ఏ విధంగా సిక్కుల కోసం ప్రాణాలని కోల్పోయేంత దాకా ఆయనపట్ల విశ్వాసాన్ని ప్రకటించారో వివరించి చెప్పాడు. శివాజీని అతని బంధువులే వంచించలేదా? శివాజీ మనవణ్ణి కూడా పిసాళకనే హిందువేకదా వంచిస్తే. అలా అని శివాజీ కానీ, అతని రాష్ట్రం కానీ తమ జాతిని కాదన్నారా? హిందువులు కాకుండా పోయారా? వీరుడైన బందా బహాదుర్‌ని ఒంటరిగా వదిలేయడంలో చాలామంది సిక్కులు విశ్వాస ఘాత కృత్యానికి ఒడిగట్టిన వాళ్ళే; ఇంగ్లీషు వాళ్ళతో ఖాల్సాసేనలకు జరిగిన చివరి యుద్ధంలోనూ అంతే చేసారు. పోరాటం మధ్యలో గురుగోవింద సింగునే ఒంటరిగా వదిలేసి పారిపోయారు కొంతమంది సిక్కులు; వాళ్ల విశ్వాస ఘాతకమైన ఈ పిరికి చేష్టే, మరో దారి తోచక పట్టుకున్న వాళ్లమీద విరుచుకుపడే దుస్సాహసానికి సింహ పరాక్రముడైన మన గురువు పూనుకోవాల్సి వచ్చింది. అదే ఆ పాపిష్ఠి వంట బ్రాహ్మడు ఆయన ఇద్దరు కొడుకుల్ని మోసగించడానికి అవకాశాన్ని ఇచ్చింది. వంట బ్రాహ్మడు చేసిన నేరానికి మనం హిందువులం కాకపోతే, సిక్కులమై మనం గురువుపట్ల చేసిన నేరానికి సిక్కులం కూడా కాకుండా పోవాలి!

హిందువుల్లో ఈ అల్ప సంఖ్యాకవర్గాలూ, అధిక సంఖ్యాక వర్గాలూ అన్నీ విశిష్ట సృష్టుల్లా ఆకాశం నుంచి ఊడిపడ్డవేమీకావు. అవన్నీ ఒకే నేలా, ఒకే సంస్కృతిలలో వేళ్లు నాటుకొని సహజ సిద్ధంగా వృద్ధి చెందినవి మాత్రమే. ఒక గొఱ్ఱెపిల్ల తొడకి కచ్ఛ, కృపాణాలు కట్టినంతమాత్రాన అది సింహమైపోతుందా ఏమన్నా? ఆత్మాహుతి పర్యంతమూ త్యక్త జీవితులై పోరాడే యోధబృందాన్ని మన గురువు తయారు చేయగలిగాడంటే దానికి కారణం ఆయనా, ఆ యోధబృందమూ పుట్టిన జాతే వాళ్లని ఆ తీరువుగా, ప్రాణాల్ని లెక్కచేయని వాళ్లనుగా తీర్చిదిద్దింది. సింహ బీజాలే సింహాల్ని పుట్టించగలవు. "నేను వికసించి సుగంధాన్ని ఈయడానికి ఈ తొడిమనుంచి పుట్టడమే కారణం. వేళ్లతో నాకేమీ సంబంధం లేదు" అని పుష్పం అనగలదా? అదే విధంగా మనం మన పూర్వీకుల బీజాన్నిగానీ, రక్త సంబంధాన్నిగానీ కాదనలేం. గురు భక్తుడైన ఒక సిక్కుని చూపించావు అంటే గురు భక్తుడైన హిందువుని చూపించినట్టే. ఎందుకంటే, అతను సిక్కు కాక ముందు నుంచీ, ఇప్పుడూ కూడా హిందువే కనక. మన సిక్కు సోదరులు సిక్కు మతానికి విధేయంగా ఉన్నంతవరకూ వాళ్లు తప్పకుండా హిందువులుగా కొనసాగాలి, కొనసాగుతారు కూడ; వాళ్లకి ఆసింధు సింధు పర్యంతమైన భూమి పితృభూమేకాక పుణ్య భూమికూడా అయి తీరుతుంది. వాళ్లు సిక్కులు కాకుండా పోతేనే హిందువులు కూడా కాకుండా పోతారు.

మన నిర్వచనం దృష్ట్యా తతిమ్మా అవైదిక మతాలకూ, వర్గాలకూ స్వతస్సిద్ధంగానే పైన చెప్పిన విషయాలు అతికినట్టు సరిపోతాయి అనే ఉద్దేశంతోనే సిక్కు సోదరవర్గం విషయం ప్రత్యేకంగా ఇంత పొడుగున చర్చించాం. ఉదాహరణకి దేవసమా

జీయులు అజ్ఞేయవాదులు; కానీ హిందుత్వానికి అజ్ఞేయవాదంతో కానీ, ఆ మాటకొస్తే నాస్తికత్వంతో కానీ పనిలేదు. దేవ సమాజీయులందరూ ఈ భూమిని పితృభూమిగా, పుణ్యభూమిగా సంభావిస్తారు కనకనే వాళ్లు అంతా హిందువులే. ఇపుడు ఆర్యసమాజీయుల గురించి రెట్టించడం పునరుక్తి మాత్రమే అవుతుంది. హిందుత్వ లక్షణాలన్నీ వాళ్ళలో ఎంతో ఘనంగా నప్పుతాయి కనకనే వాళ్లు హిందువులు "ఇదిగో! ఈ వర్గం నీ నిర్వచనం దృష్ట్యా హిందువులు కాలేరు"అని వివదించగలిగే ఒక్క అంశమూ మనకు దృగ్గోచరం కావట్లేదు.

ఒక్క విషయంలో మాత్రం ఆ నిర్వచనం గట్టి ఇక్కట్టులో పడుతుంది. ఉదాహరణకి, సోదరి నివేదిత హిందువా? కాదా? ఎప్పుడేనా, ఎక్కడేనా అపవాదం ఒకటి సూత్రాన్ని నిరూపించగలదంటే అది ఇక్కడ జరుగుతుంది. దేశభక్తురాలూ, ఉదార మనస్కురాలూ అయిన మన సోదరి సింధునది నుంచి సముద్రం దాకా విస్తరించి ఉన్న మనభూమిని తన పితృభూమిగా చేసుకుంది, ఆమె మన దేశాన్ని పితృభూమిగానే ప్రేమించింది. ఆవిడ బతికి ఉండగా మనదేశానికి స్వాతంత్ర్యమే వచ్చి ఉంటే అటువంటి ప్రణయ బద్ధాత్ములకి పౌరసత్వ హక్కుని మనకిగా మనమే ఉచ్చి ఉండేవాళ్ళం, ఈ విధంగా హిందుత్వ ప్రథమ లక్షణం ఆవిడ విషయంలో కొంతవరకూ నప్పినట్టే ఉంది. ఒకే రక్తం అన్నలక్షణం ఇటువంటివాళ్ళ విషయంలో లేకపోడం తప్పని సంగతి. ఒక హిందువుతో ఏర్పరచుకొన్న వైవాహిక పవిత్రబంధం ఈ అవలక్షణాన్ని రూపుమాపగలదు కానీ సోదరి నివేదిత విషయంలో అదీ కుదరదు. కానీ హిందుత్వ తృతీయ లక్షణం ఆవిడను హిందువుగా గుర్తించి తీరాలని ఘంటాపథంగా

చెబుతుంది. ఆవిడ మన సంస్కృతిని సొంతం చేసుకొని మన గడ్డని తన పుణ్యభూమిగా భావించింది, సంభావించింది కూడా. తతిమ్మా గుర్తులేమైనా కానీ ఆవిడ తనను ఒక హిందువుగా మన సారా భావించింది; నిజానికి హిందుత్వానికి అదే వాస్తవమైన, ప్రధానమైన పరీక్షాస్థలం. కానీ మనం, అధిక సంఖ్యాకులు హిందుత్వం అనే పదాన్ని ఏ ఉద్దేశంతో వాడతారు అనే విషయాన్ని జ్ఞప్తిలో ఉంచుకునే హిందుత్వ లక్షణాల్ని నిర్ధారించడానికి పూనుకోవాలి. అందుకని మనం మన నిర్వచనానికి ఒక చిలవ కలపాలి. అహైందవ పితరులకు పుట్టి హిందువుగా మారిన వాళ్ళ విషయంలో వాళ్ళు మన భూమిని తమ సొంతంగా భావించి, హిందువులతో వివాహ బంధాన్ని ఏర్పరచుకొని మన భూమిని తమ పితృభూమిగా సంభావించడమూ, మన సంస్కృతిని తమ సొంతం చేసుకొని మన భూమిని తమ పుణ్యభూమిగా సంభావించడమూ చేస్తేనే హిందుత్వానికి తగుదురు లేకపోతే కాదు. అటువంటి వివాహబంధంవల్ల పుట్టిన పిల్లలు, తతిమ్మా విషయాల్లో మార్పు లేకుండా ఉంటే, తప్పకుండా హిందువులే అవుతారు. ఈ విషయంలో ఇంతకుమించి మనం స్వతంత్రించలేం.

కానీ హిందూమత వర్గాల్లో దేనైనా విశ్వసించి ఆ మతంలో చేరిన విదేశీయుడు ఒక సనాతనికిందో, సిక్కుకిందో, జైనుడి కిందో గుర్తింపబడచ్చు. ఈ మతవర్గాలన్నీ హిందూ సంబంధితాలు కనక, హిందూ ధర్మమనే పేరున చలామణీ అవుతాయి కనక ఆ విదేశీయుడు మతపరంగా హిందువుగా వ్యవహరింపబడచ్చు. కానీ మతపరంగానో, సంస్కృతిపరంగానో మారిన వాడికి హిందుత్వం తాలూకు మూడు లక్షణాల్లో ఏదో ఒక లక్షణం మాత్రమే ఉంటుంది. ఈ అవలక్షణం కారణంగానే మన జాతి

మత విశ్వాసాల్ని తనవిగా చేసుకున్న ఎవర్జైనా ప్రజలు హిందువుగా గుర్తించారు. మాతృభూమికీ, మన సంస్కృతికీ ఒక నివేదిత, ఒక యానీబెసంట్ చేసిన సేవకు మనం సర్వథా సర్వదా కృతజ్ఞుల మనుకోవడమేకాదు. అంత సంపూర్ణంగా మన జీవన సూత్రంతో తమ జీవన సూత్రాన్ని ముడిపెట్టుకున్న వాళ్ల ప్రేమ భావానికి ఎంత ఆర్ద్రత మనలో ఉద్భవిస్తుందంటే వాళ్లని మనకి తెలియకుండానే హిందుత్వ పరిధిలోకి మనఃపూర్వకంగానే స్వీకరిస్తాం. కానీ ఈ విధమైన స్వీకరణ ఒక అపవాదంగా మాత్రమే జరగాలి. మన నిర్వచన నియమం మరీ చాదస్తంగా బిగబట్టినట్టు ఉండకూడదు, మరీ రబ్బరు ముక్క మాదిరిగా వరసావావీ చూడకుండా సాగిపోతూ ఉండకూడదు. మన హిందుత్వ నిర్వచనానికి మనం పెట్టిన పరీక్షలన్నిట్లోనూ అది నెగ్గుకొచ్చింది. దానికి అవ్యాప్తి, అతివ్యాప్తిదోషాలు అంటలేదు; చాదస్తమూ లేదు, విపరీతమైన సడలూలేదు.

## హిందూస్థానానికి ప్రత్యేకంగా సంక్రమించిన ప్రాకృతి కాశీస్సులు

ఇంతవరకూ మన చర్చలో 'దీనివల్ల ఉపయోగమేమిటి?' అన్న ప్రశ్నను చొరనివ్వలేదు. ఇప్పుడు ఆ చర్చ చివరకు వచ్చాం. కనక మనం నిర్ధారించిన ఆ హిందుత్వ లక్షణాలు మన ప్రజల బలానికీ ఐక్యతకీ ప్రగతికీ ఎంతవరకూ పనికివస్తాయో చూడటంలో తప్పేమీలేదు. ఈ లక్షణాలు మన హిందూప్రజకి గట్టి లోతైన పునాదుల్ని నిర్మిస్తాయా? లేదా? ఆ పునాదుల మీద నిలిచి శత్రుపక్షాల ఝుంఝూ మారుతాల్ని విజయపూర్వకంగా ఎదుర్కో

గలరా ? లేదా ? లేకపోతే హిందూజాతి పాదాలు మట్టి కాళ్ళల్లా అణిగిపోయేవేనా ?

కొన్ని పురాతన రాష్ట్రాలు తమదేశాల చుట్టూ పెద్దపెద్ద గోడల్ని కట్టి దుర్గమ దుర్గాలుగా కట్టడి చేసుకున్నారు. కానీ ఈ రోజు ఆ గోడలన్నీ పడి నేలమట్టం అయిపోడమో, లేకపోతే అవ శేషాలుగా అక్కడక్కడ గోడ భాగాలు కనిపించడమో జరిగింది; ఆ గోడలు ఏ ప్రజల్ని సంరక్షించాలో ఆ ప్రజల అయిపూ మచ్చా కూడా లేకుండా పోయింది. మన పొరుగు చైనీయులు తరతరాలు కష్టపడి చాలా వెడల్పూ, చాలా ఎత్తూ, చాలా గట్టితనమూ ఉన్న మహాకుడ్యాన్ని మానవ విశ్వానికే అద్భుతప్రదమైనట్లుగా వాళ్ళ రాజ్యం చుట్టూ కట్టేరు. అన్ని అద్భుతాల్లాగే, ఆ మహాకుడ్యం కూడా దాని బరువుకి అది అణిగిపోయింది. కానీ ప్రకృతి కట్టిన కోటల్ని చూడండి ! ఈ హిమాలయాలు ఒక సంతృప్త సంతుష్ట మానిసిలాగ నిలుచొని ఆనాటి వైదిక ఋషికీ ఈ నాటి మనకీ ఒకే తీరువున కనిపిస్తూ లేవూ? ఈ విశాల ఉపఖండాన్ని సుఖమయ దుర్గంగా మలచిన కోటగోడలు ఈ పర్వత శ్రేణే.

కోటచుట్టూ లోతుగా తవ్వి బాల్చీలతో నీళ్ళు తెచ్చి వాటిని నింపి కందకాలని వ్యవహరిస్తారు చూడు, వరుణదేవుడే ఒక చేత్తో ఇతర ఖండాల్ని ప్రక్కకి నెట్టి మధ్య ఏర్పడ్డ అవకాశాన్ని అపార సముద్ర జలాలతో నింపాడు. ఈ హిందూ మహాసముద్రమే - దాని రేవులతోసహా - మన కందకం.

ఇవీ మన పరిహద్దులు ఈ ఎల్లలతో మనదేశం ఒక ద్వీప కల్పంగానూ, ద్వీపంగానూ ఉండి ప్రాకృతిక లాభాల్నీ దీవకల్నీ పొందుతోంది.

ఈ మన మాతృభూమి విపుల వైభవోపేతమైన పరమేశ్వర ప్రియ పుత్రిక. ఇక్కడి నదులు జీవనదులు. ఇక్కడి భూములు బంగారు పంటల్ని అందించే సుక్షేత్రాలు. ఇక్కడి అవసరాలు తక్కువ; అడగటమే ఆలస్యం ఆదరపూర్వకంగా ఇచ్చే ఉదారగుణం ఉంది. పశుసంపదా, వృక్షసంపదా రెండూ పుష్కలం. వేడినీ వెలుగునీ ప్రసాదించే ప్రత్యక్ష సూర్యనారాయణుడే ఈ సమృద్ధినీ సంపదనీ ప్రసాదిస్తున్నాడనే ఎరుక ఉంది. హిమాచ్ఛాదిత ప్రదేశాలే కావాలని తాపత్రయ పడిపోదు ఈ పరమేశ్వర పుత్రిక; ఆ హిమవత్ప్రదేశాల్లో ఉన్నవాళ్లకే ఆ ప్రదేశాలు ఏర్పడ్డాయి. ఇక్కడ అప్పుడప్పుడు ఎంద ప్రచండంగా ఉండి మండిస్తూంటే అక్కడ ఆ చలిదేశాల్లో కొంకర్లుపోయి ఒళ్లు గడ్డ కట్టుకుపోతూ ఉంటుంది. చలి శారీరకశ్రమని పడేట్లా చేస్తుంది; వేడి అవసరమే లేకుండా చేస్తుంది. ఈ పరమేశ్వర కుమారి ఎండిపోయిన గొంతుకన్నా తీరిన దాహానికే సంతోషిస్తుంది. ఈ సంతోషాన్ని చవిచూడనివాళ్లు దానికోసమై ప్రయత్నించి చూడండి; చల్లని జలాలు చవిచూసినవాళ్లు అవి ఉండడమే ఎంత ఆనంద దాయకమో అనే భావాన్ని మననం చేయండి. 'తెమ్స్' నది జివ్వుమనే జలాలతో మహావేగంతో ప్రవహించనీ. మన పరమేశ్వర కుమారికి మటుకు వెన్నెలవెలుగు జిగితో మిరిమిట్లు గొలిపే గంగా నదీ జలాల్లో ఉయ్యాలలూగే నావల్నీ, నదీ ఘట్టాల్నీ తిలకించడమే ఇష్టం. నాగలీ, నెమళ్ళూ, తామరపూలూ, ఏనుగులూ, భగవద్గీతా దగ్గరుంటే చాలు చలిదేశాల సౌకర్యాల్ని కోరుకోదు. అన్నీ మన ఇష్టం వచ్చిన తీరువులో ఉండవని ఆవిడ ఎరుగును. ఇక్కడి తోపులు దట్టంగా ఉంటాయి; ఇక్కడి గాదెలు పంట ధాన్యాలతో నిండి ఉంటాయి; ఇక్కడి జలాలు స్వచ్ఛంగా ఉంటాయి; ఇక్కడి

పుష్పాలు సుగంధ భరితాలు: ఇక్కడి ఫలాలు రసమయాలు: ఇక్కడి ఓషధులు సకల రోగాల్నీ దూరంగా ఉంచుతాయి. ఆవిడ చేతిలోని కుంచె ఉషావర్ణాల సమ్మేళనంలో మునిగి ఉంది; ఆవిడ పెదవిమీది వేణువు గోకుల రాస రాగంతో రవళిస్తుంది. అందుకనే హిందూస్థానం విపుల వైభవోపేతమైన పరమేశ్వర ప్రియ పుత్రిక.

చైనీయులకీ, బహుశా అమెరికా వాళ్లకీ ఉందేమోకానీ, అటు ఇంగ్లీషువాళ్లకీ గానీ ఇటు ఫ్రెంచి వాళ్లకుగానీ సింధుస్థాన సమృద్ధితో తులతూగే భూమి లేనేలేదు. స్థిరమైన దృఢమైన రాష్ట్రీయతకి ముఖ్యంగా కావలసినది గృహ సదృశమైన ఒక సుఖమయ స్థావరం. ప్రపంచంలో ఉన్న దేశాలన్నిట్లో ఏదీ మన దేశమంతటి సారవంతమైన నేలను కలిగి ఉండటంలో పోటీ పడలేదు: పుష్కలంగా పంటనిచ్చే ఆ నేలే మన దేశం ఒక గొప్ప దేశంగా వృద్ధి చెందడానికి దోహదమైంది. ఈ పితృభూమికి చూపించే ప్రేమా విధేయతల్లో నిహితమైన పరుసవేదిలాంటి బంధం మనల్ని ఒక దృఢమైన రాష్ట్రంగా నిలబెట్టడమేకాక ఎప్పటికప్పుడు శ్రేష్ఠతమ కార్యాలను చేయడానికి పురికొల్పుతూ ఉంది.

హిందుత్వం తాలూకు ద్వితీయ లక్షణం రాష్ట్రపరమైన మన ఐక్యతనీ, గొప్పతనాన్నీ సాధించడానికి మనలో గూఢంగా ఉన్న శక్తి సామర్థ్యాల్ని మరింత పెరిగేలా చేస్తుంది. చైనా మినహా ప్రపంచంలో ఇక ఏ దేశంలోనూ ఇంత సజాతీయమూ, ఇంత పురాతనమూ, ఇంత శక్తిమంతమూ అయిన ప్రజ లేనేలేదు; సంఖ్యాపరంగానూ, శక్తిపరంగానూ ఇంత స్ఫూర్తిమంతమైన ప్రజ మరెక్కడా లేనేలేదు. భౌగోళిక నేపథ్యంలో మన అంతటి అదృష్టవంతులూ అయిన అమెరికన్లు కూడా ఈ విషయంలో తక్కువే.

మహమ్మదీయులూ, క్రైస్తవులూ అసలు జాతులే కావు. వాళ్లు మతవ్యవస్థలు మాత్రమే; అవికూడా జాతీయత కానీ, రాష్ట్రీయత కానీ ఉన్నవి కావు. కాని హిందువులకు ఈ మూడూ ఉన్నాయి. వీటితో మన పురాతన ఆచ్ఛాదనం కింద సుష్ఠుగా జీవిస్తున్నాం మనం. మన జాతి-సంఖ్యాపరమైన బలం చెప్పుకోదగ్గ బలమేకాని మరీ మెచ్చుకోదగ్గది మాత్రమేమీ కాదు.

మరి సంస్కృతి మాటో? ఒక షేక్స్పియర్ వాళ్ళిద్దరికీ సమానం కాబట్టి ఇంగ్లీషు వాళ్ళూ అమెరికన్లూ ఒకళ్ళకొకళ్లు చుట్టా లనుకుంటారు. కానీ మనకో? ఓ హిందువులారా! మనకు ఒక కాళిదాసూ, ఒక భాసుడూ మాత్రమేకాదు రామాయణం, మహా భారతం, వేదాలూ అన్నీ సమానంగా ఉన్నాయి. అమెరికన్ పిల్లల్లో స్వాభిమానాన్ని రేకెత్తించడానికి వాళ్ళ రెండువందల పై చిలుకు ఏళ్ళ చరిత్ర వెనకనున్న గొప్పతనాన్ని వర్ణిస్తూ రాసిన రాష్ట్రగానం ఒకటి ఉంది. హిందువు తన చరిత్రని ఏళ్ళలోనూ, శతాబ్దాల్లోనూ లెక్కించాడు - యుగాల్లో కల్పాల్లోనూ లెక్కిస్తూ ఆశ్చర్యాన్వితుడై ఇలా ప్రశ్నిస్తాడు :-

"రఘుపతేః క్వ గతోత్తర కోసలా!
యదుపతేః క్వ గతా మధురాపురీ!!"

(రఘుపతి-రాముడి ఉత్తరకోసల ఎక్కడుంది ఇప్పుడు? యదుపతి కృష్ణుడి మధురాపురి ఎక్కడికి పోయింది?) అతను తన గొప్పతనాన్నీ, శ్రేయోత్కర్షనీ రేకెత్తించడానికి చూడడు; సత్యాన్ని

వాళ్లూ మహమ్మదీయుల్లాగే అమెరికాలోనూ యూరోపులోనూ ఉన్న వాళ్లజన్మస్థలాలకన్నా వాళ్ల పుణ్యభూమినే ఎక్కువగా భావించడం మొదలెడతారు. యూదు రాష్ట్రానికీ వాళ్ల దత్తత పోయిన దేశానికీ ఎప్పుడేనా యుద్ధం సంభవిస్తే శారీరకంగా వాళ్లు వెళ్లి యుద్ధం చేయకపోయినా సానుభూతిని యూదు రాష్ట్రంవేపే చూపిస్తారు. ఇది మహా సహజం. ఇటువంటి పరిత్యాగాలు చరిత్ర నిండా కోకొల్లలుగా కనిపిస్తాయి. జాతీయంగా రాష్ట్రీయంగా భాషాపరంగా వేరువేరైనప్పటికీ 'ఒకే పుణ్యభూమి' అన్న బంధం ఎంత అద్భుత ప్రభావాన్ని కనబరుస్తుందో చూపడానికి యూరోపులో జరిగిన క్రూసేడులు మరొక దృష్టాంతం.

ఒక రాష్ట్రం స్పష్టమైన సమైక్యతనీ, స్థిరత్వాన్నీ కలిగి ఉండాలంటే కావాల్సిన ఆదర్శ పరిస్థితులు తాము ఆరాధించే భూమి మీదనే నివసించే ప్రజల విషయంలో సంపూర్ణంగా సిద్ధిస్తాయి. అటువంటి ప్రజల పూర్వీకుల భూమే వాళ్ళ దేవతల, గురువుల, మహాత్ముల భూమి అవుతుంది; వాళ్ళ చారిత్రక సన్నివేశాలు పౌరాణిక సన్నివేశాలు కూడా అవుతాయి వాళ్ళకి,

రాష్ట్రీయ సమైక్యతకీ, స్థైర్యానికీ. మాహాత్మ్యానికి ప్రేరేపించే ఈ ఆదర్శ పరిస్థితులు హిందువుల కొక్కరికే చేకూరాయని చెప్పాలి. చైనీయులకు కూడా ఇవి కుదరలేదు. అరేబియాకీ, ఎప్పటికేనా యూదులు స్వరాష్ట్రాన్ని స్థాపించుకో గలిగితే పాలస్తీనాకీ, ఈ విశిష్టత ఉందని చెప్పచ్చు. కానీ అరేబియా ప్రాక్కృ

తిక, సాంస్కృతిక. చారిత్రక, సంఖ్యాపరమైన లక్షణాల్లో బొత్తిగా న్యూనం కాబట్టే గొప్ప ప్రజగా కాలేకపోయింది. ఝైనిస్టుల కల ఎప్పటికేనా నిక్కం అయితే గియితే కూడా పాలస్తీనా రాష్ట్రానికి ఈ పై లక్షణాల్లో న్యూనతే ఉంటుంది.

ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీ, టర్కీ, పెర్షియా, జపాను, ఆఫ్ఘనిస్తాన్, ఇప్పటి ఈజిప్టు ('ఫుంటో' తరాల వాళ్ళూ, వాళ్ళ ఈజిప్టూ ఎప్పుడో పోయాయి కనక), తతిమ్మా ఆఫ్రికా రాష్ట్రాలు, మెక్సికో, పెరూ, చిలీ (వీటికన్నా చిన్న దేశాల్నీ రాష్ట్రాల్నీ ఏ కరువు పెట్టల్లేదు) - ఇవన్నీ జాతి పరంగా దాదాపుగా సంఘటితమే అయినా, మనకు మాదిరిగా పవిత్ర మాతృభూమి అనే విశిష్టవరానికి మాత్రం నోచుకోని వాళ్ళు; అదీగాక అవన్నీ భౌగోళికంగా, సాంస్కృతికంగా, చారిత్రకంగా, సంఖ్యాపరంగా మన దేశానికున్న సౌకర్యాలు ఉన్నవికావు. మిగిలిన రాష్ట్రాలలో, యూరోపియన్ రష్యా అమెరికా సంయుక్త రాష్ట్రాలు భౌగోళికంగా మనలాగ అదృష్టవంతమైనా రాష్ట్రీయతకు కావాల్సిన తతిమ్మా లక్షణాలన్నిట్లోనూ తక్కువే. ఇప్పటి రాష్ట్రాలన్నిట్లోకీ చైనా ఒక్కటే మనతో అన్ని లక్షణాల్లో దీటైనది. పవిత్రమూ సంస్కృతమూ అయిన ఒక సంస్కృత భాషా విషయంలోనూ, పావన మాతృభూమి విషయంలోనూ మనం రాష్ట్రీయ సమైక్యతా లక్షణాలకు సంబంధించినంతదాకా, వాళ్లకంటె అదృష్టవంతులం అని చెప్పాలి.

ఈ విధంగా, ఈ వ్యాసం వ్యక్తీకరించినట్టు, హిందుత్వ లక్షణాలే రాష్ట్రీయతకు ఆదర్శ లక్షణాలు కూడా అవుతాయి. మనకు ఇచ్ఛ ఉంటే, మనకున్న అవకాశాలన్నీ ఉపయోగించుకుంటే, హిందుత్వం తాలూకు ఈ పునాదులమీద మన మునుపటి కాలం కన్నా ఉజ్జ్వలతరమూ, ఇతరులెవ్వరూ కలలో కూడా పొంద లేని విశిష్టతతో కూడినదీ అయిన భవిష్యత్తుని నిర్మించుకోవచ్చు. ఈ రోజులు సంఘటిత శక్తుల, సహకార సంయోగాల రోజులు అని మన ప్రజలు గుర్తుంచుకోవాలి. నానాజాతి సమితీ, రాష్ట్రీ శక్తుల పొత్తులూ, పాక్ - ఇస్లామిజం, పాక్ - స్లావిజం, పాక్ - ఇథియోపిజం—ఇలాగ చిన్నచిన్నవన్నీ సంఘటితమై పెద్దపెద్దవిగా రూపొంది, అస్తిత్వానికీ శక్తిపరంగా నిలదొక్కుకోడానికీ తాపత్రయ పడుతున్నాయి.

సహజంగానూ చారిత్రకంగానూ సంఖ్యాపరమూ భౌగోళికమూ జాతిపరమూ అయిన సౌకర్యాలు లేనివాళ్లు అవి ఉన్న వాళ్ళతో పంచుకోడానికి చూస్తున్నారు. అవన్నీ జన్మసిద్ధంగా ఉండీ కూడా తెలియని వాళ్ళకు దుఃఖంకాక మరేముంటుంది? అలా తెలియని వాళ్ళను అసహ్యించుకోవాలి! ప్రపంచ రాష్ట్రాలు దురాక్రమణ చేయడం కోసం ఏదో ఒక సమితిలో చేరదామని ప్రయత్నాలు చేస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో హిందువుల్లారా! మీలో ఎవరేనా, జైనులుకానీ, సమాజీయులు కానీ, సనాతనీలు కానీ, సిక్కులు కానీ, మరే ఇతర ఉపవర్గం కానీ, పక్కకు తప్పుకొని స్వతస్సిద్ధంగానే సనాతన కాలం నుంచీ ఉన్న జీవ సంపత్తును

నాశనం చేస్తారా? నాశనం చేయడానికి మీకు మనసొప్పుతుందా? మనలో ఎవరేనా అలా చేయడం మంచిదేనా? ఈ జీవ సంపత్తు కాగితం ముక్కల మీద చేసుకున్న సంతకాలతో ఏర్పడ్డది కాదు. ఏవో అవసరాలబట్టి పుట్టినదీ కాదు. అది రక్తబంధం కారణంగా జన్మ కారణంగా, సంస్కృతి కారణంగా ప్రకృతి సిద్ధంగానే ఏర్పడినది. చేయగలిగితే ఆ బంధాలను గట్టి చేయండి: అవి చేయాల్సిన పని అయిపోయిం తర్వాత కూడా కొనసాగుతూన్న కుల, ఆచార, వర్గ, ఉపవర్గాల అడ్డంకుల్ని కూలదోయండి. వట్టి సహపంక్తి భోజనాలే కాదు, ప్రాంతాంతర, వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించాలి. అవి జరగనిచోట్లల్లో వాటిని జరిగేలా చూడాలి. అవి జరిగేచోట్ల — సిక్కులకీ, సనాతనీలకీ మధ్య, జైనులకీ వైష్ణవులకీ మధ్య, లింగాయత్తులకీ లింగాయతులు కాని వాళ్ళకీ మధ్య — ఆ వివాహ బంధనాల్ని విచ్ఛిత్తి చేసేవాడిచెయ్యి పాపిష్ఠి చెయ్యిగా భావించాలి. అలా చేయడం తాము ఉన్న కొమ్మను తామే కొట్టుకోడం వంటిదని అల్పసంఖ్యాకవర్గాలు గుర్తించాలి. ప్రధాన జీవానికి ముడిపెట్టే రక్తబంధం కానీ, భాషాబంధం కానీ, మాతృభూమి బంధం కానీ ఇంకా గట్టిపడేలా చేయండి. ఈ సనాతన మహత్తర హిందూజాతి రక్తం అటకం నుంచి కటకందాకా ఉన్న అందరి నరనరాల్లో ప్రవహించనీ. దానితో హిందువులంతా అవినాభావంగా ఐక్యమై ఒక అయఃపిండంలా గట్టిగా అవాలి.

ఒకసారి గడచిన కాలాన్ని పరికించి ఇప్పటి కాలాన్ని చూడండి. ఇప్పుడు ఆసియాలో ఏర్పడ్డ పాక్-ఇస్లామిజం,

యూరోపులో ఏర్పడ్డ నానా రాజకీయ సమితులు, ఆఫ్రికాలోనూ ఆమెరికాలోనూ ఏర్పడ్డ పాక్ - ఇథియోపిజం- ఇవన్నీ పరిశీలించండి. అప్పుడు ఒకసారి ఆలోచించండి, హిందువుల్లారా! మీ భవిష్యత్తు ఇండియా భవిష్యత్తుతో పూర్తిగా ముడిపడి ఉందా లేదా అని ఆలోచించండి; ఇండియా భవిష్యత్తు చివరకి హిందూబలం మీదనే ఆధారపడి ఉందో లేదో చూడండి. మనలో అందరూ మన గొప్ప సంఘటిత శక్తిమీద అభిమానాన్ని పెంచుకునే చైతన్యాన్ని పెంపొందించుకోవాలి. ఆ ప్రయత్న సన్నాహం జరగాలి. అటువంటి చైతన్యం కలిగినప్పుడే హిందువులూ, మహమ్మదీయులూ, పారసీలూ, క్రైస్తవులూ, యూదులూ అందరూ తాము ముందు ఇండియన్లమనీ ఆ మీదటనే ఇంకేమన్నా అని భావించగలుగుతారు. ఇండియా ఈ దిక్కులో ఎటువంటి పురోభివృద్ధి సాధించినప్పటికీ ఒకటి మాత్రం. (ఇక్కడేకాదు ప్రపంచంలో అన్నిచోట్లా) సూత్రప్రాయంగా నిజం; రాష్ట్రానికి ఒక ఘనమైన ఆధారం కచ్చితంగా కావాలి; రాష్ట్ర జీవనానికి ముఖ్యమైనది అక్కడి ప్రజల, పౌరుల జీవనం; ఆ పౌర ప్రజల ఆవశ్యకతలూ, చరిత్రా, అభిలాషలూ వాళ్లు నివసించే ఆ గడ్డకు ముడిపడి ఉంటాయి. కనకనే ఆ రాష్ట్ర సౌష్ఠవానికి వాళ్లే వాస్తవమైన పునాదిగా నిలుస్తారు- అని. టర్కీ విషయాన్ని గమనించండి. విప్లవానంతరం టర్కీ యువకులు ఆర్మేనియన్లకూ క్రైస్తవులకూ మత సంబంధంలేని, మతాతీతమైన పద్ధతిలో వాళ్ల పార్లమెంటులోకీ, సైనిక వ్యవస్థల్లోకీ

ప్రవేశం కల్పించవలసి వచ్చింది. కానీ సెర్వియాతో యుద్ధం సంభవించగానే, ముందు తటపటాయించినా క్రైస్తవులూ, ఆర్మేనియన్లు ఉన్న చాలా సైనిక సమూహాలు సెర్వియన్ల వేపుకు చేరిపోయాయి. దీనికి కారణం వాళ్ళు రాజనైతికంగా, జాతిపరంగా, మతపరంగా సెర్వియన్లకే చుట్టాలు కావడమే. అమెరికా విషయం పరికించండి. జర్మన్ యుద్ధం రాగానే అక్కడున్న జర్మన్ పౌరులందరూ అమెరికాను వదిలివెళ్ళిపోయే ప్రమాదం సంభవించింది: అక్కడి నీగ్రో పౌరులు తమ తోటి తెల్లవాళ్ళ మీదకన్నా ఆఫ్రికాలో ఉన్న తమ జాతి సోదరులమీద ఎక్కువ సానుభూతి చూపిస్తారు. పర్యవసానంగా అమెరికా రాష్ట్రం స్థిరంగా నిలవడం కానీ పతనంకాడం కానీ అక్కడున్న ఆంగ్లోసాక్సన్ల అదృష్టం మీదనే ఆధారపడి ఉండాల్సి వస్తుంది. అలాగే పితృభూమిగా పుణ్యభూమిగా హిందూస్థాన భూమికీ, గడ్డకీ తమ భూతవర్తమాన భవిష్యత్తులు ముడిపెట్టుకొని ఉన్న హిందూ ప్రజలు ఇండియా దేశం తాలూకు గట్టి రాతిపునాది లాంటివారు; వాళ్ళ దేశం తాలూకు సంరక్షణ బలాలు. హిందువుల్లారా! ఇండియాదేశ దృక్కోణంలో చూసినా, మీరందరూ ఒకటై హిందూ రాష్ట్రీయతను బలిష్ఠం చేయాలి. మన అహైందవ దేశస్థుల్లో ఎవరికీ కావాలని అవమానాన్ని కలిగించకుండా ఉండాలి. ఆ సంగతికొస్తే ప్రపంచంలో ఎవ్వరికీ కావాలని అవమానాన్ని కలిగించకూడదు, మన జాతి పరిరక్షణకూ, భూమి పరిరక్షణకూ న్యాయ సమ్మతంగా అత్యంతా

వశ్యకమైనప్పుడు తప్పించి, ఖండఖండాంతరాల్లో ఉద్వేల్లితంగా ప్రయత్నాలు కొనసాగిస్తూన్న ఏ 'పాక్-ఇజా'ల దురాక్రమణ కుత్సితాలు మనని చెడగొట్టలేనట్టుగా బలిష్ఠం కావాలి మనం. ఇండియాలోనూ, లేక ప్రపంచంలోనూ ఉన్న ఇతర వర్గాలు 'ఇండియా ముందు' లేక 'మానవజాతి ముందు' అనే ఆరోగ్య దృక్పథానికి రాక సంకుచిత జాతీయ, రాష్ట్రీయ, మతసంబంధిత కూటములూ, రక్షణ భక్షణ సమితులూ సమాజాలూ వ్యవస్థీకరించ డంలోనే నిమగ్నులై ఉన్నంతవరకూ, అంతవరకూనైనా, హిందువు ల్లారా! మిమ్మల్నందర్నీ జీవవత్తుగా నిలిపి ఉంచుతూన్న జీవ నాడుల్లాటి సూక్ష్మానుబంధాల్ని బలిష్ఠం చేసుకోగలిగినంత వరకూ బలిష్ఠం చేసుకోవాలి. ఎవరైతే ఆత్మహత్యా సదృశమైన ఆవేశం తోనూ కావేషంతోనూ ఈ జీవవద్బంధాల్ని మూర్ఖంగా తెంచేసి హిందూత్వాన్నే కాదంటారో వాళ్లు తాము తీసిన గోతిలో తామే పడినవాళ్లై జాతీయ జీవనానికీ బలానికీ మూలకందం అయిన ముఖ్య సంపదకి వెలి అయిపోతారు.

రాష్ట్రీయతకు గట్టి చేయూతనిచ్చే హిందుత్వ లక్షణా లన్నిట్లో ఏవో కొన్నికొన్ని మాత్రమే ఉన్న స్పెయిన్, పోర్చు గల్‌లాటి దేశాలు ప్రపంచంలో ఇప్పుడు సింహసదృశాలుగా తయా రయ్యాయి. అటువంటప్పుడు, అన్ని లక్షణాలూ, అన్ని ఆదర్శ

పరిస్థితులూ ఉన్న హిందువులు ప్రపంచంలో సాధించలేనిదంటూ ఏముండగలదు ?

ఇండియా అంతటి విశాల భూమి కార్యక్షేత్రంగా పితృభూమిగా పుణ్యభూమిగా ఉన్న ముప్పై*కోట్ల ప్రజలూ ఎంతో మహాచరిత్ర తాలూకు నేపథ్యంతో ఒకే రక్త సంబంధం ఒకే సంస్కృతీ అనే గాఢానుబంధాలతో మొత్తం ప్రపంచాన్నే శాసించగలరు. ఈ ప్రచండ బలాన్ని భయ గౌరవాలతో గుర్తించవలసిన రోజు తప్పకుండా వచ్చి తీరుతుంది.

ప్రపంచం మొత్తాన్ని ప్రశాసించగలిగే పరిస్థితులు హిందువులకు కూడుకున్న పక్షంలో వాళ్లు తప్పకుండా గీతాప్రోక్త నియమాలనుగానీ బుద్ధప్రోక్త నియమావళినిగానీ పోలి ఉండే నియమాలకు కట్టుబడే శాసిస్తారన్నది కూడా ఘంటా పథంగా చెప్పవచ్చు. ఏ హిందువైనా హిందుత్వానికి అతీతుడైతే. అతను పరమ హిందువుగా పరిణమించి శంకరాచార్యుడి గొంతుతో గొంతు కలిపి మొత్తం భూతలాన్నే కాశీక్షేత్రంగా దర్శించి గానం చేస్తాడు.

"వారాణసీ మేదినీ" అని

లేకపోతే ఒక తుకారాం సహపాఠిగా

---

* [ఇప్పుడు ఈ అంకెను మార్చాలనుకోండి. ఆయన రాసిన అంకెనే ఉంచడానికి కారణం ఈ పుస్తకం ఎన్నాళ్ళటిదో తెలుస్తూ ఉండాలనే.]

"ఆముచా స్వదేశ్, భువనత్రయామధ్యేవాస్"

'అన్నలారా! మూడు లోకాలూ నా స్వదేశం' మూడు లోకాల ఎల్లలే నా స్వదేశ సీమలు అని భక్త్యావేశంతో అంతర్యూత మైన విశ్వ చైతన్య ఏకత్వ సూత్రాన్ని అంతర్నేత్రంతో సందర్శిస్తూ గానం చేస్తారు.